కథా సంపుటి

కిర్రుచెప్పులు

దార్ల రామచంద్ర

ANDHRA JYOTHI
LIBRARY
HYDERABAD.

81982

కర్రె చెప్పులు

(కథల సంపుటి)

దార్ల రామచంద్రు

విశాల సాహిత్య అకాడమీ ప్రచురణ
6 2 157, మిషన్ కాంపౌండ్,
జగిత్యాల-505 327 కరీంనగర్ జిల్లా
ఫోన్స్ 08724 30056, 040 7677694

KIRRU CHEPPULU

Social evolutionand Human Relations
in short stories (Telugu)

First Edition: September-2002

Cover Design : Akbar, Hyd.

894.82732
రామచం - కి

Price Rs 30/-
Librarians & Others Price Rs/ 40/

Published by ·
B Shyamala, Director
Vishala Sahitya Academy
6-2 157, Mission Compound,
Jagityal-505327,
Dist: Karimnagar, A.P
Phone 08724-30056, 040-7677694

C 23758

Authors Address.
Darla Ramachandra
Junior Lecturer in Telugu
A.P S W Residential Junior College,
HUSNABAD-505 67
Dist: Karimnagar, A.P
Ph 08721 55385 (R)

సుందరయ్య గ్రంథాలయం
A C No 81982
హైదరాబాద్ 500 044

For Copies·
All Braches of Vishalandhra Book House
NavodayaBook House, Kachiguda Hyd,
Disha Book Centre Chikkadapally Hyd,
Praja Shakth Book HOuse All Branches

Printed at ·
Srujana Offset Printers, Husnabad Ph 55721, 55494

అంకితం

అలుపెరుగని యోధుడు

నూతనశతాబ్ది యుగపురుషులు

విప్లవ,దళిత, స్త్రీ వాద సాహిత్యవేత్త

అధునిక భారతీయ సామాజిక తత్వవేత్త

తెలుగు సాహిత్యాన్ని, భావజాల రంగాన్ని మలుపు తిప్పిన

మహోన్నతుడు ....

కష్టాల కడలపుట్టి

కథా సాగరంలో ఈది

నాలాంటి ఎందరికో స్ఫూర్తి నిచ్చిన సాహిత్య గురువు...

.....బి.యస్ రాములు గారికి

-ఆత్మీయంగా అంకితం.

.....రచయిత

కృతజ్ఞతలు

నేను కథలు రచించుటకు పరోక్షంగా ప్రత్యక్షంగా ప్రోత్సహించి సహకరించిన సాహిత్యమిత్రులు రచయితలు కవులు కళాకారులు సాహితి సంస్థలు దిన వార, మాస త్రైమాసిక, పత్రికలకు, పత్రికా ఎడిటర్లకు నా ఈ కృతజ్ఞతలు

ఈ కథల సంకలమునకు ముందుమాట రాసిచ్చిన ఆధునిక భారతీయ సామాజిక తత్వవేత్త దరకమే వ్యవస్థాపకులు శ్రీ బి.యస్ రాములు గారికి శ్రీ కె లక్ష్మినారాయణ (దళిత కథల సంపాదకుడు)అనంత పురం గారికి భారతీయ దళిత సాహిత్య అకాడమి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ శ్రీమశ్రీ (వరంగల్) గారికి, దళితజ్యోతి సాహిత్య పత్రిక నబ్ఎడిటర్ ప్రభుదాస్ విజయవాడ గారికి దళిత మహాసభ కత్తిపద్మరావు మస్తాన్ రావు,(పాన్నూరు) గార్లకు పాల్వంచ మిత్రులు (ఖమ్మం జిల్లా) డా॥ బిలావర్, ఖాజా , చిత్రకారుడు అక్బర్ విద్యాసాగర్ , కల్లూరి అనందరావు కె.యల్ కాంతారావు, ప్రేరణ కె రంగారావు గార్లకు సాహితి స్రవంతి (ఖమ్మం) కె అనందాచారి, డా॥ హరీష్, స్రవ్వసాహితి (భద్రాచలం) మాల్యశ్రీ సిహెచ్ రమేశ్బాబు,షాకూర్ (ఖమ్మం జిల్లా) దరకమే మిత్రులు జాపెల్లి సత్యనారాయణ, తోమాకుల సీతారాములు గార్లకు కలీంనగర్ దరకమే రాష్ట్ర మాజీ కార్యదర్శి కె. రాంలక్ష్మణ్, కథల సంకలనం పేరు సూచించినందులకు డా॥ కాల్య మల్లయ్య గారు నలహలిచ్చిన కె.వి నరేందర్ గార్లకు సాహితీ గౌతమి అధ్యక్షులు డా॥ జి లక్ష్మణరావు, వేణుశ్రీ గార్లకు నవ్య సాహితి పరిషత్ అధ్యక్షులు డా॥ మలయశ్రీ గారికి శ్రీలేఖ సాహితీ (వరంగల్) డా॥ శ్రీరంగస్వామి గార్లక్కు వల్లంపట్ల నాగేశ్వర్రావు (వరంగల్) గార్లకు నూతన సాహితీ (హనుమాబాద్) మిత్రులు అన్నవరం దేవేందర్, వడ్డెపల్లి మల్లేశం, శ్రీదాస్యం లక్ష్మయ్య, నుద్దాల యెల్లయ్య, రుద్రవరంఎల్లయ్య, కొత్తపెల్లి సత్యనారాయణ సంపత్రెడ్డి, గడిపె బాలు,గడిపె మల్లేశ్, గాదెపాక రవిందర్, రజనీశ్రీ, కె.సుధాకర్రెడ్డి, సంఎత్యాదవ్ గార్లకు కృతజ్ఞతలు

మంజీరా రచయితల సంఘం సిద్దిపేట (మొదక్ జిల్లా) డా॥ నందిని సిదారెడ్డి, దేశపతి శ్రీనివాస్ గార్లకు కృతజ్ఞతలు ప్రజాసాహితీ ఎడిటర్ కొత్తపెల్లి రవిబాబు, ఉదయ్ (కళాకారుడు) గార్లకు

(తెరవె) తెలంగాణ రచయితల వేదిక వేణు సంకొజు అనిశెట్టి రజిత వి ఆర్ విద్యార్థి పోట్లపెల్లి శ్రీనివాస్ రావు, నలిమేల బాస్కర్, గార్లకు మా జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ జూనియర్ లెక్చరర్ (ఇంగ్లీష్) యస్ దయాకర్, మరియు స్టాప్ అందరికి కృతజ్ఞతలు.....

..... దార్ల రామచంద్రు

కథల సూచిక

1.	బాల చంద్రుడు	.....	1
2.	బాల్యం బతుకు	.....	7
3.	బతుకు బడి	.....	15
4.	మూడు తరాలు	.....	25
5.	కిర్రుచెప్పులు	.....	33
6.	బతుకు ధార	.....	37
7.	అన్నోని ధూం	.....	43
8.	చాకిరేవు	.....	49
9.	అమ్మ చెప్పిన కథ	.....	55
10.	పత్రికాటు	.....	59
11.	నా పల్లె గుండె పగిలింది	.....	63
12.	మమ్మల్ని బతుకనివ్వరా?	.....	73
13.	ఎన్నాళ్ళీ నరమేధం?	.....	79
14.	పల్లెతల్లి గుండె గోస	.....	87

ముందుమాట

జీవితాన్ని సాహిత్యాన్ని గెలుచుకున్న బహుజన బాలచంద్రుడు

..బి ఎస్ రాములు

దార్ల రామచంద్ర రాసిన మొదటి కథలసంపుటి ఇది రామచంద్ర 1992 లో తెలుగు ఎం.ఏ పూర్తి చేశారు సాహిత్యానికి జీవితానికి అవినాభావ సంబంధం వుంది డిగ్రీ విద్యార్థిగా ఉన్నప్పుడు 1985 నుంచి రామచంద్ర సాహిత్యంతో, సామాజిక చైతన్యంతో నన్నిహిత సంబంధంలా ఉంటున్నారు

పేదవాళ్ళ జీవితమే ఒక కథ పేద దళిత కుటుంబంలో 15 11 1960 లో పుట్టిన రామచంద్రకు చదువుఅబ్బడం అబ్బి ఉద్యోగం దొరకటం, రచయిత కావడం అన్నీ యాదృచ్ఛిక సంఘటనలే స్వయం కృషి ఫలితాలే అనగా యివన్ని అతనికి బోనస్‌గా అందిన అభివృద్ధి ఏవంటే అతను గోల్కి వారసుడు అతని కుటుంబం లోని అన్నాతమ్ముడు ఇతర బంధువులు ఎవరూ విద్యనందుకోలేక పోయారు ఇప్పటికీ కూలి పని చేసికొని బతుకుతున్నారు వందల బంధువుల్లో రామచంద్ర ఒక్కడే చదువుకొని కాస్త ఉన్నతోద్యోగంతో మధ్యతరగతి స్థాయికి ఎదిగారు ప్రేంచంద్ కిషన్‌చందర్, చెహోవ్, జాఖువ, కునుమ ధర్మన్న, బోయి భీమన్న, కరణకుమార్ కొలకలూరి ఇనాక్ బోయజంగయ్య, గారల సామాజిక వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని ముందుకు సాగుతున్న ఈ రచయిత పాలేరుగా, కూలీగా మిగిలిపోయే దుస్థితి నుండి తృటిలో తప్పించుకున్నాడు ఆకలిని జయించడం కోసం బడిలో పెట్టే ఉప్మామీద ఆశతో చదువు ఒంటపట్టించుకుందామని బడిలో చేరి ఎదిగాడు

ఓర్వలేనితనంతో దొరలు అతన్ని చదువుమాన్పించడానికి ఆ పూరి న్యూలుసే ముసేయించి పాత బాకీ పేరిట పాలేరుగా మార్చారు మూడేళ్ళు పాలేరుగా పనిచేశాడు పశువుల కాపలలో కాలువిరిగి అంగవికలుడైనాడు మూడేళ్ళ తర్వాత అక్కాబావల చేయూతతో తిరిగి బడిలో చేరి ఈ స్థితికి ఎదిగాడు ఆ క్రమమంతా ఒక చరిత్ర, ఒక సంస్కృతి, ఒక పరిణామం అతడు జీవితాన్ని గెలుచుకున్న క్రమం సామాజిక అంతర్గత యుద్ధం కన్నా తక్కువ కాదు అందువల్ల అతని స్వీయకథకు సాహిత్యవిలువతో పాటు సామాజిక చరిత్ర తాలుకు ప్రాధాన్యత ఉంది బాలచంద్రుడు , బాల్యం బతుకు, బతుకుబడి, కథలు అట్లా సాహిత్యంగా సామాజిక చరిత్రలో భాగంగా ప్రాధాన్యత సంతరించుకున్న ఆత్మకథనాత్మక కథలు

తన గతాన్ని తాను తిరిగి తెల్సుకునే క్రమంతో తనలో తాను తనకొరకు తాను, బతికే దశనుండి యితరుల కొరకు కూడా బతికే పరిణామానికి విస్తరించిన అతని జీవితావగాహనలో భాగంగా తాను జీవించిన కులం, కుటుంబంతో పాటు, తన ఊరును , పల్లెను, పట్నాన్ని ఇందులోని కథలు చిత్రించాయి తనే చుట్టూ జరుగుతున్న అనేకనేక సామాజిక సమస్యలకు,సంఘటనలకు సాహిత్యరూపం ఇవ్వడం ద్వారా దార్ల రామచంద్ర సామాజిక చైతన్యం గల కథారచయిత గా ఎదిగారు నాటి బాలచంద్రుడు కర్తవ్యం మరచిపోయి, తర్వాత కర్తవ్యంతో ముందుకు సాగి మరణించాడు. నేటి బహుజన బాలచంద్రుడు బతుకే ఒక సామాజిక యుద్ధంగా నిరంతరం పోరాటం చేస్తూ జీవితాన్ని గెలుచుకున్నాడు అందువల్ల కథల సంపుటి బాలచంద్రుడి బాల్యంలో ప్రారంభమవుతున్నది మరాఠీ దళిత సాహిత్యంలో ఆత్మకథలదే ప్రథమ స్థానం. తెలుగులో ఇంకా ఆ పోరవడి వేగం పుంజుకోవల్సి ఉంది కలకోటేషన్‌రావు 1982లోనే ఇలాంటి ప్రయత్నం చేశాడు కాని జీవితం సాహిత్యాన్ని తినేయడం ఆగిపోయింది గద్దర్, కత్తి పద్మారావు బోయజంగయ్య, గూడ అంజయ్య, మాష్టార్జీ అందెశ్రీ, గోరటి వెంకన్న,ఎండ్లూరి సుధార్, జి కళ్యాన్‌రావు, నతీష్‌చందర్ వంటి వాళ్ళ జాఖువా లాగా ఉచల్కారాసన లక్షన్ గైక్వాడ్‌లాగా తన ఆత్మకథలను తెలుగు సాహిత్యాన్ని సునంపననం చేయాల్సి ఉంది, నేను రాస్తున్న ఆత్మకథకూడా

పాధమిక విద్యాభ్యాసం వద్దే ఆగిపోయింది కంచ అయిలయ్య ఆత్మకథ ఆత్మకథ పరిధిని అధిగమించి " నేను హిందువునెట్లయిత" అనే సైద్ధాంతక గ్రంధంగా ఎరిణామం చెందింది నాగప్ప గారి సుందరరాజు, ఎండ్లూరి సుధాకర్ మాదిగోడు కథల్లో కొంతమేరకు కథా ఘోషనే విన్పించారు ఇందులోని ఆత్మకథలైన బాలచందుడు బాల్యంబతుకు బతుకుబడి రచయిత పుట్టిపెరిగిన స్థలకాలాల నిర్దిష్టలతో ఒక ప్రత్యేకతను సంతలించుకున్నాయి

ఇందులోని కథలు కేవలం కథలు కావు అవి సామాజిక చరిత్రను నిక్షిప్తం చేసికొన్న కథానాశికలు కుల పూరిత గ్రామీణ భూస్వామ్య సమాజం నుండి అధునిక మాజంగా పరిణామం చెందుతున్న ప్రగతి రథచక్రాల కింద నలిగి పోతున్నదెందరో రథమెక్కి ఉరేగుతున్నదెందరో ఈ కథల్లో కథావస్తువుగా సాక్షాత్కరిస్తుంది పారిశ్రామికీకరణ, గ్లోబలైజేషన్ ఎవరెవరిని తమ వృత్తిల్నించి నిర్వాసితుల్ని చేస్తున్నదో ఈ కథలో నిర్ధిష్టంగా చిత్రించారు కులం సమాజంలో ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా సాంస్కృతింగా నిర్వహిస్తున్న వాశ్కేమిటో ఎంతో వేదనతో చిత్రించిన తీరు కథల్లో గమనించవచ్చు

సామాజిక సమస్యల చిత్రణకే పరిమితమైనప్పటికి ఈ కథల్లో తెలంగాణ బహుజన కులాల సంస్కృతికూడా ప్రతిఫలించింది బాలచందుడు కథలో ఆకలి కోసం పేదలు వెనకటి (ఇవ్వటికే) ఏవేం తమ ఆహారంగా మార్చుకున్నారో కన్నిస్తుంది నజ్జల బువ్వ తాటిపండ్లు-అంబలిచేసికొని తాగడం తునికి పండ్లుతినడం రేగుపండ్లు తినడం, గుర్గిళ్ళు తాటిపండ్లు, తొడులో బెల్లం కలిపి చేసిన రోట్టెలు జెల్లలు, చందమామ చాఎలు, కలిగంజి జిమ్మితఎండ్లు గుబ్బకాయలు, (పులిచింతకాయలు) ఇవన్ని పేదలు ఆకలి తీర్చుకోవడానికి పనికొచ్చిన తీరును ఒక కథలో ఆలవోకగా చెప్పిన కథ బాలచందుడు మూడెండ్లు దొరదగ్గర బాలకార్మికుడుగా పాలేరుగా ఉన్న బాలచంద్రుడు,బాల్యంబతుకు చితం ఈకథ దుర్భర దారిద్ర్యం అంటే ఎమిటో బాల కార్మికులంటే ఎవరో బాలచంద్రుడు, బాల్యంబతుకు, బతుకుబడి కథలు కళ్ళకు కట్టిస్తాయి

దళితరచయితల కళాకారుల మేదావుల ఐక్యవేధిక ఉట్నూరు, కరీంనగర్, వరంగల్ లో జరిగిన సదస్సుల మీదుగా హైద్రాబాద్‌లోని అంబేడ్కర్‌భవన్‌లో 13, 14 ఫిబ్రవరి 1993లో రెండు రోజులపాటు జరిగిన రాష్ట్రమహాసభలో ఏర్పడింది అది లక్షలాది బహుజన ప్రజలకు ప్రేరణ అయింది తెలుగు సాహిత్యంలో 1990 2000 దశాబ్దాన్ని దళిత దశాబ్దం అనే చర్చను ముందుకు తెచ్చింది వేల ఏళ్ళుగా అణగారిన కులాలు, వర్గాలు నూతనోత్సాహంతో కలం పట్టాయి 1993 జూన్‌లో హుస్నాబాద్‌లో దరకమే ఐక్యవేదిక అద్వర్యాన కథా వర్కుషాపు జరిగింది గబ్బిలం మాసపత్రిక ప్రారభించబడింది దళితులు తమ జీవితాన్ని ఆత్మ కథలుగా రాయాలనే రాష్ట్రకమిటీ పిలుపు నందుకొని దార్ల రామచంద్ర ముందుకుసాగాడు పూర్తి కాని ఆత్మకథనుండిప్రాధమిక విద్యా దశకు సంబందించిన భాగాన్ని కతగా సవరించి గబ్బిలంలో ప్రచురించిన కథ "బతుకుబడి" తర్వాత ఆత్మకథ రచన ఆగిపోయింది జీవితం సాహిత్యకర్తవ్యాన్ని తినేయడవల్ల యిలా ఎందరో సాహిత్యకారులు ఆగిపోతున్నారు బతుకుబడి కథ స్వాతంత్రానంతరం వల్లెల్లోకి విస్తరించిన విద్యను అందుకొవడానికి సామాజికంగా ఆర్థికంగా దళితులు పడ్డ పాట్లు అవమానాలు ఏమిటో చిత్రిస్తుంది తన కొడుకు చదువుకోవా అనే ఆరాటాన్ని తెలుపుతుంది అయితే వీరి చదువుకోవడాన్ని తీర్వలేని దొర ఇతర కారణాలు చూపి ఊళ్లో బడినే మూయించాడు

భారతదేశంలో మొట్టమొదట బ్రిటిష్‌ప్రభుత్వంలో రిజర్వేషన్లు కల్పించాలని కోరింది బ్రాహ్మణులు తర్వాత బహుజనులకు రిజర్వేషన్లు కల్పిస్తూ సాహు మహారాజ్ చారిత్రక పురుషుడయ్యారు అంబేడ్కర్ సైద్ధాంతిక పోరాటం చేసి అటు బ్రిటిష్ పాలకులను యిటు కాంగ్రేస్ బ్రాహ్మణవాదులను ఒప్పించి రిజర్వేషను సాదించారు ఈ రిజర్వేషన్ల వల్లనే కొట్లాది బహుజనులకు ఆదునిక సమాజంలో సముచిత స్థానంలభిస్తున్నది దార్ల రామచంద్ర అందులో ఒకరు అయితే అతని బంధు మిత్రులు మూడువందల మందిలో అతడొక్కడే దీన్ని అందుకొగలిగాడు ఈ కాస్త లభవద్ది కాలరాస్తున్న రిజర్వేషన్లనువ్యతిరేకించే అగ్రకులాలున్నాయి

ఎస్టీలది ఎస్టీలకు ఎస్టీలది ఎస్టీలకు రిజర్వేషన్‌లో పోగా అగ్రకులాలు తమ జనాభా నిష్పత్తికన్నా అదనంగా అనుభవిస్తున్నందంతా బీసీలకు చెందాల్సిందే 1932 నుండి పూనా ఒప్పందంతో పాటే బీసీలకు రిజర్వేషన్లు అమలు జరిగి వుంటే ప్రస్తుత భారతదేశం యిలా ఉండేది కాదు, శ్రమ పట్ల గౌరవంతో ఎదిగిన బీసీలతో భారతదేశం ప్రపంచ సమగ్రంగా అభివృద్ధి చెందడం కన్నా తమ స్వార్థం ముఖ్యమనుకునే అగ్రకులాల వల్ల దేశం దారిద్రంతో కూనారిల్లుతున్నది దీని మూడుతరాల చరిత్రను "మూడు తరాలు" కథలో అద్దంలా కొరడాలా చిత్రించిన తీరు ప్రశంసనీయం అగ్రకులాల్లోంచి వచ్చిన వారు ఇంతకన్నా మంచి కథలు వ్రాయవచ్చు కాని వాళ్లు ఈ విషయంపై గొప్ప కథలు రాసిన వాళ్ళు అరుదు రాసినవాళ్లకు కూడా ఆ కథలు వారి మొత్తం సాహిత్యంలో ప్రధాన భాగం కాదు ఈ స్థితి కొలుకలూరి ఇనాక్ గారికి కూడా వుంది బహుజన సాహిత్యం ఈస్థితిని మార్చింది అట్లా వి పి సింగ్ ప్రవేశపెట్టినమండల్ కమీషన్ సిఫారసుల అమలు తాలుకు ఒక అంశం అయిన రిజర్వేషన్ల వల్ల అతను తన ప్రధాన మంత్రి పదవినే కోల్పోయారు సామాజిక చర్చను తప్పుదారి పట్టించడానికి మండల్ కు వ్యతిరేకంగా "కమండల్" రామజన్మభూమి సమస్య ముందుకు తెచ్చి ఈ అభివృద్ధి అందుకోవల్సిన బహుజనాన్ని ద్వేషాలు రెచ్చగొట్టి మతవ్యతిరేక మిలిటెంట్లుగా మార్చి భస్మాసుర హస్తంలా వారికి వారే హతులయ్యే క్రమాన్ని అగ్రకుల హిందుఫాసిస్టుల ముందుకు తెచ్చారు " మూడుతరాల కథ" కు ఇందతా నేపథ్యంగా ఉంది ఈ చరిత్ర తెలియకపోతే కథను కేవలం శిల్పం అధారంగా చూసే వారికి నిరాశకలగడంలో ఆశ్చర్యం లేదు బహుజన కథకులు కూడా దార్ల రామచంద్ర రాసినంత స్పష్టంగా కథల్లో ఈ విషయాన్ని చెప్పలేక పోయారు అదే ఈ కథలకు ఒక ప్రత్యేకతను సంతరింపజేస్తున్నది

" కిర్రు చెప్పులు" కథ గడిచిపోయిన గ్రామీణ జీవితాన్ని ఆధునిక సమాజంలో సముచిత స్థానం సంపాదించుకున్నాక రేపటి పౌరులు ఎదిగే బాలలకు చరిత్రను మోహికంగా అందించే కృషితో భాగంగా రూపుదిద్దుగొంది దళిత జీవితాలకు కిర్రు చెప్పుల తయారి ఒక ప్రతీక అందువల్ల బహుజన జీవితాలను స్మరింపజేయడానికి కథల సంపుటికి " కిర్రు చెప్పులు" సరైన పేరని డా॥ కాలువ మల్లయ్య గారు సూచించడం అభినందనీయం తోలును శుభ్రపరిచే మానవ సమాజ తొలి పారిశ్రామిక విప్లవం కాలుకు వృత్తి తీరుతెన్నులు ఈ కథ చక్కగా చిత్రించింది ఈ కథలో కొనమెరుపు మరింత ఆసక్తికరంగా ఉంది

" ఆ వృత్తి వూడితే వూడింది ఆత్మగౌరవం మిగిలింది అంటరానితనం తగ్గుముఖం పట్టింది ఈ విదానం వల్ల పూర్తిగా మార్పుకాకపోయిన పాక్షికంగా మార్పుజరిగినందులకు మైసయ్య భద్రంకు గొప్ప మానసిక సంతోషంగా ఉంది

గతం పట్ల ఈ వివేచన ఉన్నప్పుడు వెనుకటి కాలం మంచిది అని రాసే రచయిత ల దృక్పదంలో మార్పువస్తుంది అభివృద్ధి అవహేళనించే , అనుభవించే వాళ్ళు సైతం వెనుకటికాలం గొప్పది అనే అర్థం కలిగే విధంగా రాయడం జరుగుతున్నది అరసం, విరసం, రచయితలు కూడా అదే గాడిలో నడవడం వారి చైతన్య రాహిత్యాన్ని సిద్ధాంత రాహిత్యాన్ని అధ్యయన రాహిత్యాన్ని తెలియజెస్తున్నది

ఇటీవల సామాజిక అభివృద్ధి బాధితులు ఆత్మహత్యలు చేసికొని చనిపోవడం ఎక్కువైంది గిట్టుబాటు ధరలేక, పంటరాక వత్తిడైతులు వందలాది మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు చీరాలలో చేనేత కార్మికులు ఎందరో తనువులు చాలించారు సిరిసిల్లా లో ఎందరో పవర్‌లూం కార్మికులు హత్మహత్యలకు పాల్పడ్డారు వీరి సామాజిక ఆర్థిక, రాజకీయ, కారణాలను విశ్లేసిస్తు కొన్ని కథలే వచ్చాయి వచ్చిన కథల్లో ఆత్మహత్యకు దారి తీసిన పరిస్థితుల గురించే తప్ప అందుకుగల గ్లోబలైజేషన్ కేంద్రప్రభుత్వ పారిశ్రామిక విధానాల కారణాలను కథల ద్వారా అనగా జీవితాల ద్వారానిర్ధారించలేక పోయారు ఇది ఆయా కథకుల లాజిక్ ఆర్జిత అధ్యాయన ఆవశ్యకధను తెలుపుతుంది

కాలువ మల్లయ్య, జూగంటి జగన్నాధం, ఐత చంద్రయ్య పద్మశాలీల వలసల గురించి ఎవరో బాలకార్మికుల ఆత్మహత్యలు గురించి కొన్ని కథలు రాశారు ముదిగంటి సుజాతరెడ్డి పత్తిరైతుల ఆత్మహత్యల్ని " జవాబులేని ప్రశ్నలు" కథలో చిత్రించాలని ఆశించారు దార్ల రాంచంద్ర "బతుకుదారా" కథలో పద్మశాలీలు చేనేత వృత్తి కోల్పోయి జీవండి వలస వెళ్లిన కార్మికుల గురించి సిరిసిల్లా ఎవరీలూం కార్మికుల ఆత్మహత్యలకు గురవుతున్న క్రమం గురించి "పత్తికాటు" కథలో పత్తిరైతుల ఆత్మహత్యల గురించి చిత్రించి చరిత్రను సాహిత్యీకరించాడు ఈ సామాజిక సమస్యలపై రాయని బాస్కరుల కన్నా అలతి అలతిగా రాసేవాళ్ళే అభినందనీయులు అలా అని పరనీయతలేని కథలు కావివి

కాలువ మల్లయ్య, గోరటి వెంకన్న, కెవి నరేందర్ ముద్దాల అశోక్ తేజ వంటి రచయితలు వెనుకటి సంస్కృతి సాంప్రదాయాల్ని ఎల్లె జీవితాన్ని ఆరాదిస్తు కథలు నవలలు పాటలు, రాశారు పల్లె జీవితం ఎంత క్రూరమైనదో ప్రేంచంద్ ఏన్నో కథలు రాసాడు పారిశ్రామిక నాగరికతలో అభివృద్ధిని అందుకున్న వాళ్ళు హాబిడే ఎంజాయ్ మెంటుగా విశ్రాంతిని గురించిన ఆలోచనలతో ఎల్లెన్ని ఆరాధిస్తున్నారు తప్పితే వీళ్లందరిని పల్లెల్లో ఉండమని శాసిస్తే మొట్టమొదట వ్యతిరేకించేది వీళ్ళే, కులవృత్తుల్ని గొప్ప చెస్తూ ఆధునిక అభివృద్ధి మార్గాలకు బదులుగా వాటిలో మునిగితేలే సంస్కరణల గురించి మాట్లాడే మేదావుల్లో మార్క్సిస్టులు నక్సలైట్లు కూడా ఉండటం ఆశ్చర్యకరం ఐతే అలా అవే కులవృత్తులు వీరు చేయవచ్చుకదా? విద్య ద్వారా అందే వృత్తులు చేయడం దేనికి అని ప్రశ్నిస్తే మీ వద్ద జవాబు లేదు నీ అన్నం నాకు పెట్టు నీకు ఆకలి కాకుండ మందిస్తానన్నాడట వెనకటికోకడు ఈ ఆధునిక అభివృద్ధి అందుకొని కులవృత్తులను వదిలేసి మార్గాలను ప్రణాళికలను రూపొందించడం అవసరం కొందరు అలా కాకుండ కులవృత్తుల్లో కూరుకుపోవాలని సూచనలు చేస్తున్నారు ఇలాంటి వాళ్ళు పల్లె జీవితాన్ని ఆదర్శీకరిస్తున్నారు వాళ్ళ పిల్లలను మాత్రం ఇంగీష్ మీడియంలో చదివిస్తారు వాళ్ళ పిల్లలకు పల్లెలముఖాలు గాని కులవృత్తులు కాని తెలవవు వారికి వారి పిల్లలకు ఆధునిక అభివృద్ధిని అందుకొవడంలో పోటీ రాకుండ ఉండడం కొసం వెనుకబడి పోయిన వారిని కులవృత్తుల్లో ఉండిపోమ్మని దారి మళ్లిస్తున్నారు.వీళ్ళు మిత్రుల రూపంలో కొసొగుతున్న శత్రువులు అగ్రకుల మార్క్సిస్టులు నక్సలైట్లు ఇవాలటి అభివృద్ధి మాకు రేపటి అబివృద్ధి మీకు అని పోరాటాలు చేయమంటారు ఇలాగే బహుజన మేదావులు రచయితలు కొందరు నేటి సామాజిక అభివృద్ధి రిజర్వేషన్ ఫలాలు మాకు కులవృత్తులు దరిద్రం మీకు కనుక సాంప్రదాయ వృత్తుల రక్షణకు పోరాడమంటున్నారు ఈ రకం భావజాల ప్రభావం సాహిత్యంలో బలంగానే ఉంది దార్ల రాంచంద్రకు కూడా తనకు తెలియకుండానే దీని ప్రభావానిక లోనైనట్లుగా చాకిరేవు, అమ్మచెప్పిన కథ, అస్సాయిదూల,నాపల్లె గుండె పగిలింది కథలు తెలుపుతాయి

కథలు సాహిత్యం జీవిత వాస్తవికతను ప్రతిఫలిస్తూనే జీవితం ఎట్ల నిరాశను కాకుండా ఆశను విశ్వాసాన్ని కలిగించి వాలకి తోడునివ్వాలి అందుకు సమాజాన్ని రేపటి భవిష్యత్తును దర్శించగలిగే దార్శనీకత అవసరమౌతుంది ఈ కథల్లోని నిరాశ స్థానే ఆశ, దుఖం స్థానే సుఖాన్ని కష్టాలని అధిగమించి గెలుచుకొనే మార్గాలు దర్శనమివ్వడం అప్పుడే సాధ్యమౌతుంది

వర్డ్‌వర్త్ షెల్లీ,కీట్స్ ఆ కాలములో వచ్చిన ప్రకృతి ప్రేమ సాహిత్యం తెలుగులో జాతీయోద్యమ కాలములో కాల్పానిక శృంగారంగా ఆమలిన శృంగారం రూపం మలుచుకున్నది అటూ యూరపులో గాని ఇటూ మనదేశములో గాని ప్రకృతి ప్రేమ చూపిన కాలములో ఆధునిక అభివృద్ధి తనతో పాటు వెంటతెస్తున్న వేగం పని వత్తిడి మానసిక వత్తిడి మానవ సంబందాల మధ్య గల సంక్షిప్తత సంఘర్షణ నుండి సెలవు విడిదిగా ప్రకృతిని పల్లెని ప్రేమించే సాహిత్యం రానాడు అనగా వారంతా అదునిక అభివృద్ధి అందుకుంటే కాని సెలవు విడిదిగా(ఫాంహౌజ్) పల్లెల పకృతిని ప్రేమించారు తెలుగులో తెలంగాణ సాహిత్యంలో పల్లెల పకృతి ని ఆదర్శీకరించే సాహిత్యం సరిగ్గా అలాంటిదే

అయితే పల్లెన్ని కులవ్యవస్థ విషం నుండి అమానుషత్వం నుండి మానవీకరించి పట్టణ ప్రాంతాలలోనిప్రజాస్వామిక దృక్పదాలతో అభివృద్ధి పరిచినప్పుడు పల్లెలు ఆధునికతను

వాటన్నిటికి ప్రతిఫలంగా ఇంకా ఎన్నాళ్ళి నరమేదం? మమ్ముళ్ళి బతకనివ్వరా? పల్లెతల్లి గుండెగోస, కథలుగా రూపొందాయి 2001 సంవత్సరములో భారతీయ దళితసాహిత్య అకాడమి న్యూడిల్లి వారి నుండి డా। బి.ఆర్. అంబేడ్కర్ సాహిత్యసేలోషిప్ అవార్డు అందుకున్న దార్లరాంచంద్ర కథల్లో పేదప్రజల పట్ల ఆర్ధి ఉంది వారి కన్నీటిలో తన కన్నీళ్ళు కలిసి ఉన్నాయి.వారి కష్టాలు తోలగి మంచి బతుకు బతకాలనే సంకల్పం ఉంది అందువల్ల ఇది బహుజన ప్రజల పక్షం నిలబడిన కథలైనాయి

కులవృత్తులు కోల్పోతు ప్రణాళికబద్ద అభివృద్ధిలో వారి స్థానమేమిటి స్పష్టం కాని దశలో దశాబ్దాలుగా పతనమవుతు శిథిలమౌతున్న జీవితాలకు హారతి పట్టిన దార్ల రాంచంద్ర ఎంతో అబినందనీయుడు ఏన్నో కష్టాలు కడతేరి నూతన శతాబ్ది ప్రారంభం నుండి వేగంగా కథలు రాస్తు ఈ సంపుటి వెలువరిస్తున్న దార్ల రాంచంద్రకు కూడా కోస్తా బాష ప్రభావము నుండి తెలంగాణ భాషకు మారడానికి నేర్చుకున్నది వదిలేస్తున్న క్రమం ఇందులో కనపడుతుంది అందువల్లనే బతుకుబడి కథ సాఫీగా కనపడి అస్తోయిదూల కథ ఇతర కథలు మెరటుగా కనపడడానికి బాష పట్ల మనకు పేర్డ్ధ దృక్పదమే కారణం తప్ప శిల్పం లేకపోవడమే కాదు

తెలంగాణ ప్రజల ఆత్మను ఆవిష్కరిస్తున్న ఈ కథల్ని తెలుగు సాహిత్యం సాదరంగా ఆహ్వానిస్తూ అక్కున చేర్చుకొని యువ రచయితకు పీఠికాహం ఇస్తుందని అశిస్తాను.

విశాల సాహితి అకాడమి
జగిత్యాల

పారిశ్రామిక సమాజా అభివృద్ధి ఫలాలను అందుకుంటేనే ప్రశాంత జీవితా నిలయమౌతాయి అందుకు ప్రణాళికా బద్ధమైన కృషి అవసరము

అలాంటి సమూనా మనమే రూపొందించుకోవలిసి ఉంది ఎల్లెల్లో పక్రతిపై ఆదారపడుతారు పక్రతి నిదానంగా ఎదిగి చేతికి అందుతుంది జీవితం అంతే నిదానంగా సాగుతుంది పట్టణంలో పక్రతియొక్క శ్రమ శక్తిపై కాకుండా మనిషి యొక్క శ్రమ శక్తిపై ఆదారపడడం వల్ల ప్రయత్నాల వేగం వత్తిడి అనివార్యం అవుతున్నాయి. ఈ విషయం అర్థమైనప్పుడు పల్లెల్ని, పట్టణాలని పరస్పర పురకాలుగా విశ్లేసించి పడుతుంది

తెలుగు సాహిత్య దీన్ని ఇంకా సాదించవలిసి ఉంది దార్లరాంచంద్ర ఈశక్తి సామర్థ్యాలను సాధించుకుంటే ఈ కథలు మరింత ఉన్నతంగా ఉంటాయి

కారంచేడు, చుండూరు, పదిరి కుప్పం పాలాన ,వంటి సంఘటనలు తరతమ స్థాయిలో ప్రతి జిలాలో వేరువేరు రూపాల్లో జరుగుతూనే ఉన్నాయి కరీంనగర్ జిల్లాలో దళితుల హత్యకాండకు నిరసనగా 20వేల మందితో ఉరేగింపు దర్నా బహిరంగ సభలు నిర్వహించారు

బాలచంద్రుడు

మాది మట్టి గోడల ఇల్లు. గోడలనెర్రెలల్ల తొండలు గుడ్లు పెట్టినయి ఇంటిపై కప్పుకింద వాసాలు పుచ్చిపోయినయి ఇప్పుడే ఇరిగి పడతాయా అన్నట్టుగా ఉన్న వాసాలు నిట్టాడు పుచ్చ నుసిరాలిపడుతుంది వోస్టల్ లో చదివే నేను ఎండకాలం సెలవులకు ఇంటికి వచ్చిన ఇంటికోచ్చిన జాడతెలిసిన దొర జబ్బలు పట్టి జీతం పనిలోకి తోలుకపోయిండు. అప్ప పూర్తిగా తేరేదాక నన్ను వదలనని చెప్పిండు

కోడి కూయంగ అప్ప నన్ను నిద్రలేపింది చలి పులిలా గర్జిస్తుంది అప్ప బట్టని అరికట్లం కట్టుకోని తలకు తువాల చుట్టుకోని అడుగులో అడుగు వేస్తూ పనిలోకిపోయిన. పనుల కాపరి పని నాది

దొర ఎడ్ల కొట్టం కాడికి చేరే సరికి అప్పటికి అరక కట్టె ఎడ్లుఅరకకు పోయినయి విడిగొడ్లు అరక ఎడ్లు మొత్తం అరవై డెబ్బయి సాలితీలుంటాయి వాటి పేడంతా తీయాలే. మంచిగ కొట్టం ఊడవాలే పేడతట్ట చేత పట్టిన గొడ్ల ఉచ్చగుంటలు పేడ కలిసిపోయి పుర్రు పుర్రుగా ఉంది వరిగడ్డి చేతితో పట్టి ఆ పుర్రు పేడని ఉచ్చగుంటల పుర్రుని పోగుతేసి, కొద్దికొద్దిగా పేడతట్టకు ఎత్తిన చిత్తడి చిత్తడి గా ఉన్నకొట్టంను వరిగడ్డి చేతితో పట్టినేలంతా రాసి,రాసి, కుప్పలు కుప్పలుగా పోగుచేసిన ఆ పుర్రునంతా తట్టలో ఎత్తినెత్తికెత్తుకున్న. పుర్రు తట్టలోంచి కారి ఒల్లంతా తడిసింది ఒక్కోక్కసారి పేడ తట్ట నెత్తికి ఎత్తుకోవటం కష్టంగా ఉంటుంది నెత్తికి ఎత్తుకోలేక కింద పడిపోతది జారి కిందపడ్డ తట్టని మళ్ళి మళ్ళి నెత్తికెత్తుకొని పెంట కుప్పమీద పోసేవాన్ని. దొడ్డి పెంట కుప్పకావలా దూరం ఉంటుంది దొడ్డిపనిఐనంక, ఇంటి వాకిలి పోరకతో ఊడ్చి కల్లాపు చల్లాలి అప్పటికి గాని దొరగారి పని మనిషి ఎట్టిచాకలి వచ్చి వాకిట్లో ముగ్గువేస్తుంది ఈ పని ఐనంక పోద్దుకెల్లి చూసిన, చారెడు పొద్దెక్కింది ఇంటి ముఖం పట్టిన

పండ్లపుల్లతో పండ్లుతోమిన, గాబుకాడ మొఖం కడిగిన అమ్మ ఎక్కడుందో పోర చూసిన " అవ్వ అవ్వగింత బువ్వ ఎయ్యవ్వ"అని అడిగిన

" లేదుబిడ్డా" ఇప్పుడే నట్టిలు పొట్టు తొక్కుతున్న బువ్వజర ఆలస్యమైతది అన్నది అవ్వ. నేను ఆటలో పడ్డ, "ఓ....ఎల్లవ్వ నీ పరగాడేడి, చాలా పొద్దెక్కింది గొర్రెలు, ఆవుదూడలు లేగలు అరుత్తన్నాయి. దొరసాని కోప్పడతుంది "అంటూ వచ్చిండు పెద్దజీతగాడుగొండయ్య

" ఇంకా బువ్వకాలేదు" అన్నది అవ్వ" రాముని చెయ్యి పట్టిఈడ్చకరమ్మన్నదిదొరసాని అన్నాడు " పెద్దజీతగాడు

" పోబిడ్డా" అని బతిమితాడింది అవ్వ కండ్ల నీళ్ళు కుక్కుకుంటూ పోయిన " గొడ్లు నిడువురా! గాడ్దికొడకా!" అన్నది పెద్దదొరసాని

గొడ్ల పలుపులు ఇడిసి గొర్రెల్ని గొడ్లని బీడుకు తోలుకపోయిన అడవి అంత తిరిగి తిరిగి ఆకలి మంట లేసిపోతంది ఏడుపు ఎక్కెక్కివత్తంది మేడిచెట్టు నీడచల్లగా ఉంది చెట్టు కిందకూలబడ్డ చెట్టుపై పక్షులు కిల కిలమంటూ మేడిపండు ఓంటున్నాయి. చెట్టు ఎక్కికోసిన తిని చూసిన జరతియ్యగానే ఉన్నాయి. అవ్వడోకటి అప్పడోకటి ఆకలికి తట్టుకోలేక తిన్న దాహం-దాహం దూపబాగే త్తంది నీళ్ళకోసం అటూ-ఇటూ పారచూసిన, చెలిమ కాడికి తేలిన మోదుకాకు డొప్పలో కడుపునిండా నీళ్ళు తాగిన కొద్దిగా ఆకలి మంట చల్లారింది ప్రాణం నిమ్మలపడింది ఒక గంటసేపు ఆకలి నిమ్మదించింది

"కడుపులో మళ్ళీ ఆకలి బాధ భర-భరమని ఆకలి పేగుల అరుపులు మళ్ళీ ఏదైన ఈ ఆకలి కి దొరుకుతదో నని వెతుకులాట మొదలైంది ఎదురుగా ఓ తునికి చెట్టు చెట్టుపై తునికి పండ్లు కొన్ని పండినయి రాళ్ళతో చెట్టుపైకి విసిరితే ఒకటి రెండు పండ్లు రాలి ఎడినయి వాటిని తీసుకున్న మళ్లీ మళ్లీ రాళ్ళువిసిరి ఇంకా కొన్ని పండ్లు రాలినయి ఆ పండ్లని తినే నలకి చెట్టు వైపు కాళ్ళు నడిచినయి కండ్లు చూసినయి చెట్టునిండా పండ్లు సరిగా లేవు ఉన్న పండ్లని ఒక్కొక్కటి చోప్పన కోసిన, తినుకుంటూ గొర్రెలకాడికొచ్చిన, పులి గొర్రెల కోసం పోదలోపొంచి ఉంది రేనుకుక్కలు పులివెంట పడ్డయి పులి అక్కడినుంచి ఉరికింది నా ప్రాణం లేసోచ్చినట్టయింది ఈ భయం నుంచి తేరుకునే నలకి మళ్ళీ ఆకలి బాధ

"ఇంకోంత సేపటికి ఒక రేగు చెట్టుకు ఎర్రగా పండ్లు పండ్లకొసం పాకులాట ఎండ్లు కోసుకుంటే ముండ్లు కుచ్చుకున్న భాద ఆకలి భాద సంతోషం అన్ని కలపోసుకొని పండ్లని కోసి జేబునింపుకున్న పాద్దుపడమటచేరడంత ఉంది రేగుపండ్లు తింటూనే గొడ్లని గొర్రెల్ని డిర్రె.. చో అంటూ అన్నిటిని ఇంటికి తోలుక పోవడం కోసం గుంపు చేసిన ఊరిదారి ఎట్టించిన దొడ్డితేరే నలకి చమ్మ చీకటి పడింది. దొడ్లో గొడ్లను కట్టి గడ్డి వాములో గడ్డి మోపు ఎత్తుకోచ్చిన తలాకొంత గడ్డిని గొడ్లతేసి ఇంటికోచ్చిన"

రాము... ఓ రాము! అంటూ పిలిచింది అవ్వ! మళ్ళీ మళ్ళీ చెయ్యితట్టినిద్ర లేపింది నేనులేవలే. రాము దెబ్బకొటినట్టు పండుకుండు సుడి బండిడు కొడుకు అన్నడు అయ్యా పొద్దాక ఆ గొడ్లపోంటి తిరిగి-తిరిగి బాగ సొక్కిండు నాపొరగాడు అన్నది అవ్వ.

"ఏమయ్య ఆ చెవ్వ ! అన్నడు అయ్యా

" ఎట్లనన్నగీ పోరగాన్ని పనిలోనుంచి తప్పించెయ్యరాదయ్య"

" ఎట్ల తప్పిత్తవు బాకన్నకట్టాలే తేదా జీతం చెయ్యాలే గంతేమల్ల"

" అవ్ ...మరి ఎట్లజేద్దాజర ఉపాయం చెవ్వ"

" ఎట్లలేదు-ఏకాసి లేదు ఉపాయంలేదు గని, రాముని లేపి బుక్కెడంత బువ్వపెట్టు అన్నడు అయ్య!"

• • • • • •

తెల్లారి మళ్ళీ జీతంలోకి పోయిన అడవంతా తిరిగి జీతంచేసి చీకటి ఎడగా ఇంటికొచ్చిన.

" అమ్మ ఎటుపోయింది అన్న"

" అవ్వ పొలం నాటుకు పోయిందిరా తమ్మి "

" ఇంటికి రాలేదా ఇంకా"

" రాలేదు" తలాండించిండు పెద్దోడు. అవ్వ చీకటి పడంగ పనిలోంచి వచ్చింది అవ్వదగ్గరకు పోయి వడిపిసికిన వల్లో పెనరకాయలు తీసిచ్చిందిలవ్వ.

" చేరిన్ని తినండి బిడ్డా ఈ కొచ్చిరి చిప్ప పగలగొట్టి తినుండ్రి. ఈ గోయింద గుగ్గిల్లు చెరిన్ని తీనుకోండ్రి. " అంటూ ఇచ్చింది ఇవి తిని చెరిన్ని నీళ్ళు తాగుండ్రి. ఈ పూటకు ఇదే బువ్వ లేదు బిడ్డా పడుకోండ్రి. " అంటూ మమ్ములను జే కొట్టింది అవ్వ అయ్య తినకనే పడుకుండ్రు. వాళ్ళు ఇలా పస్తులుండం మేం ఏవో ఒకటితిని అర్ధ పస్తులుండం మా ఇంట్లో ఆలవాటైపోయింది

తూర్పున నూర్యుడు చందవాటై వడమట పొద్దైపొడిచిండు అవ్వ పనికి పోయి వత్త వత్తనే తాటి రేగులు కొన్ని తెచ్చింది చిప్ప గొడ్డలితో వాటిని పగుల కొట్టింది అందులో రేగు గుభం తీసిచ్చింది మా ఇద్దరికి తమ్మునికి ఇస్తూ బిడ్డలారా!ఈ పూటకు బువ్వలేదు జరకండ్లు మూనుకోని పండుకోండ్రి. రేపు ఎక్కడైనా బువ్వకు గింజలుదొరికే మార్గం గురించి జాడతీత్త మయ్యగ మమ్మగ అంటూ బుజ్జగించింది తోకోట్టి నిద్ర పుచ్చింది అవ్వ.

మరో రోజు పనికి పోయి వత్తోత్తనే తాటి పండ్లు ఏరుకోచ్చింది కడిగి అటికలో ఉడకపెట్టి ంది తాడి పండ్లు ఉడకపెడితె మంచి రుచిగా ఉంటాయట. ఆరనిచ్చి పొట్టు తీసింది మాకు తలా ఒకటి నోటికి అందించింది పండు రసమంతా నోటితో జుర్రినాము ఈ పూటకు ఇదే బువ్వ బిడ్డలారా ! అంటదనే విషయం! మాకు తెలిసిపోయింది

తెల్లారి గొడ్లని తోలుకొని అడవికి పోయిన అకలితో అల్లాడి పోతున్న అవ్వడప్పుడు చేతిలో గొడ్డలి తీసుకపోవడం నాకు అలవాటు చివ్వగొడ్డలి నా చేతిలో ఉంది అటూఇటూ చూసిన చిన్న బొత్త ఒకదాన్ని మొగిలి నరికి మొగిలిలో తాటి గూభం చీల్చిన గూభం తీసుకుని తిన్న గిన్ని మంచినీళ్ళు తాగిన , కడుపులో జరంతా ఆనర పడింది అనుకున్న.

మా అవ్వ అప్పడప్పుడు రోట్లో వడ్లు దంచేది బియ్యం చెరిగి పోటేసేది బియ్యంలో ఎల్లిన తౌడు ఒక కుండలో పోసేది ఆ తౌడు నంతా ఆ రోజు బైటకు తీసింది ఆతౌడుని మళ్ళీ కోడింది చాటలోంచి నరవలో పోసింది నీళ్ళు పోసి పిండిలా కలిపింది రోమటోళ్ళ కొట్లో అప్పడప్పుడుకొనరు అడక్కోచ్చిన బెల్లం ముక్కల్ని ఆ తౌడు లో కలిపింది రొట్టెల్లా చేతి మీద చరిచింది పోయ్యిమీద మంగళం పెంచులో ఏసింది రొట్టెల్లా బెల్లపవ్వల్లా ఉన్నాయి కంచంలో పెట్టుకొని ఆరొట్టెల్ని తిన్నాం

తెల్లారి బట్టలు మూట నెత్తుకొని చెరువుకు పోయింది అవ్వ, బట్టలుకుతు బండ చుట్టూతిరిగే చాపలని చూసింది చేపలని పట్టటంలో చెయ్యితిరిగిన చెయ్యిఅవ్వది పాము చెపలు, జిల్లలు పరకలు, చందమామ పరకలు పట్టి డు పట్టింది అక్కడే బండమీద వాటిని తోమింది ఇంటకి తెచ్చింది ఉప్పకారం కలిపి కూరొండింది కూరుందిగాని బువ్వలేదు ఆ చేపలకూరని ముక్కల్ని తలాగిన్నె గిన్నెల్లో పెట్టింది వాటిని తినమంది తిని గిన్ని నీళ్ళు తాగుండ్రి అంది అవ్వ!

• • • • • • • • • • •

మాదిగ ఎంటయ్య డవ్వు కొట్టుకుంటూ ఊరు తిరుగుతండు విన్నవా రెవరో వినినివారెవరో రేపు రాత్రికి చెరువుకట్టమీద కట్ట మైసమ్మ కొలుపుకోలస్తరు అందరూ రాండ్రహో! అంటూ చాటింపు చేసిండు రెండుమూటు దున్నపోతులని ఐదు ఆరుపటల్ని, సిద్ధం చేసిండ్రు కొందరు కోడిపుంజులని ఇంకొందరు కొబ్బరికాయలని తెచ్చుకున్నారు.

సొంబ్రాని గుగ్గిలం , గవ్వలు, గాజులు కజ్జారపు పండ్లు, కొత్తచాట ,కుడుకలు, కొత్తగుడ్డ, పసుపు పూసిన తలంబ్రాల బియ్యం, బండారి, కుంకుమ, కొత్తకుండ, అద్దం, దువ్వెన, సమిదలు , గురిగిముంతలు, మూకుడు, కొలుపుకు కావలిసినవన్ని ఎట్టోళ్ళు సిద్ధం చేసిండ్రు

మా ఊరి బైండ్లోల్లకు తోడుపారుగూరి నుండి కొందలని రమ్మని చెప్పిండ్రు జమిడిక కోమ్ముతిత్తి, గజ్జెలు గవ్వలు కుట్టిన ముగ్గుపట్టంతో ఆరుగురు వచ్చిండ్రు మాదిగలు డప్పల చప్పుడుతో పాటు జమిడిక వాయించుకుంటూ చందకాడనే చప్పుల్లతో చెరువు కట్టకు చేలండ్రు. వడ్లు బియ్యం పోలు పటం పోసి దానిపై గవ్వలు పటం పెట్టి చిప్ప గుగ్గిలం పొంగిస్తు ఆరాత్రంతా కథ చెప్పతూ మైసమ్మ కొలుపు కొలిసిండ్రు బైండ్లోళ్లు. వీళ్ళకు తోడుగా ఎట్టోల్లు ఉన్నారు ఆక్కడ. కర..కర మని పొద్దుపొడవక ముందే దున్నపోతులని, పటలని కోళ్ళని కోసిండ్రు. పాలాల వెంట బలిచ్చిండ్రు బైండ్ల వాళ్ళు.

ఆరోజు ఊరంతా పండగలా గడిచింది తెల్లారి సిమాంట వరికోతలు సురువు చేసిండ్రు అవ్వ వరికోత కూలికి పోయింది కైకిలిలో వరికోసి , చీకటి పడ్డంక నేను జీతం పనిలోంచి అప్పడే ఇంటికి చేరిన ఊరంతా పండగైనా మా ఇంట్లో ఆవలిస్థితి లేదు

అవ్వ, అవ్వా బువ్వ, ఆకలేత్తందవ్వా అంటు వేను ఎడుపు మొఖం పెట్టి ఎడుపుసురువు చేసిన చిన్నోడు లక్కయ్య ఒక్కసారిగా నాకు తోడైండు. అన్నకూడా ఎడుపు మొఖం పెట్టిండు

" ఏడవకండి బిడ్డా! జర ఆగుండ్రి! వడ్లు దంచుతూ అన్నది అవ్వ, ఆరాత్రి అడ్డెడు వడ్లు రోట్లో పోసి రోకలి తో దంచుతుంది అవ్వ దోక్కల్ల గింత తిండిలేదు నడికట్టుపైన చుట్టి సత్తువనంతా కూడదీసుకుని పాణం బిగపట్టి ఎట్లనో గట్ల అవస్తపడి, దంచి, బియ్యం పోటేసింది బియ్యం కడిగి కలికుండలో కలి వంచి , ఎసరు పెట్టి బువ్వవండింది గంజి వంచింది అందులో తెడ్డెడు బువ్వని తెడ్డుతో ఏసింది ఉప్పచారెడంతా ఏసి కలిపింది

" పెద్దోడా, నడిపోడా, చిన్నోడా రాండ్రి బిడ్డా! అంటూ అవ్వ పిలిచింది తలా గింతగిన్నోలో పోసింది గంజిని గంజి బువ్వని తాగండ్రి బిడ్డలారా అంది

" నాకు బువ్వేకావాలంటు " చిన్నోడు గొడవ చేసిండు నేను పెద్దోడు మద్దత్తు పలికినం. మాకు బువ్వే కావాలి అన్నం

అయ్యే కొడకల్లారా! ఈ బువ్వ రేప్పొద్దున తిని పోయెందుకు ఈ పూటకి ఈ గంజి బువ్వతో సర్దుకోండి బిడ్డల్లారా అందిఅవ్వ, బుజ్జగించి పండబెట్టింది వాళ్ళు అగంజి బువ్వకు కూడా నోచుకోలేదు. ఉత్తకడుపులతో పడుకున్నారు • • • • • •

రాము రోజులాగే పనిలోకి పోయి గొడ్లన్ని అడవికి తోలుక పోయిండు గొడ్లు అడవంతా తిరుగుతూ ఆసర కడుపులోకి పెంచుకుంటున్నయి నాకు ఆకలి ఉరికినట్టుంది ఆకలికి నేను తాలలేకపోతున్న, కండ్లు తిరిగి నట్లనిపించింది గిన్ని మంచి నీళ్ళు గబ గబ తాగిన మొఖం పై దోసెడన్ని నీళ్ళు పోసుకున్న కొంత సత్తువ వచ్చినట్లనిపించింది వలిపోలాలలో కొయ్యకాళ్ళల్ల మడికట్టల్లో గొడ్లు చిల్లంకల్లంగా మేస్తున్నవి

అటూ-ఇటూ తేరపార చూసిన జమ్మిత చెట్టు జంటగా ఉన్నాయి తిన్నగ నడిచి అక్కడకు పోయిన చెట్టుకిందచుట్టూ పండ్లు పడిఉన్నయి రాత్రంతా గాలి దుమ్ము వచ్చినట్టు ఉంది గాలికి రాలి పడి ఉన్నాయి.కాకులు చిలుకలు జమ్మిత చెట్టుపై సంతోషంగా ఆరుస్తూ ఈతపండ్లు తింటున్నాయి అబ్బా నేను పక్షినై పుట్టినా బాగుంటునేమోననిపించింది కండవ పంచెకట్టి పండ్లన్ని ఏరుకున్న తిన్న ఒక గంటసేపు ఆకలి అనిగింది నా గొడ్లకు సావాసంగా ఓదెలు గొడ్లు తోలుకొచ్చెటోడు. మేమిద్దరం సోవతి గాళ్ళం

" ఒరె రాము"

" ఆ..!ఏంబిఓదెలు!"

"చిర్రగోనే అడుకుందమా?"

" సరేగాని చిర్ర ఎట్టరా"

' నీకర్ర ఇరిచి చిర్ర చెయ్యి" నాదే మొదట బద్దిచిమ్మటం గోనేతో చిర్రని చిమ్మితే ఓదెలు చిర్రని చేతులతో ఒంటికాల్, రెండోసిచ్చి, మూడోముచ్చి, నాల్ నడ్డి , ఐదరరెడ్డి, ఆరే గన్ను, పోరెగాడు పిల్ల అంటూ గోనేతో ఓదెలు సై సైరా రాము అంటూ ఓదెలు దగ్గరికురికోచ్చిండు

" ఎంది రాము పడిపోతివి " ఆ రాము ఉలుకు లేదు పలుకు లేదు సోయి లేకుండా పడి ఉండు చిన్నగా చెలిమ కాడికి పోయి మొదుగాకు దొప్పలో నీళ్ళు ముంచుకోచ్చిండు నేను కండ్లు తెరిచిన నాకు నీళ్ళు తాపిండు లేచిన నేను

" ఏంబిరా రాము ఎందుకు గిట్లపడిపోయినావ్ పాణం బాగా లేదా! జ్వరం గిట్ట వత్తందా! ఏంబిరా? జరనాతో చెప్పరా! అన్నడు ఓదెలు

"లే" జ్వరం ఏబి లేదురా ఏ జబ్బు కాదురా! ఇది ఆకలి జబ్బు! అన్నం లేదు నాకు కండ్లు తిరిగి పడిపోయిన అంతేరా! అన్నడురాము

అవ్ ...గట్లనా ! నా సద్ది బువ్వఉన్నది చెరింత తిందాందా!అన్నడు ఓదెలు చెరింత బువ్వ తిన్నం చెలిమ కాడికి పోయికడుపు నిండ మంచినీళ్ళు తాగినం

" గిప్పుడు పాణం మంచిగున్నదా"

ఆ....జరమంచిగానే ఉన్నది మళ్ళి ఆటలో పడ్డం వాన బద్దులాడుదామా! ఆ ఆడుదాం

" గొడ్లన్ని దొడ్లెకట్టిసి ఇంటిదారి చేరిన " అవ్వ ఆప్పటికి ఇంకా రానేలేదు

" అవ్వ ఇంకారాలేదా తమ్మి"

" రాలేదిన్నన్న" " ఇయ్యల్ల అవ్వ ఏం పనిలోకి పోయిండ్రా తమ్ముడు" "వరి పోలంలో కోసిన వరి మోపు కట్ట" నందవాటై పొద్దుకుకి మనసకపడిన ఇంకా రాలేదు కాళ్ళుచేతులు కడుక్కోని బువ్వకుండలన్ని ఎతికిన కుండడుగున గింతబువ్వ ఉంది కంచంలో పేసుకోని తొక్కుకొసం వెతికిపచ్చకూర పచ్చిచింతకాయలు పేసివండింది ఉంది బువ్వలో పేసుకోని తిన్న

ఆ పూట నేనుతప్ప అందరూ ఉత్తడొక్కలతో నిద్రలోకి జారుకున్నారు

ఎండకాలం రోజులు రానే వచ్చినవి ఎండలు మెండుగా కొడుతున్నాయి అరికాళ్లు బొగ్గులోచ్చేటట్టు నిప్పలా భూమి చుర్ర చుర్ర కాలుతుంది చెప్పలు లేకుండా భూమిమీద కాలు పెట్టలేము రెక్కాడితెనే డొక్కనిండే జనంకు పని దొరకని రోజులు

"ఏందయ్యా ఇంటికాడనే ఉన్నవు రోడ్డుపోసే పని అయిపోయిందా ఏంది? అడిగింది అవ్వ అయ్యని

" అవ్.....ఒడిసింది"

" ఇంకెదైనా పని దొరకదా? "

ఈ ఎండాకాలం ఏం పని దొరుకుతుంది రోడ్డు బావుల పనితవ్వ."

అయ్యో! ఎట్ల ఈ పోరగాల్లకు రేపటినుంచి కూడేట్ల...కుమ్మేటవత్తది ఈ ఇల్లు గడిచేది ఎట్లయ్య!

నేనెమి చేయ్యను ...నాచేతుల ఏమైనా ఉండా! పని దొరుకుతేనేపూటగడవనోల్లం ఏమి చేద్దాం ! మన బతుకులు గింతే

"రాము నీవు ఈ రోజునుంచి గొడ్లని కాయటం వదిలేయ్యి. ఎండాకాలం గదా చేలులేవు పోలాలు లేవు అడవి మీద తిరిగొత్తయి గని, నీవు పిడకలేరుకరావాలే అంటూ పిడకల గంప నా చేతికిచ్చింది పెద్దదొరసాని. ఆ గంపందుకుని పొలాల మడికట్ల చేనులచెలకల వెంట తిరిగి తిరిగి గంప నింపిన పిడకలైతే దొరికినయి కాని ఎండాకాలం నోరు పిడచ కట్టి నాలుక ఎండిపోతంది గొంతు ఎండిపోయింది నోటి వెంట మాటరావటంలేదు. ఊపిరాడటం లేదు. నీళ్ళు మంచినీళ్ళు అంటూ పొరచూసిన నీళ్ళ బావికోసం దగ్గరలో బిగుడుబాయి కనపడింది పాణం కుదుటపడింది బిగి దోసిలెత్తుకొని నీళ్లు తాగిన పాణం నిమ్మలపడింది గడిలో పడేసిన ఇంటిమొఖాన చేరిన

" అన్న అన్న అవ్వలేదానే " " లేదురా నడిపోడా" " ఎటుపోయిందన్నా"

" భీతరాచి చెరువుకు పోయింది "

" చెరువుకెందుకన్న"

" అల్లిగడ్డలు , దుంపగడ్డలు దొరుకుతాయోమోనని, పోయిందట"

" అయ్యేంగడ్డలన్నా"

" ఎమ్మో తమ్మి నాకు నుత తెలువదు. అవ్వనే అడుగువచ్చనంక"

అవ్వ అల్లిగడ్డలు , దుంపగడ్డలు, అడుగునున్న చెరువులో నడుంలోతు నీళ్లలో మునిగి అల్లిగడ్డలు అడుగునున్న నేలలో చేతులతో పెకిలించి తీసి తెచ్చింది. దుంపగడ్డలు పొట్టురాకింది. పీచుతీసింది కడిగింది నలిగ్గా రెండు జాములైంది కుండలో పెట్టివండింది

ఎక్కడ చూసినా పోరగాళ్ళు సిగరెటు పెట్టెల పత్తాలాట మామిడి పిక్కలాట, తిని పారేసిన మామిడి టెంకలతో ఆట నేను మునిగి స్నాయంత్రం మూడుగంటలు కావచ్చు పొద్దుగూకింది ఇంట్లో బువ్వలేదు. ఆకలి-ఆకలి ఒకటే ఆకలి బాధ ఎట్లా ఈ ఆకలి బాధ తీరేది అందుపిల్లల చీమచింత చెట్టుకాడ గయికట్టుకొని గుబ్బకాయలు కోస్తుండ్రు. చిన్నగా అక్కడికి చేరిన చెట్లకు గుబ్బకాయలు గుత్తులు-గుత్తులుగా ఎర్రగా పండి నోరూరించేటట్లుగా ఉన్నాయి. కాకులు చెట్టుపై వాలి గుబ్బకాయలు తింటున్నాయి చిలకలు, గోరెంకలు కూడా చెట్టుపై ఉన్నవి

కాకులు కా కా అంటుంటే నన్నే రారమ్మని పిలుస్తున్నట్టుగా అనిపించింది కాకులు నా నేస్తాలు, పులిచింతకాయలనెయ్యమని అడిగిన కాకులు వాటి పనిలో అవి నిమగ్నమై పులిచింతకాయల గుత్తులని కోరికినయి జల్లున జారికింద ఎడుతున్నాయి నాదోస్తు ఓదెలు గడ పట్టుకొచిండు గడతో కొన్ని గుభ్బలని కోసినం చెరిసగం పంచుకున్నం తిన్నం ఇట్లా బువ్వలేనప్పడల్లా ఈ ఎండా కాలం ఇదే పనిగా చేసిన

ఇట్ల పులి చింతకాయలు తిని, తిని పెయ్యి వాతం తేసింది పాదాలపైవావు గుత్తులు కాళ్ళు వాసినయి నడవనియ్యటం లేదు మంచాన పడ్డ మీ పోరనికి వాతం చేసినట్టుంది వామకప్పరం, ఇంగువ కలిపి పోయ్మి అని కనకం ఎల్లమ్మ అవ్వకు చెప్పింది నా దగ్గర వామకప్పూరంతో పాటు గోరిజం ఉంది రంగరించి పోయ్మి అంటూ గోరిజం నప్పిడని ఇచ్చింది అవ్వ ఆ మందు పోషినంక నాలుగు రోజుల్లో మొత్తం వాపులు పోయి చక్కగా ఎప్పటివలెనె నడిచిన

దొర దగ్గం జీతం లోకి పోయి ఈ ఏడాదిలో మూడు ఏండ్లు నిండినయి అవి ఉగాది రోజులు తిరిగి అయిటి మొదలైతది ఉగాదితో ఏరువాక సాగుబాటు చిన్నగా గార్లకు పోయి రైలు బండి ఎక్కి మా అక్క ఊరులో దిగిన మా అక్కా బావ అక్కడ బడిలోకి తోలిండ్రు.

("శీర్షిక " మాస పత్రిక మార్చి 2002 సంచికహైదరాబాద్)

బాల్యం బతుకు

చేతిలో ట్రే జారి కింద పడింది కడగవలసిన ఎంగిలి టీ గ్లాస్‌లవి విచారమైన ఆలోచనలో ఉన్న ఆ పిల్లవాడు పగిలిన గ్లాస్‌ల శబ్దంతో ఉలికిపడ్డాడు

హోటల్ యాజమని క్యాష్ కౌంటర్ నుంచి, "ఓరే బాలు! ఏమిట్రా గ్లాస్‌లన్నీ పగల గోట్టావు జర ఒల్లు దగ్గరపెట్టుకొని పనిచెయ్యరా"? యాజమాని అరుచుకుంటూ చేతితో చెడా-మడా కొట్టిండు బాలు గొల్లున ఏడ్చిండు

జనగామ చౌరస్తాదగ్గర పెద్ద హోటల్‌లో బాలు పిల్లగాడు పనిచేస్తుండు బాలు ఏడుపు మొఖం పెట్టి ఎక్కి ఎక్కి ఏడవసాగిండు అవులాముండాకోడక జర జాగర్తగ పని జేస్తే గిట్లెందుకు జరుగుద్ది పోరా పో అని గద్దించి తిట్టిండు రావు

" బాంచెన్ బాబు పని పోతె మా అయ్య పక్షవాతంతో కుక్కి మంచాన పడ్డడు మా అవ్వ గిట్లెందుకు జేసినవని నన్ను కోడతది దొర జర దయ చూడండ్రి నీ కాళ్ళు మొక్కుత దొర," అంటూ కాళ్ళు పట్టుకుండు" రావుకు మనస్సు కరగలేదు పో రా పో గాడిద కోడకా! అంటూ దబాయించిండు కోపంగా, సీరియస్‌గా చూసిండు

'దండం పెడత సార్' అంటూ ప్రాదేయపడ్డడు బాలు మళ్ళీ మళ్ళీ,

ఈ నెల జీతం ఈ పగిలిన గ్లాస్‌ల కింద చెల్లు ఇక రేపటి నుంచి పనికి రాకు పో ఔలా పోరా? అన్నడు రావు మొకంచిట్లించి

దొరా దయ ఉంచుండ్రిజర అయ్యా నీబాంచెన్ మళ్ళీ కాళ్ళ మీద పడ్డడు బాలు దండంపెడత సార్ సార్ అంటూ మళ్ళీ మళ్ళీ బతిమిలాడిండు బాలు కాళ్ళతో తన్నిండు రావు బాలు లేచి నిలబడిండు నౌకర్‌ని పిలిచి మెడ బట్టి గెంటించాలనుకున్నాడు రావు

పోరా పారగా అని గుడ్లురిమి కోపంగా చూసిండు బాలు వైపు ఏదో గరీబ్‌వాలా అని పనిలో పెట్టుకుంటే, వీడు గిట్లచేసిండు తిట్టుకున్నడు రావు మనస్సులోనే బాల కార్మికులని పనిలో పెట్టుకోవటం పనిచేయించమే ఓ నేరమట, ఎప్పుడో ఆ మధ్య పేపర్‌లో చదివిన జ్ఞాపకం గుర్తుచేసుకుండు రావు

ఐదారు ఏండ్లుగా బాలు ఆ హోటల్‌లో పని చేస్తండు అందుకే ఆ వంకతో పనివదిలించుకోవాలని వద్దన్నడు బాలు కండ్లనీళ్ళుకారుతుండగా చేతుల మట్టలతో తుడుచుకుంటూ చేసేదిలేక ఇంటి దారి పట్టిండు అడుగులో అడుగు వేసుకుంటూ మెల్ల మెల్లగా రెండడుగు లేసి మళ్ళీ అక్కడే ఆగిండు

" మన పట్టణంలో ఒక బాల కార్మిక పాఠశాలని పెట్టమని మన సంస్థకు ఆర్డర్ కలెక్టర్ నుండి వచ్చింది " కవర్ అందిస్తు అన్నాడు గిరి కవర్ విప్పి చూస్తూ ఆశ్చర్యపడ్డారు కృష్ణ. అందులో మరో కాగితముంది చూడురా అన్నాడు గిరి అవునా! అన్నట్లు తలూపాడు కాగితం తీసి చదువటం మొదలు పెట్టిండు

• • • • • • • • • • •

"వరంగల్ జిల్లా జనగామ పట్టణములో ఓ ప్రముఖ స్వచ్ఛంద సంస్థ పేరు గిరి నిలయము ఈ నిలయంలో పన్నెండు మంది సభ్యులు గల కళా బృందం ఉంటుంది దీనికి గిరి డైరెక్టర్‌గా పని చేస్తున్నాడు కృష్ణ కో డైరెక్టర్‌గా ఉన్నాడు లక్ష్మి కార్యదర్శి గిరి నిలయము అంబేడ్కర్ వాడలో కట్టారు గిరి రచయిత కళా తపస్వి కల్గిన సంఘసేవ జీవితం తన జీవ ప్రయాణాన్ని కొనసాగిస్తునన వ్యక్తి అతడు వ్యక్తి కాదు ఒక గొప్ప సంఘచైతన్య శక్తి ఆ ఇలయం ఆయన ఆత్మధైర్యం ప్రభోదించే ఆశ్రమం అందుకే కలెక్టర్ ఆయన సేవలను గుర్తించి ఈ పని అప్పగించాడా" అన్నాడు మరో సభ్యుడు అవునన్నట్లు తలూపింది కార్యదర్శి లక్ష్మి.

" బాల కార్మికులంటే ఏవరు?" అడిగాడో సభ్యుడు

గిరి కండ్లకోడు నవరించుకుంటూ చెప్పటం మొదలు ఎట్టాడు "హోటలల్లో ప్రమాదకర ఫ్యాక్టరీలలో సున్నంబట్టి , శివకాశి ఆర్గిఎట్టిల ఫ్యాక్టరీలలో,దీపావళి మందుగుండు సామాగ్రి ఫ్యాక్టరీలలో పని చేసేవాళ్ళు " అని చెప్పాడు

" ఎ వయస్సు వారు బాల కార్మికులవుతారు? అడిగిండు సత్యం సభ్యుడు

"14 సంవత్సరాల వయస్సు ఉండి చదువుకొనక , చదువు అవకాశం రాక మానేసిన బాలలందరు బాల కార్మికులే " చెప్పాడు గిరి

" మన జనగాయ పట్టణంలో ఒక హోటల్ బాలు అనే పిల్లగాడుండు ఆ పోరగాన్ని బాల కార్మికుడిగా గుర్తి ంచాలి వాడు చేయని పనంటూ లేదు సున్నం బట్టిలో కొనిన రోజులు , హోటల్ ల్లో కొన్ని రోజులు , బాల కార్మికుడిగా పని చేస్తున్నాడు" చెప్పటం అపి కండ్లకోడు తీసి టేబుల్ పై పెట్టి ఓ గ్లాస్ నీళ్ళు తాగి గొంతు సరాయించుకోని మళ్ళీ చెప్పటం ప్రారంభించాడు ఆ పోరగానిది ఓ పెద్ద బాధకరమైన కథ ! అన్నాడు గిరి

" అట్లనా చెప్ప మెల్లగా ముచ్చట" అన్నాడు కృష్ణ

బాలుది ఒక ఓ పేద దళిత కుటుంబం రెక్కాడితేనే డొక్కనిండని కార్మిక బతుకులు వాళ్ళయి

" తండ్రి తల్లి ఉన్నారా?" లేరా?

తండ్రి రిక్షా తక్కి, తల్లి కూలి పనులు చేసి ఆ కుంటుంబం కలోగంజో

తాగుతుండేది బాలు తండ్రి పేరు బాబు బాబు కష్టం తన కొడుకు పడరాదని రిక్షా తొక్కిన రూపాయి కూడబెట్టి బాలుకి పలకాబలపం కొనిచ్చి బడికి తోల్కపోయిండు బాబు తన సొంత ఊరి దొర కాంట్రాక్టర్‌గా జనగామలో ఓవర్ బ్రిడ్జి కట్టించిండు పనంత పూర్తి ఐనది ఇసుక సిమెంటులో ఎక్కువగా కలిపికట్టినందున ఆ బ్రిడ్జి కూలింది అక్కడే రిక్షా మలుపుతున్న బాబుకు యాక్సిడెంటు సంఘటనలో దెబ్బ తగిలింది హాస్పటల్‌లో చేర్చిండ్రు వెన్నుపూస దెబ్బతిన్నదని కాళ్ళు చెతులు పని చెయ్యవని డాక్టర్ చెప్పిండు అప్పటి నుండి బాబు ఇంట్లో కుక్కి మంచాన పడిండు" అన్నడు గిరి

" కుటుంబం నడిపించే కుడి భుజం పడిపోయినందుకు బాలమ్మ దుఃఖించింది రెండవ తరగతి చదువుతున్న బాలుని బడిమాన్పించింది అప్పటినుంచి బాలుని పనిలో పెట్టింది బతుకు ఈడ్చుకుంటూ బాలకార్మికుడై బానిసబతుకు గడుపుతండు "

"మనదేశంలో ఎంతమంది బాలకార్మికులున్నరు?" ప్రశ్నించిండు కృష్ణ

సుమారుగా పదికోట్ల మంది"

" మనరాష్ట్రంలో ఎందరున్నరు?"

"లక్షా పాతిక వేల దాకా ఉండోచ్చు"

రేపటి నుంచి బడి మొదలు పెట్టటానికి ముందుగా బాలలని వెదకాలి ఎక్కడెక్కడ బాలకార్మికులున్నరో, బాలులాంటి వాళ్ళని వెతికి పట్టుకరావాలి ఆపనిలో మీరందరూ ఉండాలని ఆ సమావేశం ముగిస్తూ డైరెక్టర్ అన్నాడు అందరూ అట్లనే అన్నట్లు తలాడించారు

సాయంత్రం నాలుగు గంటలైంది హోటల్ యాజమాని రావు వెళ్ళిపోరా అంటూనే ఉండు గట్లమా హోటల్ ముందు ఎందుకురా నిలబడ్డవు గొంతుపెద్దది చేసివిస్కుకున్నాడు పోరా పో వెదవ పోయినట్టిపోతివి, నాలుగడుగులు వేసి, మళ్ళీ తిరగోత్తివి పోరగా పో అంటూనే మరోక్క సారి శ్రీనివాస్‌ని పిలిచిండు మెడబట్టి అక్కడినుంచి గెంటించాడు రావు

బాలుకు ఏడువు ఎక్కువైంది ఎక్కి ఎక్కి ఏడున్తుండు కండ్లళ్ళ నీళ్ళసుడులు తిరిగి తుపాన్ కెరటాల్లా వస్తున్నాయి అతని గోసెవరికి పట్టని అరణ్యరోదనైనది మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ ఇంటిదారి పట్టిండు బాలు అంబేడ్కర్‌నగర్‌లో ఒక చిన్న ప్రభుత్వ పక్కా ఇల్లు పథకంలో వచ్చిన ఇల్లుఅది ఆ ఇంట్లో తండ్రి మంచాన పడి కోట్టుమిట్టాడుతున్న శవంలా ఉన్నడు తల్లి ఉప్పరి పనిలో బతుకు ఈడుస్తుంది ఆ జ్ఞాపకాలు బాలుని వేదిస్తున్నాయి ఇంటి విషయాలు మరి మరి యాదికోస్తున్నయి బాలు తడబడుతూ నడుతండు కాన్వెంటు బడి దగ్గరకు చేరిండు అది ఇంగ్లీషు మీడియం కాన్వెంట్ డబ్బు దర్పం ఉన్నోల్లు గొప్పగా చెప్పకొనే కాన్వెంటు బడి మా క్లాస్‌మేట్ రాంరెడ్డి, చౌదరి, శాస్త్రి ఈకాన్వెంట్ స్కూలో డ్రస్సు, టై, బూట్లు, బ్యాగ్ చక్కని అలంకరణతో, అద్భుతంగా జీవితం తీర్చిదిద్ది పెద్దచదువులకు పునాది ఈ కాన్వెటు మనస్సులో బాలు మరీ మరీ ఆలోచన కెరటాలు లేచినయి

• • • • • • • • • • • • •

గ్రౌండులో పిల్లలు ఆడుకుంటున్నారు ఖో ఖో కొందరు, కబడ్డీ ఇంకొందరు, బ్యాట్‌మెంటు కొందరు, ఫుట్‌బాల్ కొందరు, వాలీబాల్ కొందరు ఆడుతండ్రు చిన్నతరగతి పిల్లలు దూకుడుబిల్లా, జారుడుబండ, బంతి ఆటలతో అల్లరల్లరిగా ఉంది నేను చదువుకుంటే అనేప్రశ్న ఉదయించింది బాలు మనస్సులో పరిసరాల ప్రేరణ మొదలైంది అగ్రౌండు ఆ ఆటల దృశ్యం ఆ ఆనందం బాలుని కలవరపెట్టింది

"నేను చదువుకోవాలి అనుకున్నాడు బాలు మనుస్సులో గట్టిగా"

"కాని ఎలా ? తపన ఒక్కసారిగా బాలులో మెరిసింది మెదడులో చదువుకోవాలన్న ఆలోచన తలుక్కున మెరిసింది మెరుపులా

"నేను చదువుకుంటే ఎంత బాగుండును"

నేనుచదువు కోవాలి చదువుకోవాలి? ఏట్లా ఏట్లా ప్రశ్న మనుస్సులో మెదిలింది జవాబు దోరకలేదు ఈ ఆలోచనలో తనను తాను మరిచిపోయాడుబాలు మనుసులో మళ్ళీ మళ్లీ ఆదే ప్రశ్న రిపీట్ ఆవుతుంది అది హైవే రోడ్ కావడం వల్ల కార్లు బస్సులు జీబులు లారీలు రద్దీగానే ఉన్నది రోడ్డు ఎదురుగా పోరన్ సౌండ్ ప్రక్కకు తోలిగి అడుగులు గబ గబ స్పీడ్ అందుకున్నాడు

రెసిడెన్షీయల్ స్కూల్ కాడికి చేరిండు అది క్రైస్తవ మిషనరీ విద్యా సంస్థ ఇందులో నా క్లాసుమెంట్ స్నేహితులు చదువుతున్నరు చౌదరి, రెడ్డి, శాస్త్రి, ఈ కానె్వంట్‌లోనే చేరినమని చెప్పిండు మావాడలోనే వాళ్ళ ఇల్లు ఉంది మళ్ళీ అతని ఆలోచన సదువు మీదనే ఎట్లా మార్గం? ఆలోచనలు తెరలు తెరలుగా పోగమబ్బులా కమ్ముకత్తున్నయి

బాలు గతంలో చదువుకున్న రోజుల విషయాలు యాదికచ్చినయి చౌదరిది మా ఇంటి పక్కనే మేడ అది రెండతస్తులభవనం చౌదరి అప్పడు నా స్నేహితుడు అప్పడప్పడు బాలు వాళ్లఇంటికి పోయేవాడిని వాళ్ళ అమ్మ గారాబంగా చూస్తుండేది చౌదరిని

"మా తండ్రివి కదూ ఈ ముద్ద తిను" అంటు గోరుముద్దలు తినిపించే దృశ్యం నాకు కనిపించేది నాకు ఏదోపోగొట్టుకున్నట్టుగా అనిపించేది అది తల్లి ప్రేమ, తల్లి బిడ్డలా ఆలనా పాలనా, ఈ విషయాలన్ని గుర్తుకు వచ్చినయి నాకు మా అమ్మ ఉంది పొద్దంతా కూలి పనిలోకి పోయి అలసి ఇంటికి వచ్చేది

"ఓరే అయ్యా బాలు జర కట్టిపుల్లల్ని నరుకరా? పోయ్యి మండటం లేదు" అంటు కోపంగా చెప్పెది,నేను చదువు మానేసి పిలిచావా అంటూ పుస్తకం మూసేసి వస్తున్నానమ్మా అంటూ వచ్చేవాన్ని తుమ్మ పుల్లలను నరికి అందిచేవాడిని అమ్మ పొయ్యి కింద మంట పెట్టి వంట సురువు చేసేది "పోరగా బాలు మళ్లీ పిలుపు" "ఆ వత్తన్ననమ్మా

"పోయ్యి మండటం లేదు పొగసూరుతంది ఊదురు గొట్టం వెదికి పెట్టు బిడ్డా!"

" ఊదురు గొట్టం వెదికి పెట్టిన"

"జరబోక్కెడన్నినీళ్ళు తోడి రెండు కుండలు నింపురయ్యా జర బాంచెన్ బిడ్డా " అంది బాలమ్మ.బుజ్జగింపుతో పని చెప్పింది బాలుకు

హోంవర్కు పక్కన పెట్టి అమ్మ చెప్పిన పనులన్ని చెసిన నేను అందరం శ్రమిస్తే గాని పూటగడవని కుటుంబం మాది పేదలకు ప్రేమానురాగాలు పంచుకొనే సమయం దొకరదుకదా? ఏదురుగా ఓ పెద్ద లారి హారన్ సౌండ్ విని ఈ లోకంలోకి వచ్చి ఉలిక్కి పడ్డా లారిని తొలగించుకొని నడక ప్రారంబించిన, ఇల్లు చేరుకున్న

గాబులో నీళ్ళతో కాళ్ళు చేతులు కడుక్కుని ఇంట్లోకి అడుగు పెట్టిన కుక్కి మంచాన అయ్యా అ ఉ అంటూ మూలుగుతండు

"అయ్యా బాలు అంటూ పిలిచిండు " నన్ను

" అ అంటూ! అయ్యా మంచంకాడికి వచ్చిన బిరబిర

"ఓరె అయ్యా బాలు గిన్ని మంచి నీళ్ళు" నన్నగా ఎండిన గోంతితో అన్నడు బాబు

గబగబ కుండగాడికి పోయి, రాతెండి గిలాసతో నీళ్ళు ముంచి తెచ్చి తండ్రి మూతి దగ్గర పెట్టి తలకింద చేతులు పెట్టి నీళ్ళు తాగించిండు బాలు బాబుకు మనస్సుకుదుట పడింది

"ఇవ్వాల దబ్బున వచ్చినవు ఏందిబిడ్డా"

"బాపూ నా నా" మాట పెకలటం లేదు నోటినుంచి బాలుకు

"నా పని తీసిండు హోటల్ దొర"

"నీవు వద్దన్నవా ఏందిరా పని దొంగవైనవా?"

"కాదయ్యా దొరే, పనికిరావోద్దన్నడు తన్నితరిమిండు" అయ్యా తలూపుతు అన్నడు బాలు

"ఒరే బాలు మనబతుకులు కలో గంజో దొరికే బతుకులకు ఇకముందు దారి ఎట్లరా? దొరికేది కండ్ల నీళ్ళు జల జల కారుతుండగ" అన్నడు బాబు

"అయ్యా ఏడవకే నాకూ ఏడుపు వత్తంది నేను చదువుకుంటా !మంచి ఉద్యోగం వత్తది మీ అందరిని బువ్వపెట్టిసొత్త తండ్రిని ఓదార్చి కండ్ల నీళ్ళు కండవతో తుడిచిండు బాలు బడేందో! చదువేందో! నొకరెటోస్తదో! బాబుకు కోడుకు మాటలు సమజ్ కాలేదు

అది ఆదివారం సాయంత్రం నాలుగు గంటలైంది అంబేడ్కర్ హాల్ ముందు బాల కార్మికులు బడికి రావాలని ప్రదర్శన జరుపుతండ్రు గిరి కళానిలయంవాళ్ళు టెంటుకింద మైక్ చప్పుడు వినపడతుంది చిన్నలు, పెద్దలు అక్కడ గుంపుగా జమయిండ్రు అందరు చేతిల్లో కరపత్రాలు చదువుతండ్రు ఆ కరపత్రం బాలు చదివిండు బాలు మనస్సు పట్టరాని సంతోషం పరవళ్ళు తొక్కింది

"నేను...నేను చదువుకుంటా" పక్కపిల్లవాడితో బాలు సంతోషం పట్టలేక చెప్పిండు

"మధ్యాహ్న బోజనంకూడా పెడ్తరటగా, నెలకు వందరూపాయల స్కాలర్ షిప్ కూడా ఇస్తారటగా!" అన్నాడు ఓ పిల్లవాడు ఇదిగో ఈకరపత్రంలోరాసుంది, చూపుతు అన్నాడు ఆ పిల్లవాడు

"బాలబాలికలు పని చేసుకుంటూనే చదువుకోవచ్చు చదువుకుంటూనే పనిచేసుకోవచ్చు! ఈ పధకం బాగుంది అన్నాడో పెద్దమనిషి కరపత్రం చివరి దాకా చదివిండు బాలు బాలు మనస్సు రెక్కలు విప్పిన తెల్ల పావురంలా కేరింతలు కొట్టింది రేపటినుంచి నేను బడికి పోత నేను బడికి పోత అంటూ పెద్దగా పాటికేసేసిండు బాలులో ఎక్కడలేని సంతోషం ఎగిరిగంతేసిండు మనస్సు ఉప్పొంగి సిందేసింది భవిష్యత్తు ఆకాశంలో విహరించిండు బతుకు మీద ఆశ మొదలైంది

"గిరి కళాబృందం వాళ్ళ ప్రోగ్రాం మొదలైంది" పాటల పల్లవి జోరుగా జనం చెవుల్లో గాలి తరంగాలై వీస్తుంది

"బాలకార్మికులు రండి బడికి పోదాంలెండి! పాటని అబృందం గొంతెత్తి పాడటం ఆరంభమైంది పిల్లలు పెద్దలు కూర్చోని వింటున్నరు ప్రోగ్రాంమధ్యలో మైక్ అందుకొని గిరిగారు "బాలకార్మికులైన వారు మాత్రమే తమ పేరు నమోదు చేయించుకోవాలని బడికి వచ్చె పిల్లలకు విజ్ఞప్తి !అంటూ ప్రకటనలో చెప్పిండు బాలు తన పేరు కూడా నమోదు చేయించుకుండు ఇంటికిపోయి అమ్మ అయ్యతో ఈ సంగతి చెప్పిండు బాలు తల్లిదండ్రులు ఎంతో చింతపడిండ్రు కొంతలో కొంత సంతోసించిండ్రు ఇప్పడు వీడు చదివి గొప్పవాడవుతాడని మనస్సులో దీవించిండ్రు

• • • • • •

గణ గణ మని బడి గంట మోగింది బర బరమని పిల్లలు పరుగున బడికి అత్తండ్రు చిన్నా పెద్దా అందరు ఓ 40 వరకు పిల్లలు బాల బాలికలుంటారు అది బాలకార్మికుల బడి, ఆ బడికి సుజాత టీచర్ క్లాస్ రూంలోకి వచ్చింది పిల్లలందరు నమస్కారం పెడుతూ నిలుచుండ్రు ప్రతినమస్కారం పెట్టి సిడౌన్ అంది హజరు తీసుకొని పాఠం ప్రారంభించింది

టీచర్ పుస్తకం తెరచింది ఈ రోజు మనం చెప్పకునే పాఠం పేరేమిటి పిల్లలని అడిగింది

"టీచర్ మూడు చేపలకథ" అన్నది ఒక అమ్మాయి

" సరే మన పాఠం ఇలా ఉంచండి " మీలోని ఏవరికైనా కథ చెప్పటం వచ్చునా? ఎవరన్నా నిలబడండి అంటూ నిలబెట్టింది టీచర్

" నీకు ఏదైనా కథ వచ్చునా వస్తే చెప్పు అంది

" రాదు టీచర్ నాకు కథ చెప్పటం "

" ఏదైనా పరవలేదు నీకు తెలిసిన కథ ఒకటి చెప్పు "

" తలాడించిండు బాలు " గట్లనేనన్నట్లు అంగీకరిస్తు

బాలు తరగతిలోని పిల్లలందరికంటే పెద్దవాడు చాలా తెలివైన పోరగాడు తన గతాన్ని తన కథగా స్వగతంగా చెప్పాలని మనస్సులో ఉంది నిర్ణయం మనస్సులోనే దాచి కథని చెప్పటం మొదలుపెట్టిండు పిల్లలందరు నిశ్శబ్దంగా ఉన్నరు శ్రద్దగా వింటున్న వాళ్ళవాల్లందరు బాలు మొఖం వైపు చూస్తుండు టీచర్ ఊ ఊ అంటూ ఊకొడుతుంది ఇంతసేపు చెప్పిన కథను పిల్లలందరు కథే అనుకుంటున్నరు టీచర్‌కు మాత్రం ఆ కథ బాలుదేనని అర్థమైపోయింది

• • • • • • • • •

టీచర్ సుజాత కండ్లల్లో నీళ్ళు తిరిగాయి బాల కార్మికుల జీవితాల వెనుక ఇంత ఆత్మగోస ఉందని గ్రహించింది బాలు ఆత్మగోస ఆకాశమెత్తు భూగోళమంత అవదులు లేనిది అని మనస్సులోనే అనుకుంది ఈ బాలు జీవితం వెనుక ఇలాంటి సాద రోద వెతలున్నాయని ఆమె ఎప్పుడూ అనుకోలేదు

సుజాతకు మనస్సు కలికలి అయింది మనస్సు ఆలోచనలతో బరువెక్కింది ఏదో ఈ బాలు బాధను భరించలేని ఆవేదనను గురిచేసింది

గణ గణమని బడి చిట్టి కొట్టారు బడి గంట మోగిన సాక్షిగా తన మనస్సులోనే ప్రతిజ్ఞ చేసింది

తన జీవితం ఈ బాల కార్మికుల కోసమే పని చేస్తానని, తను త్యాగమూర్తిని కావాలని మరో మదర్‌థెరిస్సాలా కంకణం కట్టుకొని పని చేస్తానని శపథం చేసింది పిల్లలందరు వెళ్ళి పోయారు క్లాస్‌లో కుర్చిపై ఒక్క సుజాత కూర్చుని ఉంది

"టీచర్ టీచర్ " పిలిచింది అంటెండర్ రమ

ఆ గొంతు విని ఆలోచనలోంచి ఉలిక్కిపడింది సుజాత! ఆ ఆంటూ చూసు ఎదురుగా.

" బడి చుట్టీ కొట్టి ఐదు నిమిషాలైంది మేడమ్ " అంది రమ

" టిఫిన్ బాక్స్ అందించి భోజనం తింటారా " అంది అంటెండర్

" ఆ వాటర్ బాటిల్ ఉంది తీసుకురా అంది టీచర్

" ఇల్లే బడిగా ఎంచింది సుజాత టీచర్? జీవితమే పిల్లల సేవకోసం అంకితం చేస్తానంది బడి ఇల్లు అంతా తానై ముందుకు సాగింది ? సుజాత టీచర్ బాలకార్మికుల బతుకు కోసం దీక్షపరురాలైంది

("విశాలాంధ్ర దిన పత్రిక " ఆదివారం 2002)

బతుకు బడి

ఖమ్మం బస్టాండు నుండి బస్సు బయలు దేరడానికి సిద్ధంగా ఉంది అది ఖమ్మం డిపోకు చెందిన మహబూబాద్ లోకల్ బస్సు

" రామూ మీ ఊరి లోకల్ బస్-ప్లాట్‌ఫాంమీద రడీగ ఉంది" అంటూ రాము మిత్రుడు సారయ్య బస్సు వైపు చూపించాడు

రాము ఖమ్మంలో (ఎస్సార్ & బీజీ ఎన్నార్) డిగ్రీ కాలేజీలో బి.ఎ ఫైనల్ పూర్తి చేసుకొని తన మొత్తం లగేజీతో యింటికి బయలుదేరాడు ఒక నంచి , ఒక చపకబారు నూటికేసె , పక్క బట్టల ప్యాకేజి సర్దుకొని సారయ్యతో కలిసి బయల్దేరాడు తోవలో వారికి వారి క్లాసుమేటు శ్రీనివాసరావు కలిసాడు ముగ్గురు మిత్రులు కల్సి బస్టాండుకు చేరుకున్నారు శ్రీనివాసరావుది ఖమ్మం ప్రక్క గల పల్లెనే ! సారయ్యది రాము ఊరికి దగ్గరి 'ఊరే

ప్లాట్‌ఫాం మీద ఉన్న "బస్సులోకి ఎక్కి తన సామానంతా సర్దాడు రాము తనకు సారయ్యకు చెరో సీటు మీద టవలు బ్యాగ్ పెట్టిసీట్లు రిజర్వుచేశాడు. బస్సుదిగి శ్రీనుతో వెళ్లవస్తాను అని చెప్పి మరోసారి షేక్‌హండ్‌తీసుకున్నాడు. కదలబోతున్న బస్సులోకి గబగబా ఎక్కాడు రాము సారయ్య రాము ననునరించాడు

బస్సుకదలడంతో రాము ఆలోచనలు కదలడం ఆరంభమైంది డిగ్రీ కాలేజీ మూడేళ్లు పూర్తి కావడంతో జీవితంలో మరో ఘట్టం గడిచిపోయింది ఈపొర సమాజంలో తానూ ఒకపొరుడిగా గౌరవం పొందడానికి ఈ చదువుకున్న కాలం ఎంతో ఉపయోగపడింది

కాలేజీ సమస్యలు జీవితసమస్యలు రెండూ వేర్వేరు. కాలేజీ సమస్యలు బాధాకరమైనవి జీవిత సమస్యలు దుఃఖదాయకమైనవి జీవితం తో పోల్చితే కాలేజీల్లో అనుభవించిన సమస్యల్లో బాధల్లో ఒక అనందంకూడా ఉంది, తన జీవితంలో నిండా సమస్య లు చీకటి విషాదం తప్ప అనందం ఎక్కడిది అనందంగా అనుభవించే కాలేజీ బాధల జీవితం పూర్తి చేసుకొని తాను తిరిగి జీవిత దు ఖాల్లోకి ప్రవేశించడానికి ఇంటికి బయలుదేరుతున్నాడు నిజజీవితంలో మర్చిపోయిన ఆనందం కాలేజీ జీవితంలో ఎంతో కొంత ఈ మూడేల్లురుచి చూసాడు తాను ఇక అందంతా తన జీవితంలో గతంగా మారబోతున్నది ఇక ఇవన్ని మరచిపోవలిసిన మరచిపోలేని జ్ఞాపకాలు, స్నేహలు ఎందుకో రాము కళ్లల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి

బస్సు వేగం అందుకుంది రాము కాలేజీ జ్ఞాపకాల అనంద విషాదాల స్థానాన్ని అతని కుటుంబ జ్ఞాపకాలు ఆక్రమించడం మొదలైంది అతని మనస్సులో ఇంటికిచేరుతున్నాని అనందం లేదు తిరిగి మళ్లీ అదే పాత జీవితంలోకి ప్రవేశించాలనే బాధ అతన్ని తొలచివేస్తోంది ఇంటి దయనీయ పరిస్థితులు, అక్కడిచిన్న నాటి జ్ఞాపకాలు సినిమా లీలు వలె ఒక్కొక్కటి జ్ఞాపకం వస్తున్నాయి

బస్సు నయాబజార్ దాటి నాయుడు పేట దాటి పాలిమేరలు దాటింది మట్టి రోడ్డుపై కుదుపులతో బస్సు అదిరిపోతోంది బస్సులోని జనం అతలాకుతలం అవుతున్నారు రాము ఆలోచనలు తెగిపడుతున్నాయి అయినా తన ఆలోచన తనదిగానే ముభావంగా ఉన్నాడు రాము జనం అరుపులు, బస్ హారన్, ఎదురొచ్చే ఎడ్లబండ్లు, బస్సు స్లో కావడం స్పీడందుకోవడం అన్ని రొటీన్‌గా జరిగిపోతున్నట్లుగా రాము చిన్న నాటి విషయాలు అక్కడి పరిస్థితులు గుర్తుకు వస్తున్నాయి ఎవరూ చూడకుండా ముఖం తుడుచుకున్నట్లుగా చేసి దస్తీతో కళ్ళు తుడుచుకున్నాడు రాము

రాముది ఒక పల్లెటూరు పల్లెటూరి జీవితాలుకొందరికి ఆనందంగా కన్పిస్తాయి రాము పల్లె జీవితాన్ని ద్వేషించే ఆనవిష్కించుకునే పరిస్థితుల్లో పుట్టిపెరిగాడు పల్లెల్లో కొందరి ఆనందం, అధికారం కోసం ఎందరి జీవితాలు బలి పశువులై , బానిస బతుకులవుతాయో ఎందరికి తెలుసు.

రాము వారి పల్లె మొదటి పౌరుడు పెద్దారెడ్డి గ్రామ పెత్తందారు ఆ ఊరికి సర్వం సమస్తం అతడే. పల్లె అభివృద్ధి కింద లెక్కలు నమోదవుతాయి అతని అనందమే ఎల్లెజీవితాలు స్వర్గధామాలుగా కీర్తించబడ్డాయి. అతనికి ఎదురులేదు అతడు అడింది ఆట పాడింది పాట అతని పేరు వింటే రాము రక్తం సలసల మరుగు తుంది

రామును బలవంతంగా పాలేరుగా మార్చింది అతడే దోక నెంతో కొట్టి ఒకకాలు విరగొట్టింది అతడే చదువుకునే రాము క్లాసులో ఫస్టొస్తే పట్టుబట్టి మళ్ళీ బళ్ళో చేరకుండా చేసింది అతడే అసలు అఆ ల వద్దే అవతలికివెళ్ళ గొట్టాలని శతవిధాల ప్రయత్నించింది అతడే

పెద్దారెడ్డికి రెండు వందల ఎకరాల భూమి ఉంది అతని మాట మీరితే ఆ వూరిలో ఎవరైనా ఏదో రకంగా అతని కత్తివేటుకు గురికాకుండతప్పదు పెద్దారెడ్డికి పెద్ద గడీ ఉంది గడీ చుట్టూతా గ్రామం ఉంటుంది మధ్యలో గడీ, గడీ మధ్యలో పెద్దారెడ్డి కుటుంబం గడీ ఏడెనిమిది ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది చుట్టూ రాతితో రాతికన్నా గట్టిగా ఉన్న మట్టితో ఎంతో ఎత్తైన ప్రహరీ గోడ అది కట్టించి ఎన్ని వందల ఏండ్లయిందో కానీ యిప్పటికీ చెక్కు చెదరకుండా ఉంది తరతరాలుగా ఆ వంశం ఆ ఊరిని ఆ గడీని పరిపాలిస్తూ వస్తూన్నారు గ్రామ పంచాయతీలు రావడంతో అతనికి ఎత్తనం సర్పంచ్ అనే పదవి రూపంలోకి ఒదిగిపోయింది

రాము ఊరిలో ఎన్నో వాడలున్నాయి కురుమ గొల్లవాడ, గౌడవాడ, మిట్టవాడ, కాపువాడ, రెడ్డివాడ, ఇలా అయాకులాల వాడలు గడీ చుట్టూరా ఊరు కప్పకొని ఉంది వారంతా మంచి నీటికోసం ఊరి బయటపొలాల కాడిమోట బావుల దగ్గరకు రెండుకిలోమీటర్లు నడిచి వెళ్లాలి ఆ ఊరికి కరెంటు లేదు వీధి థీపాలు అసలే లేవు అయితే అయిదారు ఆగ్రకులాల యింట్లో కరెంటు దీపాలు వెలుగుతుంటాయి ఆ ఊరికి ఆనుకొని కొన్ని లంబాడి గిరిజన తండాలు

ఆ ఊరికి రెండు కిలోమీటర్ల దూరంలో మాలవాడ మాదిగవాడ, ఒకదాని తర్వాత ఒకటి కన్ని ఉన్నాయి ఊరి నుండి వెలివేసినట్లుగా ఉంటాయవి దూరం నుంచి చూస్తే ఆ రెండు వాడలు ఒక చిన్న పల్లెలా కనపడుతుంది కాని ఆక్కడి పరిస్థితులు, చూస్తే అది పల్లెకాదని మాల, మాదిగల వెలివాడలని ఇట్టే తెలిసిపోతుంది

చిన్నచిన్న గుడిసెలు కొన్ని గుడిసెలు పైకప్పలు లేచిపోయాయి కొన్ని పైకప్పలు లేక పెండెలు వాసాలు పిల్లల పక్కటెముకల్లా కనపడుతుంటాయి కొన్ని తాటాకుల గుడిసెలుకొన్ని గడ్డితో కప్పినవి, కొన్ని తడకల గుడిసెలు కొన్ని కొన్ని ఇండ్లు, గోడలు పడిపోయినవి కొన్ని, వడిపోయేవి కొన్ని.

తిట్టడానికి తప్ప ఆ వాడలకు అగ్రకులాల వారు రారు పనికొసం, పాలెర్లకోసం, కూలీల కోసం, ఇతర కులాలవాళ్ళు మాత్రం వస్తూనే ఉంటారు ఆ వాడలకు అరే, ఒరే, అసే, ఒసే, అనే పేర్లు తప్ప అసలు పేర్లు పెట్టి పిలవడం తక్కువ

ఆ ఊరికి ఒక పెద్ద చెరువు, మరో చిన్న చెరువుతో పాటు ఎనిమిది కుంటలు (చిన్న చెరువులు) ఉన్నాయి నలగ్గా వర్షాలు పడితే అవన్ని నిండుతాయి వరి, మొక్కజొన్న , పెసరు, కంది, ఉలువ, మిర్చి, పొగాకు అనుములు, నువ్వులు, వంటి పంటలు పండిస్తారు. ఆ ఊళ్ళో నూటికి డెబ్బయి మంది వ్యవసాయ కూలీలు, నూటికి పది మంది ఇతర వృత్తులు నూటకి ఇరవై మంది వ్యవసాయదారులు

రెక్కాడితెకాని డొక్కాడని ప్రజలే ఎక్కువ ఆ ఊళ్ళో రోగం నొప్పికి ఒక చిన్న ఆర్.యం.పి. ఐనా లేని గ్రామ సీమ అది ఆ ఊరి వెలివాడలోనే రాము పుట్టి పెరిగింది.

దేవయ్యా ఎల్లమ్మ దంపతులకు ఆరుగురు సంతానం. ముగ్గురు ఆడపిల్లలు పెద్దవారు. మగపిల్లల్లో పెద్దవాడు భద్రయ్య, రెండవ వాడు రాము ఆడపిల్లలందరికి పెండ్లిలై ఆత్తగారింటికి వెళ్ళిపోయారు. ముగ్గురు మొగ పిల్లలు పనిలో తండ్రికి చేదోడు. దేవయ్య ఎల్లమ్మలది వ్యవసాయకూలి కుటుంబం దేవయ్య పాలేరుగా జీతం ఉంటే ఎల్లమ్మ కూలి పని చేస్తుంది

ఆడుకొని దుమ్ము కొట్టుకొని ఇంటి కొచ్చిన రామును ఎల్లమ్మ ప్రేమగా పిలిచి పెసరు కాయలు చేతిలో పెట్టింది అవి గబగబ ఒలుచుకొని తినేసి, కాళ్ళు చేతులు ఆదరబాదరగా కడుక్కున్నాడు " అమ్మా బువ్వ పెట్టు" అంటూ మారం చేసాడు అరెల్ల రాము ఎల్లమ్మ శరీరం జ్వరంరాబోతున్నట్టుగా వేడి ఉంది

" ఈ పూట పెసరు కాయలే బువ్వరా గడుక పొద్దామంటే జొన్నలు లేవు ఎం చేయాలేరా" వేదనగా బుజ్జగించింది ఎల్లమ్మ, రాము అంట్లు కుండలన్ని గడుక తోసం దేవులాడాడు గడుక (సంకటి) లేదు కాని గడుక మాడుచెక్కకుండ అడుగున కన్నించి దాన్ని గీకి ఇయ్యమని తల్లిని అడిగాడు కషికతో మాడును గీకి ఇచ్చింది ఎల్లమ్మ. దాన్ని రొట్టిముక్కల్లా తిన్నాడు రాము

దేవయ్య భద్రయ్య ఇద్దరు పని నుండి ఇంటికి రావడంతో ఏమైనా చేతులో పెడతారేమోనని ఆశగా ఎదురెల్లాడు రాము. వాళ్ళు వట్టిచేతులతోనేకాక మట్టిచేతులతో వచ్చారు. తండ్రి ముఖం చూసి కట్టుకున్న పంచె గుడ్డల గాని ఏమైన ఉన్నాయెమో నని వెతికాడు ఏమి దొరకలేదు

అంపులకాడ కాళ్ళుచేతులు కడుక్కోని వచ్చి గుడిసెలో కూలబడ్డాడు దేవయ్య. గత వారం రోజులుగా దేవయ్యమనస్సులో అదే విషయం కదలాడుతుంది కాని ఊర్లోళ్ళు ఉరుకుంటారా అని తల్లడిల్లి పోతున్నాడు. బడి పిల్లలకు పగటి పూట పాలు, ఉక్కా (ఉప్మా) ఇస్తున్నారట రామును బడికి పంపితేఒకపూటైనా కమ్మటి తిండి దొరుకుతది కొడుక్కు. ఎల్లమ్మకు అదే విషయం చెప్పాడు "బడికి పోవుడు" అనగానే రాముకు ఎంతో సంతోషం కలిగింది బడిలో సార్లు ఉంటారట చదువు చెప్తారట, మంచిగ కమ్మగా మధ్యాహ్నం పాలు , ఉక్క పెడతారట

" అయితే మన మాదిగోళ్ళు చదువు కొనేటోల్లు ఎవలు లేరు బిడ్డా" అంది ఎల్లమ్మ

ఆవేదనగా రామును బడికి రానిస్తారో లేదోనని ఆమె భయం ఒంట్లోని చలికన్నా దొరభయం అమెను వనికిస్తోంది

" మన కులపోల్ల పిల్లగాల్లు ఎవరు లేరుకదా-రామును బడికి రానిస్తార మలా" అనుమానంగా అడిగింది ఎల్లమ్మ.

" అది సర్కారు బడి ఎందుకు రానియ్యరే' ! అమాయకంగా అడిగాడు రాము

" అట్లగాదు బిడ్డ అక్కడ దొర అన్నట్టు జరుగుతది ఒద్దంటే ఒద్దు ఔనంటే ఔను' "బడిలో ఇచ్చే పాలు ఉక్క ముందు దొర పెత్తనం ఏపాటి అన్నట్టుగా ఉంది రాము స్థితి వాడి చిన్న బుర్రలో పాలు ఉక్క తప్ప మరేమి కన్పించడం లేదు అవి ఎన్నోన్నో రూపాల్లో కలలోగా వచ్చి మురిపిస్తున్నాయి వేరే ఆలోచనే రావడం లేదు అమ్మా. నాయనా ఆకలి అనే మాటలు మరచి పాలు ఉక్క అంటు మనస్సులో ఐపించాడు రాము

రేపు పోవాలే బడి ఎట్ల ఉంటుందో చూడాలే రేపే ఉక్క తినాలే పాలు తాగాలే ఆ పూటకు " కలి" లేదు " గంజి" లేదు అందరు ఆకలితో నిద్రకు ఉపక్రమించారు కుక్కి మంచంలో ఎల్లమ్మ చిన్న కొడుకును వేసుకొని పడుకుండి రాము భద్రయ్య దేవయ్య చినిగిన చాపలో ఒకరు, జనుఎ తట్టు నంచిపై ఒకరు, మరొకరు పాత బొంతలో పడుకున్నారు

రాముకు ఆకలితో నిద్రరావడంలేదు ఉక్క, పాలు ఎలక, బలఎం, సారు చెప్రాసి, పిల్లలు అందరిని చూసి, ఆనందం పొందాలి ఎపుడు తెల్లారుతుందా అని చూస్తున్నాడు కొక్కరకో కో అని కోడి కూసింది పిట్టలు కిచకిచమని అరుపులు ప్రారంబించనేలేదు రెండో కోడి కూసి నరికి లేచి కూర్చున్నాడు రాము. ఆ వాడ వాళ్ళు ఆప్పటికే లేచి పనుల్లో పడ్డారు ఇంకా తెల్లవారలేదు. ముసి ముసి చీకటిగా ఉంది ఎల్లమ్మ రాత్రంతా జ్వరం నొప్పులతో అటూ ఇటూ పొర్లుతూనే ఉంది.రాత్రి తిండి లేకపోవడంతో నిస్సిత్తువగా ఉంది లేద్దామన్నా లేవలేక అలాగే పడుకుని ఉంది.

పిడకబొగ్గుతో నోరు కడుక్కుని బుడబుడ నీళ్ళు పోసుకుని , స్నానం అయిందని పించుకున్నాడు రాము పలక కోసం మారం చేస్తే ఎప్పడో అన్న కోసం కొన్న పలక సూరులోంచి తీసి ఇచ్చాడు దేవయ్య అది బాగా పోగనూరింది ఎర్రెబాసింది పీసుపెట్టి దాన్ని తోముకున్నాడు రాము భద్రయ్య కొనం దేవయ్య పలక కొనిచ్చినా వారంరోజులైన పోకముందే అక్కడి అవమానాలు భరించలేక నేను పోను అంటూ మారం పెట్టాడు భద్రయ్య దొర అంతకన్నా ముందే వనికోనం భద్రయ్యను వంపుమని ఎాచ్చరించే ఉన్నాడు విది లేక ఆశలు చెల్లాచెదురైనాయి వీడైనా చదువుకుంటే బాగుండుననుకున్నాడు రాము ఆరాటం చూసి దేవయ్యలో ఆశలు చిగురించాయి గబగబా ముఖం కడుక్కోని జీతం పనికి వెళ్ళిపోయాడు దేవయ్య. ఆ వెనకే భద్రయ్య నడిచాడు

ఇంకా పొద్దెక్కడం లేదని రాముకు తొందరగా ఉంది ఇరుగుపొరుగు ఇల్లకు ఎదో పని ఉన్నట్లుగా పరుగులు పెట్టడం మళ్లి పోద్దుచూసి ఇంటికి రావడం అదే ఎని రాముకు.

ఒక్కసారి అవాడ కుక్కలు బౌ....బౌ మన్నాయి రాము అటుచేసి చూసిండు ఎందో అల్లరి అని అంత జ్వరంతోను ఎల్లమ్మ దిగ్గున లేచింది గుడిసె లోంచి తొంగి చూసింది. సంకల పిల్లవాడు భయంతో ఏడుపందుకున్నాడు

పెద్దరెడ్డి తల్లి మునలి దొరసాని చత్రి (గొడుగు) పట్టుకొని కాళ్ళ కడియాలు గజ్జెలు గల్లర గల్లర అని లయ చేస్తుండగా కర్రతో కుక్కల్ని అదిలిస్తూ ఆడవులిలా ఆ వాడమీద పండింది

"ఓరి ఎల్లిగా! యింకా తెల్లారలేదురా! నీ తల్లిని గాడిదలు దెం " అంటూ నోటినిండారా బండ బూతులు లంకించుకుంది పెద దొరసాని

ఎల్లయ్యది రాము పక్క గుడిసెనే ఎల్లయ్య రాము పెదనాన్నే దొరసాని ఆ గొంతు అధికారం, చూసి రాము నివ్వెరరపోయాడు పెదదొరసాని ఎపుడో గాని యిల్లా ఆ వాడకు రాదు వచ్చిందంటే ఎవరికో మూడిందన్న మాటే ఆవాడంతా గజగజలాడి పోతుంది

" బాంచెన్ మీరేవచ్చిన్రా పెదదొరసాని పిలిపిస్తే మేమే వస్తుంటిమి గదా" అని అందకు వంగి వంగి దండాలు పెడుతున్నారు అవేవి వినపడనట్టుగా ఎల్లయ్య యింటి ముందు దాకా వచ్చి నిలబడింది "అరే ఎల్లిగా ఇంత పొద్దెక్కినా యింకా నిద్ర మత్తు బిగలేదురా లంజా కొడుకా రారా! అంటూ గద్దించింది ఆ అరుపుతో ఎల్లయ్య యిల్లుతో పాటు ఎలమ్మ ఇల్లూ అదిరిపోయింది

పాలేరు ఎల్లయ్యకు జ్వరం మూసిన కన్ను తెరవలేదు దొరసాని గొంతు విని మూక్కుతూ మూల్గుతూ గుడిసెలోంచి వణుక్కుంటూ బయటికి వచ్చాడు

" అమ్మా ! అయ్యా! బాంచెన్ అంటూ జ్వరంతో వణుకుతున్న చేతులు జోడించి దండం పెడ్తున్నాడు ఎల్లయ్య భార్య పాపమ్మ దొరసానికి రెండు చేతులు జోడించి దండం పెట్టింది

" దొర్లాని నీ బాంచెన్ " కాల్లుమొక్కుత ఆయనకు రాత్రి నుంచి బాగ జ్వరం పెయ్యి (ఒళ్ళు) పచ్చి వుండుతీరైంది" అంటోంది పాపమ్మ.

అంతలోనే దొరసాని వెంట వచ్చిన మల్లిగాడు గుడిసెలోకి వెళ్ళి చూశాడు. పక్క బట్టలు వేసినవి వేసినట్టుగానే ఉన్నాయి

" నీకు జ్వరం వస్తే మరి నీ పెండ్లాన్ని పంపలేదేం రా! అంటూ " ఏందే లంజే కావురమచ్చినాదే నువ్వన్న రాలేదేమే" అంటూ బండ బూతులు తిట్టింది

ఆ తిట్లు భరించ లేక ఏం చెప్పాలో తోచక పాపి పని అలానే వదిలేసి ఏడ్చే పిల్లల్ని నాలుగంటించి గబ గబా దొరసాని కన్నా ముందు పరిగెత్తింది పాపమ్మ ఎల్లమ్మ యారాళ్ళు

దొరల,దొరసానుల తీరే అంత అని గుటకిళ్ళు మింగింది ఎల్లమ్మ. తిట్టుకుంటూ దొరసాని ఆ వాడలోంచి వెళ్లిపోతుంటే ఎలమ్మ పమ్మయ్య అని నిట్టూర్చి చేతులు తుడుచుకొని చిల్లర ఖైనలు బొడ్లో (రొండికి) చెక్కుకొని జ్వరంతోనే బలవం కొనుక్కొద్దామని బయలుద్దేరింది

ఎల్లమ్మ ఊళ్ళోకి కాకుండా పక్కనున్న 'గార్ల' ఊరికి బయల్దేరింది వాళ్ళ సరుకు, సామాను కోసం 'గార్లకే వెళ్తుంటారు గార్లకు ఒక చరిత్ర ఉంది గొప్ప పేరు గాంచిన దాశరథి కవి రచయిత సోదరులు పుట్టిన ఊరు గార్లేనట! ఆ ఊళ్లో బలవం కొన్నుని ఎలమ్మ యింటికి చేరేసరికి బడివేళ దాటి ఎంతో సేపై పోయింది

తల్లికోసం ఆశగా ఎదిరి చూస్తున్న రాము పెరండ్లలోంచి అమ్మ రావడం చూసి ఎదురు పరిగెత్తాడు రామును తీసుకొని ఎల్లమ్మ బడివైపు నడిచింది చినిగిన నెక్కరు మాసిపోయిన బనీను కిందికి ఎక్కిస్తూ తల్లి వెంట పరుగు నడకతో గబగబా నడిచాడు రాము రాము చేతిలో వలక పగిలి పోతుందేమోనని తల్లే వలక పట్టుకొని ముందు నడుస్తోంది

ఎల్లమ్మకు బడి దగ్గర పడుతున్న కొద్ది సంకోచం ఎక్కువ కాసాగింది తాను బలంఎమైతే కొనుక్కు వచ్చింది కాని సారు బడిలో ఏమంటడో తీసుకుంటడో లేదో దొర్సానితీరు బట్టి తిట్టి పంపిస్తడో, బలపం ఎందుకు కొన్నవు బలపం కూడ మైల పడ్డదంటడో ఏమో , ఊరి పిల్లగాన్లు ఎంత ఎక్కిరిస్తరో

బడి దగ్గరవుతున్న కొద్ది ఎల్లమ్మ కాళ్ళలో వణుక మొదలైంది గొంతులో ఏదో బిగబడ్డట్టు భయమౌతుంది పెద్దోన్ని బడికి తీసుకు పోయినప్పడెదురైన సంఘటన గుర్తొచ్చి అడుగు ముందుకు వడడం లేదు న్నవా తప్పి వడిపోతున్నట్టుగా అన్పిన్తుంది ఏం అడుగుతడో ఏం మాట్లాడాలే నాతేం మాట్లాడ వస్తది యింటకి వాపసు పోతే ఎంత మంచిగుండునని ఆలోచనలో వడింది ఎల్లమ్మ చెట్టు నీడకు కాసేపు అగి ముఖం తుడుచుకుంది

రాముకు తల్లి ఆలోచన లేమి తెలియవు చెట్టునీడ ఎందుకు ఆగిందో తెలియదు. "పోదాం పాయే" అంటూ చింగులు గుంజుతూ తొందర పెట్టాడు రాము కమ్మటి పాలు,ఉక్క, అందరితో మంచిగ ఆడుకొవచ్చు సారు మంచి ఆటలు ఆడిస్తడు అని ఏదేదో ఊహిస్తున్నాడు రాము

రాము ఆరేళ్ళ చిన్ని బుర్ర ఏదేదో ఆలోచిస్తోంది "చదువుకుంటేనే పాలు,ఉక్కా యిస్తారట. అందరికి ఎందుకివ్వరు? సదవకపోతే కొడుతరో కొడ్తె కొట్టని గని సదువుకోకపోతే ఉక్క పాలు బందుపెడ్తరేమోనని ఆందోళన మొదలైంది "

" అమ్మా బడికి పోకపోతే పాలు ఉక్క ఎందుకు పెట్టరే" ! అంటూ అడిగాడు రాము. తల్లికి మాత్రం ఏం తెలుసు " ఏమోరా , ఒర్రియ్యకు అని సారు వేసేప్రశ్నలకు ఏం జవాబులు చెప్తాలో పరీక్షలకు భయపడే పిల్లలా అయిపోయింది ఎల్లమ్మ. ఇయ్యాలనైనా నాయన బడికి రాకపాయె ఆయనకు ఏడ తీరిందని మళ్ళి తనే జవాబు చెప్పకుంది ఎల్లమ్మ.

బడి దగ్గరైంది పిల్లలు అందరు కల్సి ఏదో వల్లిస్తున్నారు చెప్రాసి కూడా సార్ లాగా బరిగె(బెత్తం) పట్టుకొని అటూ ఇటూ తిరుగుతున్నాడు ఇంకోసారు చేతిలోనూ బెత్తం నిగనిగమెరుస్తుంది, ఎవరో లేచి ఒంటేలుకు వేలు చూపించాడు ఇప్పడే పోయివచ్చిదంటూ చిన్నగా ఒక్కటిచ్చాడు టీచర్ భయంతో నెక్కర్లోనే ఉచ్చపోబోసుకున్నాడా పిల్లవాడు

రాము అందతా చూశాడు గుండెలు గబగబా కోట్టుకోన్నాయి తన నెక్కరు కూడా తడిచిందేమోనని ముట్టి చూసుకున్నాడు ఎల్లమ్మ ఏమీ అడగలేక అలాగే నిలబడిపోయింది

ఏందన్నట్టు బెత్తంతో చెప్రాసి (అటెండరు) ఎల్లమ్మ దగ్గరకు వచ్చాడు తల్లీపిల్లలిద్దరూ బెదిరిపోయారు "ఏంది?ఏంగావాలె? " అని మర్యాదగానే అడిగాడాయన

కొంచెం ధైర్యం చేసుకొని నోరు తెరిచింది ఎల్లమ్మ.

" గీన్ని బడికి తోలిస్తమనుకుంటున్న 'బాంచెన్' అంటూ దండం ఎట్టింది

" నేను చప్రాసిని సార్‌కు చెప్పి పంపిస్త ఉండు" అటెండర్ సార్ దగ్గరికి వెళ్ళాడు ఆ సారు క్లాసు రూంలో ఉన్న సారుకేసి చూపుతూ అటెండర్‌కేదో చెప్పాడు అటెండర్ వాలని తీసుకొని పెద్దసారుకు పరిచయం చేశాడు

"దండాలు బాంచెన్ గీపోరగాన్ని బడిలకు తీస్కోన్రి బాంచెన్ పాలు ఉక్క పెడ్తరట గద బాంచెన్" ఆ మాట చెప్పడానికి మనసులోఎన్నిసార్లు గుణికుందో ఎల్లమ్మ అంత బెరుకు బెరుకుగా ఉంది

" ఏ ఊరు"

" ఈ ఊరే బాంచెన్ మాల మాదిగ గూడెం కాల్మొక్త మా పోన్ని బడిలకు తీసుకోన్రి'

అడ్మిషన్ ఫాం తీసుకొని నింపడం ప్రారంభించాడు పెద్దసారు అది ఇద్దరు సార్లున్న బడి అక్కడ అయిదో తరగతి దాకా సాగుతుంది క్లాసు పిల్లలు సారు తమ వైపు చూడ్డంలేదని ఎవరి గోలలో వాళ్ళు పడ్డారు ఫారం పూర్తి చేసి ఎల్లమ్మ వేలి ముద్ర వేయించుకున్నాడు

" నర్సింలూ రాముతీసికొని బయట కూర్చోబెట్టు" అన్నాడు ఎద్దసారు కృతజ్ఞతాపూర్వకంగా ఎల్లమ్మ మరోసారి రెండుచేతులు జోడించి దండం పెట్టింది జ్వరంతో వణుకుతూ సారు కాళ్ళు పట్టుకోబోయింది ఎందుకమ్మా అంటూ మర్యాదగా వారించాడు పెద్దసారు రాముకు అంతా కొత్త, అనక్తిగా పరిశీలిస్తున్నాడు ఆ దృశ్యాలని

నర్సింలు రామును తీసికొని బయట కూర్చున్న సారుకు అప్పగించింది ఎల్లమ్మ " నా కొడుకు సారు" అన్నట్టుగా దండంబెట్టింది ఆయన తిరిగి దండం పెట్టాడు ఎల్లమ్మ అప్రతి నమస్కారానికి తబ్బిబ్బయింపోయింది ఆమ్మకు సారూ కూడా దండం పెట్టడం రాముకు సంబ్రమంలో పడేసింది ఇటు పక్కన కూర్చో అంటూ సారు తన ముందే కూర్చోబెట్టుకున్నాడు కొత్త పిల్లల్ని బడికి అలవాటై తమంతా తాము స్నేహితుల్ని వెతుక్కునే దాకా సారు అలా తన దగ్గర కూర్చో బెట్టుకుంటాడు

" నేను పోత బిడ్డ" అని రాముకు చెప్పి నర్సింలుకు కూడా దండం పెట్టింది ఎల్లమ్మ. "ఆకలి దూపకు ఓర్వడు సారు మానోన్ని కొంచెం నూసుకోన్రి ఉక్క కొంచెం మంచిగ పెట్టున్రి" అని నర్సింలునే సారుగా భావించి బతిమాలి జ్వరంతో వణుకుతూ యింటికి బయల్దేరింది

తను భయపడ్డట్టు ఏదో జగగలేదు అన్నీ సాఫీగా సాగిపోయాయి కొత్తసార్లు వచ్చిన్రు. దండం పెడితె వాళ్ళు తిరిగి దండం పెట్టిండ్రు. ఆళ్ల కడుపు నల్లగుండ ఆ సంతోషంలో తన జ్వరం సంగతే మరచిపోయింది ఎల్లమ్మ.

రాముకు లక్ష్మయ్య సారు పలక ఎలా పట్టాలో చూపించాడు. ముందు అతలు పలక మీద రాసి ఎలా దిద్దాలో రాము చేయి పట్టుకొని దిద్దుతూ చూపాడు. నరేసన్నట్టు తల అడించాడు రాము

రాముకు రోజూ తనతో ఆడుకొనే పిల్లలెవరూ ఈ బడిలో లేని లోటు వెంటనే అర్థం కాసాగింది. తనతోపాటు అందరూ వింతగా చూస్తున్నారు. "వాళ్ళు తనకు అంతే వింతగా కనపడుతున్నారు

కొందరు పిల్లల అక్షరాలు దిద్దుతున్నారు కొందరు అంకెలు దిద్దుతున్నారు. రాముకు సారంటే భయం పోలేదు. దెబ్బకు ఉచ్చపోసుకున్న పిల్లవాడే గుర్తుకు వస్తున్నడు తనకు ఒత్తుగా ఒంటిలుకు వచ్చినట్టనిపిస్తోంది అడిగితే తననూ కొడ్తాడేమోనని భయం.

అంతలో ఎవరో ఒంటేలుకు చేయ్యి ఎత్తారు సారు సరేనన్నాడు రాముకు ధైర్యం చిక్కింది తనూ వేలు చూపాడు. సారు నవ్వుకొని వెళ్లమన్నాడు తుర్రున పరిగెత్తాడు రాము ఒంటేలుకు పోతే తొందిగానే వచ్చింది వచ్చి యధా స్థానంలో కూర్చున్నాడు రాము అక్షరాలు దిద్దుతూనే ఉన్నాడు కాని అతని మనస్సు అక్షరాల్లో లేదు ఎపుడుబెల్‌కొడ్తారో , ఎప్పడు పాలు, ఉక్క యిస్తారోనని ఎదిరి చూస్తాండు రాత్రి నించి ఏమి తినలేదు బాగా ఆకలిగా ఉంది దాహం అని చెప్తే సారు మళ్ళి నవ్వి కుండ వైపుచూపాడు కొత్తగా చేరే పిల్లలు అలవాటయ్యే దాకా యిలాగేచేస్తారని లక్ష్మయ్య ఆలోచన అందుకే కుర్రాడి చేష్టలకు లోలోన నవ్వుకుంటాడు కాని రాము ఆకలి గురించి ఆలోచనల గురించి లక్ష్మయ్యకు తెలియదు

మధ్యాహ్నం విశ్రాంతి చుట్టి బెల్ కొట్టారు పిల్లల్లో ఎక్కడ లేని హుషారు వచ్చింది. చంగున లేచి పరిగెత్తారు కొందరు. కొందరు ఒంటెలుకు, కొందరు మంచినీళ్లకు దారి తీశారు. కొందరు అనక్తిగా రాము చుట్టూ మూగారు

" నీ పేరేంది' ' ముద్దుగా అడిగారు

" రాము"

"ఎవలు మీరు"

" మాబిగోల్లం"

ఆ మాటతో ఎవరో గొల్లున నవ్వారు ర్యాగింగు కాలేజీల్లో ఉందనుకుంటారు చాలా మంది పల్లెల్లో మాలమాదిగలు పుట్టుక నుండే ర్యాగింగ్‌కు గురవుతున్నారని చాలా మందికి తెలియదు రాము అన్న ర్యాగింగుకు భయపడే చదువుమానేసాడు అలా అడిగేవారు కొందరివి అమాయక హృదయాలే అయితే వారి తల్లిదండ్రుల ద్వారా నూరిపోయబడుతున్న విషసంస్కృతి వల్ల వారు తమకు తెలియకుండానే ఈ ర్యాగింగ్ చేస్తున్నారు అలానే ఒక అమాయక కుర్రాడు "మీరు మాదిగోల్లా" అంటూ ఏదో ఆలోచనలో పడిపోయాడు ఆ మాటకు మళ్ళీ ఎవరో నవ్వారు. రాము బిక్క చచ్చిపోయాడు

" మీ నాయిన్న పేరేంది?"

"దేవయ్య"

మళ్ళీ ఎవరో అడిగారు "ఏం చేస్తడు"

" పెద్ద దొర దగ్గర పాలేరు"

అంతలో రాము చుట్టు మరి కొందరు జమయ్యారు

" అరేయి వీడా-వీడు మా పాలేరు దేవిగాని కొడుకురా-మాదిగోడు" అంటూ అదేదో పెద్ద హాస్యం అయినట్టు నవ్వాడు ఆ పిల్లడు

రాముకు అంతా అదోలా ఉంది తన జీవిత వివరాలు వారికి ఎందుకు నవ్వు తెప్పిస్తున్నాయో అర్థం కాలేదు రాముకు యింటికి పారిపోవాలనిపించింది కాని ఆకలి ఉక్క పాలుకోసం ఎదిరి చూస్తున్నాడు అంతలో పెద్దసారు అటుకేసి వచ్చాడు పిల్లలు

చెల్లాచెదురయ్యారు

" ఏం కావాలె బాబు" అంటూ ఆప్యాయంగా అడిగాడు పెద్దసారు రాముకు ఆ ఆప్యాయతకు కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

" ఉక్కా పాలు" కన్నీళ్ళతో భయంతో దుఃఖంతో నగం నగం వలికాడు రాము

రాము ఆవేదనకు పెద్దసారు చలించిపోయాడు "పాలు ఉక్క" ఆశకోసం ఆహార పథకం వల్ల తమకు వని పెరిగిందనే ఆలోచించాడు యిన్నాళ్ళు ఎందరో ఆట్టడుగుకులాల పిల్లల్ని బడికి ఆకర్షిస్తుంది ఈ పథకం అని అధికారులు చెప్తే నరేలే అని నవ్వుకున్నాడు తాను ఈ ఊళ్ళో తొలి మాదిగ విద్యార్థిని సంపాదించాను. అనుకున్న అతడి సంతోషం ఆవిరైపోయింది అయితే యిది తన ఘనత కాదన్న మాట మధ్యాహ్న భోజన పథకం వల్ల ఆ తల్లి ఈ పిల్లాడిని ఇక్కడ చేర్పించిందా! పెద్దసారు ఆహం కొంచెం దిగి పోయింది

పెద్దసారు రాంచంద్రారెడ్డి ఆదర్శ భావాలు కలవాడు పెద్దారెడ్డితో నవాలుకు జవాబులు ఇవ్వాలనే వట్టుదల కలవాడు రెండురోజుల క్రితం చాకలి వాల్ల పిల్లవాడిని బడిలో చేర్పించుకున్నందుకు పిలిపించి మరి హెచ్చరించాడు పెద్దారెడ్డి రామచంద్రారెడ్డి అది అవమానం అనిపించింది స్కూల్ వ్యవహారాలలో ఇయన పెత్తనమేమిటో ?

ఏం పెద్దాయనఅయితే మాత్రం చదువుకున్న తనవంటి మేదావుల మీదకూడా జులుము నొగిస్తాడా.....దేనికైనా అంతు ఉంటుంది ఆయన పరిది పరిమితి ఏమిటో అతనికి తెలిసి రావాలి తాను ఇక్కడికి కోరి బదిలి చేయించుకోలేదు లంచం ఇవ్వలేదని పనిష్మంట్‌లా ఇక్కడికి బదిలి చేసారు అధికారులు. అయితేనేం ఈ స్కూల్ అదర్శంగా తీర్చిదిద్దాలనే తన తపన మద్యలో ఈ పెద్దారెడ్డి ఒకడు అనుకుంటు వట్టుదలతో విస్కుక్కున్నాడు రామచంద్రారెడ్డి. అయినా ఏది తాను చేసినట్టు కనపడకూడదు అందుకని ఎల్లమ్మ రాగానే వెంటనే రామును బళ్ళో చేర్చుకున్నాడు తాను

" ఉక్క పాలు ఇవ్వడానికి ఇంకా నాలుగైదు రోజులు వట్టుంది అప్పటినుంచి రోజు పెడతాం నరేనా" అని నముదాయించాడు రాంచంద్రారెడ్డి

రాముకు ఒక్కసారిగా నిస్సత్తువ ఆక్రమించింది ఆ అవమానం, ఈ ఆకలి రెండు కలిసి న్యూ తప్పి వడిపోయాడు అనుకొని వరినామానికి రాంచంద్రారెడ్డి అవక్కయ్యాడు. పిల్లవాడిని ఒడిలోకి తీసుకుంటు. " నర్సింలు " అంటూ అటెండర్ కోసం కేకెసాడు.

అటెండర్ పరుగు పరుగున ప్లాస్టిక్ గ్లాసుతో నీళ్ళుతెచ్చి రాము పై చిలకరించాడు కొంత సేపటికి నిద్రలో లాగా కళ్ళు తెరిచాడు రాము

" నువ్వ ఇవ్వాల నర్సి తెచ్చుకోన్నావా? "అంటూ పెద్దసారు లక్ష్మయ్య సారు లేసి అడిగాడు. అవునన్నట్టు తలుపాడు లక్ష్మయ్య

"కొంచెం వీడికి పెడతావా నర్సింలు తినిపిస్తాడు" అంటూ " అరే రాము నీకు అన్నం తినవస్తుందా " అని అడిగాడు రాంచంద్రారెడ్డి

" ఔ" నన్నట్టు తలుపాడు రాము

" నర్సింలు ఆనీళ్ళ కుండమీద చిప్ప కడుక్కుని తీసుకురా! లక్ష్మయ్య సారు కొంచెం అన్నం పెడతడు. వీనికివ్వు" అంటూ రామును నడిపిస్తు స్కూల్ అరుగుపై కూర్చోపెట్టాడు పెద్దసారు.

అప్పటికి పిల్లలంతా భోజనానికి ఇంటికి పరిగెత్తారు నలుగురైదుగురు పిల్లలు అక్కడే అడుకుంటున్నారు రాము నీళ్ళకుండ మీది మట్టిచిప్పలో మామిడితొక్కు అన్నం కలువుకొని తింటున్నాడు నర్సింలు ఆ చిప్పను రాముతోనే కడిగించి ఆ కుండ మీద పెట్టించాడు ఈ చిన్న ఘటన ఆ ఊర్లోఎంత అల్లకల్లోలం రేపిందో సార్లనందరిని ట్రాన్స్ఫర్ చేయించి బడిమూయించిండు దొర రామును దొర ఇచ్చిన అవ్వకింద జీతంలోకి రప్పించిండు

('గబ్బిలం' మాస పత్రిక ఆగష్టు 1995 సంచిక)

(డా॥ కె లక్ష్మీనారయణ సంపాదకత్వంలో దళిత కథల 3వ సంపుటి అనంతపురం)

మూడు తరాల కథ

కోక్కోరో కో అంటూ కోడి, పిట్టల కిచ కిచలు, కాకుల కావ్ కావ్‌లు పల్లె గుండెలో అలారం మ్రోగి జనంను నిద్రలేపినయి ఎముకలు కోరికె చలిలో నిద్రలేచిన దానయ్య కండవ తలకు చుట్టుకోని కాళ్ళకు ఉంగటం తెగిన, అరిగిపోయిన పాత చెప్పల జోడు తోడుక్కోని చీకట్లోనే దొరపనిలోకి పోయిండు

మా ఊరి దొరకు ఇరవైమంది పాలేర్లు దేవయ్య, సోమయ్య, దానయ్యలు వ్యవసాయంలో గుండెకాయలాంటి జీతగాళ్ళు, కరకరమని పొద్దుపొడిచింది మొటతోలుతూ దానయ్య కూనిరాగాలు తీత్తండు పాట గొంతు పెకిలింది కారం రొట్టికట్టుకొని లంబడోలన్నా నువు నచ్చేదాక చేస్తవురా లంబడోలన్నా. చలిని, శ్రమని మరచి పోవటంకోసం పాట పల్లె ప్రజలకు ఒక గొప్ప ఔషదం లాంటిది

పొగాకు తోటలో సోమయ్య పొరతో కట్ట తోవ్వి, మడులకు నీళ్ళు పారిస్తుండు ఐదు ఎకరాల పొగాకుతోట వర్జీనియా రకమట, గుంటూరు విత్తనం దొర కొడినుంచి పొగాకు నారు తెప్పించి, ఈ తోట నాటించిండు జర మంచిగ నీళ్ళు గట్టునుమా" అన్నడు ఎచ్చరికగా చో అంటూనే

"జర మెల్లగ జాగర్త" మళ్ళీ చెప్పిండు దానయ్య మొట తోలుతూ

నాకు తెలుసు" గట్లనే కడతలే సమాదాన మిచ్చిండు సోమయ్య. తేడా వస్తే గుతుపతో పెండ్లి చేస్తడు దొర ఒల్లు దగ్గర పెట్టుకొని నీళ్ళు కడుతండు సోమయ్య.

మా తాతలు మా తండ్రులు చేసిన ఎట్టి చాకిరి మేమూ చేస్తున్నాం అప్పటి అప్ప పేరుతో ఎట్టి పాలేర్లుగా జీతం చేస్తున్నం మాకుటుంబం రెక్కాడితేనేగాని డొక్కనిండని బతుకులు నా భార్య పాలం చేలకలో పనులు చేసి ఎద్దొలే శ్రమిస్తేనే అంతో ఇంతో తాలు తలుకులు వచ్చేది కలో గంజోకాచితాగి కాలం ఈదేటోళ్ళం పెద్ద కొడుకు దొరకు జీతగాడే, రెండవ వాడు పశులకాపరి, చిన్నోడు చివరివాడు బడికి పంపాలని దానయ్య కొండంత ఆశపడ్డడు

దానయ్య చిన్నోడు సూర్యంను పట్టణం తీసుకపోయి యస్సీ హాస్టల్‌లో చేర్పించిండు బడి చదువు శ్రద్ధగా చదవటంతో పాటు హాస్టల్లోని సమస్యల్ని, ఆకలి ఆకలింపుల్ని, బాధల్ని, వేదలగాధల్ని చదివిండు సమస్యలని అధికమించి, ఉడుంపట్టు పట్టి డిగ్రి చదువు పూర్తిచేసి, పి.జి. చదువుకు ఓయు లో చేరిండు

ఈ రోజు సిటీ అంత స్థయిక్, క్లాసులన్నీ బైకాట్ చేయించిండ్రు ఓ.యు క్యాంపస్ విద్యార్థులందరూ నమ్మె మొదలు పెట్టిండ్రు" అన్నడు మిత్రుడు యాదయ్య

"అవ్...నువ్వు క్యాంపస్‌లో లేవా"

"లేను రా ఇంటికి పోయి రాత్రి వచ్చిన"

"కేంద్ర ప్రభుత్వం మండల్ కమీషన్ అమలు చేయాలని ప్రకటించిందటగా" అందుకే

ఓహో యాంటి రిజర్వేషన్ స్థయిక్?

" మండల్ కమీషన్ గో బ్యాక్" రిజర్వేషన్లు డౌన్ డౌన్" కింది కులాలు చదువుకోరాదు" మెరిట్ జిందాబాద్ ఎవరి కుల ధర్మం వాళ్లు చెయ్యాలి సేవ్ మెరిట్ ఇదే మాకుల ధర్మం మా అందరి మను ధర్మం బస్సుల మీద కూర్చొని ఊరేగుతూ పాముల వలె బుస్సుమంటుండ్రు దేశమంతట మంటలై హైదరాబాద్ నడిబోడ్డున మొదట ఈ నమ్మె ఉప్పెనలా చెలరేగింది బస్సుల అద్దాలు ధ్వంసంచెయ్యటం, బస్సుల్ని పెట్రోల్ పోసి నిప్ప పెట్టటంలాంటి విధ్వంసచర్యలకు దిగిండ్రు విద్యార్థులు

పోలీసులేరి తెల్లబోయిచూస్తుండ్రు మిటుకు మిటుకునా కోతుల్లామెడలు చాపిచూస్తుండ్రు ధనవంతులపిల్లలు గదా? ఎలా వీళ్ళని అరెస్టు చేసేది అందునా మంత్రుల మనవళ్ళు, సియం,ల బందువులు, దొరల కొడుకులు, పారిశ్రామికవేత్తల కొడుకులు బిడ్డలు, డియస్పి, డిఐజి, యస్ ఐ గారి పిల్లలు ఎలా? ఏమనాలి? కర్రుసందు నాగలి సందున ఇరికిన చందంగా పోలీసులు షోకేసుల్లో బొమ్మల్లా నిలబడిపోయారు రోడ్డుపై

రోజురోజుకు యాంటి రిజర్వేషన్ మూమెంటు పెచ్చుమీరిపోయింది క్యాంపస్‌లో కూడా మీటింగ్ పెట్టిండ్రు ఎనభైఅయిదు శాతంగా ఉన్న దేశ ప్రజలని కించపరిచే విదంగా ఆ సభలో ఉపన్యాసాలు దంచిండ్రు వాళ్ళకు చదువెందుకు? వాళ్ళు చదివితె మేంరోడ్లు ఊడ్చాలా, రోడ్లు ఊడిచి శ్రమని కించపరచే విదంగా ప్రదర్శనలిచ్చిండ్రు వాళ్ళు చదివితే మేమంతా చెప్పలు కుట్టాలా? చెప్పలు కుట్టి పనిని ప్రదర్శిస్తూ అంబేడ్కర్ విగ్రహానికి చెప్పల దండ లేసిండ్రు మురికి కాల్వలు శుభ్రం చేస్తు, లాట్రిన్ను తూడుస్తూ శ్రమని పనిని కించపరుస్తూ, రిజర్వేషన్ డౌన్ డౌన్ అంటూ కింది కూలాలు ఉద్యోగాలు చేస్తే మేమంతాసేసేది ఈ పనే అని స్లోగన్లు ఇస్తు పనిని అవమాన పరచె కవ్వింపు ప్రదర్శనలతో, చర్యలతో బజార్ల వెంట బాహటంగా దూసిస్తూ, గుంపులు, గుంపులుగా స్టెయిక్ ప్రదర్శన చేస్తుండ్రు ఆ విద్యార్థుల ప్రదర్శనని

వింతగాజనంముక్కుమీద వేలేసుకొని చూస్తుండ్రు

"ఈ సంఘటనలన్నీ కల్లారా చూస్తూ ఆత్మ గౌరవార్థం గౌరవ సాధ్యశ్యంగా ఎంచి యస్సీయస్టీ, బి సి విద్యార్థులు ప్రా రిజర్వేషన్ ఉద్యమంకై ఓ యు క్యాంపస్‌లో ఒక మీటింగ్ పెట్టి ఒక కమిటి పాం చేసిండ్రు అందరొక తాటిపై నడవాలని పిలుపు నిచ్చిండు ప్రా రిజర్వేషన్ ఊరేగింపుగా సాగింది ప్రా నాయకుడు సూర్యం (యాంటి రిజర్వేషన్ నాయకుడు, దొర కొడుకు) రెండు వర్గాల మధ్య ఘర్షణ మొదలైంది ఇంతసేపు మౌనంగా ఉన్న పాలీసులు యేనిగనెక్కిన నత్తువ వచ్చింది లాఠీ చార్జిలు చేసిండ్రు బాష్పవాయు ప్రయోగాలు చేసిండ్రు కర్ఫ్యూ విదించిండ్రు చివరకు క్యాంపస్ అన్ని హాస్టల్స్‌ని మూపించిండ్రు స్టూడెంట్స్ మంది గ్రామాలకు తరలిపోయిండ్రు"

"యాంటి రిజర్వేషన్ స్టూడెండ్స్‌కు ఇది మంచి అవకాశంగా భావించిండ్రు సిటీ వాసులు కాబట్టి మళ్లీ గొడవని ముమ్మరం చేసిండ్రు బస్సులు ఆపడం, ధ్వంసం చేయడం, బస్సులకు నిప్ప పెట్టడం, బస్సులెక్కి ఊరేగింపు చేయ్యటం, గొడవ ఊపందుకుంది ఇప్పడు పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తుండ్రు దిష్టి బొమ్మల్లా నిలబడి చూస్తుండ్రు ముసి ముసి నవ్వులు నవ్వుకుంటండ్రు వాళ్లకు సెక్యూరిటిగా తిరుగుతండ్రు తప్ప వాళ్లనేమి అనటం లేదు అరెస్టు చేసి స్థయిక్ అపటం లేదు యాంటి విద్యార్థులు ఎక్కడొచ్చి వీళ్లని కొడతరో అని కాపలకాస్తుండ్రు ఇదీ పోలీసులతంతు సిటీ నుంచి సూర్యం మిత్రుడు పోన్ చేసి చెప్పిండు"

"దేశ మంతటిలో భాగంగానే మన రాష్ట్రమంతట గుంపులు గుంపులుగా యాంటి స్టూడెంట్స్ ప్రవాహంలా కదిలారు ఆ గుంపుపై కిరోసిన్, పెట్రోలు వెనుక నుంచి ఎవరో గుర్తు తెలియని దుండగుడు గుప్పించిండు నిప్ప పెట్టిండు ఇది నిజంగా ఆత్మహత్యనుకొని ఆ పోటోలని తీసి పత్రికలు పతాక శీర్షికలై అరచినయి కోడై కూసినయి గోరంత ఈ సంఘటన కొండంతలు చేసి చూపినయి ప్రచార ప్రసార మీడియాలు విద్యార్థులు దేశమంతట తగలబడిపోతండ్రని గోల గోలగా గగ్గొలు పెట్టినయి"

"కేంద్ర ప్రభుత్వంకు మద్దతు ప్రకటించిన ఒక హిందుకుల వాద పార్టి తన మద్దతు ఉపసంహరించుకుంది రిజర్వేషన్లు గిట్టని ఏకైక సంస్థ అది అంతే కరిమింగిన వెలగపండులా కేంద్రప్రభుత్వం కరిగిపోయింది దిగిపోయింది రిజర్వేషన్ల అమలు, కమీషన్ వెనుక్కుపోయింది"

• • • • • • •

పల్లెలో పనిలేక ఒగ్గొగ్గు ముసలయ్య దానయ్య కొడుకు జాడ

పట్టుకొని పట్నంవచ్చిండు

అయ్యా... ఏందే! ఈ పట్నం చెప్పక పెట్టక వచ్చినవు" అడిగిండు సూర్యం

" ఓరేయ్ సూర్యం దొర తన వందల ఎకరాల భూమినంతా మామిడి నిమ్మ, జామ సపోట, ఉద్యానవనపు తోటలుగా మార్చిండు బిడ్డా! ఆ తోటలకు లక్షల లక్షల రూపాయలు లోన్ ఇచ్చిండ్రంటగా అందులో కొన్ని లక్షలు సబ్సిడీలుగా సర్కారు ఇచ్చిందటగా ఆ దొర తోటలని ఉద్యానవనాల్ని వ్యవసాయశాఖ వ్యవసాయ విద్యార్థులకు పరిశోధనకు ఈ సర్కారు కోట్ల రూపాయలకు లీజుకు తీసుకున్నదటగా బిడ్డా!"

"భూమి దొరకు ఇప్పుడు ఎప్పుడూ బంగారు గుడ్లు పెట్టే బాతేరా! అక్కడ భూమి లేదు పంట పాలాలు లేవు కూలినాలి లేదు సొంత భూమి సెంటు లేదు గుంట లేదు మిగులు భూములు ఏమైనవో ఏమో పోరంబోకు చెరువు భూములు పంచుత మనిరి ఆ భూములు, ఈ భూములు అన్నీ దొరకు ఉద్యానవనమై నిలిచినయి దీనంగా మనస్సులో అనుకున్నడు దానయ్య."

సూర్యం ఆలోచనలో పడ్డడు ఇప్పుడు పని ఎక్కడ దొరికెది దేశ జీవన సాగరంలో మునిగిపోతూ ఉన్నవాళ్లం మాకు ధరి లేదు దావు లేదు చేయనీకి పని లేదు పొట్టకింత గంజి లేదు

" అయ్యో! మన ఊరి జనం ఎటు పోయిండ్రు " భూస్వామి రేపు చేసిన పనిపిల్లలా దిక్కు మొక్కలేక బిక్కు బిక్కు మంటూ రోదిస్తుండు కొడకా అన్నడు దానయ్య

ఏజెన్సీని మింగి పట్టణం భూస్వామిలా వర్ధిల్లింది పల్లె శ్రమని మింగి కామందు దొర కుటుంబం హైదరాబాద్ బదిలీ అయింది దొర ఒక ఫ్యాక్టరిని స్థాపించిండు ఆఫ్యాక్టరీకి యండిగా కొనసాగుతూ పరిశ్రమల పేరుతో కొండ చిలువలా కోట్ల సబ్సిడీలు కొట్టేసి పారిశ్రామిక వేత్తగా అవతారమెత్తిండు పరిశ్రమల మంత్రిఐ కూర్చుండు " ఏందిరా! దానయ్యా? గీ సిటి కొచ్చినవు పలకరించిండు దొర కారాపి కారులో కూర్చున్న దొరని పొల్చుకోలేదు దానయ్య నింపాదిగా పొల్చుకొని దొరగారు పట్నంలో ఏదైన పని దొరుక్కుద్దని బతకనీకి అసలే ఎల్లొచ్చినం దొరా

" ఏదైన పని తమరు చూపించండి బాబు " అడిగిండు దానయ్య

" ముసలెద్దులెక్క సోలుగుతన్నవు నీవేం పని చేస్తువు గాని నీ కొడుకు లిద్దర్ని మా ఫ్యాక్టరీకి పనికి రమ్మని చెప్ప అడ్రస్ కార్డు ఇచ్చి దొర

కారు కదిలించిండు

" గట్లనే దొర బాంచెన్ " అన్నడు దానయ్య

దానయ్య పెద్దకొడుకు లిద్దరు పొట్ట చేత పట్టుకొని చిన్నోడి పట్నం దారి పట్టి వచ్చిండ్రు పట్నవాసం తప్పలేదు అందిరికి

"నా తల్లిదండ్రులకు కడుపులోకి పిడికెడు మెతుకులు పెట్టాలి బార్య పిల్లల్ని పోషించుకోవాలి ఇందుకోసం నాకో ఉద్యోగం లేదా ఏదో ఒక పని దొరకాలి చదువు పక్కన పెట్టి పని వేటలో పడ్డాడు సూర్యం సర్కార్ అండర్ టేకింగ్ కంపనిలో కాల్ లెటర్ వచ్చింది

" నీపేరు "

" సూర్యం "

" నీకు ఏమైన లికమండెషన్ ఉందా "

" లేదు "

" యం డి గారికి ఏమైన బావ లాంటివి బందువర్గం ఉన్నదా!

" ఉత్తర దక్షిణాలు ఏమైనా ఉన్నాయా "

" నో "

" ట్రింగ్ ట్రింగ్‌మని బెల్ మ్రోగింది " ఫోన్ ఎత్తిండు ఇంటర్వ్యూ ఆఫీసర్ ఆ పోస్టు కోసం పోన్ ఇది మామూలైన విషయంగానే సూర్యంకు తెలుసు తన వయస్సులో ఎన్నో ఇంటర్వ్యూలు చూసాడు అన్నీ ఇట్లనే ఎగిరేసుకుపోతన్నయి " మనస్సులో కలత చెందిండు సూర్యం

ఒక పురుగు మందుల ఫ్యాక్టరీలో మళ్లీ ఇంటర్వ్యూ

" నీ పేరు " నీ క్వాలిఫికేషన్

" సూర్యం, యం ఎ డిస్‌కంటిన్యూ "

" ఐ.సీ "

మా కంపెనీ అత్యధిక లాభాలు గడించాలంటే ఏం చేయాలో ఒక సూత్రం చెప్పగలవా

" యస్ చెప్పగలను నాణ్యత, తయారి, అత్యధికంగా అమ్మకం " తక్కువ రేటుకు కల్తీ మందులు తయారు చేసి ఒరిజినల్ ఉత్పత్తి రేటుకు అమ్మితే కోట్ల రూపాయలు లాభాలు సంపాందిచవచ్చును గదా?

" నో నో రైతులని మోసం చేసినట్లవుతది కంపెనిపై రైతులకు నమ్మకం పోతది రైతులు ఐక్యంగా తిరుగుబాటు చెయ్యవచ్చు"

" రైతులు సంఘటితంగా ఎప్పుడు " కల్తీల మీద నమ్మె చేసినట్లు దాఖాలాలు లేవు గదా? అధికారం అంగబలం, పత్రికల ప్రచార బలం అన్నీ

మాకున్నాయి ఆ రైతులేమి చెయ్యగలరు ట్రింగ్ ట్రింగ్ మని ఫోన్ ఉద్యోగానికి రికమండేషన్

నూటికి పదిహేను శాతం రిజర్వేషన్ ఉన్నా కాకిలెక్కలు చూపుతూ ఆచరణలో రిజర్వేషన్ పాటించడం లేదు రిక్రూట్‌మెంటులో రోష్టర్ పాటించరు పైకి పంపిన రిపోర్టులోనే చూపిస్తరు ఇవీ గాక హైక్వాలీఫైడని, ఉన్న పోస్టుకు ఎలిజిబుల్ కాడని రిపోర్టుగా గవర్నమెంటుకు పంపుతరు బ్యాక్‌లాగ్ పేరుతో కొన్నాళ్లకు జనరల్ చేసి నింపటం రివాజు

దొరకొడుకు సిటీలో యం ఎల్ ఎ గా పోటీచేసిండు సి యం చేత ఇండ్రస్ట్రీస్ శాఖకు డైరెక్టరీగా, చైర్మెన్‌గా నామినేటెడ్ చేయబడ్డడు ఈ వార్తని పేపర్‌లో చదివి సూర్యం ఆశ్చర్యపోయిండు

సూర్యం కొడుకు సుదాకర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షీయల్ కాలేజిలో ఇంటర్ చదువు పూర్తి చేసి పైచదువులకు సిద్ధమయిండు

"నాన్న... ఓ నాన్న గట్టిగా పిలిచిండు సుధాకర్ సూర్యన్ని

ఆ తన ఆలోచనల్లోంచి బైటపడి" పలికిండు సూర్యం ఏం బాబు పిలిచినవా?

"ఆవును డాడీ" పిలిచినా?

నేను ఇంటర్ రెండవ సం॥ పాసయ్యను నాన్న!! సంతోషంగా గర్వంగా చెప్పిండు సుదాకర్ తండ్రి వైపు చూస్తూ

"ఒక చిరునవ్వునవ్వి" ఏ క్లాస్‌లో పాసైతేనేం, ఏచదువులు చదివితేనేం, మనబతుకులు, రెడ్డొచ్చేమొదలాయెనన్న సామెతలా ఉంటుంది బిడ్డా! ఇప్పడంతా ప్రవేటైజెషన్ పరమనెంటు ఉద్యోగాలు లేవు ప్రవేటు రాబందు మనభవిష్యత్తును ఎత్తుకు పోయింది బిడ్డా" తండ్రి దోరణి సుధాకర్‌కు అనలర్థంకాలేదు

"జనరల్ డిగ్రీ చదువుకోవాలా? లేక సాంకేతిక డిగ్రీ చదవాలా? ఆలోచనలో తర్జనభర్జన పడుతండు సుధాకర్ డాడి నేనిప్పడు ఏం డిగ్రీ తీసుకోవలో చప్పడాడి?"

"ఏ డిగ్రీ చదివినా వేల వేల రూపాయలు ఖర్చుచెయ్యాలి వందల వేలు పీజులు కట్టాలి తీరా చదివిన తరువాత ఉద్యోగాలు లేవు ప్రైవేటు ఉద్యోగాలే ఆ విదంగానే నేను ఈనాడు నిరుద్యోగిగా మిగిలాను అంతా ప్రైవేటు భూతం ఇప్పడు ఈ దేశాన్ని ఆవరించి ఉంది ప్రపంచ బ్యాంక్ పెనుభూతంకు తలొగ్గి ఇలా చేస్తుంద్రు మన పాలకవర్గాలు" అన్నడు సూర్యం

"నన్ను ఐటిలో చదివించు నాన్న గొప్పవాన్ని అవుతా? అనడు సు

సుధాకర్

"ఈహైట్రిక్ హైటెక్ ప్రపంచ దేశాలకు చెందిన ధనవంతుల కంప్యూటర్లకు పరిమితమైన సంస్థ అందులో మన యస్సీ బిసి లకు రిజర్వేషన్ లేదు పైగా అది ఎపి ప్రజల కొరకు కాదు బిడ్డా!"

"బిజినెస్ స్కూల్ ఉంది గదా! దాంట్లో చదివించు నాన్న! యం బి ఎ చదివి మన కష్టాలన్నీ తీరుస్తా

"బిజినెష్ స్కూల్ కూడా మన ఎపి భారత ప్రజలకు కాదు ప్రపంచ అగ్రదేశాలకు చెందిన వ్యాపార వేత్తల కోసం వాళ్ళ వ్యాపార అభివృద్ధికోసం అస్కూల్ పెట్టిండ్రు అందులో చేరాలంటేనే లక్షలు లక్షలు కావాలి ఆ డబ్బు మన దగ్గర లేదు"

"దానికి స్థలం, సబ్సిడి, కరెంటు, పెట్టుబడి డబ్బంత మనదా కాదా!"

"మనదే మనది మన ప్రజలది"

"ఈ బలే గోల్ మాల్...జంతర్ మంతర్ జరుగుతంది ఈలోకంలో" అన్నడు సుధాకర్

"సామాజిక న్యాయం ఇప్పడుగుడ్డిది బిడ్డా!"

"అంటే ఏంటిది డాడీ"

"భారత రాజ్యాంగంలో కల్పించిన రాయితీలు. దళిత, బలహీన వర్గాలకు కల్పించిన విద్యా ఉద్యోగ, ఉపాది ఈ ధర్మం తారుమారైంది ప్రజలకు కల్పించిన సంక్షేమ పథకాలు ఉద్యోగ భద్రత పని హక్కు మొదలగునవి సామాజిక న్యాయ అంశాలు" అన్నడు సూర్యం

ఉన్నట్లుండి దానయ్య పెద్దకొడుకు చేరిన ప్యాక్టరీ ఖాయిల పడింది కార్మికులకు పని లేకుండ పోయింది నట్టిట నావలా బతుకు జీవనావ ఒడ్డుకు చేరలేదు మరోకొడుకు చేరిన కంపెనీని ప్రవేటు వాళ్ళకి అమ్మిండ్రు యంత్రాల ద్వారా పని ప్రారంభించి కార్మికులని తోలంగించిండ్రు ప్రవేటు యాజమాన్యం

సుధాకర్ కాలేజి క్యాంపస్‌లో అడుగుపెట్టిండో పేదో రిజర్వేషన్లు గోబ్యాక్ నినాదలు చేస్తుండ్రు కోందరు విద్యార్థులు

"ఏంటి స్లొయిక్ ఎందుకు చేస్తుండ్రు" అడిగిండు ఒక స్టూడెంట్‌ని సుధాకర్

మన పక్క రాష్ట్రంలో మర్వాడ విశ్వవిద్యాలయానికి పేరు మారుస్తున్న రంటరా! అందుకే ఈ సమ్మె.

"పేరు మారిస్తేమార్చనివ్వండి దానికే విద్యార్థులు సమ్మె

చేయడమెందుకు" ?

"అసలు దాని పేరుకు బదులు ఇప్పుడు కొత్తపేరు పెట్టటం వాళ్ళకిష్టం లేదు అందుకే!"

"ఎందుకు, అక్కడి ప్రజలకు లేని ఇష్టం నీకెందుకు"

"అసలు ఆ పేరు అంబేడ్కర్ విశ్వవిద్యాలయంగా పేరు మార్చి నందుకేరా ఈ గొడవంతా

ఒక దళితుని పేరు ఎందుకు పెట్టాలని మిగతా సంస్థలన్నీ ఒక్కటైనయి దళితుని పేరు వద్దంటూ నిరసనగా ఈ స్టైయిక్ మొదలైందిరా! అన్నడు విద్యార్థి

"అక్కడ మహారాష్ట్రలో కూడా గొడవ మొదలై నెల రోజులైంది ఒకరి నోకరు కొట్టుకోవటం ఘర్షణలకు గురై రక్తం ఏరులైపారింది ఎందరో క్షతగాత్రులైయిండ్రు

"రాజ్యాంగనిర్మాత అంబేడ్కర్ పేరు పెట్టటానికి ఒప్పుకోవటం లేదంటే ఎంత కులహంకారం కులపిచ్చివాళ్ళలో ఉందో దీన్నిబట్టి అర్థమౌతుంది రా" అన్నడు తండ్రి సూర్యం కొడుకతో

"ఎందరో దళితులని ఊచకోతల నడుమ ఘర్షణల, కోట్లాటల నడుమ చివరకు రెండు పేర్లని కరారు చేసిండ్రు బిడ్డా" అన్నడు సూర్యం కొడుకుతో కులమంటే వివక్షతతో నీచంగా, దుర్మార్గంగా చూడటం ఒక్క మన భారతదేశంలోనే ప్రపంచలో ఎక్కడ ఈ కుల పిచ్చినాయళ్ళు ఉండరు" అన్నడు సూర్యం

జీవితమే పోరాటమైన చోట కుల వివక్షతలున్న ఈ భూమిపైన మనలాంటి దళితులు అడుగు తీసి అడుగు పెట్టటం ఎంతో పరిణామం మన బతుకులు అగ్రకుస్తులు చింపిన ఇస్తరిలా తిని పారేసిన ఎంగిలి ఇస్తారిలా ఐపోతంది దీనికి పరిష్కారం అంబేడ్కర్ ఆనాడే మనకు రాజ్యాంగంలో కొన్ని హక్కులని ప్రతిపాదించిండు" అన్నడు సూర్యం

అగ్రకులపోళ్ళ పేర్లు దేనికైనా పెట్టోచ్చు గాని దళితుల పేర్లు పెడితెనే రక్తం ఏరులై పారిందే ఈ దేశంలో మనబతుకులు ఏటికి ఎదురీదిన తీరుగా ఉంటాయని నేను చెప్పనవసరం లేదు బిడ్డా! నీకు అనుభవ పూర్వకంగానే ఈ పాటికి ఈ లోకంలోంచి గ్రహించి ఉంటావ్" అన్నడు సూర్యం

కిర్రు చెప్పలు

" తాతయ్య ఇగో అన్నయ్య ఈరోజు బడికి పాయెటప్పుడు చెప్పలు పోగోట్టుకుండు" చెప్పింది పాప రమణ అన్నయ్య పై చెప్పడు మాటలు విన్న తల్లి " ఓ..రాజుగా " పిలిచింది కొడుకుని గొంతెత్తి

" వస్తున్నానమ్మా" అంటూ వచ్చాడు రాజు కడుపులో భయం భయం.

" ఏ రా నీ చెప్పలేవి"? నిలదీసినట్టు అడిగింది తల్లి రాజును

బిక్కమొఖమేసుకొని నీళ్ళు నములుతు చెల్లెలు వైపు చుర చురా చూస్తూ " నా ...నా చెప్పలు పోయినయమ్మ" అన్నాడు రాజు గుటక తివ్వకోని

" పోతే. పోయినాయిలే.. అ గొప్ప చెప్పలు! వాన్ని కొట్టబాకులే" అని సపోర్టుగా పలికిండు తాతయ్య

కోపం అవుతోలేక రాజుని జుట్టుపట్టి చడామడా చెంపదెబ్బలు కొట్టింది తల్లి.

" అబ్బా! నూరమ్మ వాన్ని కొట్టద్దన్నానా? ఎందుకు వాన్ని బాధపెడతావు, అవేమన్నా కిర్రు చెప్పలా?" అన్నాడు తాతయ్య

కిర్రు చెప్పలా? అవెంట్లుంటవో మన మనస్సులోనే అమాట వినగానే వాటి గురించి తెలుసుకోవాలనుకుంది రమణ

"కిర్రు చెప్పలా ! వాటి గురుంచి చెప్పవా తాతయ్య " అంది తాతయ్యతో రమణ.

" అదేదో పెద్దకథలే వాటి గురించి చాంతాడంతా పొడుగు అకథ ఇప్పడు వద్దు వద్దు" అన్నాడు తాతయ్య

• • • • • • • •

రమణ పట్టుపట్టింది కథచెప్పాలంటు మారాంచేసింది.

తాత కథ చెప్పటం, రమణ 'ఊ' కొట్టడం మొదలైంది

అనాటి వృత్తి తన పిత జీవితంగురించి చెప్పటం ప్రారంభించాడు

" కరకర మని పొద్దు పొడిచి బారెడెక్కింది ఎండచురచురమని కాస్తుంది మా గుడిసెలు పక్కపక్కనే కలుసుంటాయి మా ఇంటి పక్కనే మైసయ్య ఇల్లు ఉంది" మైసయ్య పని పెట్టి పొనరాయి మీద గూటం దెబ్బలు కొడుతూతోలును ఊనుకు నరిచేస్తుండు. సీరియస్ గా చెప్పలు కుట్టేపనిలో ఉన్నాడనిపిస్తుంది ఆరెదిగకపోతే ఎద్దుతోమ్ములో గుచ్చి తీసిచెప్పే కుడుతండు కత్తి తెగకపోతే అరెతోనూరుతు పనిని పొందరగా పూర్తిచేసే ఆతృతగా ఉన్నట్టుంది

" మైసన్నా" అంటూ పిలిచిండు భద్రం. " ఆ....ఎవరూ?" తలపైకెత్తి చూసిండు."

భద్రం నువ్వా? ఎప్పడచ్చినవు తమ్ముడా?"

" రాత్రి పోద్దుపోయింది వచ్చెరికి" " ఈ చెప్పలు వెరైటిగా ఉన్నాయే అన్నాడుభద్రం"

" అవును తమ్ముడు "కిర్రు చెప్పలా! అంటే?"

ఓచిరునవ్వ నవ్వి " నీకు తెలియదులే నువ్వు చదువుపుకుంటున్నావుగా " అన్నాడు మైసయ్య

" కాళ్ళకు తోడుక్కుని నడుస్తుంటే కిర్రు కిర్రు మంటు తమాషిగా శబ్దం వస్తుంది ఆ చెప్పల్ని దొర రకం చెప్పలంటారు గివ్వడర్డమైందా?"

" ఔ గట్లనా" చెప్పలపై ఎర్రటి ప్లాస్టిక్‌తో చేసిన పూలలాంటి కుచ్చులు రకరకాల అలంకరణతో చేసిన ఆ చెప్పలు ప్రత్యేక తయారి తరహాను తెలియజేస్తున్నాయి, అందంగా ఆకర్షనీయంగా చూసిన వాళ్ళను ఆకట్టుకునేట్లుగా ఉన్నాయి.

" ఎవరికి కుడుతున్నావ్ చెప్పలు"

" మన ఊరి సర్పంచ్ దొరకి" " సర్పంచ్ దొరకా"? కనుబొమ్మలేగరేస్తు అన్నాడు భద్రం.

" అవును నర్వంచేలే చిన్నా" అన్నాడు మైసయ్య మరోసారి

" ఈ చెప్పల్ని దొర ఎప్పడు ఏసుకున్నట్టు చూడలేదే! అని మనస్సులోనే మదనపడ్డాడు భద్రం

" అన్నా! నిజంగా ఈ చెప్పలు నర్వంచే దొరకేనా !? " మళ్లీ రెట్టించి అడిగాడు భద్రం"

" అవును_అవును" తలాడించాడు. మైసయ్య ముసిముసి నవ్వులు నవ్వుతు. అందు ఈ చెప్పలు తొడగరు దొరకు, పటేల్, పట్వారి, మాలీపటేల్, పోలీస్ పటేల్ లాంటి వాళ్ళ దొరలకు మాత్రమే ఈ చెప్పలు చేయించుకుంటారు" అన్నాడు మైసయ్య

" ఓసారి నాకాళ్ళకి తొడుక్కుని చూస్తా ఎట్లుంటవో కిర్రు కిర్రు చెప్పల ఎట్లచప్పడస్తదో జర చూస్తా ఇయ్యవా" అంటూ అడిగిండు భద్రం

" గట్లనా పిల్లకాయ చేప్పలు కాదు మాసినట్టుపాతగా అనిపిస్తే దొర కోప్పడతడు ఇ నమశ్ అయిందా' ' అన్నాడు మైసయ్య చిరుకొపం ప్రదర్శిస్తూ

" ఎట్లుంటవో , ఎట్ల చప్ప డస్తదో తొక్కి చూస్తే తప్పా"

" తప్పా- తప్పున్నరా ?" మైసయ్య లేచి చెంబుచేత పట్టుకొని దొడ్డికి పోయిండు రాబొకంటే మొండి వాడు బలవంతుడన్నట్టు మనస్సులోనే అనుకోని చెప్పలేసుకోని కాళ్ళకు నాలుగడుగులు అటూ ఇటూ రెండుమూడు సార్లు నడిచి చూసిండు కిర్రు కిర్రు మ సౌండ్ నంగీతంగా వస్తుంది

" ఓహో! మనస్సులోనే మైసయ్యను మెచ్చుకోన్నాడు సిందునాగరికత కంటే ముంద నుంచే ఉన్నత్తిలో భాగంపంచుకొని , శ్రమతో అన్నిటిని సృష్టించింది , పుట్టించింది మనస్సు కదా! భద్రం మనస్సు చలత్ర పుటల బతుకులోతుల్లోకి మళ్లింది

మనక మనక చీకట్లో నిద్రలేచిండు మైసయ్య. చుట్ట చుట్టుకోని పోయ్యిలో నిప్పు చుట్ట అంటించుకొని మూలన ఎర్ర మట్టిమీద ఉన్న కొడవలిని పట్టుకొని, చిలక్కొయ్య మీ తాడుతీసుకొని అడుగులు సారించి అడవికి బయలుదేరాడు. చారెడు వొద్దెక్కాక కట్టె మోపు ఎత్తుకొని ఇంటికి చేరిండు మైసయ్య.

భార్య కమలమ్మను పిలిచి తెచ్చిన తంగేడు కట్టెల మోపు చూపిస్తు ఆ పుల్లల వదల కొట్ట మన్నాడు.

" గట్లనే వదల కొడ్తాలే" అంది కమలమ్మ. చెక్క పట్టుకొని వచ్చి పుల్లల్ని తొల వదలకొట్టి ఎండలో ఎండలోసింది ఆ పొట్టుని.

కమలమ్మని మైసయ్య పిలిచి " మొన్నటి ఎద్దు తోలు, ఉప్ప, నున్నం వట్టించి పేడతట్టలో పెట్టిన దాన్ని తీసి గాబులో వడెయ్యి. రెండు మూడుకుండల నీళ్ళు పోయ్యి అన్నాడు

" చేస్తలే" తలాడించింది కమలమ్మ. తోలు గల్లాలో ఏసి, ఒలిచిన తంగేడు చెక్కపొట్టు అందులో పోసి రెండు మూడు కుండల నీళ్ళుపోసింది కొంచెం నున్నం, ఉప్ప అందులో ఏసింది.ఆరు ఏడు రోజులు తరువాత ఆ గల్లాలోంచి తోలునుతీసి కత్తితో ఊనిండు మైసయ్య

తొడ్డిగా వానన వస్తుంది. ఆతోలు. గల్లాలోని నీళ్ళు కంపు మురుగు వానన తొడుతున్నాయి

ముక్కు మూనుకొని బగ్గరగా " అబ్బే -ఏందో ఈ వానన' మురుగు వానన అంటూ గొనుక్కుంటు పోతుండు గూడెం లోకి ఏం పని మీద వచ్చిండో" అంటూ మనస్సులోనే అనుకున్నడు మైసయ్య

నీళ్ళలో జాడించి , ఎండలో ఒకరోజు ఎండిన తర్వాత మంచిగ తయారైంది తోలు దొరగారి కచ్చడం, బండి ఎడ్ల మెడకు గజ్జెల పట్టాలు చేసిండు దొర కచ్చడం పోతుంటే గలగలమని శబ్దం వచ్చేది దొరగారి ఇంట్లోకి ప్రిజ్‌లాంటి నీళ్ళకు నీళ్ల తిత్తి. దొరకు దొరసానికి కిర్రుచెప్పలు. దొర పాలేర్లకు ఇరవై జతల చెప్పలు, దొ ర ఇరవై అరకలకు భేరటా కులు ఊరివడ్రంగికి కొలిమిత్తి. గౌండ్ల వాళ్ళకు జాడెక్కి, ముస్తాదులు దొరగారికి చం డ్రకోల ఇల రకరకాల తోలు వస్తువులు కుట్టిచ్చేవాడు మైసయ్య.

కూటి కొరకు కోటి విద్యలన్నట్లు మా ఊళ్ళో ఇలాంటికుటుంబాలు చేతి వృత్తిపై బతికెటోల్లు ముప్పై నలభైదాకా ఉంటాయి. రైతులులంబాడ తండారైతుల్నిఊరంతా బాగాలుగా పంచుకొని కుట్టడం నావాళ్ళకుల వృత్తి

" ఈ సంవత్సరం కాలం మంచిగైంది కట్టమైనమ్మకు పెట్టాలే చెరువుతూము తెలిచివరినాట్లు మొదలు పెట్టాలే" అంటూ ఊరి మాదిగ డప్పు దండోరా వేసాడు నాట్లు అయినాక అందరూ ఊరంతా వండుక తిన (వనభోజనం) పోయిండ్రు ఏటల్ని, పందుల్ని, మేకల్ని, కోళ్ళన్ని ఎవరికి తోచిన ఆర్థిక స్తోమతను బట్టి వాళ్ళు కోసుకొని ఉత్సాహంగా పండుగలా ఆ రోజు గడిపేటోల్లు"

" మా మాదిగలు కొందరు ఎవరి ఆసామి, రైతుల దగ్గర వాళ్ళు అన్నంకూరలు అడుక్కొచ్చుకోనేటోళ్ళు లేదురా...పో అంటూ ఇసడించే వాళ్ళు కొందరు. కుక్కలకన్నా హీనంగా చూసేటోల్లు చీ చా లేదురా పో గాడిది కొడుకా అని తీసి పారేసేటోల్లు" ఈ పద్ధతి చూసి భద్రంకు ఈ బ్రతుకులోద్దురా అనిపించేది

మనసులోనే గత చరిత్ర జ్ఞాపకానికోచ్చింది భద్రంకు.

చావుకాడ డప్పులుకొట్టి పాడెమీద శవం కాలేదాకా కాష్టం దగ్గర కుక్కలాకాపలా కాయడం చేసేవాళ్ళు.

" తాలే..లల్లాయిలే, శివతాలే లల్లాయిలే, అంటూ డప్పు వాయించడంలో మైసన్నది చెయ్యి తిరిగిన చేయ్యి చిర్రపట్టి చిటికలేసి డప్పుకొట్టడం, చిందు వేయటం మైసయ్యకు వెన్నతో పెట్టిన విద్య

పెండ్లిలకు పీరీల నవార్లకు డప్పుకు కొట్టటం, చాటింపులు, దండోరా వేయడం, మాదిగల కుల వృత్తి మాదిగ..మాలలు లేకుండా గ్రామం తన జీవనాన్ని ముందుకు నడిపించేది కాదు కాలుకూడా కదుపలేదు

■ ■ ■ ■ ■ ■ ■ ■ ■ ■

ఈ ఏడుకాలం మంచిగైంది వరికోతలు కోసిండ్రు, కుప్పలు ఏసిండ్రు. ఈ సీజన్‌లో తీరిక ఉండదు దొర కల్లం జోలి మనస్సులో పడింది కమలమ్మకు కోడికూతతోనే భర్తను నిద్ర లేపింది

ఏమయ్యా!ఈరోజు దొరగారి కల్లం చేయ్యాలే గింత శ్రద్ధలేకుండా నిద్రపోతున్నవు లే మొఖం కడ్కొ్కో పొదాం" అంది కమలమ్మ మైసయ్యని

" ఇద్దరు రెండు కొడవళ్ళు తీసుకోని పొరక ఒకటి కుండ పట్టుకొని బయలుదేరారు వరి మడినంతా కొయ్యకాలు కోసిండ్రిద్దరు మట్టిగడ్డలు చితిపి నున్నగా నదును చేసిండ్రు కమలమ్మ కుండతో నీళ్ళుతెచ్చిపోస్తుంది మైసయ్య కల్లంలో చల్లుతుండు దొర పెద్దజీతగాడు గొడ్లను బంతికట్టి కల్లంలో తింపుతుండు నున్నగా చదునుగా తయారైంది కళ్ళంను పొరకతో మంచిగ శుభ్రంగా ఊడ్చింది కమలమ్మ.

రాత్రి సందకాడనే బండి కట్టుకొని, బంతికి ఎడ్లని ఇంకొన్నింటి తోలుకోని , బండిమీద ఇతర సామానులు వేసుకొని పెద్దజీతగాడు బయలుదేరిండు ఇరవైమంది జీతగాళ్ళు 25రోజులు రాత్రనక , పగలనక కుప్ప కొట్టిండ్రు వీళ్ళతో పాటు మైసయ్యకూడా కుప్పకొట్టిండు రెండువందల పుట్ల వరిదాన్యం వడ్లు తూర్వార పోసిండ్రు పెద్దజీతగాడు వడ్లు కొలిసిండు బండ్లకువడ్లు ఎక్కిచ్చి రెండు రోజులు తోలిండ్రు వడ్లు చివరినాలుగు కుండలు కల్లంలో ఉన్నాయి " బాంచెన్ దొరా ఈ గింజలు ఉండనియ్యుండ్రి " అంటూ దొర కాళ్ళమీద పడింది బతిమిలాడింది, కాళ్ళవెళ్ళామీద పడి మొక్కింది

" బాంచెన్ దొరగారు నా పొరగాళ్ళు బతకనీయండ్రి ఈ గిన్నిగింజలు ఉండనీయండ్రి."

అంటూ మైసయ్య కలమ్మ ప్రాదేయపడిండ్రు

" మరోరెండుకుండలు కొలువురా అన్నాడు దొరా"

కల్లం అడుగుబోడుగులు ఊడ్చి బాగుచేసుకున్నది తాలులో కొన్ని , పాల్లులో కొన్ని తూర్వారా పోసుండ్రు అన్నీ కలిపి ఓ నాలుగు కుండల వరకు అయినాయి అవి తినిపారేసిన ఇన్తారాకుల్లో మెతుకుల్లా ఆ గింజలు కనిపించినాయి

ఏడాదంతా గొడ్డుచాకిరి చేసినా! వరినాటుల నుండి కుప్పకొట్టె వరకు వని చేయించుకొని మాదిగ పనితో పాటు ఈ ఎట్టి చాకిరి ఏడాదిచేసినా! చివరకు యియ్యే వడ్లగింజలు గతి" మనసులోనే భాదపడ్డాడు మైసయ్య. భార్య కమలమ్మ కూడా ఈ భాదలకతం లేదా? అని వాపోయింది

" పెద్దబిడ్డ పెండ్లీడుకు వచ్చింది పెద్దమనిషి అరేండ్లయింది ఈ ఏడైనా లగ్నం చేద్దామంటే ఈ ఆదారం గిట్లుండే లగ్గంకు పెట్టె లాంచనాలు కులం బంతి భోజనం లగ్గంకు పై ఖర్చులు అన్ని తడిసి మోపెడంతా ఖర్చు వస్తుది మా కష్టం బండెడు ఆదారం పిడికెడు ఎట్లా ఈ బతుకుల్ని ఎల్లదీసేది " మనసులోనే చింతించింది కమలమ్మ

అప్పోసప్పో చేసి బడ్డలగ్గం చేసిండు మైసయ్య అప్పుమీద నాగు నాగుకు అనలు నాగు పెరిగిపెరిగిఅప్ప తీర్చటానికి ఇద్దరు కొడుకుల్ని పాలేర్లుగా ఎట్టిండు మైసయ్య పడేల్లు పని చేసినా అప్ప తీరలేదు కొన్నాళ్ళకు చిట్టచివరకు అప్పజాలునుండి బయటపడిండు మైసయ్య

చిన్నప్పటి నుండి తన కుల వృత్తి నేర్చుదామనుకుండు తన కొడుకులకు మైసయ్య పరిస్థితులు కలిసి రాక పశువులకాపర్లుగా చిన్నతనమునుంచే పనిలోకి దింపిండు ఎండ్లీడ వచ్చేదాక జీతాల పాలైరి చలి నీళ్ళకు వేడినీళ్ళలా సంసార సాగరం ఈదిండు మైసయ్య....

"భద్రం గీ షాపులో మన మాదిగ వస్తువులెందుకున్నాయి? దేశంలో మార్పుతో పాటు సంఘం మారుతుంది దేశంలోని పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలను స్థాపించిండ్రు మాదిగలక సంబందించిన తొళ్ళ పరిశ్రమలు కార్మానాలు, తోలు వస్తువుల వృత్తి మాదిగల కుల వృత్తి ప్రత్యామ్నయంగాపరిశ్రమలు పుట్టుకొచ్చినాయి మోటలకు బదులు ఆయిల్ కరంట్ ఇంజన్ వచ్చింది. నాగటికి బదులు యంత్రాలు వచ్చాయి చెతివృత్తులకు బదులుగా దేశంలో పరిశ్రమల వస్తువులు ఉత్పత్తి చేయసాగాయి మారుతున్న కాలంతోపాటు పల్లెల్లో ఎన్నో మార్పుల వచ్చాయి. పరిశ్రమల్లోని వస్తువులు దేశంలో దర్శనమిచ్చాయి నాగ్‌పూర్, కాన్‌పూర్ బాటాకంపెనీ చెప్పలు, షోలాపూర్ బ్యాగ్, ప్లాస్టిక్ చెప్పలు, లెదర్ భూట్లు బెల్ట్‌లు, రకరకాల తోలు వస్తువుల దేశమంతటా షాపుల్లో ఎక్కడపడితే అక్కడ కోకొల్లలుగా లభిస్తున్నవి

అందుకే కావచ్చు తమ్ముడు? " వైతులు , సర్దించ్ దొరలు కాపులు రెడ్లు , చెప్పల చేయించుకోవటం తగ్గించిండ్రు ఈ షాపుల్లో కొనుక్కోవడం మొదలు పెట్టిండ్రు క్రమంగా వారు ఆ చెప్పలకే ఆలవాటు పడ్డారు మెల్లగా మన వృత్తి కాస్త కనుమరుగైంది, అంటు వాపోయాడు భద్రంతో మైసయ్య చెప్పకుండు

" నా యిద్దరు కొడుకులకు పెండ్లిచేసినా కొంత అప్పయినా దాన్ని తీర్చలేక పోయినా పట్నం పంపినా.పెద్దోడు ఉల్లిఎనిచేస్తుండు చిన్నోడు రిక్షాతొక్కుతుండు అప్పతీరాక వాళ్ళ మేము పట్నంలోనే ఉండిపోయాము " అన్నాడు మైసయ్య. ఇప్పుడు ఎట్టణంలో మిమ్మల్ని ఎల చూస్తున్నారు మైసన్న"?

" ఓరేయి మైసయ్య రా రా పోరా అంటూ యిక్కడ ఇసడింపులు లేవు కులం గురించి ఎవరు వట్టించుకోవడం లేదు ఓ రిక్షా అబ్బాయి ఇటురా! వలానా కాడికి ఎంతతీసుకుంటావబ్బాయి బాబు రిక్షా ఎంతకోస్తావు అంటూ మనిషిని గౌరవంగా మనుస్సుల్లాగానే పిలుస్తుండ్రు చూస్తుండ్రు" అన్నాడు మైసయ్య

వృత్తివూడితే వూడింది ఆత్మగౌరవం మిగిలింది అంటారాని తం తగ్గుమొఖం పట్టింది ఈ విదానం వల్ల పూర్తిగా మార్పుకాకపోయినా, పాక్షికంగా మార్పు జరిగినందులకు మైసయ్యకు భద్రంకు గొప్ప మానసిక సంతోషంగా ఉంది ఆర్థిక విదానంలో ఎక్కడవేసిన గొంగళి అక్కడ ఉంది

" ప్రజాసాహితి" మాస పత్రిక ("దళిత జ్యోతి" మాస పత్రిక 2001 సంచిక)

బతుకు దార

ట్రింగ్ ట్రింగ్ మని సైకిల్ బెల్ మ్రోగింది ఇదిగో నర్సయ్య నీ కొడుకు దగ్గర నుంచి ఉత్తరం అచ్చింది అందించాడు పోస్ట్‌మాన్ పిచ్చయ్య.

" నా కొడుకు దగ్గర నుంచేనా ! అత్రుతగా అడిగిండు నర్సయ్య. ఔను నర్సయ్య నిజం మీ వాడి దగ్గర నుంచే

"బర చదివి చెప్తండ్రి" అన్నాడు నర్సయ్య. ప్రియమైన తల్లిదండ్రులకు నమస్కరిస్తూ వ్రాయునది " బరగబ్బిగ చదుపుండ్రి " కుక్కి మంచంలోంచి దగ్గరగా వచ్చి అన్నది నర్సయ్య బార్య యాదమ్మ! ఇక్కడ నేను, అక్కడ మీరు నిమ్మలమని ఎలాచెప్పను. కుశల ప్రశ్నలు ఎలా వెయ్యను మన పేదోళ్ల జీవితంలో ఈ ఘట్టం మొదలు గాదు చివరగాకాదు. సంతోషం గా ఉన్నానంటే నా మనుస్సు చంపుకున్నట్లే ఎలా చెప్పేది? నిజం చెప్పటమే నా ధర్మం. ఇలా ఉత్తరం చదుపుతున్నాడు పోస్టుమెన్.

అయ్యా ! మన ఊరిప్పడెలా వుంది ఈ పడైనా వానలు వడ్డాయా? విత్తనాలు నాటి పంటలు వేపుగా పెరుగుతున్నాయా? తాగునీరు దొరుకుతుందా? కరువు పోయిందా. ముసలి అచ్చక్క మంచిగా వుందా? పాపం ముసల్ది తిండిలేక పస్తులుండేది నీళ్ళు తాగి ఆకలి చంపుకొని కాలం ఎల్లబీస్తుండేది ఊరికి దూరమై కాటికి దగ్గరైనట్టు అనిపించేది ఇంటి పక్క గుడిసెలో! ఇప్పడేలా ఉందే?

అమ్మా! ఎలా ఉన్నావమ్మా. నీ చెపులు వినపడుతున్నాయా అయ్యా !చెల్లేలు, తమ్ముడు అందరు ప్రాణాలతో వున్నారా? నేను పంపిన పైసా పరకతో మక్కలో , నూకలో కొనుక్కోని కలో గంజో తాగి బతుకులీడుస్తున్నారు గదా! నా భార్య రమణ ఎలా వుంది! దిగులుగా నా మీద బెంగతో ఒంటరిగా కాలం గడుపుతుంది కోరికలు తీరని స్థితికి నీరసంగా దీనంగా వుంది రాబోలు కాలం ఇలా వ్యదగా ఐపోతుందని ఊహించని అనుభవం ఆమెది జీవితమంటే తెలియని పిచ్చిది ప్రేమలు తీరని ముగ్ధ వాస్తవాల చీకటి నాణెంకు గుర్తు

అయ్యా! నీవు చెప్పినట్టు జీవండి బట్టల మిల్లులు , ఇక్కడి యజమానులుడబ్బు చుట్టు తిరిగే యంత్రాలు ఇక్కడ నేను మనిషిని కాదు, ప్రాణమున్న యంత్రంలో ఒక యంత్రాన్ని. మూగజీవిని, నా సొంత అనుభవంతో ఇప్పడర్థమైంది అయ్యా!.

అమ్మా!తమ్ముడు బడికిపోతున్నాడా? వాడైనా బాగా చదువుకోవాలి మన కష్టాలు తీర్చాలి అందరిని అడిగినట్లు చెప్పగలవు ఇంతే సంగతులు ఇట్లు మీ కుమారుడు సైదులు జీవండి

పోస్టుమెన్ ఉత్తరం చదవడం ముగించి నర్సయ్య చేతిలో పెట్టి వెనుతిరిగాడు "అయ్యా ?, ఉత్తరం అన్న దగ్గర నుంచేనా" అడిగింది కూతురు

" ఔ బిడ్డా! అన్న దగ్గరినుంచే అచ్చింది చిన్నోడా అన్నకు ఉత్తరం రాయాలే " బర ఉత్తరం కొన్నుకోచ్చి పెట్టు బిడ్డా! రెండు రూపాయలు చేతిలో పెట్టి అన్నాడు నర్సయ్య " గట్లనే!! తలాడించి బయలుదేరాడు ఆడుకుంటున్న వెంకట్ "బర తొందరగా రా కొడకా ? అన్నాడు నర్సయ్య. " ఆవ్ గట్లన బిర్రిగా వస్తాలే" అని పోయి ఉత్తరం తీసుకొని వచ్చిండు వెంకట్. " బరచెప్పటం సురువు చేయ్యి అన్నాడు వెంకట్ పెన్ను కాగితంపై పెట్టి ఉత్తరం రాయడానికి సిద్ధంగా ఉండి మేమంతా క్షేమమని ఎట్లా చెప్పేది చావలేక, బతుకలేక జీవశ్ఛవంల్లా వున్న వాళ్లం నీ బార్య నీ చెల్లేలు నేను నీ తమ్ముడు నీకొసం బెంగపెట్టుకున్నారయ్యా?!.

అతి ముఖ్యముగా వ్రాయునది నీ భార్య నీకోసం దిగులుగా ఎదురు చూస్తుం మనిషిక్కడ మనసక్కడ. నీకోసంకాలం గడుపుతుంది ఎప్పడోస్తావోనని ఎదురుచూస్తుం అప్పడప్పడు నిన్ను ఆడుగుతుంది పెండ్లిలు స్వర్గంలో జరుగుతాయంటారు గదా బిడ్డా! లగ్గం జరిగిన వారం రోజులకి ఆర్థిక భూతం కోరల్లో చిక్కుకోని దేశాలు పడితివి. నీ నుఖమెక్కడుంది

కొడకా ! జరనామాట అలకించు బిడ్డా! ఎన్నాళ్లని అలా వంటరిగా మాకోసం కష్ట పడి, కాలాన్ని వృదా చేసుకుంటావు పెండ్లయిన ఆరురోజులకు పోయి ఆరు ఏండ్లు గడిచింది ఒక్కసారైనాయింటికి వచ్చిపోలెదు " ఎలా వున్నావో ఏమో" నీ గురించి నా మనుస్సు రం పడుతుందయ్యా

వెంకట్ మధ్య మధ్య లేఫిల్ పడక దులుపుతూ పెన్నుతో రాస్తుండు కొడకా నైదుల నీవు ఇంటినుండి పోయినప్పటి నుండి అక్కడ ఏం తింటున్నావో ఏడ పండుతున్నావో ఏమో కండ్ల నీళ్లే పెట్టుకుంటుంది మాటిమాటికి మీ అమ్మ నా బిడ్డడు కండ్లల్లో మెదిలినట్లుందంటుంది మీయమ్మ.

ఈ సిలిసిల్లా ఊరిలో యేటేటా కరువులా ఈ ఏడు కూడా వానలు పడలేదు పంటలు పైరులు ఎండినవి చిత్తకార్తె వచ్చినా వానలు లేక చెరువుల్లో ఒక్క చుక్క నీళ్ళు రాలేదు వరినాట్లు నాటలేదు. తాగునీరు కటకటగా వుంది కరువు రాబందు లేచిపోలేదు పెద్దోడా మన ఊరిజనం గూడు చెదిరిగుండెపగిలి మట్టిని నమ్ముకున్న రైతు దేశవ్యాప్తంగా వల పోయిండ్రు. పశువులు, మేతలేక అల్లాడుతున్నాయి రైతులు కొందరు పరసరాలను నంతో అమ్మి, ఇల్లు వాకిలి వదిలి , పోట్టచేతపట్టుకొని చెల్లాచెదురై పట్నవాసం పోయిండ్రు కొందరు హైదరాబాద్,జీవండి సూరత్, బతకనీకి పోయిండ్రు బిడ్డా నీవు ఈ ఊరినుండి కాలు అవత పెట్టినప్పటి నుంచి కరువు పోలేదు. ఇక్కడేముంది బిడ్డా అంతా దుబ్బకొట్లాడుతుంది. మా ఇంటి పక్క లచ్చవ్వ చచ్చిపోయింది పెద్దోడా! దేవయ్య , వీరయ్య బుచ్చయ్య చంద్రయ్య రాములు నాగయ్య మునలోల్లందరూ ఆకలికి తట్టుకోలేక పోయిండ్రు పెద్దోడా! సైకి పోయిండ్రు.

మేం కూడా రోపో ఈ మాపో... చెప్పలేం పెద్దోడా! గట్లనే పోతం "జర వెనకా ముందు కొడకా! ఈఉత్తరం ముట్టిన వెంటనే తిరిగి రాగలవు ఇట్లు నీ తండ్రి నర్సయ్య

" అసలు అన్న జీవండి ఎందుకు పోయిండు చెప్పయ్య" తండ్రిని నిలదిసినట్టు అడిగిండు వెంకట్ అమాయకంగానే.

ఒకప్పుడు నేను మన ఉళ్ళోనే బట్టలు నేచేవాడిని. సిరిసిల్లా పక్కగ్రామాల వెంట సైకిల్ మీద బట్టలమూట పెట్టుకోని అమ్మేవాడిని. రూపాయలు ధాన్యం వచ్చేది. ఇంటిల్లి పాది ఉన్నదాంట్లో జీవన సంసార నావ సాగేది

మా " చేనేత " వస్త్రాలకు ఒకప్పుడు గొప్పపేరుండేది. బిడ్డా మన ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రపంచాలకు ఎగుమతి చేసేవారు అగ్గిపెట్టెలోపెట్టెంత చిన్నదిగా మలిచిన చేనేత చీరలు మల్లుచెల్లాలు ప్రసిద్ధికెక్కాయి అనాటి ఈ చేతి వృత్తి కళల వట్ల శ్రద్ధ అసక్తి అంకితభావం వుండేది జీవనాధారం వుండేది

" అటు చేనేత వృత్తి ఇప్పడేమైపోయింది జర వివరంగా చెప్పు" అసక్తితో అడిగిండు చిన్నోడు వెంకట్ "

మన దేశం గొప్పకళల్ని నంపదలని చూసి బ్రిటిష్‌వారు మన దేశం వచ్చి వ్యాపారం చేసిండ్రు వాల పుణ్యమా అంటూ యంత్రాలొచ్చాయి. దేశమంతటా బట్టల మిల్లులు పెట్టారు. పాతరోత క్రొత్తవింత అన్నట్టు ఆ బట్టలకు జనం ఎగబడ్డారు క్రమంగా మన బట్టలు కొనడం మానేసారు గాంధీతాత రాట్నం ద్వారా బట్టలు నేయడం ప్రజలకు నేర్పి గ్రామ స్వరాజ్యం కావాలని స్వయంగా రాట్నం వడికేవాడు బిడ్డా

జాతీయ జెండా మీద మన చేనేత రాట్నం గుర్తు ఉంచిండ్రు ఇప్పటి జెండాపై కాదు గాని పాత జెండాపై వుందిరయ్యా

వా ఊ అంటూ ఊ కొడుతుండు వెంకట్ సంతోషంగా వింటు ఔ మల్లగింత పెద్ద చరిత్ర వుంది మన చేనేత వృత్తికిలే" అన్నాడు వెంకట్

" ఉంటే ఏం లాభం" తలంత బలం వున్నా తలకు నూనే కరువన్నట్టుగా వుంది.ఇప్పటి పరిస్థితి అన్నాడు నర్సయ్య

" మగ్గాలు మూలన పడ్డాక నీవేమి పని చేసినవు అయ్యా " అడిగిండు వెంకట్

"నేను ఉన్నే ఊళ్ళో ఉపాధి దొరకక బొంబాయి అవతల జీవండి మిల్లులో పనికి కుదిరిన మిల్లుల్లో పని చేసి నా ఆరోగ్యం చెడిపోయింది బక్కపూట తిండి తినడం, టీలు, టిపిన్‌ల ద్వారా కాలం గడపటం వల్ల నాకు ఆరోగ్యం చెడిపోయి నాకు జబ్బు చెసింది ఏ యజమాని నాగురించి పట్టించుకోలేదు మిల్లులో ఇక పని చేయలేని స్థితి వచ్చింది అమిల్లులు ప్రైవేట్ వ్యక్తులవి కాబట్టి నా వైద్య ఖర్చులు భరించడం ఇష్టంలేక పనిలో నుంచి గెంటివేసారు పని చేతకాక, ఇంటి దారి పట్టాను ఉన్న ఊరు కన్న తల్లిలాంటిది కదా! మన ఊరికే చేరాను మంచం పట్టిన నాపరిస్థితికి మీ అమ్మ భాదపడి కుటుంబ భారం చేపట్టింది "

" ఇల్లు గడవటమే కష్టంగా ఉండేది కూలి నాలి చేసి కుటుంబం నడుపటం మీ అమ్మకు కత్తిమీద సాములా మారింది పైగా కరువులు కాటకాలు తోడై దినదిన గండంగా జీవితం మారింది. తిండామీద పడి కాలం తోన్నాళ్ళు దొర్లిత్తిమి "

నర్శయ్యకు ఇద్దరు మొగ బిడ్డలు ఒక ఆడపిల్ల పెద్దోడు వున్న ఊళ్లోనే పుట్టిండు అమ్మాయి చిన్నోడు జీవండిలో పుట్టిండు

" అన్నని, అక్కని, బడికెందుకుతోలలేదు" ప్రశ్నించాడు వెంకట్

అన్నని, అక్కని బడికి పంపి చదివించాలని తపన మాకు ఉండేది చదువుకోవడానికి పుస్తకాలు , బట్టలు , తిండిగింజలు, ఇంట్లో ఖర్చులు ఎల్లకపోవడం వల్ల అన్న చదువుని ఐదవతరగతితో అక్క చదువుని మూడవ తరగతితో బందు పెట్టించింది మీ అమ్మ చిన్న చిన్న కూలి కైకిలుకు వంపటంతో ఇంట్లో సహాయపడిండ్రు

"ఇప్పుడు నిన్నన్నా చదివిద్దామంటే చదువు ఒక ఖరీదైనా అంగడి వస్తువు ప్రైవేటు చదువులు ఫీజులు మెండు రెసిడెన్షీయల్లో కట్టటంతా డబ్బు మనకాడలేదు డ్రెస్సులు షూలు , ఖరీదైనా భూట్లు, పుస్తకాలు తడిసిమోపేడు ఖర్చు" అన్నాడు నర్శయ్య

"సర్కారు బడిలో చదివిద్దామన్నా బడివుంటే గదులుండవు. గుదులుంటే సార్లు ఉండరు బ్లాక్ బోర్డులు చాక్‌పీసులుండవు కుర్చీలు టేబుల్ ఉండవు చెట్టుకింద బడి గాల్తోస్తే గలగల..... వానస్తే జలజల పిల్లలందరు ఇంటికి ఉరుకుడాయె" మూల్గుతూ అన్నాడు నర్శయ్య. గిట్లయితే జనం ఏంబాగుపడతారు ఎట్లాపైకోత్తారు

తండ్రి రాసిన ఉత్తరం అందిన వెంటనే ఇంటికి బయల్దేరాడు సైదులు జీవండి బస్‌స్టాప్‌లో బస్ ఎక్కి కూర్చుండు బస్సు కదిలింది నా భార్య, నా అయ్యా, అమ్మ అందరితో కష్టమో సుఖమో కలిసి అక్కడే బతకాలని మనస్సులో గట్టిగా నిర్ణయించుకున్నాడు సైదులు

మట్టిగొడలచే కట్టిన శిథిలావస్తలోఉన్న ఒక పెంకుటిల్లు ఇంటిపై కప్ప మీద కాకులు గద్దలు వాలి తొక్కి చెదిరిన రంద్రాలు ఈ రంద్రాల గుండా సూర్యుని వెలుగు ఇంటిలోకి పడుతుంది. ఒక పక్క నగం కూలిన గోడ, ఆ ఇంట్లో రెండు గదులు ఉన్నాయి. నులుక మంచంలో నర్శయ్య కూర్చోని వుండు వెంకట్ బంతి అడుతూ అడుతూ గట్టిగా బంతిని తన్నిండు ఎగిరి బంతి అటక మీద పడింది " అమ్మా... అంటూ , ఎడ్వమొఖం పెట్టి తల్లిదగ్గరకు వచ్చి నిలబడిండు

• • • • • •

" ఏందిరయ్యా..... ఏమైంది చిన్నా! అడిగింది యాదమ్మ ప్రేమగా

" మరి నా బంతి అటక మీద పడిందమ్మా! అన్నాడు వెంకట్ దీనంగా

" గట్లనా అక్క, అచ్చిం తర్వాత తీయ్యమని చెపుతాలే" అంది తల్లి సమాదానంగా

" అటక అనగానే ఆ అటక మీద ఉన్న తన చేనేత సామానులు గుర్తుకు వచ్చాయి నర్సయ్యకు తన ప్రాణం లేసోచ్చినట్లయింది తన వృత్తి వల్ల తనకెంతో ఆత్మ విశ్వాసం, గౌరవం, ఒకప్పుడు బట్టలు మూట సైకిల్ పై పెట్టి ఊరూరా తిరుగుతుంటే నర్సన్న అంటూ పెద్దవాళ్ళు తమ్ముడా అంటూ , తాతా అంటూ జనం తనకెంతో అనురాగం చూపుతు అప్యాయతగా పలకరించేవారు మంచమేసి కూర్చోమనేటోళ్ళు, ఎండల పడోచ్చినావ్. జర మజ్జిగ తాగమని అడిగిచ్చేటోళ్ళు, అందరూ స్నేహంగా , మర్యాదగా ఉండేవాళ్ళు, వాళ్ళలో ఎంత మంచితనం, అభిమానం" గతం గుర్తుకు వచ్చింది నర్సయ్యకు.

అటక మీద చేనేత వృత్తికి సంబంధించిన రాట్నం,బట్టలు నేసిన దోమగు, నూలు చుట్టిన పంటెలు నూలు సరిచేసే ఈతనారకుంచే , కంబిళ్ళు, పాత మగ్గం , అన్నిగుర్తుకోచ్చాయి. నర్సయ్యకు కండ్ల నీళ్ళు సుడులు తిరిగాయి కండువతో కండ్లు తుడుచుకున్నాడు.

• • • • • • • • • • • • • •

సైదులు బన్సుదిగి తన వాడలో కాలు పెట్టిండు జనం గుంపులు గుంపులుగా గుమిగూడి ఉన్నారు ఫోటోలు తీస్తుండ్రు విలేకరులు ఏవో రానుకుంటండ్రు, శవాలపై బడి ఎడ్వటం గోలగా రోదించడం లేదు ఆకుంటుంబం లో ఎవ్వరు మిగులలేదు ఓ బడ్డా!పోయినావా బిడ్డా అంటూ ఎడ్వడానికి ఒక చుట్టం కూడా ఇంకా చేరనే లేదు. ఆ ఊరి జనం ఉసిక పోస్తే రాలనంతగా శవాల చుట్టూ గుమిగూడి చూస్తుండ్రు

" ఒరేయి తొడుకులారా ! కూడు కుమ్ములేక పస్తులుండి, వడిగాపులు పడి, వినానిక ఇనుకు పుట్టి కన్నుమూస్తిరా బిడ్డలారా" అంటూ ఓ పెద్దవ్వ ఆవేదన వేలిబుచ్చింది. తనతోటి కుటుంబం గిట్ల తెర్లయిపాయెననే బాదతో మరో పెద్దమనిషికి కండ్లు నీళ్ళు తెప్పించాయి. అందరికి దుఃఖం ఆపుకోలేక బోరున కండ్ల నీళ్ళు జలజల రాలి వడుతున్నాయి. అదొక దుఃఖవేదిక" ఒరే రాజు చూడరా. వీడు నిన్న మొన్న నాతో కలిసి ఇక్కడ గోలికాయలాడుకున్నాము. ఈ వాకిట్లోనే మేము కలిసి మెలిసి వత్తాలాటలాడినం ఒక్క రాత్రికి రాత్రే వీడు నగేష్ శవమైండురా " అంటూ రాజు వైపుగా వెంకట్ చూపిస్తు బోరున ఎడుస్తుండు. శవం కాడికి ఉరికురికి "పోతూ" "వస్తూ" విలపిస్తుండు వెంకట్

" అసలేం జరిగిందో సైదులుకు అర్థంకాలేదు ఈ దృశ్యాల్ని చూసి భిన్నుడైనాడు వణుకుతున్న గొంతుతో అసలేం జరిగింది. వీళ్ళు శవాలైన కారణం ఏమిటి? అత్యతతో అడిగిండు అక్కడున్న జనాల్ని సైదులు.

బిడ్డా! సైదులు నువు పరదేశం పోయి ఏదో ఒకపని చేసుకోచ్చి ఇక్కడి నీకుంటుంబాన్ని బతికించినావు ఈ తివ్వయ్య, పోలమ్మ, భాగ్యమ్మ, నాగేష్ రాజి కుంటుంబం మొత్తం అక్ష హత్యలకు పాలుపడిండ్రు. బిడ్డా నమ్ముకున్న వృత్తి నడవక, పనిలేక ప్రత్యామ్నాయం పనిలేక నంక్షేమ పధకాలు రాక లేక , ప్రభుత్వాలు చేయూత నివ్వక పనిమూలన పడింది బిడ్డా ఆకలికి తాలలేక ఈ ఊళ్లో ఒక్కరు కాదు, ఇద్దరు కాదు యాభై మంది ఒక్కసంవత్సర కాలం లోనే ఆతీరుగానే ఆత్మహత్యలు బాసిండ్రు బిడ్డా అంది ఓ పెద్ద మనిషి దినంగా మొగంపెట్టి

సైదులుకు దుఃఖం ఆగలేదు. నేపరదేశం పోయెటప్పుడు జరపదిలం బిడ్డా. ఎరదేశంలో పగలు పెంచుకొకు మంచిగుండాలే జర బుద్ధిమాట చెప్పిండు తివ్వయ్య తాత గిప్పుడు గిట్ల యిండు మనస్సులోనే భాద పడ్డాడు సైదులు

"వన్యప్రాణుల సంరక్షణా పేరుతో పులుల్ని చంపితే లక్షల డబ్బు ఇస్తామని వాన్ని మట్టుకు పట్టుకోవాలని ప్రకటించారు. కాని ఈ దేశంలో మనిషి బ్రతకటానికి వృత్తి ఉంటే దాన్ని రక్షించే నాధుడే లేడాయే. గ్లోబలైజేషన్ , ప్రైవేటైజేషన్ ప్రవంచంలో మానవ నంబంధాలని మాయం చేస్తుంది" " అంటూ ఓచేనేత కార్మిక అనుభజ్ఞుడు "జనం ముందుకు వచ్చి చెప్పిండు

(కరీంనగర్ జిల్లా సిరిసిల్లాలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు వార్తలకు చలించి.....)

("విశాలాంధ్ర " దినపత్రిక హైదరాబాద్ 15-7 2001 నంచిక)

అస్సోయిధూల

మాకేదో శెలవులు అచ్చినయని మా ఊరికి పోదామని మేమనుకున్నం. మా బాబు చింటూ, మాపాప రాణి బట్టలని బ్యాగ్‌లో నర్ది ప్రయాణమైండ్రు. బస్ దిగి మా ఊరిలోకి పోతూపోతూ దారి మద్యలో మా చిన్నయ్య కనవడ్డడు. ఇవ్వడే వత్తండ్రా బిడ్డా అని మమ్మల్ని మందలించిండు "గీ పీర్లకొట్టంకాడ నిలబడినవు. ఏంపని బడింది " అని అడిగిన, జర పనిబడింది బిడ్డా! అన్నడు మా చిన్నయ్య.

" డాడీ....పీర్ల కొట్టం అంటే ఏంది?" అడిగింది మా పాప రాణి, ఆర్థంకాక. గదే బిడ్డా , పీర్లచావిడి గిది పీర్లకొట్టం ఉండె గిది కూలిపోయింది. ఈ మొండి గోడలున్నయిచూడు గది గదెచూపుడు వేలుచాపి చెయ్యితో చూపిన. " పీర్లు అంటే ఏంటివి నాన్న?" అడిగిండు మా బాబు చింటు మారాణి జవాబుకోసం ఫేస్ సీరియస్‌గా పెట్టి ఆనక్తిగా చూసింది.

" మన తెలంగాణ పల్లెల్లో ఒకప్పటి సంస్కృతి బిడ్డా! ఈపీర్లు అంటే" అంటూ చెప్పటం నురువు చేసిన అందరం ఇంటి పొంటికి నడుస్తున్నం, ఎండ కాస్తుంది. కాళ్ళు చురుచుర కాలుతున్నయి కాళ్ళు ఇంటికోసం నడుస్తున్నయి.

" ఈ ఊరిలో మనూద్ అనే ఒకడుండేవాడు గాయన గివ్వడులేడు. బిడ్డా? చచ్చిపోయిండు మనూడ్‌కు ముగ్గురు కొడుకులు నలుగురు బిడ్డలు. అమ్మమ్మ తల్లి కలిసి గంపెడంత సంసారం మనూడ్‌ది పక్షి తుఫానుకు ఎదులీదినట్టు అయిననసంసారాన్ని ఈదెటోడు. దూదేకి, ఆ దూదితో తలమెత్తలు, దిండ్లు వరుపులు కుట్టి అమ్మి బతికెటోడు. దూదెకుల పనిచేస్తడు కాబట్టి మనూద్ దూదెకుల మనూద్ అని ఆ ఊరందరూ పిలిచేటోళ్లు. చేతివృత్తితో పాలు నీళ్ళు కలిసిపోయినట్టు సంసారం నడిపేది మనూద్ భార్య జీబి

మనూద్ ఇత్తడి పల్లెంలో ఒక మూకుడుపెట్టి గుండంలో నిప్పలు ముంతలో వగ్గిండు సైదాకు దండకట్టి పీర్లకు ఏసిండు పీర్లదట్టీలు నరిచేసిండు. సొంబ్రాని గుగ్గిలం పాగబెట్టిండు నెమలీకల కట్టతో పాగని పీర్లపైకి తోలిండు. ముగ్గురు మాదిగలు డప్పులుకొడతండ్రు ఫకీరు, యాకయ్య ఓదెలు నడుముకు కండవ చుట్టి పీర్లనెత్తుకునేందుకు ముందు అస్సోయి ధూలా అస్సోయిధూలా అంటూ నలుగురు అరిచిండ్రు. ఆకాశంలో ఉరిమినట్టు శబ్దమైంది. ఈ లొల్లికి పిల్లలందరూ జమైండ్రు మళ్లీ..మళ్లీ..ధూల..ధూలా! అంటూ ఊరేగింపు నురువైంది నిండుకుండ నీళ్ళు గుండెకు తెచ్చిపోసింది మనూద్‌భార్య జీబి. మళ్లీ..అస్సోయిధూలా తాడుకొరడా చేతులో తివ్వతూ అన్నడు యాకయ్య, మనూద్ వారతి పల్లెంలో నిప్పలపై గుగ్గిలం, సొంబ్రాని చల్లి ఆపాగని కట్టతో పీర్ల వైపుకు తోలుతండు. జనం దగ్గరకు పోయి తలనుండి కాళ్ళదాకా కిందికి మీదికి కట్టతో తుడిచి బూడిదబొట్టు పెడతండు. కాళ్ళకు గజ్జెలు గల్లుగల్లుమంటున్నాయి. యాకయ్య కొరడాతో ఎవలనో కొడతండు. పిల్లలు పెద్దలు ఆడామగా ఉసిక పోస్తే రాలనంతగా గుంపులు కట్టిండ్రు యాకయ్య తాడు కొరడాతో కొట్టిండుపాపి వడెల్‌మని నప్పడొచ్చేది వాని పంటిపీడ వదిలిందని జనం అనుకొని నమ్మేవాళ్ళు పిల్లలు కల్లని వాళ్ళని కొంగులో వూలు రాలిపేది ఆ వూలను చూసిన వాలికి పిల్లలు కలుగుతరని నమ్మేవాళ్లు కుడకలు, వట్టీక బెల్లం ఊదుకడ్డీలు పీర్లకు ఇచ్చేటోళ్ళు వచ్చిన ప్రతి ఒక్కరికి బొట్టుపెట్టి వచ్చిన కట్టతో తూడవటం మనూద్ పనికి జనం లోలోపల మనస్సులో సంబరపడి నవ్వుకునేటోళ్ళు.

గిట్ల ఆ పీర్లు బజారులన్నీ తిరిగి మూడునాలుగు రోజుల తరువాత లంబాడ తండలపొంటి తలిగి పదకొండోనాడు నీళ్ళల్లో వడేయి మనూద్‌బతికి ఉన్ననాళ్ళు ఏటేటా ఈ ఈ పీర్లని నిలబెట్టేటోడు బిడ్డా! పీర్లకొట్టం ముందు చావిడిలో ఒక గుండం గుండ్రగా తీసి ఆ గుండంలో రోజూ రాత్రి రాత్రి చందకాడ కట్టెలు మొద్దులు కందిపోరక, "వలిఉనక ఏది దొరికితే అవి ఏసి గుండంలో మంటపెట్టి ఆ వెలుగులో గుండం చుట్టూ యువకులు నడిగారు మొగోళ్ళు, పెద్దపిల్లలు అస్సోయిధూలా అస్సోయిధూలా!! అంటూ చేతులు చేతులు కలిపి ,

హిందు- ముస్లిం బేదం లేక అందరొక్కటిగా అడెటోళ్ళు. వీన్నే అస్తోయిధూలా అని అ ంటరు బడ్డల్లారా!.

ఒకరు వలగడ్డి ఏశం "ఒకడు గుడ్డెలుగుల ఆట ఏశం"" ఒకడు ఖకీరు ఏశం" "ఇంకొకరు మసిగుడ్డలు ఏశం" "ఒకడు గంగిరెద్దుల ఆట వేశం" ఏసేటోడు ఇట్టారకరకాల ఏశాలు ఏసి గుండం చుట్టూ అస్తోయిధూల అంటూ హిందూ-ముస్లిం గ్రామాలల్లో కలిసి మెలిసి ఉండె నంస్కృతికి ఇది ప్రతీక హిందూ-ముస్లిం ఐక్యభావానికై ఈ పండుగ నిదర్శనం. హిందూ-ముస్లిం బాయ్‌బాయ్ అంటూ ఒకరి చేయ్యి ఒకరు పట్టుకొని రకరకాల వేశాలతో ఆట ఆడుతుంటే డప్పలోల్లు డప్పకొట్టుకుంటూ అడుగులేస్తుంటే భలే మజాగా ఉండేది చూసెటోళ్ళకి నిజమైన గంగిరెద్దు ఆడినట్టు గుడ్డెలుగు ఆట ఆడినట్టు అనిపించేది జనానికి.

" మసిగుడ్డలు పోషి ఏశం అంటే ? మొగానిక మంగలం పెంకుమసి పూసుకుని గట్లనే నల్లగా రానుకొని నడుము జనపనార తెల్ల వెంట్రుకల విగ్గుపెట్టుకొని చేతిలో పాతపారక పట్టుకొని చంకలో పాత చాట పట్టుకోని అస్తోయిధూల అంటూ గుండం చుట్టూ ఆడేది మసిగుడ్డల పోశమ్మ ఏశం బిడ్డా! పోరగాళ్ళు పోషి వెంటబడి గుడ్డలు పీకినోళ్ళని పారకతో ఊరకిచ్చి-ఊరకిచ్చి కొట్టేది పోషి. బలే గమ్మత్తుగా ఉండేది ఈ ఏశం ఎంటుచుట్టి ఆ ఎంటుని పెయ్యినిండా చుట్టుకొని గుండం చుట్టు ఆడె ఆట

మనూద్ ఖకీరు పెద్దకొడుకు " ఖకీరంటే మాయల ఖకీరా? కాదు కాదు బిక్షమెత్తుకొనే ముస్లింలలో ఒకతెగ ఖకీరుని అందరూ ఖకీరనే పిలిచెటోళ్ళు. అసలు పేరు బడామియా. ఖకీరేశమేశి అల్లా యెనాం నీకొడుకులు బిడ్డలు చల్లగుండా అల్లా యెనాం అంటూ అందరిని నవ్వి ంచేటోడు నిజమైన ఖకీరేశం ఏసి గుడ్డెలుగు నాడించెటోడు ఖకీరు. ఖకీరు వాడవాడలా గుడ్డెలుగుని ఆడించి బిక్షమెత్తుకునేటోడు చెరువెనుకగంటల పోలమోటి గజ్జెల మోనాలి అంటూ గుడ్డెలుగుని కర్ణిం ఎట్టి ఆడిస్తడు పిల్లలు పెద్దలు ఆ ఆటను ఆ పాటను మెచ్చుకొని ఇంటికిన్ని గింజెలు, పైసలు ఇచ్చెటోళ్ళమై గీఆటసుతగిప్పడెవ్వలు ఆడటం లేదు. ఖకీరు కూడా బందుపెట్టిండు

ఖకీరు మాట్లేసి పని నేల్చిండు, డొక్కుసైకిల్ ఎక్కి ఊరూరా తిరుగుతూ ఆ బకీట్లకు , బిందెలకు చెంబులకు తూట్లుపడ్డా మాట్లిస్తం తలెలకు గిన్నెలకు వంట సామాన్లకు పగిలిపోయినా తూట్లుపడ్డా బాగుచేస్తం మంచిగ బాగుచేస్తం " అంటూ బాగు చేస్తే వచ్చిన పైసా వరకతో బతుకు నావని నడిపెటోడు ఖకీరు ఇవాల రేపు గీపని సుత దొరకటంలేదు జనం ఇత్తడి రాగి, రాతెండి, తగరం, గిన్నెలు, చెంబులు బిందెలు గంగాళం తట్లు , ఇప్పడెవ్వరు కొనటం లేదు. ఇత్తడి, ఇనుపబకీట్లు వాడటంలేదు

ఊరి ప్రజలు ఇప్పడన్నీ స్టీల్ వస్తువులే కొంటండ్రు ప్లాస్టిక్ బకెట్లు, చెంబులకు బదులుగా లోటాలు వాడతండ్రు అందుకే ఖకీరు ఈ పనినుత మూలన పడ్డది ఖకీరుకు బతుకుబండి నడవటంకష్టమైయ్యె స్థితి వచ్చింది "ఆరె బడే బాబుజర నావనన్న నేర్చుకోరాదురా? మనూద్‌అప్ప డప్పడు చెప్పెటోడాయె బాపూ నీవు వెన్కట ముచ్చట చెప్పతవ్ గిప్పడు నీ దూదేకుల పని , దిండ్లు పరుపులు, కుట్టుడు పని ఎవ్వరు చెప్పటం లేదు ఆ దిండ్లు పరుపులు, జనం దుఖానాల్లో కొని తెచ్చుకుంటండ్రు రకరకాల ఫ్యాక్టరీలు గీదిండ్లని పరుపులనికుట్టి దేశం మీదకు వంపుతండ్రు ఎయిర్ దిండ్లు కుషాన్‌దిండ్లు, పరుపులు, సింగిల్ కాట్ బెడ్షీ, డబుల్‌కాట్‌బెడ్షీ, ఫోంబెడ్షీ రకరకాల మిల్లులల్లో కుట్టి జనం మీదకు నెట్టుతండ్రు నీ దూదేకుల పనినుత నడవటం లేదని నీకు తెలవదా ఏంది? అన్నడు ఖకీరు విచారంగా

చూసి....,చూసి ఇక్కడ ఏ ఆదెరువు లేక పెండ్లం పిల్లలని తోల్కొని పట్నం పట్టిండు ఖకీరు గా హైదరాబాద్‌లో ఒక వర్గం రాజకీయవాదులు సియం ఐనరని అతన్ని గద్దెదించాలని కుట్ర చెసిండ్రు మరో వర్గం పాతబస్తీలో లోల్లిచెసిండ్రు గుండాలు గుంపులుగా కనపడ్డవాళ్లని కనపడ్డట్లు కత్తులతో పొడిచి చంపటం తలలు నరకటం తుపాకులతో కాల్చి చంపటం, బాకులతో నరికి చంపటం, జరుగుతుంది

పాత బస్తీలో సురుపై చిలికి చిలికి గాలివానలా పట్టణమంతటా ఎగబాకగుతుంది ఇదే నందని గుంటకాడ నక్కలా కాచుకూర్చున్న, మతవాదులు చాన్నుదొరికింది. నందులో నడేమియా సామెతలా కాషాయి మూకలు రంగం మీదికోచ్చిండ్రు. తల్లినకా పిల్లినకా దొరికినోల్లని దొరికినట్టు నరుకుతుండ్రు రక్తం ఏరులైపారుతంది పోలీసులు కర్ఫ్యూ విదించిండ్రు.

అరె బై గీ హైదరాబాద్‌లో బసాయించలేమని ఒకరినోకర్ని చంపుకొనుడేంది చంపినోళ్లని ఇప్పటి దాక ఒక్కన్నంటే ఒక్కన్ని అరెన్ను చెయకపోటమేంది వాళ్ళు దొరకక పోవటమేంది గిదంత నమజ్‌కాలేదని కాదు ఐయింది. అందుకీ ఈ హైదరాబాద్ నుండి బైటపడితే బాగుండనిపించేది నాకు బైటకు పోతె ఎట్లబతకటం ఇక్కడైతే మెస్త్రీ పని దొరకుతుంది రోజుకు 30రూపాయలోస్తయి మళ్ళి మనుస్సు గుంజింది వద్దనిపించింది ఫకీరు ఏం మార్గం దొరకటంలేదు గట్లనే వడుంటడు మనూద్ రెండవకొడుకు పేరు జాన్ గీపోరగాడు కలాయి వని నేర్చిండు తడక సైకిలులెక్కి దాని వెనక ఒక చిన్న ఎట్టేకట్టుకొని ఊరూరా వల్లె వల్లెనా తిరిగి వనిచేసటోడు " ఆ గిన్నెలకు,బగోల్లకు డేక్షలకు కలాయి పోస్తం- కలాయి పోస్తం" అంటూ ఊరంతా తిరిగి బజారులన్ని చెప్పి పని చేసేటోడు

గా సైకిల్ మీద పెండ్లంను, పిల్లవాన్ని ఎక్కించుకోని కుటుంబం వెంటబెట్టుకొని ఏ ఊరిలో పొద్దుకూకితె ఆ ఊరిలోనే బువ్వ ఉడుకేసుకొని తిని తెల్లారి లేచి అమెని సైకిల్ ముందు కడ్డీపై పోరగాన్ని వెనుక పెట్టెపైనెక్కించుకొని మరో ఊరికి పోయి కలాయి చేసేటోడాయె!. పైసా పరక కూడబెట్టుకొని సావల్, పప్ప, ఉప్ప కొనుక్కోని వంట చెసుకొని కడుపు నింపుకోవడం రోజురోజుకు పూటగడపటం మాకు రోజువారి పని. ఒక్కొక్క రోజు పని దొరకలేదనుకో ఆరోజు రెండుపూటల తిండిగానం దొరకటం కష్టం. పనిదొరకకపోతే పోట్టగడవదు ఇరవై ఏండ్ల నుంచి యిగో ఈ కలాయి పని చేస్తున్న నాబతుకు అవతారం చెప్పమంటవా? ఖాకీనిక్కర్(లాల్చి పైజామా) అంగీ, మెడలోదస్తీ, నెత్తిన తెల్లటోపి, ఏ ఊరుకుపోయి పనిచేసినా చెతిలో చిల్లిగవ్వ వెనుకవడ్డట్టులేదు. గడియపురసత్ ఉండదు గవ్వపై మిగలదు మా పోరగాన్ని చదువుకు పంపుదామన్నా పైసా వెనుకవడదు రోగాలు నోప్పలు వస్తే ఆ డబ్బు వైద్యం చేయించుకుంటే తిండి గానంకు ఇంట్లో పిల్లి లేవదు. ఎక్కడికి పోయినా-గిట్లనే బతుకు తిప్పలు

నా పెండ్లం కొలిమిపెట్టి మా పోరడు బొగ్గువేస్తే మా ఆవిడ గాలిసిలతె రగిలి రగిలి క్రొలిమంటుకుంటది కండ్లకు సుర్మపెట్టుకొని నెత్తిన తెల్లకుల్లాపెట్టుకొని నేను జరద్దాపాన్ ఏసుకొని బట్టికాడ కూసుంటినా వనిమొదలైతది గిరాకికి వచ్చిన ఇక్కడి.రాగి, గిన్నెలు బగోస్లు తలెలు, డేక్షలు, బిందెలు, కొలిమిలో పెట్టితె నా పెండ్లం వాటిని ఎర్రమన్నుతోని చింతపండు కలిపి తెల్లగా తోమి ఇత్తది ఇంకా ఎక్కువ మైల ఉంటె ఇంత సోడ ఏసి యాసిడ్‌పోసి మంచిగా కడుగుతది సోడా యాసిడ్ ఏస్తే జరపయిలంగానే వనిచేయ్యాలే లేకపోతే చేతులు పొక్కి బోబ్బలు పుట్టి మంటలుపుడతయి. తూట్లు వడతయ్. మా వని ఆగిపోతది జరంత తకిలిబ్ పడతమని అందుకే చీపురు కట్ట మొదలు లేదా ఈత చీపురు మొదలు తోటి వాటిని కడుగుతుంది చెయ్యికంటకుండా వనిజేత్తది మా ఆవిడ.

నేను ఒక ఊళ్ళో కూసుంటే కడుపు నిండదు. సైకిల్ మీద సంసారం నర్దుకోని రోజుకో ఊరిలోకి చేరుతుంటం పీర్లచావిడి కొట్టంకాడ చింతచెట్టు నీడన పాడుబడ్డ గడీలపాంటి ఎక్కడ మీలుంటే అక్కడ బిగుతం, ఊరికో పాయ్ఖి పెడతం. ఆ బిందెలకు _బగోస్లకు గంగాలాలకు కలాయి పోస్తం బాబు అంటూ ఊరంతా తిరిగి చాటింపు లెక్క చెప్పతం బిందెలెంత, బగోస్లలెంత అంటూ అడుగుతురు ఎక్కడ దిగిండ్రనిఅడుగుతరు పీర్లకొట్టం కాడ బట్టీపెడ్తంఅని చెప్పత

నా పెండ్లం గుంట తొవ్వుద్ది నా కొడుకు గొట్టంపెట్టి బట్టీ తయారు చెస్తడు నేను వచ్చి బ్లయర్ మూతి గొట్టానికి తగిలించి పెడత మా ఆవిడ బ్లోర్ తిప్పతుంటే గాలొస్తది

అప్పుడు మా పోరడు బొగ్గులేసి నిప్పు అంటిస్తడు బొగ్గులు మంచిగ కాలినంక కుంపట్లో ఇంగిలంజేసి ఏస్తం, కడిగిన ఇత్తడి బిందెలుకాని డేక్షలుగాని బట్టీమీద ఉడకబెట్టిన నవరసం ఏస్తం, జరంతా మల్ల ఉడుకుమీద పూస్తం పూసినంక దూదితోని మొత్తం రాస్తం తెల్లగా మెరుస్తది పాగలు ఎల్తది నల్లగా చిలుము పట్టిన గిన్నె తెల్లగా చ మ్కయిస్తది గిట్ట దూదిలో మంచిగ రుద్దినంక చలినీళ్లలో పెడ్తం అప్పుడు గిన్నె చల్లబడ్తది ఆగో గింత ఈ ఉంటది ఈ కలాయి పోసుడంటే!

ఓ ఐదేండ్ల కింద నా దగ్గర కొలిమి తిత్తి ఉండె అది తోలుతో చేసిండి వడ్రంగి కమ్మరి కొలిమి కాడ తిత్తి చూసినవా? ఆ ఆతిత్తిలెక్క ఉంటది అది ఉన్నప్పుడు దా నితో తిత్తి ఊది చేతులన్ని గుంజేది గూడలన్నీ తిపులు తీసేది ఆయాన మెక్కువైతుండేది బోరింగ్ కొట్టినట్టు సైకిల్ పంపు కొట్టినట్టు యాతం తొక్కినట్టు ఊది ఊది ఊపిరాడదాయె మా దానికి చేతకాదని ఊరుకునేది ఒక చేతితోటి తిత్తి ఊదుకుంట ఇంకో చోత్తోటి ఎట్టుకారుతో బొగ్గుల్ని ఱరుపుకుంట, బట్టీ చూసుకోవాలయె ఇప్పడున్న బ్లోర్ గప్పుడు లెకుండె గిట్లతిప్పలుపడి ఈ ఎనిని నడిపిత్తిని పొన్నాళ్లకి మా పోరగాడు కడుపులో పడి అప్ప టి నుంచి నా కష్టాలు ఇంకా పెలగినయి అనలుకే తిత్తి ఉదడం చేతకాకపాయె గడెక్కుడూ డోలుకొట్టుడు డబుల్ ప ని తేనుకుంటూ గిట్ల కాలం ఈడిత్తిని గిట్లున్నయి మా బతుకులు మావెతలు కథలు.

నా తిత్తి పాతబడి పోయింది తూట్లుపడి ఎన్ని అతుకులేసినా గాలి సరిగా రావడం లేదు. దానితోని యాప్పపడలేక పనాగిపోయోసరికి దాన్ని తీసేసిన ఇగో ఈ బ్లోర్ కొన్న గివ్వడు ఇయ్యాల రేపు అందరు మన ఎల్లెలో ఈ బ్లోర్లనే తెచ్చుకుంటుండ్రు ఔసల్లోల్లు, వడ్లరోల్లు గీబ్లోర లనే తెత్తండ్రు

" అన్నలు గిప్పడు చెప్పే నంగతేందంటే ! మన పల్లెల్లో ఇవ్వాల రేపు ఎవ్వరునుత గీ ఇత్తడి,రాగి, గిన్నెలు, బగోన్లు, కొంటలేరు వాడ్తలేరు అన్నీ స్టీల్ ప్లాస్టిక్‌వి కొంటున్నరు ఇగ ఇత్తడి రాగి సామానులు వాడకుంటే కలాయి ఏడికెల్లి పోసిస్తరు ? ఎన్కట గ్రామాలల్లో అందరిల్లళ్ల గా ఇత్తడి, బగోన్లు, డేక్షలు అండలు, డబ్బాలు వాడుదురాయె ఓ ఆరునెళ్ళు యాడాదివాడంగనే గిన్నెలకు కలాయిపోయి చిలువెన్తది, జెరంత పులుపు తగి లితె ఇత్త డి తెల్తది గది పెయ్యికి మ ంచిదికాదు అందుకనే ఈ కలాయి పోసిస్తరు

ఇప్పడైతే అందరు స్టీలు సామానులు వాడటం వల్ల కలాయి-గీలాయితో పనిలేదాయె యిగ మాకేడ పని దొరుకుతది గిప్పడు అక్కడక్కడ అడపాదడపా పదో పాతగిన్నలుఎందుకు అమ్ముకోవాలె? ఎందుకు పారేయ్యాలే? అనుకునేటోల్లు పెద్ద దంద ఉన్నోళ్ళు ఇప్పటికి ఈ ఇత్తడి రాగి గిన్నెలు డేక్షలు బగోన్లు తెచ్చుకుంటున్నారు ఆగో గాల్లె మా దగ్గర కలాయి పోపిచ్చుకుంటున్నరు "గీ కలాయ పనికి గిప్పడన్నీ వస్తువులు నుత పిరమైనయి నవరసం కలాయి, తేజాబ్ దూదిలన్ని పిరమైనయి చివరకుబొగ్గులు కూడా ఆగ్యగున్నయా? అవికూడా మిరాయిలాగా పిరం అయిపోయినయే గివన్నీ కొని సంసారసాగరం మెసుకొని ఊరూరు తిరుగుడూదాయె. అమ్మా...కలాయి పోస్తం...తల్లీ కలాయిపోస్తం జరందరూ కలాయికి రాండ్రి అంటూ చెపితె గాని ఒకటోరెండో గిరాకి రాదాయె నా పెండ్లం బ్లోర్ తివ్వతుంటె నేను పాద్దాకనైనా పని జేస్తుంటిని గిరాకి సరిగ్గా లేదాయే గిట్లజేస్తే రోజుకు పది,ఇరవై రూపాయలుకూడా రాకపాయె బతుకుటెట్ల

" మా పోరగాన్కి గీపని నేర్వమని నా పెండ్లం అప్పడప్పడూ ముళ్ళుకర్రతో పోడిచినట్టు చెప్పింది ఇయ్యాల రేపు గీ పోరగాడే కాదు? ఏ పిల్లలు ఈలాంటి పని నేర్చుకుంటలేరు, ఈ కడుగుడు తోముడు ఈ బట్టీపెట్టుడు మాతోటి ఐతదా? నీలాగా సైకిలెక్కి దండోరా ఏసి గీ పని నేనుజేయ్య బాపు పట్నంలో సైకిల్ షాపు పని నేర్చుకుంట బాపూ" అంటూ మా పోరడు పోబట్టి నన్నేం చెయ్యమంటవు అని చెప్పిన నా పెండ్లానికి

"వెన్కట మా పనోళ్ళు పట్నం లష్కర్ల కూడా ఉండెటోళ్ళట. మాలాంటోళ్ళు ఎందరో ఉండిరి ఊర్లపాంటి తిరుగుతుండిరి అనుంటిది ఈ పనివాళ్ళు ఎవరులేరు అందరు ఎవలిదారిలో వాళ్ళు దందచూసుకుంటున్నరు. వేరువేరు పనుల్లో చేరిపోయిండ్రు నాలుగు పైసలోచ్చే పని దొరికిచ్చుకుంటన్నరు ఇండ్ల ఏం పైసలోస్తయి. ? ఏం రావు ! గందుకనే ఈ పనిమీద ఎవరు మనస్సు పెడ్తలేరు అక్కడక్కడ టెంట్‌హౌజ్‌ల అండలు డెక్షాలుంటయ్. ఆగో గట్ల జరంత పని ఉన్నది లేకపోతే గీకలాయి పొసెటోన్ని నాలాంటోళ్ళు ఒక్కరో ఇద్దరో ఉన్నరు

" నాలాంటోళ్ళు ఒక్కోలో ఇద్దరో ఇంకా ఎందుకున్నరంటే ? నేను గీ పని ఇడిసిపెడ్తె వేరే పని చేయ్యటం రాకపాయె పాట్టగడవదాయె ఎట్లమరి? ఉత్తగ కూసోని ఏంజేయ్యాలే ? ఎట్లబతకాలే? తెలిసిన ఊరుపోంటి ఇగో గిట్ల తిరుగుతున్న ఏదో పైసా వరక నాలుగు రాళ్ళతో సంసారం ఎల్లదీస్తున్న నా కలాయి పనినుత ఖతం అయింది"

"నా సంగతిగిట్లుంద! మా బడేబాయ్ సంగతి గట్లుందా! మా చిన్నచోటేబాయ్ సంగతి జరనుత చెప్పమంటవా! వాడు మా పల్లెవల్లె తిరిగి కంబిల, లాంతర్లు టీపపుబుడ్లు బాగుతేసేటోడు లాంతర్లు బాగు చేస్తం కంబిల్లు లవేర్ చేస్తం టీపాలుమాట్లు పోస్తం అంటూ ఊల్లో ఓ బిక్షగాడిలెక్క తిరుగుతూ ఇనుప ముక్కలు రాతెండి ముక్కలు తత్తిలించి బట్టీపెట్టి కొలిమిలో కరిగించి తూట్లుపోసి వాటిని మంచిగ బాగుచేసేవాడు.రోజుకు రెండు మూడు రూపాయల ఆదాయం మా వాడికి తగరం, అల్యుమినియం , రాగి, రేట్లు పెరిగిపోబట్టి రోజుకూలి నుత గిట్టుబాటు ఉండేది కాదు డాంబారు రేటు నుత పెరిగిపోయె బోగ్గులుధర పెరిగిపోయె గాని బతుకు రేటు పెరగదాయె"

"గిప్పుడు ఈ పని నుత లేకుండ పోయింది. ఊరుఊరుకు కరంటు రాబట్టి కంబిల్లు లాంతర్లు టీపాపుబుడ్లతో కరెంటు టీపాలమయం, మావృత్తిపని చీకటిగా మిగిలింది.

జరచిన్నగ పట్టణం పడదామన్నా గీ పట్నంలో హిందూ-ముస్లిం గొడవలు పెడతండ్రు. రాజకీలబ్ధికోసం మా ప్రాణాలతో ఆడుకుంటుంన్నరు. అందుకే మతకల్లోలాలు లేపుతుండ్రు. పట్నం వద్దని మా పెద్ద పోరగానికి నమజాయించి చెప్పిన మాపెండ్లం కూడా నా మాటకు తాళం వేసింది అయ్యె పెద్దోడా మీ పెద్దబావు, పెద్దబావూ కొడుకు , మీ పెద్దమ్మ పట్నంపోయి ఏంబాగుపడ్డరు? గక్కడ గీ మతకలహాలు జరిగి మీబావు కొడుకు మీ పెద్దబావు చచ్చి పోలేదా? అందుకే బిడ్డా! పరదేశం అన్నా పట్నంలోనైనా మనలాంటోళ్ళు బసాయించరని అక్కడ భద్రత ఉండదని కొడుక్కి జరంతా నమజ్ ఐతట్టు జరజ్ఞానంచెప్పింది" మా అవిడ.

పాత సైకోలేసుకోని కప్పమో నిప్పూరమో ఈ ఎల్లెతల్లినే నమ్ముకోని ఇక్కడ బతుకుదాం బిడ్డా! ఇక్కడ కల్లోలాలుండవు కత్తులు దూసుకోవటాలుండవ్ జై..దళ్ అంటూ గా జనం ఉండరు జై పరిషత్ అంటూ నినాదాలిచ్చి రెచ్చగొట్టి గుంపులుండవు ఎవర్ని ఎవరు గొట్టినా జరంతా వెంటనే తెలిసిపోతది ఎవరిది తప్పో ఒప్పో తేల్చి చెప్పేటోళ్ళుంటరు ఇక్కడ ఫికర్ లేదు అంటూ మా వాడికి నర్ది చెప్పిన

అగో మా పోరడు గప్పటి నుంచి పట్న ం పోదామన్న మాట జరంత మరచిపోయిండు లేకపోతే ఆ గోద్రాగొడవలకు ఈ పట్నంలోని మన దూదేకుల పోల్లని ఇత నీకు గడ్డం ఉంది నువ్వు కూడా ముస్లిం అంటూ విదేశీ మతమంటూ మనల్ని ఖతం చేద్దురు గా గుజరాత్ గొడవలు గీ ఆంధ్రప్రదేశ్ పట్నంలకు పల్లెలకు రాకూడదని మా ఎల్లెలకు అనలే రాకూడదని మనస్సులోనే అనుకున్న గొడవలు సర్దుమనిగినయి గిప్పుడు ఈ రోగం పల్లెలకు ఇత వడుతున్నయి. ఇప్పుడు ఈపల్లెలు కూడా గా విషపునీరు కలిసిన నీళ్లతోటి పతనమైతవని జరంతా భయం వణుకు పుట్టకోచ్చింది గా గుజరాత్‌గొడవలు సర్దిమనిగినంక గిప్పుడు జరంత నా ప్రాణం నిమ్మలపడ్డది

(తెలంగాణ రచయితల వేదిక "సోయి" మాస పత్రిక
ఎప్రిల్ 2002 ప్రధమ సంచిక)

చాకి రేవు

ఓ హోం.....హోం.....హోం, ఓ హోం.....హోం.....హోం,ఓ.....హోం.....హోం, ఓహోం.....హోం, అయబద్దంగా పాట ధ్వని వినిపిస్తుంది అడుగులో అడుగులు వేస్తు చాకళ్ళు ఇలా పాట పాడుతండ్రు ముగ్గురు ముందు ముగ్గురు వెనుక, మేనని భుజానెత్తుకొని నడుస్తుండ్రు ఊరికి నట్లుగా నడక ఇటిటు ఊల్లోకి అత్తండ్రు.

అప్పుడు సమయం రాత్రి చందవాట్లైంది "జాజిరి .....జాజిరి .....జాజిరిజాతో , జాజిరాడబోతె బొన్న గింజలు దొరితె" అంటు పాటపాటడూతూ చిర్రలతో కొడుతూ పోరగాళ్ళు జాజిరాట అడుతండ్రు కాముని పున్నమి రోజులు పల్లెలో పిండారబోసినట్లు వెన్నెల మొగోళ్ళు చిర్ర తోలాటం ఆడోళ్ళు వంగుడుయ్యాల కాముసాట పాటలాడుతండ్రు.

మేనవత్తున్న చప్పుడికి ఇండ్లలో జనం ఇవతలికొచ్చిండ్రు బజారులో గుంపులు గుంపులుగా పోగైండ్రు అమ్మలక్కలు గునగునలుపెడతండ్రు"

" మేనలున్నదెవరో అంటూ అడుగుతండ్రు ఒకరితోనొకరు."

"కరణం గారికొడుకు కోడలట గా అన్నది కలమ్మ"

" నీకేవ్వరు చెప్పిండ్రు" అడిగింది ఒక మునలమ్మ.

" కరణం గారింట్లో పనిచెయ్యడానికి , అప్పలు కాల్వటానికి పోయినప్పుడు తెలిసింది" అన్నది కలమ్మ.

" అవ్ గట్టనా! పెండ్లి ఎక్కడ జరిగింది" అడిగింది మరోకామె ఒకామెని.

" పట్టణంలో ఇంటిముందు జరుగుబ్బి గదా! గట్లెట్ల జరిపిండ్రు" అడిగింది ఇంకోకామె

" మనకెందుకులే పెద్దోల్ల తోళ్ళ!" అన్నది ఇంకోకామె.

తెల్లారి కరణం గారింట్లో పెద్ద విందు జరిగింది. ఈ దావత్‌కు, నమితి సర్పంచ్ చుట్టూ పది ఊర్ల సర్పంచులు పటేళ్ళు, పట్వారీలు, మాలి, పోలీసు పటేళ్ళు పోలీసులు అధికారులు పెద్ద ఉ ద్యోగులు అందరు అచ్చిండ్రు ముప్పయ్,నలభై మేకలు , గొర్రెపొట్టేల్లు త్రోసిండ్రు కల్లూసారా , బ్రాండీ విస్కి ఏరులై పారింది. వంటలొండి అన్ని మనుల చేసిన ఎట్టొల్లకు ఏబిగింత మిగలకుండా తిన్నరు తిన్న ఇస్తర్లు తీసి అంతా శుభ్రం చేసిండ్రు ఎట్టోళ్ళు.

అదే రాత్రి ఊరేగింపు మొదలు పెట్టిండ్రు. మేనరంగురంగుల్లో అలకంరించిండ్రు. రంగులగుడ్డలు చుట్టి, రంగు కాగితాలు అంటించిండ్రు. రంగు రంగుల పూసలు పె ట్టి పల్లకిని ఊరేగింపుకు రడీచెసిండ్రు చాకళ్ళు చారలిబోయిలు తలతల మెరిసే మోనలో పిల్లా పిల్లగాడు కూర్చుండ్రు ఆ ఊరికి ఇంకా కరెంటు కాని రోజులవి. పట్నం నుంచి ఐదు పెట్రమాక్స్ లైట్లు వొచ్చినయి

" చాకలి సైదులు పిలుపు"అన్నడు కరణం పెద్ద జీతగానితో

" మాల సోమడు వచ్చిండా"

" అయ్యా బాంచెన్ దొరా! వచ్చిన"

" కుమ్మరి వెంకయ్య వచ్చిండా!"

" ఆ! వచ్చిన దొరా!"

" అందరు వచ్చిండ్రుగా తలా ఒక లైటు నెత్తిన పెట్టుకోండ్రి ఊరేగింపు సురువైతదిచెప్పిండు కరణం బాబు

మోన ముందు ఎవరో పొరగాళ్ళు డాన్సు చేస్తుండ్రు

వాళ్ళని పట్టణం నుంచి దెప్పించిండంట నాగిని డాన్సు చేస్తుంటే జనం ఈలలు కొడతండ్రు డోలు కొట్టి మేళ్లగాడు చెమటలు కక్కుతుండు మేన బరువెక్కివుంది ఒళ్లంతా తడిచి చెమట పట్టింది వంటి మీద అంగీ లేదు పెయ్యంతా జలజల నీళ్లు కారుతున్నయి. మోనమోనే చాకల్లోల్లకు ఓ గుట్టని మోసినంత బరువు కాసేపు కూసేపుకాదు గంటల గంటలు రాత్రంతా మోన మోసుడే.

పని పాటలేనోల్లకు చదువే ఒక పని పాటలా ఈ కరణం గారబ్బాయి పట్టణంలో పెద్ద చదువు చదివిండు. అచ్చుగుద్దిన అంబోతులా తిరిగిండు అబ్బా ఈ మోన ఎంత బరువుందో మోసి మోసి యాన్నత్తంది అనుకుంటున్నారు వాళ్ళలోవాళ్ళే గునగునలు పలుకుతండ్రు అబ్బాయి అంబోతులా అటు-ఇటూమోనలో కదులుతుండు. " మోన ఎక్కడ పడతదోనని భయంభయంగా ఉంది" అన్నడు పెద్దనర్సయ్య సంతోషం వాళ్ళది దుఃఖం మనది అందరుబోయిలు మనస్సులోనే విచారపడ్డరు. గంటలు తరబడి గడిచి పోతున్నవి నడిజాము దాటింది డ్యాన్సు పొరళ్ళు అడుగు ముందుకు కదలనివ్వడం లేదు ఆ డాన్సు చూస్తున్న జనం కూడా ఇసుకురావడంలేదు ఈ డాన్సు మొజులో వడి పెట్రమాక్స్ లైటు లోంచి కిరసనాయిలు ఒక్కొక్కబోట్టు కారటమే మరచిపోయిండు సైదులు. ఒళ్లంతా తడిసింది భగ్గుమని ఒళ్లంతా ఒక్కసారే మంటలు లేచినయి.

సైదులు తగలబడ్డడు-తగలబడ్డడు జనంలోల్లి చేసి అరచిండ్రు డ్యాన్సు ఆగింది. మోనకిందికి దించిండ్రు బోయిలు గబగబ పక్కనే ఉన్న ఇంట్లో గాబులో వున్న నీళ్ళని కుండలో తెచ్చి సైదులు మీద గుమ్మరించిండ్రు మంటలు చల్లారినయి ఒళ్లంతా కాలిబొగ్గలొచ్చినయి.

సైదులు "అమ్మా అయ్యా" అంటూ అవస్థ పడుతూ ఏడత్తండు ఆ ఊరిలో ఒక్క ఆర్.యం.పి. డాక్టర్ కూడా లేడు. పక్కనే ఉన్నగార్ల పట్టణం కు వేసుకపోవాలే!

" పంచె కట్టుండ్రి. చుత్తరేందిరా" అన్నడొక పెద్ద ముసలి " పంచె కర్రబడితెకు పెట్టుండి" అన్నాడొ యువకుడు " సైదులుని చెరొక్కెల్లి పట్టి పంచెలో పండెయ్యిండ్రి అన్నది ఓ పెద్దమ్మ. " అటుఇద్దరు-ఇటు ఇద్దరు కావడి పట్టుకొండ్రి " అన్నడొక వయస్సుపోరడు " భుజాలతెత్తుకోండ్రి ఇంకా లేటెందుకు మంటలతో సత్తండు" అన్నడొక ముసలి సైదులు పంచెలో పడుకుని మంటల అవస్థకు అమ్మా అయ్యా అంటూ ఏడుతండు! కరణం గారికి ఈ గొడవ తెలిసింది బరబర వచ్చిండు. మొఖం చిట్లించి " ఊరేగింపు అవుతార్రా? నాకొడకల్లారా! నాకెంత నాముసిరా! అంటూ గద్దించిండు ఊరేగింపు ఎవ్వటిలాగే సాగిపోతుంది

సైదులు భార్య కలమ్మ ఈ గలభా చెవున పడింది లబో దిబో మంటూ గొల్లున ఏడ్చుకుంటు వచ్చింది వీడి కడుపుకాల వీని పెళ్ళం చెతుల బెల్లంఎట్ట, వీడు నాశనం గాను' అని మనస్సులో తిట్టుకుంది కలమ్మ. వీడి పెండ్లి పెడాకులు కాను నా మొగుడి సావు కొచ్చింది అంటు ఏడ్చింది కొందరు యువకులు సైదులుని మోసుకుంటూ ఆ యువకులు తలాకాసేపు భుజాన మార్చుకుంటు సైదులును ఎత్తుకపోతండ్రు మూడు నాలుగు గంటలకు గార్ల చేరిండ్రు. డాక్టర్‌ని తలుపు కొట్టి నిద్రలేపిండ్రు. డాక్టర్ చూసి సూది మందులు గోళీలు ఇచ్చిండు. గాయాలకు మందు పూసిండు సైదులు నిద్రపోయిండు డాక్టర్ ధవాఖానాలో ఓఇరవైరోజులు ఉండాలే అని చెప్పిండు కలమ్మ అప్పచేసి డబ్బుతెచ్చింది ఒల్లు బాగుచేసుకొని ఇల్లు చేరిండ్రు భార్యభర్తలు కాలిన పుండ్లు సరిగా మానలేదు పని చేసుకుంటేనే గదా! బతుకులు నడిచేది. పనిలోకి దిగిండు సైదులు

గ్రామ పంచాయితి ఎన్నికలు అచ్చినయి. ఓట్లేసే గడువు దగ్గర వడతంది గ్రామ పంచాయితీ సర్పంచ్‌ని గెలిపించడానికి నమితి నర్మంచ్ పార్టీలీడర్ అచ్చిండు

ఆళ్ళ వెంట పోలీసులు బందో బస్తుగా ఆమీన్‌సాబ్ తో పాటు పోలీసు బృందం కూడా వచ్చిండ్రు పోలీసు పటేల్ ఇంట్లో దిగిండ్రు

" సుంకరోడేడిరా తోలుకరా! ఆర్డరేసిండు పటేల్ జీతగానికి.

" ఇంకో సుంకరి ఎడిరా భులావ్ " అన్నడు యస్.ఐ సాబ్

" చాకలిని రమ్మన్నవా అన్నడు పటేల్ సాబ్ సుంకరితో

" బాంచెన్‌దోర సుంకరినొచ్చిన"

" చాకలి సైదులు"

" అయ్యా బాంచెన్ రమ్మన్నరంట

" ఆ !అచ్చిండ్రా కోళ్ళ తేవాలే జల్దిపోండ్రి"

"ఎన్ని బాంచెన్"

" ఇరవై ముప్పయిదాకాపడతాయి తీసుకురా..పో!

ఊరుక్కుంటు ఊల్లోకి పోయిండు సైదులు వాడవాడలు తిరిగి తిరిగి కోళ్ళని జమచేసిండు ఎటేల్ ఇంటికి తెచ్చిండు " దండాలయ్యా" " అ...! కుమ్మరి వెంకయ్య వచ్చినవా! యస్.ఐ సాబ్‌కు స్నానం చేస్తడు గంగాళంలో వేడినీళ్ళు పొయ్యి మీద పెట్టి మంట పెట్టు" అన్నడు కరణం పటేల్

" బాంచెన్ పటేలా గట్లనే చేస్త" వెంకయ్యపనిలో చేరిండు. " తాగడానికి తొత్తకుండతో!" " తెచ్చినవా!" " అయ్యా తెచ్చిన" " కుండలో నీళ్ళుపెట్టు చల్లగా ఉండాలే పట్టణంలో ఫ్రిజ్ లో నీళ్ళు తాగేటోళ్ళు గదా! అందుకే చల్లటి కుండలో నీళ్ళు తాగుతారు.

" తొందరగా పెట్టు" " బాంచెన్ పెడతండా" " పెట్టూ తొందరగా? అన్నడు పటేల్

మాలసోమడు , మాదిగ పెంటడు ఏడిరా? అడిగిండు సుంకరిని పటేల్ " వాళ్లని తోలుకరాపో!" " బాంచెన్ దొరా గట్లనే" " దండాలు దొరా అన్నరు ఆ ఇద్దరు 'అ..! సరేగాని కారం నూరుండ్రి. పసుపు మసాల మెత్తగదంచి పొట్లాలు కట్టండ్రి. సైదులు కోళ్లని కోస్తండుయ మీరందరు బూరుపీకి కాపండ్రి పసువు రాసి కడుగుండ్రి కోయిండ్రి అన్నం కూర వండి మంచిగ వంటలు చేయిండ్రి అన్నడు పటేల్. అందరు దావత్ చేసిండ్రు. తాగిండ్రు తిన్నరు కక్కతింటే గారెలు చేదు అన్నట్టు నగం ఇస్తార్లల్లోనే ఉంచిండ్రు

అందరు లేచినంక తిన్న ఎంగిలి ఇస్తార్లు తియ్యిండ్రి వంట బగ్గన్లు అన్ని కడగండ్రి" అన్నడు పటేల్ ఎంగిలి ఇస్తర్లు తియ్యాలే , వంట మొదలు తినేదాకా అన్ని మా చేత చేయించి తిరి గింతకూడుకూడా పెట్టకపోయిరి తిన్న వంట బోల్లు కడుక్కుంటూ మనస్సులో బాదప డ్డరు ఎట్టోళ్ళు

" సంతోషం వాళ్ళది చాకిరి మాదయె. ఏంచిగిట్ల అనుకున్నడు సైదులు " మీ నొదుట బ్రహ్మ గిట్లనే రాసిండురా" అంటరు ఈ దొరలు ఇదెక్కడ న్యాయం బాబు" అనుకున్నడు మాల సోమడు

•••••••••••••••

మబ్బుల్లో నిద్ర లేచింది కలమ్మ. ఏరగపోడామంటే రావడం లేదు రాతిరి కడుపులో గింత కూడా పడలెదాయె చుట్ట నిప్పకోర్రాయితో అంటించుకొంది. చుట్టతాగి పొరక పట్టుకొని పాచి వాకిలి ఊడ్చింది

కర్ర బొగ్గు మెత్తగా నమిలి చేతివేళ్లతో పండ్లు తోమింది గాబు నీళ్ల చెంబుతో మెఖం కడిగినట్లు కడిగింది ఇంకా పొద్దు పొడవనే లేదు ఊరంతా తిరిగి ఇ ంటింటికి ఇడిసిన బట్టలు మురికి బట్టలు పీతగుడ్డలు, ముట్టుబట్టలు, చద్దర్లు కండవలు పంచెలు రవికలు అన్ని జమ చేసింది ఇంటికి తీసుకొచ్చింది చౌడు సోడ కలిపి పాత గుడ్డలో పోషి మూట కట్టింది. బట్టలు మూట వీపుపైనేసి తలపై ఎత్తుకుంది ఊరచెరువు బాటపట్టి చాకిరేవు చేరింది కలమ్మ.

బట్టలని వేరు వేరుగా దేనికి దానికే చేసింది ముట్టుబట్టలని చౌడుసోడ కలిపి బాణలో నాన పెట్టింది బాణపోయ్కి నిండా పిడికలు పసి నిప్పంటించింది ఫట చెంగు నడుముకు చుట్టింది

ఇస్సోయి ఇసోయి హా! ఇసోయ్కి ఇసోయ్కి హా అంటూబండమీద బట్టలుతుకుతుంది కలమ్మ. శ్రమతో పాట పుట్టించింది మూ జాతేనా అనుకుంది మనుస్సులో

ఉతికిన బట్టలన్ని నీళ్లలోచక్కగా జాడించింది బట్ట జాడింపు కూరతాలింపు అన్నమా దశత జాతి సామెత ఈ వృత్తి నుంచే పుట్టింది బట్టలు మురికి ఎలా పోగోట్టాలో ఆ శాస్త్రీయత మాకు తెలుసు మనస్సులోనే అనుకుంది కలమ్మ."

చాకిరేవుకాడా నీసొకు-నిన్నుచూడగానే జిల్లుమందిమాకు" అంటూ పాటపాడుతూ ఇద్దరు బావని పోరగాళ్ళు కట్టమీదనుంచి పక్క ఊరికి పూరోహితం చెయ్యడానికి పోతండ్రు.

" ఎవర్రా నాకొడకల్లారా? అంటూ కలమ్మ పాయ్కిలో కొర్రాయి అందుకోని వెంటపడింది. అంతే గోసి ఊడిపోయెదాకా ఒకటే ఊరుకుడు ఊరికిండ్రు ఆ బావని పోరగాళ్ళు

చాకిరేవు బాణని దించిమళ్ళి బట్టలుతకటం నురువు చేసింది కలమ్మ బట్టలు ఉతికి ఉతికి ఉన్న శక్తి పోయింది పొద్దునెత్తికొచ్చింది రాత్రి నుంచి కడువులో గింత బువ్వముద్దలేదు. పాణం నిలిగినట్లనిపించింది ఆకలి ఆకాశమెత్తు నిలచినట్లుగా ఉంది గబుక్కున ఏదో పడినయావ వినిపించింది చెరువు కట్టపొంటి మూడు నాలుగు తాడిచెట్లుఉన్నయి. పండురాలిన చప్పుడు కావచ్చు, గబ గబ కాలి అడుగులు అటు వైపు నడిచినయి నిజంగానే రెండు పండ్లు వడి ఉన్నయి చెట్టు మొదట.

కలమ్మ పాణం లేసొచ్చినట్లయింది పండ్లు చేత పట్టుకొచ్చింది పండ్లని నీళ్ళతో కడిగింది డెక్కలు తీసింది రోజూ తెచ్చుకోనే నద్దిబువ్వ అటికలో పండుని పగలకొట్టి పెట్టి పోయ్కిమీద పెట్టింది ఉడికిన పండ్లు పగల తీసింది అరనిచ్చింది నోటితో ఒక్కొక్కటి జుర్రుకుంది. చెంబెడు నీళ్ళు తాగింది అమ్మయ్య ఈ ఆకలి మంట కొంత చల్లారింది ఈ పూటకి ఇదే బువ్వ అనుకుంది మనస్సులో కలమ్మ. బట్టల్ని మడిచి మూటగట్టి చిన్నగా ఇల్లు చేరింది

ఇంటింటికి తిరిగి, ఎవరిబట్టలు వాళ్ళకే మరచిపోకుండా పొరపాటు లేకుండా ఒవ్వ చెప్పింది కలమ్మ. కరణంగారింటి కొచ్చింది మొదట కలమ్మ. మీ కూతురికి బట్టలు సీ చీర అమ్మగారి బట్టలు, కరణం గారి పంచె , తల రుమాల, బాడి అన్ని ఇచ్చింది 'చదువుకున్నోని కంటే చాకలి మేలు' అన్న సామెత చాకలి వాళ్ళ జ్ఞాపకశక్తికి నిదర్శనంగా వృత్తికి గొప్ప శాస్త్రీయత ఉందనే చెప్పే కులవృత్తిలో ంచి పుట్టిందే మా చాకలోల్ల గొప్ప నైపుణ్యతకు శాస్త్రీయ దృకథంకు నిదర్శనంగా చెప్పిన మాట. మనస్సులోనే గొప్పగా సంతోషించింది కలమ్మ.

దళిత స్త్రీలు శ్రమకి ప్రతీకలు ఉమ్మడి శ్రమతో భార్యభర్తలు కలసి మెలసి జీవిస్తారు కుటుంబాన్ని పోషిస్తారు వీరత్వం పట్టుదల శ్రమశక్తికి దళిత స్త్రీలు పెట్టింది పేరు. మనస్సులో అనుకుంది కలమ్మ.

"అమ్మగారండి" చాకలి దాన్నమ్మా! గింత బువ్వముద్ద ఎయ్యిండ్రి!" అడిగింది కలమ్మ. పొద్దటి వూట బువ్వకొంత తెచ్చిపెట్టిందికరణంగారి భార్య అందరిండ్లలో తలాకొంచెంబువ్వకొంగులో వడేయగా జమచేసుకుందికలమ్మ ఇల్లుచేరింది చందవాటైనదిఅప్పటికి ○ ● ● ● ● ● ●

పగిడికంటెల అరుపులు నక్కలు రేలకాయలు తిని ఊ..ఊ అంటూ ఊల పెడుతున్నాయి పెద్దపిట్ట హూంకారపు మూల్గులు కప్పలబెక బెకఅరుపులు వినిపిస్తున్నాయి. పిల్లల కోడి నెత్తిమీద నుంచి అప్పడే వంగుతుంది నడిజాముదాటింది

" సైదులు! ఓరేయ్ సైదులు!" అంటూ పిలుస్తుండు పెద్ద నర్సయ్య

ఎవరు పలకటం లేదు " సైదులూ ఓలే సైదులూ" " ఆ....నర్సన్న నువ్వా" " అవును నేనే" " బాడిగబండి కట్టుకొచ్చిన బండి అచ్చింది ఇప్పటిదాకా నిద్రలేపలేదాయె. ఏం మనిషివిరా నీవు" అన్నాడు నర్సయ్య.

" జరసారబొట్టు తాగినన్నా! నిన్న పెద్దకాపు బాయితియ్యబోయిన ఒల్లంతా నొప్పుల అందుకే సారబొట్టు తాగిన నిద్రమస్తుబట్టిందిన్న" అన్నడు సైదులు.

" బండెక్కుపొదాం"

బండి తోలెది పెద్దకాపు జీతగాడు నాగయ్య.

తెల్లారేవరకు బండి చౌటపల్లి చేరింది బండి చౌడుకు ఇరవై రూపాయిలు చెల్లించి బండి జల్లనిండ ఇద్దరు చౌడు మట్టి పెంటజల్లతో ఎత్తిండ్రు జల్లలో పోసిండ్రు ఆకిలైతంది మొఖం కడిగిండ్రు ముగ్గురు తెచ్చిన నట్ట బువ్వమూట ఇప్పిండ్రు. తలాగింత,పంచుకోని తిన్నరు రెండు జాములైంది ఎడ్లకి నీళ్లు పెట్టిండు నాగయ్య. బండి కట్టిండు బండి ఊరి మొఖాన వస్తుంది ఇంటి దాలిన ఎడ్లు పోయిన దానికంటే హుషారుగా గబగబ నడుస్తున్నయి

" అమ్మా ఆకలైతందే బువ్వ ఎయ్యమ్మా...అడిగిండు యాలాద్రి పెద్దోడు

" అమ్మా నాకు బువ్వ... ఆకలైతంది" అన్నడు రెండవవాడు వీరన్నామి

" జరాగరాదురా" చంటిదానికి పాలిస్తున్న పాలిచ్చుకుంటూ అన్నది కలమ్మ. కలమ్మ నాలుగేండ్ల బిడ్డకు పాలిస్తుంది ఇలా అంటుండగనే చౌడు ఎండ్లబండి ఇంటికి రానే వచ్చింది

" అమ్మ అయ్య అచ్చిండే" అన్నడు పెద్దోడు. సంబరంతో

పచ్చి చింతకాయలు, పచ్చి మిరపకాయలు కలిపి ఉడకపెట్టింది పొయ్యిమీద ఉన్న ఆటికని దింపింది మిరప తొడుమలు తీసింది చింతకాయతొడిమె తీసింది ఉప్పకారం కలిపింది రోట్లో వేసి రోకలితో తొక్కు నూరడం మొదలు పెట్టింది నర్సయ్య సైదులు చౌడుబండి జల్లనుంచి నింపి గోనే బస్తాల్లో నింపిండ్రు తొక్కునెత్తింది కలమ్మ. సైదులు కాలుచేతులు కడుక్కుండు అడ్డుతోచ్చిన బువ్వ తలాగింత రాతెండి గిన్నెలో పెట్టింది తొక్కు. తలాగింత పడేసింది తిని నీళ్ళు తాగిండ్రు అందరు చాకలి మేరగింజలు ఇంటికి కుంచెడు చోప్పన పది కుండల ధాన్యం చౌడు బండి బాడిగ సరిపోతలేదు. మాకు మిగిలేదేమి లేదు మనస్సులోనే చింతించిండ్రు బార్యా భర్తలు.

బిడ్డలు పెరిగి పెద్దోలయ్యిండ్రు బిడ్డ పెండ్లీడుకోచ్చింది లగ్గం చేయ్యాలే భూమి బట్టకు లేనోల్లంమాయే. యవసాయం లేకపాయే కొడుకులని జీతాలుంచితిని కలోగంజో తాగి కాలం ఎల్లదీస్తుంటిమి మదిలోనే సైదులు విచారపడ్డాడు

కలమ్మకు నిద్రపట్టడంలేదు బిడ్డ గురించిన తోలి మనుస్సున ఎడించి ఎండ్లి జేయ్యడం మార్గమెట్ల లగ్గం ఖర్చులుఎట్లా వస్తాయి పెట్టుబడులు పెట్టాలనాయే ఎట్లా ఈ గండం గడితీరుతది నడిజాము రాతిరి దాటించి కలమ్మ కంటి మీద కునుకు రావడం లేదు ఒకటే ఆలోచన....విచారిస్తూ ....ఎప్పడో నిద్రలోకి జారుకుంది

నేను కాలినప్పడు అప్పులై జీతం పెడితిని నాకొడుకులను అప్పులేరేవరకు నా బిడ్డపెండ్లికి అప్పకావలిసి వచ్చే కొడుకులిద్దరిని జీతం ఉంచితే తప్ప బిడ్డ లగ్గం చెయ్యలేము. సైదులు కూడా జీతం ఉండి కోన్నా ళ్లు అప్పచేసి బిడ్డపెండ్లి నిర్ణయం చెసిండు పిల్లగాని చూసి లగ్గం చేసిండ్రు

కరణంగారి కాపుల రెడ్ల , పటేల్లకొడుకులు బిడ్డలు పట్నంలో చదివి ఉద్యోగాల్లో చేరిండ్రు కొందరు వ్యాపారం చేస్తుండ్రు భూములమ్ముకోని పట్నంలో ప్లాట్స్ కొని లాభం పోందిఇల్లు కట్టించి కిరాయిలకిత్తండ్రు పదిహేను శాతంలో ఒక్క శాతం మాత్రమే ఇష్టడు మా పల్లెలో ఉన్నారు మిగతా పది శాతం ఐనాబా పట్టణంలోనే ఉండబట్టిరి కరణం గారి బార్యా పట్టణంలో కొడుకు దగ్గర ఉందామని పోయిండ్రు పోతూ పోతునైదులు కలమ్మని తీసుకుపోయిరి అక్కడ మాకొడుకు ఇంట్లో బట్టలుతకాలే రమన్నరు

" వీళ్ళెవరూ" అని అడిగింది కరణం గారి కొడలు అత్తని " చాకలోళ్ళు" " చాకలోళ్ళా" " అవును చాకలివాళ్లే " " వీళ్లనెందుకు తీసుకచ్చినవు " " మన ఇంట్లో బట్టలుతకడానికి" " అవసరంలేదు" " ఎందుకు అవసరం లేదు ఎట్ల"" బట్టలుతకటం కొసం మీ కొడుకు వాషింగ్ మిషన్ తెచ్చిండు బటన్ నోక్కితే చాలు బరబర తిరిగి ఐదు వది నిముషాల్లో బట్టలుతుకుతది.నబ్బలు పొడర్లు వేసి నానబెట్టిన తర్వాత అదే ఉతుకుతది తీసి జాడిచ్చి ఎండలో ఆరేయటమే గాదా! గాపని ఇప్పడు సులభమైంది చాకలివాళ్ళు అవసరంలేదు " అన్నది కొడలు అత్తతో

" మరి ఇస్త్రీ ఎవరు చేస్తరు"

" ఇస్త్రీ పెద్దసమస్యకాదు కరంటు ఉంది పెట్టె కరంటు బటన్ అన్‌చేస్తే కరంటు ఇస్త్రీ ఒక్క నిముషంలో చేసుకోవచ్చు దీని కొసం మనిష ప్రత్యేకించి అవసరం లేదని అత్తమ్మ గారు" అన్నది కొడలు

" ఔ గట్లనా విస్తుపోయింది కరణం గారి భార్య కొడలు అత్త మాటలు విన్నాక సైదులు కలమ్మ తిరిగి ఇంటి దారి పట్టిండ్రు ఆ రాత్రే బస్ స్టాప్‌కు వచ్చిండ్రు

కలమ్మ నిద్రపోతుంది సైదులుకు నిద్రరావడం లేదు పనిగురించి ఆలోచన ఇప్పడు వల్లెకు పోదామంటే....అక్కడ కరువు కాటకాలు తాగటానికి నీళ్ళు దొరకటం లేదు బాదగా బారంగా మూళ్గిండు సైదులు ఇక్కడే ఏదైనా పని దొరకబట్టాలి మదిలోనే విచారిస్తుండు సైదులు

హోటల్ పక్కనే ఉంది ఆ హోటల్ పని వా ళ్ళు రాలేదని యజమాని కేకలు వేస్తుండు మిగతా పనివాళ్ల మీద సైదులు ఆది గమనించిండు

" అయ్యా ఏదైనా పని ఇస్తే మేం చేస్తమయ్యా ప్రాదేయపడిండు"

" ఎగాదిగా చూచిండు...ఔ పనిచేస్తవా" తలూపుతూ అన్నడు యజమాని

అవునన్నట్టు తలాడించిండు సైదులు భార్యభర్తలిద్దరు పనిలో చేరిండ్రు

బతుకులిట్ల ఈడుస్తుండ్రు

అమ్మచెప్పిన కథ

అకాశం మీద నుంచికిందికి పాముని వేలాడదీసినట్టు ఒకటే వాన. తుప్పర- తుప్పర మొదలై ఐదురోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్నది ఒకవేళ తుఫానై ఉండచ్చు అరోజు మబ్బులు విడిపోయి వాన తగ్గిపోయి, సూర్యుడు బైలు లోంచి విడుదలైబైటికొచ్చిండు. సలగ్గా రెండుజాములవుతుంది అతలాకుతలమైన జనం గాలి పీల్చుకుండ్రు.

" అవ్వ....అవ్వా... ఆ డప్పల చప్పడేందమ్మ. గోలగోలగా ఏడుపు బొబ్బలు విని పిస్తున్నాయి అడిగిండు తల్లిని కొంగు పట్టుకొని వెంటతిరుగుతున్న ఆ పిల్లవాడు. " అయ్యె బాంచెన్ చిన్నోడా! ఈశ్వరయ్య చచ్చిపోయిండు బిడ్డా!? " విచారంగా మొగంపెట్టి , కండ్లలో నీళ్ళజిల జిల రాలుతుండగా అంది తల్లి "ఈశ్వరయ్యంటే ఎవరమ్మ జరచెప్పవే?" " నువ్వు వెయ్యి పీటతేలే.ఆఇంట్లో ఒక మునలి తాతయ్య నిచూడలే! చూసినవే తదా? అవ్ చూసిన!ఆ చూస్తినే ? " అమునలి తాతరా అయ్యా!" " అహో ఆ మునలి తాతేనా!" గుర్తుచేసుని యాదికొచ్చినట్లుగా తలాడించిండు చిన్నపిల్లవాడు లక్ష్మన్.

" అక్కా. ఈశ్వయ్యని దానం చేస్తుండ్రటగా, చూసొద్దామా అత్తవా?" "అయ్యా...పోయినవా అయ్యా!మమ్మల్ని వదిలి వెళ్లిపోయినవా అయ్యా! మాకుదిక్కెవరు అయ్యా!" అంటూ శవం మీద పడిచేతులు చాచి ఏడుస్తుండ్రు. "అయ్యా...ఇక మమ్మల్ని పండుగలకు ఎవరుతీసుకొస్తరయ్యా! ఇగ మాకు మంచి చెడులు ఎవరు చూస్తరు అయ్యా! " అంటూ ఏడుస్తూండగానే చుట్టాలందరూ చేరిండ్రు ఊరి జనమంతా చిన్నా పెద్దా ముసలి ముతక అమ్మలక్కలు వచ్చిండ్రు చుట్టు గుంపులుగుంపులుగా జనం.

నలుగురు కొడుకులు నాలుగు వక్కల, ఇద్దరు ముందు ఇద్దరు వెనకాలా పాడెపట్టిండ్రు బొంగురు పేలాలు, చిల్లర పైసలు కలిపి శవంపైచల్లుకుంటు శవంను పైకి లేపిండ్రు శవంసాగిపోతుంది. చేతిలో కొర్రాయినిప్ప తలగొరివి చిప్ప కుండ పట్టుకొని పెద్దకొడుకు శవం ముందు నడుస్తుండ్రు చెరువు దగ్గర బొందపెట్టి, అందరు చెరువులో ఒళ్ళు కడుక్కొని ఇల్లు చేరిండు

మా ఊళ్ళో ఎప్పడైనా కథ చెప్పినా సర్పంచ్ గడీ దగ్గర చావిడిలోనే చెప్పాలి అది సర్పంచ్ కట్టడి ఈసారి ఈశ్వరయ్య తాత ఇంటి ముందు కథ చెప్పటం ఇదే మొదటి సారి నేలమీదనే స్టేజి పెట్రోమాక్స్ లైట్లు రెండు పెట్టారు, పట్నం నుంచి కిరాయికి తెచ్చిండ్రు. ఆ లైట్లు

మా ఊరిలో ఎవరు చనిపోయినా వాళ్ళ పేరుమీదుగా కథ చెప్పించండం ఆ కులాల ఆచారంగా జరుగుద్ది అల్లల్లు, బిడ్డలు, కొడుకులు, బంధువులు తలా ఓ చేయ్యేసి కథకుల్ని రప్పించిండ్రు కథకులు వేశధారులై ముగ్గురు వ్యక్తులు స్టేజిమీదికొచ్చి కథ చెప్పటానికి సిద్దంగా ఉండ్రు. తందాన తందాన...తందానతానే...తందానా! కథకుడు మధ్యవ్యక్తి , అటుఇటు కడవ్యక్తులు వంతలు పాడగా కథ చెప్పటం ప్రారంభమైంది

" అక్కా ! బ్రహ్మంగారి కథ చెప్పతుండ్రటగా మన గూడెపోళ్ళందరు వినటానికి పోయిండ్రు అక్కడెక్కడి దూరం నుంచి చెప్పెటోళ్ళని తోలుకొచ్చిండంటా " ఈరమ్మ యారాలు చెప్పింది ముత్తిలింగమ్మతో!

• • • • • • • • • • • • • •

"అవే గట్లనా ! మరి మనం కూడాపోదాం రావే" ఈ చిన్నోడు లక్ష్మణ్ నిద్రపోయిండు. వీడెట్ల పెద్దకొడుకు మంచంలో పండబెట్టి, మూలనున్న ఈత సాప చంకన పెట్టుకొని ఇద్దరు కథకాడికి జరబర పోయి కూర్చుండ్రు.

" అవ్వా.. అవ్వా... నాకు నిద్దరరావటం లేదవ్వా! ఒక చాత్రం చెప్పవా! నువ్వు రాత్రి కథకాడికి పోతివికదా! గది చెప్పవా అన్నాడు.లక్ష్మణ్. "పొద్దాక కూలికి పోయి రెక్కలు బొక్కలు నలిగి , సోపలు పెడుతుంటే పెయ్యంతా ఊనమై నేనుంటే కథట-కధా" ఇనుక్కుంది తల్లి ఏడుపు మొగంపెట్టి ఏడ్వడం నురువు చేసిండు లక్ష్మణ్.

ఈశ్వరయ్య కథ చెప్పితే ఎలా ఉంటుంది మనుస్సులో అనుకుంది కథ చెప్పటం నురుపు చేసింది లక్ష్మణ్ మొగం సంతోషంగా వెలిగిపోయింది అనందం ఉప్పొగింది

ముత్తిలింగమ్మ ఈశ్వరయ్య కథ చెప్పటం కొడుకు ఊకొట్టడం మొదలైంది. ఈశ్వరయ్య మబ్బులో నిద్రలేచి, కొలిమిలో బొగ్గులేసి తిత్తిఊది కొలిమంటుపెట్టేటోడు. పెద్దకొడుకు తిత్తి ఊదేవాడు. తండ్రి కమ్మరిపని మొదలు పెట్టేటోడు "హు హు అంటూ ఊ..కొడుతుండు చంటోడు తల్లి ఒడిలోపడుకొని

"గ్రామంలో కమ్మరి, వడ్రంగి ఇంటిముందు లైన్ కట్టిండ్రు జనం వరికోతలు నివాంట పట్టేరోజులోచ్చి నయి నా కొడవండ్లు నూరమని ఓ రైతు నా కొడవండ్లు చరుచుకొని మరో కూలీ! నా కొడవండ్లు చలచియ్యమని మురామనిషి కరణం , పటేలు దొరజీతగాళ్ళు! పెద్దకాపు పెద్దకొడుకు ఇలా అందరూ కోలాహలంగా గలబ గలబగా ఉండేది ఈశ్వరయ్య ఇల్లంతా ! పగలనకా రేయనకా ఊరిజనాభాకు కొడవండ్లు చరిచి నూరి, పిడిలేసి ఇచ్చేవాడు"

"వడ్లేరోళ్ళకు గన్నుకు కర్ర నుత్తికి కర్ర , వీరకు కర్ర గడ్డపారకు మొన చేసిచ్చేటోడు. ఎరుకల వాళ్లకు పెద్దకొడవలి, పందులోల్లకు పందుల పొడిచే బరిశె, చిల్ల గొడులకు కత్తులు , మాదిగలకు కత్తి ఆరె, మంగళికి ఆకురాయి కత్తులు ఇచ్చేటోడుబిడ్డా! ఈశ్వరయ్య!

"తొలకరి మెరిసింది వానకురిసింది ఏరువాక మొదలైంది ఊరి జనం ఎవసం పనులకు ఉరుకులు ఎరుగులు తీసేటోళ్ళు సర్పంచ్ దొరకు నాగళ్లు చెక్కమని గుమస్తా వచ్చేటోడు దొరనాగళ్ళు మా నాగళ్ళు కర్రులు సాన పట్టమని, మేడిచెక్కమని కాడిచెక్కమని మాలివటేల్ దొరగారి జీతగాడొచ్చేటోళ్ళు, ఇలా మంచినీళ్ళు తాగాడానికి కూడా తీరిక లేకుండాగొడ్డుచాకిరి పాడ్డల్లేపనిచేసిన ఈశ్వరయ్యకు పాయ్కిలో పిల్లిలేచేడిది కాదు " అంటే ఏందవ్వా?" అడిగిండు లక్ష్మణ" అప్పడప్పుడు వస్తులుండేవాళ్ళు అని అర్థం బిడ్డా" అంది తల్లి " ఇంకా జరచెప్పవ్వా?" అండు చిన్నోడు లక్ష్మణ్

"ఊరిపెద్దల ఇంటి బంగ్లాకు ద్వారా బందాలు, తలుపులు, కిటికిలు, ఇంటికి దూలాలు మొగరాలు, వాసాలు, అడ్డపట్టలు, గుజ్జలు చెక్కి సరిచేసి , వాసాలు తొలికొట్టి ఉలితో తొలిచి, ఇంటివాసాలు ఎక్కించి చీలలు నాటి వాటిపై వెదురు బద్దలు పలచి చీలలు కొట్టి ఇల్లుపైకప్పు తయారుచేసేటోల్లురా ఈశ్వరయ్యా తాత

"ఇన్నిపనులు చేసిన రైతుల, కాపుల, దొరల,పటేల్ల దయాదాక్షిణ్యాల మీద ఆదారపడి అడ్కుకున్నట్లుగా గింజలు, డబ్బులు, కొసరికొసరి , ఇసరి కసిరి ఇచ్చేటోల్లుబిడ్డా! ఏంచేయ్యాలే రోజులు వాళ్ళవి మనస్సులోనే ఆవేదన భరువుదించుకున్నాడు తాత ఈశ్వరయ్య ఉసురుమంటు కాలం గడుపుతుండేవాడు

"ఈశ్వరయ్య తాత కుటుంబం ఉమ్మడి కుటుంబం ముసలి తల్లి తం డ్రి భార్య పిల్లలు, అన్నతమ్ములు, అక్కాచెల్లెల్లు, గంపంత బరువు పూటపూటకు తిండిగింజలు చాలకా గడియగడియ ఓ గండంగా ఉండేది భార్య కూలిపనులకు పోయి అంతో ఇంతో కూలి గింజలు చేదోడువాదోడుగా కాలం గడిచెది "ఊ ఊ " అంటూ ఊ కొడుతుండు చిన్నోడు శ్రద్ధగా వింటునే!

ఉన్నట్టుండి ఒకనాడు ఈశ్వరయ్య బిడ్డకు ఒంట్లో నలతగా ఉందనిఉత్తరమచ్చింది. బిడ్డను తోలకరావడానికి పోయిండు అంతే ఏక్కడ ప ని అక్కడ ఇంజన్ లేకుండా పల్లెర్లెలుడబ్బాలు అగిపోయింది

మోటబిల్ల గిరక పగిలిపోయిందని, మోటఆగి తోట ఏండిపోయిందని, జర మోటబిల్ల గిరక చేయమని సర్పంచ్దొర గుమస్తా రానే వచ్చిండు " ఈశ్వరయ్య..ఓ ఈశ్వరయ్య లేడా!ఎటుపోయిండు?" ఊరికి పోయిండని మారుచెప్పింది భార్య పదిపీకరాల పొగాకు తోట ఎండిపోతది వర్జీనీయా గుంటూరు రకం" దొరకొప్పడతండు" అన్నాడు గుమస్తా బాబు

సుబ్బిఎండ్లి ఎంకి చావుకొచ్చినట్లుంది వరుస అనుకుంది ఈశ్వరయ్య భార్య" ఈశ్వరయ్య ఓ ఈశ్వరయ్య లేడా ?" లేడని ఇంట్లోనుంచి నమాదానం నీళ్ళతొట్టి పగిలిపోయింది మిరపతోట ఎండిపోతది. లక్షరూపాయల పంట నాశనమైతది నీళ్ళతొట్టి చెక్కాలె ఏట్లా అంటూ విషాదంతో పోయాండు పెద్దకావు. " పటేల్‌సాబ్ కచ్చడం బండి కుయ్యపోయిందని నన్ను బిన్నచేయించుకురమ్మన్నాడు పటేలు, ఈశ్వరయ్య ఎడి"? అంటూ వచ్చిండు పటేలు పాలేరు పాపయ్య

మన గ్రామంలో ఎడ్ల బండ్లు చేయటంలో ఈశ్వరయ్య టెక్నికల్‌గా చక్కటి ప్రతిభ కల్గినవాడు ఆకులు ముంతలు , పోలు, చట్టం, ఆడ్డనిలువులు, పట్టెలు, కుయ్యలు, తోట్టి, సాయిశిలలు, బండికి కావలిసిన వస్తువులన్ని ఒక్కొక్కటిగా రడీ చేసిఈ సామానులతో బండిని బగించేవాడు ఈ బండి చేయడానికి పది రోజులు పట్టేది తాతకు.

"తాత కచ్చడం కూడా తయారుచేసేవాడురా చిన్నా" అంది తల్లి " కచ్చడమా అదేంటి అవ్వ?" అడిగిండు లక్ష్మణ్ " అనాడు తెలంగాణా ఊళ్లల్లో కచ్చడం బండి ఊరికి కొన్ని చొప్పన ఉండేవి బిడ్డా! దొరలు, పటేల్లు పట్వారీలు, కావులు, దొరల భార్యలు దొరసానులు దాని పై కూలబడి ప్రయాణం చేసేటోల్లు అయ్యా!

" అవ్ గట్లయితే గా కచ్చడం ఎట్ల చెసిండొ ఐర చెవ్వ?" అడిగిండు లక్ష్మణ్. చట్రాలు , ఆకులు ముంత కాని తొట్టి చిర్రలు, చీల బీటితో కచ్చడం బగించి ఎండకు, వానకు తడవకుండా కచ్చడం ఛాయవ్వతో అల్లెటోడు రంగులు వేసి అందంగా కనవడెటట్టు తయారుచేసిచ్చేటోడురా తాతా!.

ఈశ్వరయ్య తాత ఐదుగురు కొడుకులు పెండ్లీలు చెసుకుండ్రు, లగ్గంఅయినాక పెద్దొడు బ్రహ్మయ్య కంసాలి పని నేర్చిండు పట్నంలో ఉంటుండు, చిన్నోడు కంచర పని నేర్చి ఆత్తగారింటి దగ్గర పని చేస్తుండు మూడోకడు బైటికమ్మరి పనితో డోర్నకల్ లో బతుకుతుండు చిన్నోల్లిద్దరు ఒకడు కమ్మరి, ఒకడు వడ్రంగి పని నేర్చిండు. చిన్నోడు ఎ పనిచేయ్యక మిగిలిండు.

ఏదో పనిమీద పట్నం నుంచి బ్రహ్మయ్య ఇంటికి వచ్చిండు.బాగోగులు పలకరింపుల తర్వాత అందరూ కూర్చుండ్రు. టీలు అందించింది చిన్నోడి భార్య " పని మంచిగా నడుస్తుందిరా చిన్నోడా అడిగిండు బ్రహ్మయ్య" " లేదన్నా! పనిలేదు పాడులేదు" " ఏం" ఎందుకురా చిన్న?" తిరిగి అడిగిండు అన్న " ఈ గ్రామాలలో ఇవ్వడేముందన్నా నమాజములో ఎన్నో మార్పులోచ్చినాయి మోటకు బదులు అయిలుఇంజను, తరువాత కరెంటు ఇంజన్, నాగలికి బదులుగా ఇనుప నాగళ్ళు,ట్రాక్టర్లు దున్నుతున్నాయి కట్టె సామానులు తుప్పకూలి ఇనుపసామానులు రెడీమేడ్‌గా వచ్చి దుఖానంలో ఎక్కడబడితే అక్కడ దొరుతున్నాయి.

"గట్లనా! నేను రాక 20 ఎండ్లు గడిచింది" అన్నాడు బ్రహ్మయ్య తమ్ముళ్ళతో ఎడ్ల బండి స్థానంలో కచ్చడం స్థానంలో ట్రాక్టర్లు జీపులు కార్లు మోటార్లు స్కూటర్లు ఇలా నమాజంలో ఎన్నోమార్పులు జరిగినయి" అన్నాడు మరో తమ్ముడు పెద్దన్న బ్రహ్మాంతో అవేదనగా! " కట్టిమంచాలు కుర్చీలు పోయి ఇనువకుర్చీలు, మంచాలు, బల్లలు , బల్లపీటలు ఎక్కడబడితే అక్కడ దర్శనమిస్తున్నాయి బల్లల్లో, వాహ్యల్లో సినిమా హాల్లల్లో దవాఖానాలల్లో ఇనుప ఫర్నీచర్ వాడుతున్నారు " అన్నాడు చిన్నోడు నత్యం

" ఇండ్ల కట్టడ నిర్మాణంలోనుత ఎన్నోమార్పులు జరిగినాయన్నా!ఇంటి వాసాలకు, దూలాలకు, మొగరాలకు బదులుగా సిమెంటుని వాడుతుండ్రు. చివరకు కిటికి ద్వార బందాలకు నుత సిమెంటునే డాబాలు కట్టడం స్లాబ్‌లు పొయ్యడం మాకు రవ్వంత పని లేకుండా పోయిదన్న!" అన్నాడు మూడవవాడు

"ఔ.....ఐతే గిట్లపోయిందా ? మన కులవృత్తులపై ఆదారపడిన మా జీవనంపై ఆధునిక ఉత్పత్తులు శాపంగా దాపురించాయన్నా! తాతలముత్తాల నుంచినమ్ముకొని జీవించినా ఇప్పడు పూట గడవలేని పరిస్థితి అన్నా! అన్నాడు రెండవవాడు.

' మా ఆడోళ్ళు కూలీనాలి చేసిఅన్నోఇన్నోతిండి గింజలు తెస్తుండ్రు వాటితో వూటలెల్లదీస్తుంటిమి. " అన్నాడు కిట్టయ్య "ఏదన్న పని ఆదారం చూఎన్న మీపట్నంలో అడిగిండు చిన్నోడు సత్యం

బీడి వెలిగించి తాగుతూ ఆలోచనలో పడ్డాడు ఎద్దోడు బ్రహ్మోయ్య. నేను కంసాలి పనిలో గొప్ప పని వాన్నే , కాని నాదగ్గర డబ్బులేక, జ్యాలలీ షాపులో రోజుకూలిగా పని చేస్తుంటిని. ఆ షాపు యజమాని వృత్తితో సంబందం లేని డబ్బున్న ఒకవ్యాపారి వీళ్లకేడా ఎని చూపించేది. ఇలా తొనసాగుతుంది మనస్సులోనే ఆలోచన

"ఏందన్న ఏందో ఆలోచనలో పడ్డవు పని గురించేనా! అడిగిండునాలుగవ వాడు కిట్టయ్య తలగోక్కుంటు, " ఏం లేదురా ! అదే మీకు పని ఎక్కడ చూపించాలా అని!"

" ఒకప్పుడు మన అయ్య ఈ ఊరికి ఎంతో సేవ చేసిండు నేను పని చెయ్య కుంటే ఈ గ్రామ ప్రజలకు జీవితం గడవడం కష్టంగా ఉండేది మా చుట్టూ తిరిగి పనులు చేయించుకోకపోతే ఈ పల్లెకు పూట గడిచేది కాదు ఒక్కపూట అయ్యకు జ్వరం వచ్చి మంచాన పడితే ఎన్నో పనులు ఆగిపోయేవి మారెక్కాడితే , వాళ్ళ బతుకులు ముందుకుసాగేవి. రాత్రనక, పగలనకా నడుం వాల్చకుండా కొలిమి పెట్టిపని చేస్తిమి. గిప్పుడు చూడు మన బతుకులు ఎట్లా ఐపోయినవో" అవేదనగా దీనంగా తన గాధను బాధను తమ్ముళ్ళతో చెప్పాడు బ్రహ్మోయ్య.

" ఓరేయి చిన్నోడా రెండో అన్నకాడికి పోయితివా? నీగురించి చెప్పినవా? ఏదైనా పని ఇప్పించమని అడిగినవా? ప్రశ్నించిండు బ్రహ్మోయ్య చిన్న తమ్ముడిని " లేదన్న..లే ఆయన సుత ఒక షావులోనే పనికుదిరిండు ఇత్తడి బిందెలు , తట్టురాగి చెంబులు, రాగి గిలాసలుఇప్పడెవరు కొనటం లేదుటగా?! అన్నీ స్టీలుసామానులే ప్లాస్టిక్ వస్తువులే వచ్చినటయ. కంచరి పని మూలన పడింది పనిచేసే షాపు యజమాని షాపు బంద్ పెట్టిండు చిన్నన్న పనిలేకుండా పోయిందని నెట్టుడు బండిపై స్టీలు సామానులు అమ్ముతుండు, మనపోడు" " అవ్...గట్టనా...ఐతే అన్నకాడికి పోయినవా" " ఆ...పోయిన, ఆ అన్న పరిస్థితి కూడా పోయ్యిమీద మంగలం పెంకు లోంచి పోయ్యిలోకి పడ్డపేలపు గింజలా ఉంది అన్న నవభారత్ ప్యాక్టరీలో కూలీ పనికి పోతండు కార్పెంటర్ పని దొరకటం లేదట" విచారంగా చెప్పిండు చిన్నోడు.

" నువ్వెమాలేదన్న పనిచూపాలన్నా" అన్నారు ఆ ఇద్దరు తమ్ముళ్ళు అన్నతో! " మా బజారులో ఈ మధ్యనే ఒక కొత్త షాపు పెట్టబొతన్నరు ఒక పెట్టుబడి ఉన్న ఆసామి కార్పెంటర్ షాపు పెట్టిండు డైనింగ్ టేబుల్స్, కుర్చీలు, బల్లలు సోఫాలు టీపాయ్, డబుల్ కాట్ సింగిల్‌కాట్, మంచాలు వర్కర్లుని పెట్టి తయారుచేయించి ఫర్నీచర్ అమ్ముతుండు రోజుకు యాభై రూపాయల వరకు కూలీ ఇవ్వవచ్చు. ఆతన్ని అడిగితే మీకు తప్పక పని ఇస్తాడని నా నమ్మకం" అన్నాడు బ్రహ్మంతమ్ముళ్లతో, తమ్ముళ్ళకు ఆశ కల్గింది

" తెల్లారి అన్నదమ్ములు ముగ్గురు కలిసి డోర్నకల్ రైలు ఎక్కి వరంగల్ చేరుకుండ్రు. కార్పెంటర్ కూలితో కాలం ఎల్లదీస్తుండ్రు బడ్డా పట్టణంలో " ముత్తిలింగమ్మ చెప్పింది కొడుకుతో

" కథ అయిపోయింది బిడ్డా" అని కొడుకువైపు చూసింది ఈ కొడుతున్న చిన్నోడు నిద్రలోకి జారుకుండు పోడిలోంచి తీసి, బొంతపరచి బొంతలో పండబెట్టింది తల్లి కొడుకుపక్కనే తల్లి నడుంవాల్చి నిద్రలోకి జారుకుంది

("శ్రీ లేఖ సాహితి" వారి రజతోత్సవ కథల సంచిక 2001)

పత్తి కాటు

ఊరిలోని జనం అంతా ఆ శవంచూట్టు గుమికూడి చూస్తున్నారు. ఓ కొడకా ! పోయినావా కొడకో ! నా అయ్యా! అంటూ ఆ తల్లి శవంపై పడి దుఃఖిస్తున్నది. భార్య, తండ్రి, పిల్లలు , తలా ఓ దిక్కుచేరి విలపిస్తున్నారు అమ్మలక్కలు చిన్నా పెద్దా కంటతడిపెట్టని వారు లేరు అందరూ బతుకు మధ్యంతరంగా చాలించినందుంకు చింతిస్తున్నారు.

గోపయ్య ఖమ్మం జిల్లా కమలాపురం గ్రామ వాసి చిన్న రైతు తల్లి, తండ్రి , భార్య ఓ కొడుకు ,ఇద్దరు బిడ్డలు ఆరుగురితో పెద్ద కుంటుంబం గోపయ్యది. గత రెండుమూడు ఏండ్లుగా కరువు కాటకాలు వచ్చి వర్షాలు లేక పంటలెండిపోయి తింటానికి గంజి, నీళ్ళులేక మనుషులు కూలి జనం కాలవల కిందకు , కూళ్ళకు పోయారు. వట్టిజాలకు వలస పోయారు. ఉన్న ఊరు కన్న తల్లిలా గోపయ్య ఆగ్రామమంలోనే రెండు ఏండ్లుగా ఎలాగోలాగు బ్రతకు ఈడుస్తున్నాడు.

అందరిలా గోపయ్య రెండు ఏండ్లుగా పత్తి పంట వేసాడు. మందులు , ఎరువులు, చల్లి పంట చేతుకోస్తుందని ఆశ పడ్డాడు. వర్షాలు లేక కాపుపూత మీద ఎండిపోయింది. షావుకారు దగ్గర అప్ప ఆలాగే మిగిలింది మరునటి ఏడు కూడా కాలం కాక పంట రాక ఏటికే మల్లింది కొడుకు వెంకటయ్య బడి ఫీజుకు అప్ప తేవలిసి వచ్చింది. ఒకప్రక్క పంటలేదు. రెండోప్రక్క పంటకు గిట్టుబాటు ధర రాదు. ఇలా నాల్గవ ఏడులోకి అడుగుపెట్టాడు.

ఉగాదితో కాలం గోడ మీద పాత ఏడు పోయి కొత్త క్యాలెండర్ వెలిసింది ఈ ఏడైనాకాలం కాకపోతుందా అని ఆకాశం లేసి ఆశగా చూస్తుండు గోపయ్య, అప్పడైనా వానలు కురిసి చేను పండక పోతుందా అనుకోని కొత్త ఉగాది తో ఏరువాక సాగిండు.

ఈ ఏడు పత్తినాటి మూడు సంవత్సరాల అప్పలన్ని తీర్చాలి పెద్దమ్మాయి పెండ్లి చేయాలి రెండవ కూతురు పుష్పవతి అయి కూర్చుంది కొడుకుని రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువు కొనసాగించాలి పెద్ద చదువు చదివించాలి ఇలా ఆలోచనలో పడ్డాడు గోపయ్య.

ఉగాది రోజున పెంట తోలి తొలి వ్యవసాయం ప్రారంభిస్తే మంచిదని తండ్రి అన్నాడు. ఏరువాక సాగాడు గోపయ్య. కరువులో అమ్మిన అరకజతని మళ్లీ అప్పజేసి తొన్నాడు గోపయ్య. కరువులో నూకల బస్తాకొని గంజో , గటకో కాచుకొని జీవితాలు నిలబెట్టుకున్నారు

తొలకరి చినుకుల కోసం ఊరి జనం కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు రేపోమాపో వర్షాలు రాకపోతాయని అందరి ఉహా! కాని ఆరుద్రలో వర్షాలు పడలేదు. చిన్న పుష్యమి మొదటి పాదంలో వర్షాలు జోరుగా కురిసాయి. చెరువులు కుంటలు నిండాయి. రైతులు అనందంగాసాలు, ఇరువాలు దుక్కి, దున్ని రకరకాల విత్తనాలు నాటారు

గోపయ్య పత్తి చేనులో ఏపుగా ఎదగాలంటే ఎరువులు కావాలి! ఎలాగైనా అప్ప తెచ్చి పత్తి బాగా పండించి , మొత్తం అప్పలన్ని తీర్చాలి ఈ ఏడు మూడేల్ల కరువును చేదించాలి అనుకున్నాడు గోఎయ్య. తండ్రితో ఆలోచించి నేను ఖమ్మం పోవాలి అన్నం పెట్టు. కడుపు నల్లబడిపోతె మంచిది ఏయాల్ల అవ్వుద్దో ఏమో! అన్నాడు గోపయ్య. భార్యతో తలాడించి కుండలో ఉన్నది పెట్టింది లక్ష్మి.

బ్యాంక్‌లో అప్ప అడిగాడు గోపయ్య. వివరాలన్ని అడిగి తెలుసుకున్నాడు పట్టా ద్వారా పాసీనకల్ తెత్తెనే బ్యాంక్‌లో వాటిని నమ్మితేనే లోన్ ఇస్తారట! ఏ బ్యాంక్‌లో అప్పలేదని ప్రాయించుకురావాలట! లేకుంటే అప్ప ఇవ్వబడదట! వివరాలు చెప్పాడు గుమస్తా అనుమయ్య. మనస్సులో అందోళన బయలు దేలి ఇంటి దారి పట్టాడు

పాత సావుకారి కాడికెళ్లి ఏదోరకంగా బతిమాలో , బంగపడో ఒక్కసారి అప్పఇవ్వమని అడిగాడు గోపయ్య. అప్పతో ఎరువులు దప దపాలుగా వాడాడు పత్తిచేనుకు

ఈ ఏడు పత్తిబాగా పండుతుంది అప్పలన్ని తీర్చి మిగిలిన డబ్బుతో పెద్దకూతురు పెండ్లిచేస్తా! పదేపదే, మళ్ళి మళ్ళి కలలు, ఆలోచనలు, ఆశలు, తెరలు తెరలుగా గోపయ్యలో తల్లిదండ్రులకి, భార్యకి , పిల్లలకి, ప్రాణంలేచి వచ్చినట్టుగా సంతోషంగా ముఖాలువికసించాయి.

గోపయ్య పెద్దకూతురు పెండ్లి సంబందంకై మంతనాలు చేసాడు పెండ్లి ఖరారుచేసాడు. కట్నం ముప్యయివేలు ఉగాదికి పెండ్లి నిశ్చయం ముహూర్తాలు అప్పడే ఎట్టుకుందామని ఇరువర్గాల వారు అనుకున్నారు పత్తివంటకు అక్కడక్కడ చీడ పడుతుంది పురుగులు కన్పిస్తున్నాయి. ఆకుల మీద లద్దెపురుగులు చెట్ల మొదట్లో కన్పిస్తున్నాయి రాత్రి చెట్ల కాడ పూత తినేస్తున్నాయి అని చెప్పింది భార్య లక్ష్మి. గోపయ్యకు పత్తిపంటలు కాపాడుకోవాలి అప్ప మళ్లెవరిస్తారు? ఆలోచనలో పడ్డాడు గోపయ్య.

పట్టణమెళ్తే ఏదో ఓ బ్యాంక్‌లో అప్పు దొరకపోతుందా ! ఈ సారి నవోకార బ్యాంక్‌లో అప్పు అడిగాడు గోపయ్య. ఇవ్వమన్నారు ప్రతి బ్యాంక్. గడప గడప గాలించాడు గోపయ్య సమాజాన్ని బాగా చదివిన వ్యక్తి లోక జ్ఞానం దేశం పోకడ తెలిసిన వ్యక్తి "బడా వర్తకులు గాని పారిశ్రామిక అధిపతులు గాని అప్పు తీసుకుని నష్టాలు వచ్చాయని లెక్కలు చూసి రుణాలను తిరిగి చెల్లించడం మానేస్తారు నిన్నటికి నిన్న మాకు తెలిసిన ఓ వడ్డీ వ్యాపారి ఆయన కొడుకు కార్పోరేట్ హాస్పటల్ ఎట్టి కోట్లు అప్పతీసుకుని నష్టాలు వచ్చినట్లు చూపి అప్పమాఫీ చేయించుకున్నారు"

"పెద్దపెద్ద వర్తక సంస్థలు, పారిశ్రామిక సంస్థలు కాని, వారికి బ్యాంక్‌ల, ఆర్థిక సహాయ సంస్థల ఉన్నతాధికారులతో సన్నిహితసంబందాలు కల్గి ఉ ండి అందువల్ల వారు రుణాలను తిరిగిస చెల్లించక పోతే వారి సంస్థలను నాన్‌ఫార్మింగ్ అస్సెట్స్ కింద వర్గీకరించి వాటి రుణాలను రద్దుచేస్తారు ఇట్లా ఈ దేశంలోని జాతీయ బ్యాంక్‌లు కోన్ని వేలకోట్ల రూపాయల రుణాలను ఈ విధంగా వర్గీకరించి మాఫీచేసాయి."

"మా రైతుల బతుకులు చూడు , ఇలా వడ్డీ వ్యాపారుల చేతుల్లో చిక్కి అప్పులతో కొప్పలు పెట్టొస్తే, బ్యాంక్‌లోను అడిగితే ఇవ్వరట ఇవ్వరు! ఇస్తే గిస్తే? రకరకాల వేదింపులు ఇలా తలపోసాడు గోపయ్యతనలో తానే "

"రుణాలు మంజూరు చేసిన బ్యాంక్‌లు. రుణాలు మాఫీ చేయ్యబడిన వర్తకులు పారిశ్రామిక అధిపతులు హాయిగా ఉన్నారు. అప్పలు తీర్చకపోతే వారేవ్వరు ఆత్మ హత్యలు చేసుకోలేదు పైగా వారికి బిగ్‌బుల్‌గా బిరుదులు గౌరవాలు ఇస్తున్నారు."

"మా చిన్న నన్నకారు వత్తిరైతులు ఆత్మహత్య కోకోల్లలుగా చేసుకున్నారు ఇలా మనస్సులోనే చించించాడు గోపయ్య "చిన్న హోటల్‌కు చేరుకున్నాడు గోపయ్య టీ ఆర్డర్ ఇచ్చి పేపర్ చూసాడు పత్తిరైతు ఆత్మహత్యలహెడ్‌లైన్‌తో వార్త ఆవేదనతో తనలాగ వాళ్ళ పరిస్థితి కాబోలు అనుకున్నాడు చివరికి ఇల్లు చేరాడు. ఓరోజు అప్పకై పట్టణమెళ్ళి వచ్చిన వాడు చేనుకెళ్ళి చూసాడు పత్తిచేలో లద్దెపురుగు పడి భూమిలో దాగి రాత్రి పూట చెట్టుపైకెక్కి , పూతని, ఆకుని, కాయని తినేసింది

గత సంవత్సరము నుంచి ఫీజు కట్టలేదని కొడుకు వెంకయ్యను రెసిడెన్షియల్ స్కూల్ లోంచి ఇంటికి పంపించాడు ప్రిన్సిపాల్ సావుకారు గుమస్తా వెంకట్రావు వచ్చి బాకీ కట్టమని నిలదీసాడు ఈ రోజు మన ఊరి చావడి దగ్గర రచ్చబండకాడ గోపయ్య చేను ఏలం ఏస్తున్నారట. అందరు రావాలని డప్పు దానయ్య చాటించాడు.

ఆ వల్లె జనమంతా గుంపులు,గుంపులుగా వచ్చారు పలం పాట ప్రారంభమైంది. తలారి పాట పాడటం ప్రారంభించాడు 2 ఎకరాలు 60 వేలకు ఏక్‌బార్ దోబార్-తీసేబార్ పాట ముగించాడు ఓ ధనిక రైతు కొన్నాడు ఊరి జనం అంతా చింతించి అయ్యో పాపం అనుకున్నారు.

ఆ ఇంట్లో ఆ రోజు ఎవ్వరూ పచ్చి మంచినీళ్ళుకూడా తాగలేదు ఆ రోజు రైతుల సంబరాల సంక్రాతి పండుగ రాత్రి 12 గంటలైంది పత్తిచేను , లద్దెపురుగు ఆ అప్ప చేసువేలం, బిడ్డపెండ్లి సంబందం, కొడుకు చదువు, ఇవన్నీ గుర్తుకోచ్చి నిద్రపట్టటం లేదు ఆత్మగౌరవం చెడి జీవితం పై విరక్తి కల్గింది గోపయ్యకు మనుస్సు విరక్తి కల్గిన ఆ బలహిన క్షణంలో " నేను ఉరివేసుకొని చన్తున్నా" అవ్వ కాగితంపై వ్రాసి జేబులో ఎట్టుకొని ఇంటి దూలానికి ఉరివేసుకున్నాడు.

ఇలా గోపయ్య చావుకు కారణం వివరిస్తూ చెప్తాడు సర్‌పంచ్ ఎస్‌ఐ రిపోర్టు వ్రాసుకుంటున్నాడు

గోపయ్య చావు వార్త ఆ చుట్టు ప్రక్కల రైతులకు తెలిసి గ్రామగ్రామాల రైతులంతా గుంపులు-గుంపులుగా వచ్చి శవాన్ని తీసుకొని ఊరేగింపుగా బయలుదేరారు

("నడుస్తున్న చరిత్ర" మాస పత్రిక 1997 సంచిక)

నాపల్లె గుండె పగిలింది

కోక్కరో కో అంటూ కోడికూసే ఏల నులక మంచంపై గాఢనిద్రలో అటూ-ఇటూ పొర్లుతండు నల్లగా మబ్బులు పట్టి , చల్లగా గాలివీచినట్టు, ఆకాశంలో మబ్బులు నడిచినట్టు, వానవాసన కోడుతున్నట్టు మంచంపై నుండి పోల్లకింద దభేలుమని పడ్డాడు కండ్లు తెరిచి చూసిండు. మంచం కింద తను ఇంతసేపు నేననుకున్నది కలా? రంజిపోతు లేచి మంచంపై కూలపడ్డాడుచుక్కయ్య.

"ఇయేడు ఎరువాక సురువైనా! కాలం గిట్లయిపాయే పచ్చని పోలాలు , పంటచేలు మద్యలో ఎండిపోబట్టే బతకడమెట్ల బ్యాంక్‌లో తెచ్చిన అప్పలు షావుకారు కాడ తెచ్చిన అప్పలు , హైబ్రిడ్ విత్తనాలకు పురుగు మందులకు మార్వాడీ సేటు దగ్గర తెచ్చిన అప్పు ఎవసం పెట్టుబడికి తెచ్చిన అప్పు గివన్ని తీర్చలేక పోతున్నాము ఎట్లా ఈ బతుకు బండి స్టీరింగ్ తిరిగేది? ఎవరునూత మమ్మల్ని ఆదుకోవడం లేదు బ్యాంక్ అప్పు కట్టాలంటూ లోల్లి లోల్లి చేస్తున్నారు కాలం నూడు గిట్లయిపాయే సూరులో దోపిన పాత బీడిముక్క తీసి పొయ్యిలో నిప్పతో కాల్చుకోని బీడి దమ్ము గుంజుతూ మనసంతా మళ్ళి....మళ్ళి అదే రంజి మనస్సులోనే గులిగిండు చుక్కయ్య.

" గాల్లేవలో కరువు గురించి ముచ్చటడుగుతారట మీ అప్ప అడిగితే అయ్య ఊళ్లేకు పోయిండని చేప్పు బిడ్డా రాళ్లతో బెచ్చాలాట అడుతున్న కొడుక్కు చెప్పి" చెపులో దోపిన బీడి ముక్క తీసి నిప్పతో బీడంటించి తాక్కుంట లుంగీ పైకి కట్టిబర-బర నడుతండు చుక్కయ్య. గాబర గాబరగా వత్తండు

" ఏందో బామ్మర్ది గిటేటో పోవడితివి ?

ఓ బావ నీకు తేలువదా! రాత్రిల్లా ఊరుచాటింపు చేయ్యలే! మాదిగ పెంటయ్య గాముచ్చట తొరకు

అవే ఆ ముచ్చటకా ! యాదిల ఎడ్డది నేనుకూడ వత్తన్న, ఇద్దరముసూత పోదాముర ! అంటూ ఇద్దరు కలిసి ఊరు చావిడి కాడికి పొయ్యిండ్రు కమీటి బృందం అందరూ వచ్చి కూర్చుని ఉండ్రు.వచ్చిన జనం గుమిగూడి గున గునలు చెపుల దగ్గర చెపుపెట్టి ఎదేదో అనుకుంటండ్రు.

దేశానికి అన్నం పెట్టి రైతులు అన్నదాతలు మీరంతా ! మీరు బాగుంటేనే , ఈ దేశం బాగున్నట్టు దేశానికి ఎట్టుకొమ్మలు పల్లెలే ఎల్లెకొమ్మపై కూర్చుని కూర్చున్న కొమ్మని నరు తొవడం. ఈ నాటి మన దేశం యొక్క తెలివి తక్కువ తనం ఈ దేశానికి వెన్నుముకలు రైతులు , మీబాధలనీ కష్టాలనీ వూసగుచ్చినట్టు జర ఒక్కోక్కరు వరుసగా చెప్పండ్రు కాగితాలు తీసి రిపోర్ట్ రాయడం సురువుచేస్తు అన్నడు బృందం పెద్ద

" అయ్యా .....నా పేరు చుక్కయ్య సారు నేను ఈ వూరికి పెద్దమనిషిని"

" ఆ సరే చెప్ప మీవూరు కరువు గురించి మీ వూరి పరిస్థితి గురించి"

"నీళ్లు పుట్టని బతుకులు మావి నీటి చుక్కలకోసం నిత్య సంగ్రామం మా పల్లె గిప్పుడు కరువుతో తావు నీటి నిశ్శబ్ద యుద్దం జరుగుతుంది. దూపయిన జనం అలమటించే అనవాలు కరువు కొగిలిలో జనం అడుగడుగున కన్నిస్తరు సారు మాతానా" దీనంగా చేప్పిండు చుక్కయ్య.

"కరువునీటి కష్టాలలోతు తెలునుకోవడానికి ఎడారి ప్రాంతాల వెతన్ని గుజరాత్,కచ్ రాజస్థాన్ ఎడారులు వెతకనవసరం లేదు మా పల్లెలని తట్టి తడిమి చూస్తే చాలు గుక్కెడు నీళ్లు దొరక్క గుడ్ల నీళ్లు కూడా ఇంకి పోయిన ఆక్రందనలు మా పల్లెలో ప్రతి చోట కనవడితయి" సారు

" వర్షాలు రాక కాలం కాక సార్! భూగర్భ జలం అడుగంటి ఇంకి పోయినాయి

" మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు కరంటు షాక్ ఇచ్చింది కరెంట్ కట్‌తో విసిగి యాసాలి పోయినం. దశాబ్దాలు గా కాలంకాక మా చెరువులు , కుంటలు, వాగులు, వంకలు ఏర్లు ఎండిపోయినాయి. భూగర్భ జలాలు పాతాళానికి పారిపోయినయి మాకిప్పడు బోరుబావులతోనే ఎవసం చేస్తుటం. కరంట్ లేకుండా సరఫరా జరగకుండా, మాతానా పంటలెట్ల పండించుకుంటం కరెంట్ లేదు ఆరుతడి వంటలేనుతోండి అని ఆర్డరేస్తున్నారు తిండి గింజలు వండించకూడదట వాణిజ్య వంటలు పండించాలంట. అంటే? చేపల చెరువులు, రోయ్యల చెరువులు పామాయిల్ తోటలు పండించే పరిస్థితులు మాతాన ఉన్నవా? ఈ రకము వాణిజ్య పంటలుకాక కార్పోరేట్ ఎవసాయం చేయాలటగా! సీటు కొట్టి సింగపూర్ ల్లా జేయ్యాలంటుండ్రు, మన్కకోట్టి మలేషియాలా మారాలంటున్నారు మా రైతులని.

"తానూ దూర పోక్కలెదంటే, మెడతో డోలు అన్నట్టు! అసలు లేక సస్తుంటే ఎంటలెండి పాణం విల....విల కొట్టుకుంటుంటే కల్లుతాగిన కోతిలెక్క ఈ గంతులెంది? "

" మునుపుమెట్ట భూముల్లో వేరుసెనగ తంది. పెసరు తొన్నలు నట్టలు మొక్కలు అన్ని మస్తుగా పండించేది మా రైతులు గిప్పుడేమో అదునుకు వర్షాలు వచ్చుడు లెదాయే వేసిన పంటలకు పెట్టుబడులు పెట్టి, చివరుకు ఆ ఎట్టుబడి సుతరాక రైతులు కష్టానికి నష్టానికి సెడ్డరు మునుపు గప్పడైతే ఈ పెట్టుబడులున్నవా! లే లేవు ఎంటలు నక్కగా మెట్ట పంటలు పండేవి గిప్పుడు ప్రతిదానికి ముందులేయ్యటం ఎరువులు చల్లడం అలవాటు చేసిండ్రు ప్రతి ఎంటకు వేలకువేలు ఎట్టుబడులు పెట్టడం నేర్పిండ్రు. ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు తెచ్చి....తెచ్చి అప్పలు చేసి కోప్పలు పెట్టినట్టు రైతులు అప్పలతో అష్టమాక్కలు చేసుకుంటున్నరు సార్"

"పత్తి పండించే పత్తి రైతులు అవేవో కొత్తకొత్త విత్తనాలు మాకు అంటగట్టిండ్రు బాగా పండుతాయని అశ పెట్టిండ్రు. గని తెచ్చి పెట్టినం, గా కరీంనగర్, గావరంగల్ లో వేలకు...వేల ఎకరాల్లో గీపత్తి పెరిగి..పెరిగి అసలుకే పూత పుయ్యలే కాతకాయలే గింత మోసం జరిగింది సార్"

"ఎరువులు ఎత్తే నకిలివి విత్తనాలుకొంటే కల్తీవి , పురుగు మందులు డూప్లీకేటువి గింత మోసం తోటి మా రైతులు ఎట్లా తట్టుకోనేది గిదంతా తడిసి మోపెడై అప్పలతో చివరకు చేసేది లేక , మార్గం కన్పించక మేమంతా పురుగుల్లా రాలి పోవడితిమి కనుచూపు మేరల్లో మా కష్టాలకు అంతమనేదే కన్పించడం లేదు సార్ ఈ యాడాది వానలు సక్కగా సురువైనవన్నా ఎంబరం కట్టలు తెంచుకోనేలోపే ఆ సంబంరం ఎంతో కాలం నిలవదాయే ఈ ఏడు పత్తి చేలకు సెనగ పచ్చ పురుగు మస్తుగా సోకి, మేము దిక్కు తెలియని స్థితిలో పడ్డాము అందినకాడికి అప్పో....సప్పో చేసి ఎంత ధరలైనా పర్వాలేదు, మా ఎంట దక్కాలని ఎచ్చపురుగు మందులు తెచ్చి కోట్టి....కోట్టి పురుగులు చచ్చుడు లేదు యాప్పచ్చింది. పురుగు మందుల దాడికి పురుగులు చచ్చుడటుంచి వాటిని కొడుతున్న రైతులు చాలా మంది ఆసుపత్రి పాలైండ్రు దావాఖానాలో పాణం పోయినోల్లు మస్తుగున్నరు గత ఆరు ఏడు ఏండ్ల నుంచి ఇదేవరుస! "

" ఈ ప్రాంతంలో నీటి ఎద్దడి తగ్గించడానికి ఎవసం చేయడానికి నదులపై అనకట్టలు ప్రాజెక్టులు కట్టలేదా?" అని అడిగిండ్రు ఆ వచ్చిన బృందంలో ఓ పెద్ద మనిషి

నల్లగొండలో ప్రాజెక్టు కట్టిండు, మెట్టకాలువ మాకన్నరు. వంపు కాలువ పెట్టుకొని నీళ్లన్ని వాళ్లు తీసుకపోయిండ్రు సార్ మా మిట్ట కాలువకు నీళ్ళు రావు చూసుకోని మురువ చెప్పకోని ఎడువటం మా కాలువ ఎన్నెండి

" శ్రీరాంసాగర్ మీకు కట్టిండ్రు గదా? అడిగిండు ఆగుంపులో ఓకాయన సీలియస్‌గా ! శ్రీరాంసాగర్ 1967లో నురువు చేసిండ్రు గా సిమాంట నురువైన ఇప్పటికి పూర్తిగాలే? కాలువలు ిన్నమొన్న వచ్చినవి ఎని పూర్తిగాలే ! కాల్వ పని నిర్లక్ష్యానికి నకళ్లుగా మారింది ముప్పయి ఏళ్ల క్రితం నురువు చేసిన ఎనుల్లో ముప్పయి శాతం పనులు నుత గిప్పడికి పూర్తి చేయ్యలేదు. అందుకే మా ప్రాంతంలో రైతులకు కష్టాలు కన్నీల్లు తప్పడం లేదు సార్ అధికారుల అలనత్వం, కాంట్రాక్టర్‌ల నిర్లక్ష్యం మా పాలిట ఆశనిపాతమైనది "

పోయినేడు గీయేడు (రభీ వంట ఖరీఫ్) అంటే యానంగి వానకాలం పంటలు పండకుండా హలిడే ఎకటించిండ్రు పనులు గిప్పడుపూర్తి చేస్తామన్నరు కాంట్రాక్టర్‌లు, అధికారుల మాయలు నమ్మిన మారైతులు రెంటాచెడ్డరు ఏళ్లు గడుస్తున్నయి గిట్లనే అటిగో వచ్చే—ఇటిగో వచ్చే శ్రీరాంసాగర్ కాల్వ వతంది వత్తంది అనబట్టి నేమునలోన్ని కాబడితిని రాజకీయం కథాకథనం నడుపుతండి సార్" అన్నడూ చుక్కయ్య ధీర్ఘంగా నిట్టూర్చుతూ

ఎండించిన మా ఎంటకు రైతులం ధర నిర్ణయం నేరమట, నా వంటకు వాడేవడో ధర కట్టి నిర్ణయం చేసరట! యాలం పాటలెక్క షావుకార్లు , వ్యాపారులు దలాలీలు , ధర కట్టి అడ్డికి పావుశేరు లెక్క కొంటరంట వాడు తయారు చేసిన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు వాళ్లు నిర్ణయించిన అధిక ధరలకు మేము కొనాలట కొంటున్నాము మా ధాన్యాన్ని వాళ్లెందుకుగిట్టుబాటు ధరకు మేము నిర్ణయించిన ధరకు కొనడం లేదు, గిదేమన్నా న్యాయంగా ఉన్నదా సార్. ఒకొక్కడితో న్యాయం డబ్బున్న రాజకీయంగా బలిసినోడి తోక్క న్యాయం, మీరే చెప్పండ్రి. గీదంతా బడ్జాష తనం కాదంటారా? అధిక తెలివితెటలు మా మీద రుద్దటం మమ్మల్ని ముంచటం ఈ దునియా గిట్లచేస్తున్నరు సార్

మా తాన కొన్నంక ధాన్యంను బ్లాక్ చేసి స్టాక్ లేదని చెప్పి ధరలను పెంచి పెంచి దలారి గాడు లక్షల కోట్లకు ఎడుగలెత్తుతండ్రు. ఈబ్లాక్ మార్కెట్‌గాల్లన్ని జరంతా అదుపుజేయ్యరు. వాళ్లు బీళ్లు దొంగలు దొంగలు ఊళ్లు పంచుకుని దొరలైనట్టు ఉంటండ్రు. అందుకే గివ్వడు యవసం గుదిబండగా మారింది మారైతులు ఏంచేయాలో జరసమజ్ గావండం లేదు. బిక్కులు చూస్తున్నాము పెనుకటి నుంచి మా రైతులం గిట్ల అమాయకంగా బతికినం ఇంకా ఎన్నాళ్ళి భాదలు? దేశం అనే ఇంటిగుట్టును కాపాడిన వాళ్లం మంచి గుణం కలిగిన వాళ్లం ఊళ్లో ఒకరి కష్టాలు ఒకరు చెప్పకోవడం చిన్నతనం అనిపించేది తినడానికి తిండి గింజలు లేకపోతే కడుపులోకి కాళ్లుముడుచుకోని పడుకోనేటోల్లం గీ మంచి గుణాన్ని మారైతులని తరతరాలు గా కూడబలుక్కోకుండా దెబ్బతీసిండ్రు

తర్వాత కొద్ది కొద్దిగా మాలో మేము ఒకరి కష్టాలు మరోకలితో చెప్పకోవడం ఒకరి ఆ పదలను మరోకలితో చెప్పకోనేటోల్లం ఒకరి అపదకు తలా ఒకచేయ్యివేసి ఒకరికొకరం అదుకోనే సంస్కృతి ని పెంచుకున్నాము సిమాంట రైతులం మౌనంగా మూగబాషలో బాదని వెలిబుచ్చినం గిట్టుబాటుధరలిప్పించమని అడిగినం ధర రాకపోతే యవసం జరగదన్నం మా రైతు సమస్యలు అర్థం చేసుకోనే బుద్ధిబలం లేక కాదు! ఉంది ఎరుదాటిన తర్వాత తెప్ప తగిలెయ్యడం వాళ్ల నైజం సార్, ఇప్పడు మా రైతాంగం కష్టాలే అస్తులుగా, కన్నీళ్లే అప్పులుగా గుండే ధైర్యం పెంచుకొని మొండిగా బతుకులిడుస్తున్నాము "

మొండి ధైర్యం లేనోళ్లు ఉరుక్కుమంటున్నారు సార్ మీ ఊరులో ఆకలి చావులు చూచ్చిండ్రని తెలిసింది ఎట్ల జరిగినవో ఆచావులు జరచెప్పండ్రి! రాసుకుంటం

" ఔ....నిజమే సార్ మీరన్న ముచ్చట జరిగినయి" గాముచ్చట సుత జరంత చెపుతా వినుండ్రి సార్లు

"మా పల్లెల్లో కరువు వచ్చి కూలిల ఎని కాటేసింది తిండామంటే కడుపుకింత గంజిలేదు పోట్టజేత పట్టుకొని ఎరదేశం వలసపోయిండు వలసపోయిన కుంటుంబాలు ఎన్నంటరా? ముందు వందలు వేలు గిప్పుడు లక్షలల్లో ఉన్నారు సార్! వలస పోగా మిగిలిన ఊర్ల జనం పనులులేక పస్తులుంటున్నారు జనం మలమల మాడి చస్తున్నారు "

" వుడ్‌ఫర్‌వర్క్, "పనికి ఆహార పధకం" మీవూళలో లేదా?

"పధకాలు ఉన్నవో లేవో గాని సారు పనులు జరిగినట్టు లేదు? "

"ఆదిగోపనులు ఇదిగో నిధులు ఇదిగో సాయం ఊరింతలు తప్ప ఆచరణలో అంతా ఉత్తదే సారు, కేంద్రం ఇవ్వలేదని రాష్ట్రం రాష్ట్రం తీసుకోలేదని కేంద్రం గిట్ల కోన్నాలు గయివతయివత్తయి ఆని కోన్నాల్లు ఎడ్లు....ఎడ్లు కోట్లాడితే బ్రజలనే లేగదూడల కాళ్లు విరిగినట్లు ఉంది కాలం జర మంచిగయినప్పుడైతే, మా గ్రామంలో ఎన్ని ఎనులు దొరికేవి విత్తనాలెయ్యడం కలుపు తీయడం ఎత్తి పెరడం వరిపోలం నాట్లు వరికోతలు, కుప్పతొట్టుడు గిలాంటి ఎనులెన్నో ఆడా మగకు పనిదొరికేది తుఫానులోచ్చినయి, వరుదలోచ్చినయి, కరువులోచ్చినయి గిప్పటిలెక్క మేము గీకరువునుచూడలే ఎవసంబెట్టే ఎన్ని రకాల ముదనష్టవు వడ్డతులు వత్తాయో మేము వాటినన్నిటిని చూసి చూసి యావ్వడ్డాము కాలునిలదొక్కుకోలెనన్ని కష్టాలు గీలాంటి దరిద్రగోట్టు కరువుని ఎప్పుడు చూడలేదు రోజు రోజుకు పెడుతేడు ఈ కరువు పరిస్థితులు ఎరుగుతున్నవి తప్ప తరగటం లేదుసార్లు!"

" ఒక్క బస్తా ఎరువు ధర ఎంత? ఒక బస్తా బియ్యం ధర ఎంతా మీరే చెప్పండ్రి సార్లు నన్నలో బియ్యం ధర లేదా ? ఎరువులు పురుగు మందులు విత్తనాల ధరలన్ని ఎవరన్నా అధుపుచేనటోల్లున్నారా?

"మేము కొనే వస్తువుల ధరలు ఆకాశం ఎత్తు ఎరిగిపోతున్నాయి మన దేశంలో నూటికి నలబై శాతం మందులు నాసిరకమేనాయే గీముచ్చట మాకెట్లతెలుసునన్నారా? ఫరీదాబాద్ పరీక్ష కేంద్రం వాళ్లు నర్వే జరిపిండ్రు మన తెలుగుదేశంలో కూడా గట్లనే ఉన్నాయని తెలింది గీది 1999లో నిపుణులు తెల్చిచెప్పిన గీల్లెవలన్న వాల్లమీద చర్య తీసుకున్నారా ? ఎవరినన్నా అరెస్ట్ చెసిండ్రా? లే ? గానాసిరకం మందుల తోటి మారైతులు ఆత్మహత్యలకు ఆకలిచావులకు కారణం గాల్లుగీల్లు ఒక్కటై మమ్ముల్ని నంపుతుండ్రు "

"తోంబయైదు నుంచి మూడువేల ఐదువందలు చావులు జరిగినయి తోంబయితొమ్మిదిలో ఎనిమిదివేల రెండువందలు ఈ యేడు రెండుమూడువందలు గిట్ల ఆకలిచావులు ఆత్మహత్యలు ఎవరివల్ల జరిగినయి నకిలి మందులు కల్తీ ఎరువుల కింద ఒక్కడిని అంటే ఒక్కన్ని జైలుకు ఎంపినట్టు చూపించండి తాత్కికంగా చెప్పిండు"

"సిరిసిల్లాలో చేనేత కార్మికులు ఆకలి చావులు చూడండి ఇక్కడ రైతుల చావులు గివన్ని మీరు ఎరిక్కలిస్తారని కాదు సారు జరంతనైన మా బతుకుల గోసని సర్కారోల్లకు చెప్పతారని గీదంతా చెపుతున్నం సారు" అన్నాడు చుక్కయ్య చివరకు"

" అయ్యా...అవ్వ రమ్మంటుందే!" అంటూ వచ్చిండు పెద్దోడు తండ్రి కొడుకు ఇంటి దారి పట్టిండ్రు.

ఏమయ్యా మన ఊరోళ్లందరూ గాపట్నం బతుకగీకి పోతండ్రు మనం నూత పోదామా? ఏమంటవు జర జెప్పున చెప్పు" అడిగింది చుక్కయ్య భార్య.

" ఆ పట్నంలో ఏం ఎని చెస్తాం ఏం పని దోరుకుంది. గీఎవసం పనిచేసినోల్లం గాగోడ్లను వదిలేసి నాపాణంలాంటి ఏవసం వదిలేసి ఎట్నం ఎట్ల పోతం"

పోయ్యిమీద ఉన్న నూకల గంజిని మసిగుడ్డతో బింపుతూ "గీ గోడ్లని గోదని వదిలేసి(ఎంతలో)అమ్మిఆరురూపాయలు చాల్టీలు చేసుకోని, మన ఊరోల్లేకాదు చుట్టుపక్కలోల్లుకూడా పోతండ్రు నువ్వు చచ్చేదికాక గిపోరగాండ్ల ఉసురు పోసుకుంటున్నవు"

" సరే మనం నుతపోదాం ' బలవంతంగానే తలాడించాడు చుక్కయ్య !

" అయ్యా నాపేరు అచ్చమ్మ నా మోగని పేరు భూమయ్య మాకు ఐదుగురు పిల్లలు మేము బయటి తమ్మరి పని చేసుకుంట బతుకుతున్నం బాంచన్ మాకు ఇరంతా మరాలి తెలుగు మాట్లాడాత్తది మాది మహారాష్ట్ర నాందెడ్ దగ్గర ఊరట, మావోల్లు ఎప్పడచ్చిండ్రో తెలువది బాంచన్. మా తాత తండ్రి నేను గిక్కడనే వుట్టినం మాదంతా ఇక్కడే ఈ చుట్టుపక్కల గ్రామాలల్లో తిరుగుతం పనితోనం ఊళ్ల పోంటి తిరుగుతం "

" మాతేమున్నది బాంచెన్ ఎండావానా రాకుంట ఇంతా డేరా వేసి నాటుచేసుకుంటం ఆడేరా కిందనే ఎని ఆడేరాకిందనే వంట ఆడేరాలోనే తిండి, వండుడు ఉండుడు అంతా గిక్కడనే అగో డేరాకిందనే బట్టి! బయట కమ్మరోల్ల కోలిమి పిల్లలు బ్లోరు తివ్వతుంటే మా మొగలు బట్టికాడ పని చేస్తరు మా ఆడోళ్లం గన్ను కోడతం మేము గన్ను కొడితే చేతులకు బోబ్బలస్తయి దమ్ము తీసుకుంట రోప్పకుంట మొసపోసుకుంట ఉపిరిబిగపట్టి గన్ను కొడుతనే ఉండాలే దెబ్బమీదదెబ్బ గన్నుతో కొడతనే ఉండాలే లేకుంటే కత్తి సాగదు గొడ్డలి సాగదు దాని రూపురాదు కొట్టి...కొట్టి రెక్కలన్ని వచ్చి పుండ్లయితయి ప్రంచెస్తం పోట్టకూడికొసం గీసాకిలి చేయవలిసిందే సారు" అన్నది అచ్చమ్మ."

ఒక్కోక్కసాలి మేము బట్టికాడ కూసుంటే మా మొగళ్లు గన్నుకొడతరు. గీ బట్టికాన కూసుంటే గర్మసేగ ఎక్కువ కొలికాన గర్మసేగలో మనస్సు తండ్లాటపడతది చెమటలు కారుతుంటయి! అందుకే బట్టికాన ఎక్కువగా మా పెనిమిటిలే కూసుంటరు. మేము గొడ్డల్లు, కొడవల్లు, తర్రులు కత్తులు, గడ్డపారలు, పందులోల్లకు ఎందులుపొడిసే సిలుకు, ఒడ్లేరోల్లకు బరిసెలు, నుంకరోల్లకు కర్రకు సిలుకులు , ఎరుకలోల్లకు ఎద్దపొటకోడవల్లు పదంటే అదిచేసిత్తం ఇదికాక అప్పాలపెంకులు, గమేలాలు, ఇనుపబిండెలు, ఇనుపబోచ్చేలు, పెద్దపెద్ద ఇనుపగంటేలు చేసిత్తం."

"ఇంతకి మాస్దిర చరాస్తులు చెప్పమంటారా! మాదగ్గర డాకులు , గన్నులు, పట్కార్లు, సలాకులు సుత్తి చిన్నది పెద్దది సానం, చిమ్మట, అకురాయి, కత్తి, మాకుంటయి బాంచన్. గీవన్ని ఓఇనుఎ ఎట్టల ఏసి ఎట్టుకుంటం పక్కనే నీళ్లతోట్టి ఉంటంది బ్లోరు వెనకాల పాత మంచం ఉంటది ఆగో గండ్ల నంటిపోరగాల్లుంటరు మునలోల్ల నంటోల్లు అక్కడనే పంటరు ఆ మంచం కింద నందుకున్నది మా పాత బట్టలు అవి...ఇవి ఉంటయి. మామొగళ్లు ఊర్లే తిరగనికి పనితోచ్చేందుకు ఒక పాత సైకిలున్నది ఇగ మా నంసారమంతా గిడ్డేడంతా గీడేరాలనే ఉన్నది ఇంతకు మించి మా దగ్గర ఎమిలేదు ఇయ్యాల గీఊరూ రేపు ఇంతో ఊరూ గిట్లనే తిరుగుతం బాంచెన్."

"మాకు ఇల్లులేదు పిల్లా లేదు సెంటు జాగలేదు గుంట భూమిలేదు ఎప్పుడుకష్టంజేసి అప్పటికి అపూటకి వంట నరుకులు కొనాలే , పొట్టకింత ఆకలి మంటకు వంటజేసుకోవాలే, ఆకలి చల్లారనికి తినాలే ఏరోజు ఖర్చు ఆరోజుకే నలపోతది అయిపాయె తెల్లారి ఎని వత్తదని ఎదురు చూపులు మా మొగాళ్ళపొద్దంతాగన్ను ఏసి....ఏసి అలసిపోయి మోటు కష్టం జేస్తంగదా? జరంత తాగుతరు గంతే చేతులపైస నిలవ ఉండదు ఎప్పుడు గిట్లనే బండి చక్రంలెక్క బతుకు చకం తిరుగుతది.

"మా తెలంగాణా ఊర్లల్లో కరువులోచ్చినయి అందుకే బాంచెన్ మాకు ఎనులు లేకుంట పోయినయి కాలం మంచిగయితే మేం పని జేస్తేఇన్ని వడ్లుజొన్నలు మొక్కలు ఏపోకోన్ని దొరుతుతయ్ నగదుపైసలకంటే యిగవచ్చిన దాంట్లనే సుతలాయించుకోవలె కొన్ని రూపాయలు వస్తే వాటితో బొగ్గులు కొనుక్కోవాలె, బొగ్గు లేమన్న అగ్గగున్నవా? ఆకాశనంట్టి పిరానపిరం

" మేం ఏక్కువతినేది జొన్నరోట్టె, లేకపోతె గోదుమరోట్టె కొలిమి కి ఉపయోగించే బ్లోర్‌తోనే వంటజేస్తం ఈ డేరాలోనే వండుకుంటాం జరంతా కారం ఏసుకుంటం ఆరోట్టెకారంతో ఆకలిమంటచల్లార్చుకుంటం రోట్టెపిండి ఎప్పుచేసుకుంటం జరమంచిగనే తింటం మా పిల్లగాల్లు రోట్టెలు తిననంటే ఇంతబువ్వపోండుతం. గంతే మాజీవితాలు గిట్లగడుతున్నయి బాంచేన్

" మాదాంట్ల పిల్లగాన్ని కొనుక్కోరు పిల్లనే కొనుక్కోంటరు వెనుకటిపోలి లెక్క.పిల్లకే ఇన్ని పైసలిచ్చి తెచ్చుకుంటరు ఎన్ని....అంటే ? రెండువేలు మూడువేలు ఎంతుంటే అంత ఇచ్చి అడపిల్లను మనువాడతాము, పెండ్లేక్కడ జరుగుతందటారా, ఈ డేరలనే జరుగుతది అడోళ్ళు కాళ్లకు కడియాలు, పట్టాగొలుసులు , వెండి మెట్టిలుంటయ్ చేతులకు వెండి కడియాలుంటయి ముక్కుకు చెవులకు సొమ్ములుంటయ్. మెడల ఎవో చిన్నచిన్న దండలలెక్క పూసలుంటయ్ సొమ్ములుంటయ్ మా ఆడోళ్ళు కాకెపోసి గోసి పెడ్తరు. నోట్లో తమలపాకు గదే పాన్ అంటరు ఏసుకుంటరు మొగోళ్ళు దోతకడ్తరు అంగీ ఏసుకుంటరు మెడల పులిగోరు తాయత్తు నో నల్లదారమో కట్టుకుంటరు చేతికిరాగి రాతెండి, ఉంగరాలుంటయ్ పనిమీదనే ఎక్కువ మనున్ను పెడ్తరు, గొడ్డుచాకిరి చెత్తుంటరు మా పోరగాళ్లకు జరంతసుత బట్టలు నరిగ ఉండవు శిమిడిముక్కుల తోటి , బుర్రు బుర్రు చీత్తుంటరు ఆడపిల్లలు సుత జరబలిబత్తనే తిరుగుతుంటరు బడికిపోరంటవా? పోరుసార్ అక్షరం ముక్కలు రావు మా తోబ్లోర్ తప్పుడు పని నేర్పిత్తం ఎనికాడ జరంత అనరైతరు బొగ్గులు అంబిత్తరు చేతికింద ఉండి పని జేస్తరు పెద్దలు జేసేపనిచూసి నేర్చుకుంటరు"

" మా పోళ్లు ఎక్కడెక్కడ ఉన్నరో జర చెప్పమంటవా? ఎట్నంలో రోడ్లపోంటి డేరలేసుకొని , బాలనగర్, అంబర్‌పేట, సనత్‌నగర్ పొంటి ఉన్నరు వాళ్ళు సుతగిట్లనే మాలెక్క ఉంటరు వాళ్లకు పట్నంలో జరంతవనెక్కువ దొరుకుతది వాళ్లకు నాలుగుపైసలు ఎక్కువ చేతుల పడతయి ఏంలాభం లేదు! గా పట్నంలో బియ్యం గోదుమలు రేటు కూరగాయల రేటు ఎక్కువగుంటయ్ గాడి కాడికే నలిపోతది గాడ ఎట్నంలో ప్యాన్‌కొండెలు గడ్డపారల మొన పెట్టుడు కత్తులు జేసిత్తరు మొగోళ్ళు బీడిలు తాగుతరు, పాన్‌ల్లు తింటరు. తంబాకు ఎందుకురా తింటన్నవ్, ఓ పోరగాన్ని ఒకసారి అడిగిన గాడెమన్నడో తెలుసా సార్! గీ బండు కష్టం పని జేయ్యనికి పాణం ఉషారుగుండాలంటే గీతంబాకు తింటేనే గాని! పని స్మీడుగా జేయ్యలేం' మా కష్టం బండలు కొట్టినట్టుంటది"అన్నడు నమస్తే ఉంటమ్ సార్!

మా బైటి కమ్మరోళ్ళకు ఎవరైనా సాయం జేస్తరేమోనని ఆశపడ్తం. ఎవరు ఎనుంటి సాయం జేయ్యలే మాకింత ఉండనీకి సెంటుభూమి జాగ నూపిత్తరేమోనని అనుకుంటిమి దొరా! ఎవరు మమ్ముల ఎట్టించుకోరు యిగో గీతిరుగనే బినాలు ఎల్లగొడ్తున్నం గిట్లఊళ్ళలో గా వట్నంల పోంటో ఎగబడి డేరాలేసుకొని ఎనిజేస్తుంటమ్ చుట్టమెచ్చినా గీడనే, పక్కమెచ్చినా ఇండ్లనే మా బైటికమ్మరోళ్ళ బతుకులు గిట్ల నే మాబతుకులు గజిచి పోతన్నయి సార్ జర మాకింత బతుకుదెరువు చూపుండ్రి జరమా బతుకులకు ఎని దోరికెటట్లు ఉండేఇందుకు జరంత గుడిసే చూపమని గీసర్కారోళ్ళఇకు మా గురించి చెప్పండి సారు"

• • • • • • •

" అయ్యా బాంచెన్ సారు! మీరెవరంటరా! సారూ మేం బైరూపులోల్లం. నావేరు ఆశాలు "మాది ఏ ఊరంటావా! మాది ఈ ఊరే! మేము అన్ని వనులు జేస్తం గివ్వడు మేం అనలు శారద కాండ్ల శారద కథలు చెప్తం మా పోళ్ళు బాల నంత ఏశం గడ్తరు కాటిపాపల ఏశం గడ్తరు. మండెచ్చుల ఏశం గడ్తం చెయ్యిజూసి జాతకం జెప్పతం ఏశం గడ్తం పొట్టకూటికోసం జెర్రిపోతులాడిచ్చినట్లుగా అన్ని ఏశాలు ఏస్తం మేంమందరం బుడిగజంగాలం అని అందరు పిలుత్తరు.

మా బుడిగ జంగాల మొగళ్ళు శిగపెంచుతరు, మూతి మీసంతొలగిచ్చుకుంటరు, కండ్లకు కాటుక ఎడ్తారు ఏశం కడ్తరు మా ఆడోళ్ళు యింత ఈతాకు తెచ్చుకుంటరు సాపలల్లుతరు, ఊరంత తిరిగి ఆసాఎలని అమ్ముతరు దయగలమ్మ గింత బువ్వపెడ్తది గట్కనో, గంతో ఏదో ఒకటి జర ముత్తెమంత అడకొత్తం అది పిల్లలు తింటరు మేం పస్తులుంటం. అపొద్దు ఏల్లగొడ్తం, గివ్వడు మాకు పని లేకుండ పోయింది సార్ గందుకే గీతివ్వలు"

"ఇప్పుడు దునియ మారిపోయింది ఇయ్యల రేపు ఊరిలో సినిమా వోల్తకట్టిండ్రు. గల్లీనుంచి డిల్లీ దాకా ఎక్కడచూసినా సినిమా టోలి చెప్పకుంటండ్రు ఇంటింటికి టీవి.వి. లొచ్చినయి, గవ్వటినుంచి మా వృత్తి మారిపోయిందికుల వృత్తిలో మాబువ్వలో మట్టికొట్టిండ్రు. ముష్టయి రోజుల్లో చెప్పేకథను మూడుగంటల్లో చెప్పతన్నం ఇదువలికి మా కథ చూసేటోళ్ళు , గివ్వడు గటపోతన్నరు, మా కథను ఎవరు కాన్తలేరు ఎన్కట ఊ ల్లల్ల మంచైన చెడైనా మమ్ముల్ని ఆటకు పిలుద్దురాయె మేం సతిసావిత్రి శమంతకమణి , అల్లిరాణి భూకైలాసం, భూలోక రంభ, బాలనాగమ్మ, ఇట్లా చాలా చాలా భాగోతం ఆడ్తం సార్!"

గీ ఆటలు ఆడితే మాకు మద్దెల హార్మోని తాళాలు వరదా గజ్జెలు డెన్సులు ఏశం రంగులు ఏపశానికి దగ్గట్టు గాసామాలులు అంటేకిరీటం, భుజకీర్తులు, గధ, బాణం, కత్తి కావాలె, మా దగ్గర రంగు గివన్ని ఉంటయ్ గివే మా ఆస్తులు పాస్తులు గివ్వడు మాఆటపాట ఎవరు సుత నూత్తలేరు, ఎవరన్న గిట్లనే నచ్చిపోతే వాళ్ళపేరు మీద ఇంత కథచెప్తిన్తరు. అగో గప్పుడు కథ చెప్తితే యిగ వాళ్ళ తాహతు దగ్గట్టుగా ఇంత ఏకం ఇస్తరు. అపైకం తలా యింత పంచుకుంటం, పంచుకుంటె ఎంతొస్తది? ముప్పదో నలబయో వస్తయ్ మొఖం రంగులకు పోను ఇంతేమి మిగులుతయ్ ఆ ఐదో ఎదో బ్లాకర్చులకు అయిపాయె కతం! మల్లతెల్లారి పని ఎక్కడ అన్న దేపులాట నురువైతది"

ఎక్కడ పని పాటలేకపోతే వలలు తీస్కోని ఊరవతల బాయిగడ్డల పొంటి పోయి, రాతిగోడల పొంటి చెట్ల పొంటి గిన్ని ఉడతలు పట్తం పుట్టలపొంటి చెట్టు తొళ్ళలపొంటి ఉడుములు ఎడ్తం చేలల్ల గుబురులల్ల పొదలల్ల బుర్కలను , తంజులను పూరేడు పిట్టలను పడ్తం ఇంకా గోరెంక లు గువ్వలు కొంగలు, చెరువుల్లో పిట్టల్ని పడ్తం. గాలాలేసి తాంబేలు తెస్తం"

"బోనులు పెట్టి నీరుకోళ్లను , ముంగీసలను పట్టం. పాలాల పొంటి ఎలుకలు,ఎందికోళ్ళులను వట్టం పాలాల్లో ఎండ్రికాయలు మా లెన్నగుంటయ్! తాబేళ్ళు, ఉడుములు నడుమునొప్పిలకు. ఒల్లునొప్పలకు పని జేస్తయని జనం కొని తింటరు యండ్రకాయలు ముంగీసలు వైద్యానికి ఎనికోస్తయంటరు. నాలుగు పైసలు బీడిల ఖర్చుకు అయితయి బాంచెన్"

"మాకు మా ఎని తప్ప వేరే పని జేయ్యరాదు మా తాతలు తండులు గిదే ఎని జేసిండ్రు. గిట్లనే బతికిండ్రు, మేం గిట్లనే బతుకుతున్నం కాలం ఐతే ఎంటలప్పుడు వరికలాల పొంటి పోతం ఇంత ఎదం పాడితే ఇన్ని గింజలు పెడ్తరు.అక్కడ గిన్నిఇక్కడ గిన్ని జమచేసి అవి తెచ్చుకుంటం ఎండబోస్తం మిల్లాడిస్తం, బయ్యం ఒకతాన పెడ్తంరోజులు కొన్నాల్లు గడుస్తయి ఎండాకాలమొస్తుది గప్పుడు ఏఆదేరువు ఉండదు బాంచెన్ ఊరిడిసి వేరోక ఊర పొంటి పోతం, అటు నుంచి అటే ఎట్నం పొంటి పడతం. గాడ బస్తీలల్ల ఎవరన్న కథలు చెప్మమంటే కథలు జెప్తం పగటి ఏషాలు గట్టి తిరుగుతం నాలుగు పైసలుల్తయి మా ఆడపిల్లలు గూడ పదం పాడుకుంట పోయి అదో ఇదో అడుక్కోస్తరు. గిట్ల దినం ఎల్లగొడ్తం. నాలుగు పైసలు చేస్తే తిరిగి మా ఊరుకు బస్సెక్కి ఆ పైసలతో ఇల్లు చేరుతం."

"మా సొంత ఊర్ల ఇంత భూమి ఉంది. ఇల్లుంది భూమికరువులు కాటకాలు వచ్చి పంటలు లేకుండ పాయ్ ఇంటికి అడవికి చెడినట్టుగా ఐపోంది మాబతుకులు మా మనసంతా గీ ఆటపాట మీదనే ఉంటది. ఏ ఎని లేక పోతె ఆయావ గుర్తుకొస్తది చింతచెట్టుకిందనో యాంచెట్టు కిందనో , మర్రిచెట్టు కిందనో , గాపోశమ్మ గుడికాడనో పాటపాటుతం ఆటగుర్తుచేసుకుంటం ఈముచ్చట, ఆ ముచ్చట మాట్లాడుకుంట పొద్దెల్లగొడ్తం సార్"

"వెన్నెట ఊరల్ల టీవిలు సినిమాలు రాక మునుపు మేం చుట్టూర డేరలేసి, టెంట్లుగట్టి , టికిట్ పెట్టి ఆటాడుతుంటిమి మాకు నాలుగు పైసలు దొరుకుతుండె మా ఆడోళ్ళు ఆటలయినంక తెల్లారి ఊల్లేకు పోయి ఇంత బువ్వ ముద్దలు అడుక్కోద్దురు రాతిల అట ఆడినోళ్లం అచ్చినం బాంచెన్. గింత కూరబువ్వ ఎయ్యిండ్రి అంటే ఏద్దురాయె అయ్యా.... బాంచెన్ జర పాత దోతి అంగీ ఒక్కటుంటె పడెయ్యిండ్రి బ్రభో అని బతిమిలాడితే ఏదో ఒకటి ఇద్దురాయె ఇప్పుడెవ్వరు ధర్మ ప్రభువులు లేరు. మమ్ముల కాస్తలేరు. కష్టం జేసుతోండ్రిరా! ఎందుకు అడుక్కుంటరు పోండ్రి అని ఎల్లగొడుతున్నరు."

"వెనుకట అప్పుడు ధర్మం చాట్లకొద్ది వడ్లు పెట్టిటోళ్ళాయె ఇప్పుడు ఆ ఎంటలు లేవు. అంతా కరువు ఎన్కముందు జేస్తండ్రు బిక్షం లేదు. గిచ్చం లేదు....పో...రా! అంటు తిడతండ్రు మేం బిక్షగాళ్ల లెక్కఐపోయిన్నం. మీకు మాకు తేడా లేకుండా పోయింది అని ఇనుక్కుంటండ్రు దునియ.

• • • • • • • • • • •

" జర మా పాలమూరు లేబరోల్లం మా ముచ్చట నుత జరంత చెప్పమంటరా సార్!

" అవే....వింటం. రాసుకుంటం చెప్పండ్రి"

మాది పాలమూర్‌సార్! నలబైఏండ్లుగా మా పాలమూరోళ్ళం కరువుకాటకాలతో పాడుబిడ్డ పాతబాయిలాగా గడుస్తున్నయి మా బతుకులు మాపసంతా గిట్ల ఊర్లపొంటి తిరుగుడే సార్.ఏ ఊల్లె పనుంటే ఆ ఊర్ల ఉండుడు. ఊరిలొక్క పోయ్యి పెట్టి బతుకులు నడిపిత్తన్నం నాగార్జునసాగరం గట్టినం. హుస్సేన్‌సాగర గట్టినం ట్యాంక్‌బండుగట్టినం, హైదరాబాద సికింద్రాబాద సొంతం మేం గట్టిండ్లే హైదారాబాద్ నుండి తెలంగాణ అంతట మా బతుకులు పరుచుకున్న పాలమూరు లెబరోల్లం మేమే సార్!"

" మేం నాగార్జున డామ్ గట్టినం గదా! గా సాగరంలో నీళ్ళు అగో ఆ దేశం కు జాలుగబడి కిందకు దీనుకపోయిండ్రు. పొత్తుల బర్రెని కొన్నమా! మేతపెట్టి మేత మేవకొచ్చుడు. కుర్రిగద్ది. ఎట్టిచాలిరి మా బాగమున్నరు పాల పాదుగు వెనుకబాగములో పాలు పిండుతినుడు, వాళ్ళ భాగమని నంపదల పాలు పిండుకున్నారు. గిదిసార్ మా పొత్తుల బర్రె పాలిగోలగ కథ "

ఈ రాష్ట్రంలో అన్ని బ్రద్దీలు నుత మేం గట్టినవే? పోచం పాడుప్రాజెక్టుతో పాటు ప్రతి జాతీయరహదారి రోడ్లు మేం గట్టినవే సారు! హైదరాబాద నంత ఆక్రమించుకుండ్రు. ఇటు మొనకు జిల్లా దాక! అటు రంగారెడ్డి జిల్లానుంచి మా పాలమూరు దాకా! అటునల్లగొండ నుండి వరంగల్ జిలగామ దాక! చుట్టు హైదరాబాద దగ్గర జిల్లాలన్ని ఆక్రమించిండ్రు భూములన్నీ ప్లాట్లనని ఎన్టీఆర్ పేరుతో లోట్లు నంపాదించిండ్రువాళ్ళు "ఇనుంట రమ్మంటే ఇల్లంతనాదే అన్నడట వెనుకటికొకడు" అగో గట్లయ్యింది మావరిస్థితి

" మా బాష నంస్కృతిని ఎద్దేవా జేస్తుండ్రు సినిమాలో మా యాసని ఎగతాళి చేసిచెప్పిస్తుండ్రు. గిట్లమా తెలుగు గాదన్నట్టు చూస్తుండ్రు. గిదేమన్న ధర్మంగున్నదా? గందుకే సార్ జరంత మాకివ్వడు సోయొచ్చింది. మాభాషని, మాయాసని, మానంస్కృతిని, మా తెలుగుని తిరగ రాయాలంట్నం" అందుకే సార్. ఎవలదుభానం వాళ్లేకే ఉండాలని అన్నదమ్ములం తగాద పడుటకున్నం! గింతే నంగతిసార్ పోయ్యొత్తం!. "

●●●●●●○○●●

"మా బుడిగే జంగాల మాదాంట్ల కొందరు శారద కథ చెప్పబోళ్ళున్నరు. వీళ్ళనే శారద కథగాళ్లని పిలత్తరు. ఆడా మొగ జంటలు కొందరు ముగ్గురు ముగ్గురుగా కొందరు జట్టు గట్టి కథకుడు మధ్యలో ఉంటడు దిమ్మినలు కొట్టిబోళ్ళు చెరో వైపు ఇద్దరు చొప్పున ఇదే కథని ఒక్కల్లో కొందరు దీన్ని బుర్ర కథ అంటరు. మధ్యలోని కథకుడు బుర్ర పట్టుకోని భుజాన పెట్టుకోని తీగలు మీటుతూ కథ కథకుడు చెప్పటంను మనందరం చూస్తుంటం."

"మా కథల రకాలు చెప్పమంటరా సార్! కథకుడు బాళ్ళకు కట్టెలు గట్టి డిమికిలు గయ్యెదిమ్మినలతో బాలనాగమ్మ కథ చెప్పతం. చెరబండు రాజు కథ, బలిచక్రవర్తి కథ, బొబ్బిలికథ, చింతామణికథ జాంబవంతుని కథ, ఎల్లమ్మ కథ, మండాతకథ, జీరప్పకథ, బల్లూరి కొండయ్య కథ, మన్నెపోడు బేతాల కథ, గిట్ల ఎన్నో కథలు చెపుతం సార్! ఇప్పుడుఈ ఉర్లకొచ్చినం ఊరెనక గుడిసెలెనుకున్నం. కథల పని లెవ్వడు వేటకుపోతం. మా దగ్గర కుక్కలుంటయ్ బాంచెన్. మా జాతిల కుక్కలని అడబిడ్డలకు కట్నం ఇత్తం. అడవిలికి లగ్గం కుదిరితే ఒక కుక్కని ఇస్తం బాంచెన్. కుక్కలెన్ని ఉంటే అంత గొప్ప నంపాదన వరుడు మాదాంట్ల.

"మా ఆడోళ్ళు ఏం పని జేస్తరంటరా? కొత నావల్లకుంటం. ఇంటింటికి గింత బువ్వకూర అడుక్కుంటం. ఎవరన్న జిరిగివితె గానచ్చినోళ్ళ ఇంట. వాళ్లపేరు మీద కథచెప్పతం, తొలేడు గింజలు అడుక్కుంటం. గివ్వడు కాలం మారిపోయింది. మా వల్లేంలో మున్నగొచెనట్టు ఈ కరువొచ్చింది బాంచెన్.

"మా పోరగాళ్లని బడికి పంపొచ్చునంటరా సార్! బడికి పంపుదామన్నా పాస్నల్‌లో చేర్పిద్దామన్నా! కులం నరిఫికెట్ ఉండా అని అడుగుతున్నరు. యం.ఆర్.వో ఆఫీసులో అన్ని భానూన్ మాట్లాడుతుండ్రు. అనలు మీకులం బసియా కాదా! రాజ్యాంగం షెడ్యూలు ప్రకారం మీ కులపోళ్ళని ఈ జాబితాలో ఎక్కడ పెట్టిండో మాకు నుత తెలివదు. కులం గురించి చాలా భానూలు చూడాలె. గీనంగతంతా చూసి చూసి నర్టిఫికెట్ ఇవ్వాల్నా ఇగోగింత పని ఉంది. అందుకే లంచం అడగడంవల్ల మా పోరగాళ్ళు గీపనే నేర్చుకుంటండ్రు బాంచెన్. "

"గీ మాకుల వృత్తి దొరుకక, మా పిల్లలు బస్తీలెంట బాలకార్మికుల లెక్క, చక్రీలు బాగుజేస్తున్నరు. ఏదేదో కొత్త కొత్త ఎనుల్లో చేరిపోతండ్రు."

"మా పోరగాళ్ళగోన జర చెప్పంటరా? మా బుడిగె జంగాలకు జీవనోపాది కరువైంది ఫలితా బలంం పట్టుకొని బడికి పోవాల్సిన వయస్సులో చెత్తకుప్పలెమ్మటి, అట్టముక్కలు పాలిదిన్ కవర్లు చుట్టూ ఎరుగులు లెత్తన్నరు హిత సీసాలు పేఎర్లుకు ఎనిముట్లుగా మారిపోయిన పసిడి మొగ్గలు మాపోరగాళ్ళు, మాదాంట్ల కొందరు జరతాగుడుకు సుత అలవాటు పడిండు సార్? అప్పులు జేసి కొప్పలు పెట్టిండ్రు, ఆ పెద్దలు జేసిన అప్పలకు ప్రామిసరి నోటుగా ఈ పోరగాళ్ళని కుదవపెడ్తండ్రు మా పోరగాళ్ళ గోన చూడుండ్రి తోటి తివ్వలు ఈతిబాధలు ఇంకోందరు తాతలు చేసిన బాకీలు దస్తివేజులుగానో బతుకులని తనఖా పెట్టిండ్రు ఎశుపుల కాఎర్లుగా పోలం ఎనుల్లో పాట్లుఎడుతున్నరు ఇంకొందరు కాంట్రాక్టర్ కింద బానిసలుగా వీళ్ళజీవితాల సమాదికింద కాంక్రీట్ నెత్తిన రాళ్ళలా కుళీలుగా తట్టలు మొస్తున్నరు. ఆకాశపు హర్మ్యాన్ని నిర్మిస్తున్నరు ఇగో గిట్లున్నది మా పోరళ్ళ బతుకులు"

" ఇంకాచెప్పమంటరా? కొందరు కార్మికులుగా సైకిల్ షాపుల్లో ఒంట్లో రక్తం లేకపోయినా ఎగిరెగిరిగాలి గొడతన్నరు నిండా పదెళ్లయినా నిండని బాలకార్మికులు గా హైదరాబాద గల్లీలెంట చెత్తకుప్పలెంట. అనాధల లెక్క పచ్చని జీవితాలు బుగ్గిపాల్జేస్తుంన్నరు చెమటలు చిందించి బోలెడన్ని పనులు చెత్తం సార్! వెన్కపన్నెండు తరాలు ముందు ముప్పయి తరాలు మా వాళ్ళకు చదువుగులించి తెల్వదు, అనలు కడుపుకింత కూడులేదాయె, బడిఈడోచ్చిన బడికెట్ల తోలకపోయెది జరమీరె తప్పండ్రి?

"ఉద్యోగాలు ఇయ్యాల రేపు బిటెక్ చదివినోళ్ళతో బిజినెస్ న్కూల్లో చేలనోళ్ళతో పత్తయంటండ్రు ఈ దునియా జరంతా బద్మాస్తనంగా మారిపోయింది బర్రెను తన్నవంటరు దూడని పాలు తాగంటరు నడమ ఎదవులు చేఎట్టి ఎబ్బం గడుపుకుంటరు సవతి తల్లి ప్రేమ చూపిత్తండ్రు మా మీద మా జాతిని అగమాగం జేస్తున్నరు సార్, అగో గిట్ల మా బతుకులు బద్మాష్తనం చుట్టు ఎహోరా కాచె జీవాను లెక్క ఐపోయినయి సార్ బతుకులు బండబారి మొండిగయినయి మా బతుకుల్లో జర మార్పుజరగాలే? జరంత మేంసుత బతకాలే.

అందరు ఎవరింటింకి వారు దారి పట్టిండు పరిశీలన కమీటి పట్నం ఎట్టింది

మమ్ముల్ని బతకనివ్వరా?

సాయంత్రం నాలుగు గంటలైంది పూజారి గుడి తలుపులు వేసిండు దేవుడున్నాడా? ఉంటే మా దళితులని గుడిలోకి ఎందుకు రాపోద్దాన్నాడు? నిషేదం విదించిండా? ఎందుకు? ఉన్నత కులాలని మాత్రమే రమ్మన్నాడా? కారణం? ఇలా ప్రశ్నల వర్షం కురిపించాడు చంద్రగిరి గుడి పూజారిపై

పిల్లకాయ ఏ చేష్టలనుకొని చెవులు మూసుకొని శివ! శివా! రామ! రామా! ఎంత అపచారం ఎంత మాట ఈ చండాలులు అశుద్దులు, గుడిలోకి రావటమా గుడి దర్శనం చేసి దేవున్ని చూపాలట ఏమిటి ఈ కలికాలం! కృష్ణ కృష్ణ అంటూ తప్ప చేసిన వానిలా రెండు చంపలు ఏసుకొని ఎస్సీలు అంటరానోళ్ళు ఈ గుడిలోకి ప్రవేశమా? అనుకుంటూనే భజనమందిరంకు పోయిండు శాస్తి పూజారి

చంద్రగిరి వెంట ఒక పది మంది యువ బృందం ఉంది ఆ బృందం డిమాండు మమ్ముల్ని ఆలయ ప్రవేశం చేయాలని అంటరాని తనం పోవాలని గొడవ చేత్తండ్రు దళితులని గుడిలోకి రానివ్వని దానిపై నిషేదం ఎప్పుడో ప్రభుత్వం చేసిన చట్టాలు ప్రభుత్వం చేసినా అమలుకావటం లేదు భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 17 ప్రకారం అంటరాని తనం నిషేదంతో పాటు గుడి ప్రవేశంకూడా కల్పించిండ్రు తనవెంట ఉన్న గుంపుతో చెప్పిండు చంద్రగిరి

"ఎస్సీలు వర్ధిల్లాలి" దళితులపై గుడి నిషేదం రద్దు చేయాలి మానవులంతా ఒకటే, ఆర్ష సంస్కృతి నశించాలి అగ్రకుల దౌర్జన్యం, పెత్తనం నశించాలి ఇలా నినాదాలు చేస్తండ్రు ఆ మంది యువకుల బృందం చూపుడు వేలు ప్రభంజనం

"ఆలయంలోకి వస్తారట ఈ పిల్లకాయ గిరి, గడబిడ చేస్తుండు వచ్చిన భక్తులతో చెప్తుండు శాస్తి పూజారి కొట్టిన కొబ్బరి కాయలు కానుకలు దొబ్బి, వాళ్ళ నెత్తిన శర గోపం పెట్టుకుంటూ చెప్పిండు ఏంవిడ్డూరం ఎంత విడ్డూరం కలికాలం గిట్ల ఏం జరుగుద్దో ఏమో ఆ అచ్చిన అమ్మలక్కల భక్తులు గుసగుసలు పోయిండ్రుచెవుల దగ్గర నోరు పెట్టి

తెలంగాణా వల్లేవాసి చంద్రగిరి బిఎ వరకు చదువుకున్నాడు సామాజిక స్పృహాకల్గిన వ్యక్తి "అంటరానితనం అమానుషం" అని పుస్తకాలపై అందంగా ఈ ప్రభుత్వం ముద్రించిన అక్షరాలకు ఆచరణకు తేడా వెతికేవాడు అంబేడ్కర్ యూత్‌లో జిల్లాస్థాయిలో క్రియాశీలతకల్గిన వ్యక్తి ఈ చీకటి లోకంలో కుల నిర్మూలనకు సహాయపడే చిరుదివ్వే అతడు ఆ ఊరంతకు ఊతకర్రలాంటివాడు దళిత జాతాజన రంజక ప్రభంజనం, అతడే రెక్కలార్చిన వెలుగు పులుగు ఆ సమ్మె రెండవ రోజుకు చేరింది

ఓ గిరి? ఎందుకు గిట్ల గడబిడ గొడవచేస్తవు, ఇంటికి పోండి అని

గద్దించి గుడి తలుపులు మూసిండు పూజారి శాస్త్రి

"మేం సాదించే వరకు ఇక్కడి నుంచి కదలం" సాధిస్తారా? దౌర్జన్యంగా ఆలయ ప్రవేశం జరిగితే ఆ వ్యక్తిని పట్టి ధ్వజస్తంబానికి కట్టి నోట్లో మలంకుక్కి గుండు గీయించి, గాడిద మీద ఊరేగింపుచేయించిండు మా సంస్థ మత పీఠాధిపతి తమిళనాడులో జర అది గుర్తుంచుకోండ్రి అవే ఇక్కడ జరుగుద్ది పూజారి ఊగిపోతూ ఉన్మాదంగా పలికిండు

ఆ అంబేడ్కర్ పుణ్యమా అంటూ రిజర్వేషను కల్పించిండు ఈ పనికి మాలిన నాయకులు ఓట్లకోసం ఆశపడి ఈ దళితులకు హాస్టల్స్ పెట్టిండ్రు బాగలేని వచ్చిరాని నాలుగు ముక్కలు చదివి ఆ అండతో ఆడింది ఆట పాడింది పాటగా కండ్లునెత్తికెక్కినట్లు! ఈతరం పోరగాళ్ళు గిట్లచేత్తండ్రు అనుకుండు పూజారి మనస్సులోనే తనకుట్రని బైటపడకుండా

"ఓరేయ్ గిరి రేపేదో మీటింగ్‌కు పోవాలన్నావు గాముచ్చట సుత చెప్పమల్ల కరపత్రం చదివి ఆ కారంపుడి కథ జర చెప్పవైతివి చంద్రగిరి అడిగిండు కెగాడు తోందరగా చెప్పరా పోద్దుపోతంది" అన్నడు కె గాని ఆ మాటకు తాళం ఏసిండు యంగాడు"

కారంపుడి అనే ఒక గ్రామంలో మన యస్సీలు ఊర చెరువులోకి నీళ్ళకు రానివ్వరు ఈదేశంలో ఏపల్లెలో ఇదే పరిస్థితి, ఇది మనం నిత్యం అనుభవిస్తున్న సంగతే దళితులు ఒక కుంటచెరువులో నీళ్ళు తెచ్చుకుంటరు ఒక రోజు ఏంజరిగిందంటే ఆ మంచి నీళ్ళ చెరువులో శ్రీనివాస చౌదరి అనే యువకుడు దున్నపోతులని అరక దున్నిన మట్టినంతా ఆ చెరువులో కడుగుతాండు ఆ సమయంలో అక్కడికి మంచి నీళ్ళకని బిందెతీసుకోని నువార్తమ్మ అక్కడికి వచ్చింది ఆ దృశ్యంచూసి "ఏందయ్యగారు మేం మంచినీళ్ళతాగే చెరువులో మీరిట్టా దున్నపోతులని కడిగితె నీళ్ళు పాడుగావా?" అని ప్రశ్నించింది

"ఏందే మాదిగదానా నాకు ఎదురు తిరిగి ఇవ్వమొచ్చినట్లు అంటున్నావు"

"అదికాదయ్యా మీరు నీళ్ళతాగే చెరువులో ఇట్టచేస్తే మీ పెద్దకులపోల్లు ఊరుకుంటరా ఏంది?"

"ఏందే నువ్వు తెగ పలుకుతన్నవు, మాతవ్వలను ఎత్తి చూపే దానివైనావే మమ్మల్ని ప్రశ్నిస్తవులే" చేతిలో ఉన్న కర్రెత్తిండు చెడ మడా కర్రతో, చండ్రకోలతో కొట్టిండు

"ఏందిరా నీ గొప్ప?" అంటూ ప్రాణ రక్షణ కోసం ఆత్మగౌరవం కోసం బిందె అడ్డుపెట్టింది "తిరిగి కొడితె నీతల ఎక్కడ పెట్టుకుంటావురా?" అని ప్రశ్నించింది ప్రశ్నించడమే నేరమైనచోట అగ్రకుల పులిపంజా విప్పింది దౌర్జన్యం రాజ్యమేలిన చోట రక్తం కాలువలై పారింది

"అరె నీడైలాగులాపి విషయం చెప్పరా?" అన్నారు మదన్, విజియకుమార్‌లు నరిగ్గా ఈ గోడవ కారంవుడి మారణకాండకు కారణమైంది సువార్తమ్మ ఈ గొడవని తన మామకు చెప్పింది మామ పెద్దమనిషి కోసం వెతికిండు ఆ పెద్దమనిషి ఆ పంచాయితికి మధ్యవర్తి ఉండాలని అగ్ర కులస్తులు కోరుకున్నరు కాని ఆ మనిషి పొరుగూరు కావటం వల్ల ఇంటివద్ద లేక పోవటంతో ఆ రాత్రి గడిచింది

కొట్టింది గాక కచేరి వద్దకు రమ్మన్నా రాలేదని, అగ్రకులస్తులంతా ఏకమయ్యారు ఒక ఎడ్లకొట్టంలో మీటింగ్ పెట్టిండ్రు భూస్వాములు అగ్రకులస్తులంతా మీటింగ్‌లో ఇలా చర్చించుకుండ్రు దళితలకు కొవ్వెక్కిందని బాగా దున్నపోతుల్లా బలిసిండ్రని ఒకడు వాళ్ళు మనలాగే మంచి బట్టలేసుకోని మనముందు దర్జాగా తిరుగుతండ్రని ఒకడు మనలని చూసిమునుపటి పాతకాలంలాగా దండాలు పెట్టటంలేదు మనం గూడెంలోకి పోతె మంచం మీద, కుర్చిల మీద కూర్చోని ఉంటండ్రు దండాలుబాబు అంటూ మర్యాద ఇవ్వటం లేదు, మంచందిగి చేతులు కట్టుకోని నిలబడటం కూడా చెయ్యటంలేదు అని ఇంకొక వృద్దుడు

బస్సునెక్కినప్పుడు నాతో సమానంగా సీట్లో కాలుమీద కాలువేసుకొని కూర్చుంటండ్రు మనకు సీటిచ్చి వాడు నిలబడి రావాలని వాళ్ళకు తెలియటంలేదా మనకు సీటు లేకున్న వాడు సీటు ఇవ్వటం లేదు అని మరొకడు అందుకే వీళ్ళకు బుద్ది చెప్పాలిరా అని మరోకడు కాదు కాదురా వాళ్లని చంపి పాతరెయ్యాలి అని వేరొకడు ఒరేయ్.....వాళ్ళని చంపాలంటే మన బలగం చాలదురా, మన చుట్టు పక్కల ఊళ్ళో బలగంను అడిగి మనందరం గుంపుగా రావాలిరా అని మరొకడు

పోలీసుల కేసులైతె తరువాత డబ్బుకావాలి గదా అని ఇంకొకడు నేను ఒక వెయ్యి రూపాయలిత్త నేను రెండు వేలు చందా ఇస్త నేను పదివేలు తెస్త నేనైతే లక్షరూపాయలు ఇస్త కాదు కాదు నేను నాలుగు లక్షలిస్తరా అని ఆవేశంగా అహంకారంగా సమావేశంలో తీర్మాణం చేసిండ్రు వృద్దుల నుండి యువకుల వరకు పిల్లలనుండి తండ్రుల వరకు ఉన్మాదపు మత్తులో ఊగిపోయిండ్రు ఆ మీటింగ్‌లో అందరు

ఆ రాత్రికి రాత్రే అగ్రకులస్తులందరిని చూట్టునాలుగూళ్ళ మందిని కూడ గట్టిండ్రు మనలని ఈమాదిగలు ఎదురు తిరిగిపైగా మాకాళ్ళ బేరానికిరారా మాదిగముండా కొడుకులు అంటూ నాలుగూళ్ళ జనం సారాతాగిండ్రు యాటల కోసుకుండ్రు, తిన్నరు బ్రాండి తాగిండ్రు బరిసెలు వేటకత్తులు, గండ్ర గొడ్డళ్ళు పట్టుకొని ట్రాక్టర్లు ఎక్కిండ్రు కారంపుడి చేరిండ్రు

అప్పుడు బల్లున తెల్లారుతంది తెల తెలవారు తుండగనే దాడి మొదలైంది మా దళిత జనం దొడ్డికి కోందరు పోతండ్రు పాలాలకు కొందరు

పోతండ్రు కట్టెలకు పోయెటోళ్ళు, అరకలకు పోయోటోళ్ళు, కూలిపనులకు పోయేటోళ్ళు కొందరు గిట్ల ఎవరి పనిలో వాళ్ళు వంటలు చేసే టోళ్ళు వంటలు మొదలు పెట్టిండ్రు ఎవరి పనులో వాళ్ళుండగా, సరిగా ఇదే సమయంలో చుట్టూనాలు గూళ్ళ నుంచి వచ్చిన వాళ్ళు దళిత వాడని మూడు పక్కల చుట్టు ముట్టిండ్రు

దొరికిన వాళ్ళని దొరికినట్లె కత్తులతో నరికిండ్రు బరిసెలతో పొడిచిండ్రు తలలని గండ్రగొడ్డల్లతో నరికిండ్రు పారి పోతున్న వాళ్ళని వేంటబడి జంతువుల్లా చంపిండ్రు. చెదిరిబెదరి పోయిన వాళ్ళవెంట గుంపుగా బడి ఒకడు బరిసెతో నరికిండ్రు ఒకడు కత్తితో మెడతోసిండు మానవ మృగాలు లేడిపిల్లలపై పడ్డట్టు పడికిక్షతగాత్రులని చేసిండ్రు అగ్రకుల ఆదిపత్య ప్రతాపాన్ని ప్రదర్శించిండ్రు పులుల నోట్లో పడ్డ గొర్రె పిల్లల్లా విలవిలలాడిండ్రు

పల్లె పల్లంత అరుపులు పెడబొబ్బలు చెప్పటానికి మాటలుచాలని దుర్మార్గం జరిగిపోతంది అక్షరాలకందని దళితుల ఆక్రందన దళితవాడ, ఊరు, చేలు, చెలకలు, కాలువలు, గట్లు, చెట్లు పారిపోయిన చోటల్లా నెత్తురుతో తడిసి, రక్తం కాలువలై పారుతంది చరిత్రలో లిఖించే రక్తక్షారాల ఘోష ఘటన

"అవ్..... చంద్రగిరి ఇంత ఘోరం జరిగితె మనవాళ్ళకి ఇది జరుగుద్దని తెలియదా!"

"తెలియదురా డిగా తెలిసినా వాళ్ళ బలం ముందు మన బలగాల బలం తక్కువ"

సారా తాగిన కోతుల్లా, కొత్త బలం వచ్చిన కారు దున్నపోతులా, మన దళిత జనం మీదపడ్డరు నిరాయుధులు, నిస్సాహాయులు, ఎంత సేపని ఆ ఆయుదాలున్న వారితో పోరాడ గలరు" అన్నాడు చంద్రగిరి దీనంగా

"పోరాడినవాళ్ళు ఎవ్వరూలేరా? చంద్రగిరి" అడిగిండు నాగేశ్వర రావుని

"పోరాడిన వాళ్ళు కూడా ఉన్నారు. నిరాయుధులైన వాళ్ళు లేక పోలేదు మోషే, వందనం, ముత్తయ్య, అబ్రహాం, యెహోవా, రమేష్‌లు ప్రాణాలు తీస్తున్నా లెక్కచెయ్యక కొదమ సింగాల వలె వాళ్ళతో పోరాడినారు దళితులు ఎవరి కంటే తక్కువేమికాదని వీరత్వం ప్రదర్శించిండ్రు ఆత్మరక్షణకోసం పోరాటం చేసి చివరిక్షణంలో ప్రాణాలు విడిచిండ్రు

వందకుపైగా జనం గాయపడ్డరు తల్లిని చంపింది కోడుక్కి తెలియదు కోడుకును చంపేది తల్లికి తెలియదు అయ్యను చంపేది బిడ్డకు తెలియదు ఎక్కడ దొరికితే అక్కడ, ఏ ఇంట్లో ఉంటె అక్కడ ఏచేల్లో ఉంటే అక్కడ దొరికిన వాళ్ళని దొరికినట్లు నలికిండ్రు, తోసిండ్రు చేలు, చెరువులు, చెట్లు, పుట్టలు, గట్లు వేటినడిగినా అక్కడ జరిగిన గాధల్ని

బాధల్ని చెప్పతాయి చిన్నా పెద్ద ఆడ మగ తేడాలేదు ఎక్కడ చూసినా శవాలు, ఎక్కడ చూసినా క్షతగాత్రులు, నరకబడ్డ దళిత బిడ్డలు కొందరు కొన ఊపిరితో మూల్గుతున్నవాళ్ళు న్పహతప్పివడి ఉన్నవాళ్ళు, అటూ ఇటూగాక కొట్టుకుంటున్న వాళ్ళు ఆబ్బా బ్రదరూ ఏంచేప్పదురా, ఆ బాధలని వర్ణనాతీతం అన్నాడు చంద్రగిరి కంట కన్నీరు పెడుతూ!

చంద్రగిరి చంపగ మిగిలిన వాళ్ళని గాయాలతో, ఊపిరితో ఉన్నవాళ్ళని జర తొందరగా దవఖానకు తీసుకపోలేదా? తీసుకపోతె బతికెటోళ్ళే గదా!"

"వాళ్ళను గవర్నమెంటు ఆసుపత్రిలో చేర్పించిండ్రు" అన్నడు చంద్రగిరి అయ్యోకొడకా నిన్ను చంపిరిగదరా అంటూ తండ్రి ఏడుపు "నిన్ను చంపిపోన్ని చంపి రక్తంబొట్టు పెట్టు కోకుంటే నేను నీ అమ్మనేగాను బిడ్డా" అని తల్లి సోకం నిన్ను చంపినోళ్ళు నాశనంగానని భార్య శవంపై పడి ఏడుస్తుండ్రు ఆలగోడు బాలగోడుగా శవాల మీద వడి ఏడుత్తండ్రు చుట్టువట్ల ఉన్న బంధువులు, చుట్టాలు వచ్చిండ్రు నిన్ను తంపి నోళ్ళ నోట్ల దుబ్బబోయ్య వాడుమొదలారి నాశనమైపోను అంటూ అమ్మలక్కలు శవాలపై బడి శాపనార్థాలు పెట్టిండ్రు

గిట్లాంటివి మన ఆంధ్రప్రదేశ్‌లోనే గాదు దేశమంతట జరుగుతన్నయి. ఉత్తరప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, గుజరాత్ ప్రాంతాలలో దళితులని ఊచకోతలు కోసిండ్రు అందుకే మన మంతా దళితులం ఒక్కతాటిపైనడవాలి, నిలబడాలి అంటూ దళిత జాతిని చైతన్యపరిచిండ్రు దళితమేదావులు మన రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలనుండి శరణార్థులశిబిరానికి బియ్యం, పప్పు, ఉప్పు, నూనెలు, ఆర్థిక సహాయం, మందులు, బట్టలు, దుప్పట్లు, అందాయి దళిత పోరాటానికి దళిత మహాసభ ఏర్పడింది దళితనాయకులు, మేదావులు, రచయితలు, కవులు, లాయర్లు, ఆఫీసర్లు, ఉద్యోగులు, యువజన సంఘులు, దళితసభకు మద్దతు ఇచ్చిండ్రు అందుకేరా! రేపు అక్కడ మీటింగ్ జరుగుద్దని ఈ కరపత్రం వచ్చిందిరా అన్నడు చంద్రగిరి

"గీ ఉద్యమం గింతటితో ఆగిందా లేక ముందుకు సాగిందా?" అడిగిండు కెగాడు"

"ఆగలే, పల్లెలో ఆరంభమైన ఆ ఉద్యమం దళితులని కదిలించింది, తట్టి లేపింది చైతన్యం నింపింది అధికారులని నిలదీసింది, న్యాయంకోసం, క్షతగాత్రుల శిబిరంలోన దళితులకోసం ఉద్యమించింది

కారంపుడి దళితులకు న్యాయం జరగాలంటూ నిందితులను శిక్షించాలంటూ కారంపూడి పల్లెనుండి చలో డిల్లి అంటూ నినదించింది డిల్లీలో రాష్ట్రపతికి జరిగిన సంగటని ఈ నరమేదాన్ని, దళితులపై జరిగే ఊచకోతలని తెలిపింది

"చెప్పితే ఏం జరిగిందిరా గిరి"

అధికార బలం ఉన్నవాళ్ళుగదా! రాజకీయ బలంతో డిల్లీ నోరును కూడా మూపించిండ్రు

కోర్టులని మోసం చేసిండ్రు అధికారులకు లంచంపెట్టిండ్రు అధికార బలం అండతో గెలువుకొండని పాకిండ్రు అగ్రకులపోళ్ళు కోర్టులో కేసునడస్తుందిగా యమ్ గా అన్నడు చంద్రగిరి

"తరువాత ఏం జరిగిందిరా" గిరి అడుగిండ్రు కే గాడు, శ్రీనివాస్ ఇద్దరు

కర్రపొత్తనం, ఆర్థికబలం, అంగబలం ఉన్నవాళ్ళకు, పల్లెనుండి పట్నందాకా రూపాయలు ఎదబెట్టిండ్రు గెలుపుమాదేనని ధీమాగా ఉండ్రు, ఐనా దళిత ఉద్యమం ఆగలేదు అక్కడ శ్రీకారం చుట్టబడిన చైతన్యం భారతదేశం అంతాప్రాకింది అఖిలభారతస్థాయిలో మేదావులంత ఐక్యమవ్వాలని ఆలోచనని లేపింది ఆలోచన చాపక్రింది నీరులా ప్రయాణం సాగిస్తుంది ఇప్పడు" అన్నడు చంద్రగిరి ఆవేశంగా

ఓరేయ్ గిరి చాలా చీకటిపడింది ఈ పూజారి గుడిలోంచి ఇంకా రాడేందిరా?" అన్నడు ప్రసాద్ ....

లాంతరు చేతపట్టుకోని ఈ పోకిరి పోరగాళ్ళు ఇంకా పోలేదా" అని చేతిలో ఉన్న లాంతరు పైకిబట్టి పైకెళ్ళి చూసిండు పూజారి ఓరె గిరి తరతరాలనుంచి మిమ్మాల్నిమేం అనచిపెట్టి, అవమానించుకుంటూ వస్తున్నం, నీ వెంతరా భచ్చగాడివి" అన్నడు పూజారి

"గదేందో జర జెప్పు" అని గట్టిగా అడిగిండు బి గాడు

వేదాలు వింటే చెవుల్లో సీసం పోసి చంపినం చదువు మాగూత్త సొత్తుగా, మ సంస్కృతం మీకు నేర్పలేదు నాలుకలు తెగ్గోసినం, ఐనా మీకు గుణపారం రాలేదా జాషువాని నీవేం కవిపో అని అంటరానోడివని, అనమానించినం వేదికలపై నుంచి కూడా అనమానపరచి, మా అందరి నుంచి ఎండగట్టినం అడుగడుగున ఆత్మగౌరనం లేకుండా కించపరచి ఏడ్పించినం ఐనా ఆ జాషువాని పూలేని, అంబేడ్కర్‌ని చూసి మీరు గుణ పారం నేర్చుకోలేదన్న మాట" అని అడిగిండు పూజారి సూటిగా ఆ పోరగాళ్ళని ఆవేశాన్ని మరీ మరీ ఎల్లగక్కిండు పూజారి శాస్త్రి శాస్త్రి ఇంటి దారిన గేటుమూసి పోయిండు

గీ పూజారికేం తెలుసుగాని, గట్ల అవమానించిన పెద్దలని జాషువ కాళ్ళు పట్టించుకొని గండపెండూరం తొడిగించుకుండు ఏనుగునెక్కి ఊరేగిండు కనకాభిషేకం చేయించుకుండుతెలుసా ఈ పూజారికి ఆ సంగతులు" ఆవేశంగా అన్నడు చంద్రగిరి

చాలా పోద్దు పోయిందిరా" గిరి మనం అందరం ఇంటికి పోదాం రా మళ్ళీ రేపు సమ్మెకోదాం" అన్నరు అందరు ఒక్కపెట్టునా సరె గట్లనె వద్దాం పద" అన్నడు గిరి

("దళిత జ్యోతి" పత్రిక ఆగష్టు 2002 సంచిక)

ఇంకా ఎన్నాళ్ళీ నరమేధం

అది ఉస్మానియా క్యాంపస్ ఇటూ హాస్టల్ గదిలో నిశ్శబ్దంగా ఉంది అందరు చదువులో నిమగ్నమై ఉండ్రు రాత్రి పది గంటలైంది మోహన్ పుస్తకం మూసి "బోరుగా ఉంది బై టీ తాగుదామా" ॥ అన్నడు వెంకట్, మోహన్ ఇద్దరు క్యాంటిన్ వైపు నడిచిండ్రు హాలో హాయ్ అంటూ విష్ చేసిండు అంజయ్య, విష్ణు అందరు కలిసి టీకి ఆర్డరిచ్చిండ్రు

" టీ తాగుతూ వెంకట్ " తొమ్మిది గంటల న్యూస్ విన్నవా " అడిగిండు

" ఎందకు రా! ఏదైన స్పెషల్ న్యూస్ విన్నవా"

" అవ్ ర బై చెన్నూరటగా " గక్కడ మన దళితుల ఊచకోత కోసిండ్రని వార్తల్లో చెప్పిండ్రు బై

" అయ్యో అవ్ గట్లనా" షాక్ తిన్నట్లు ఉలిక్కిపడ్డడు వెంకట్ ఆ

" షాక్ నుంచి తేరుకొని మెల్లగా టీ తాగి " రూంకు చేరుకుండు వెంకట్

తెల్లారి పేపర్‌లో హెడ్‌లైన్‌లో చెన్నూరులో దళితులపై నరమేధం " అంటూ వార్త ప్రచురించబడింది క్యాంపస్‌లోని యస్సీ విద్యార్థులందరు ఆ న్యూస్ చదివిండ్రు లా విద్యార్థులు ముందుగా దీనిపై ఒక మీటింగ్ ఏర్పటు చేసిండ్రు ఇంజినీరింగ్, పి.జి., లా, సైన్సు తదితర యస్సీ విద్యార్థులందరు జమైండ్రు

మన క్యాంపస్ యస్సీ విద్యార్థుల తరుపున ఒక స్టూడెంట్ కమిటిని వేసి ఆ కమిటిని చెన్నూరు పంపి అక్కడ జరిగిన మన దళితులకు సంఘీబావం ప్రకటించి రావాలని ఒక కమిటిని ఏసిండ్రు ఆ ఫాం చేసిన కమిటికి వెంకట్‌ను చైర్మన్‌ను చేసిండు వెంకట్ ఎం.ఎ విద్యార్థి అదే రాత్రికి రైలు ఎక్కి డోర్నకల్‌లో దిగిండ్రు చెన్నూరు చేరిండ్రు

తిన్నగా దళిత వాడకు చేరుకుండ్రు కుల పెద్ద ఇల్లు ఎక్కడని అడిగిండు పేరయ్య మా మాలకులస్థులల్లో పెద్దని ఏలు చూపించి చెప్పిండు ఓ మునలమ్మ మేం హైదరాబాద్ నుండి వచ్చినం అగ్రకుల పోళ్ళు మీ మీద ఈడాడి ఎందుకు జరిపిండ్రో జర తెలుసుకొని, మీకు సానుభూతి తెలుపుదామని అచ్చినం జర ఏం జరిగిందో, పూస గుచ్చినట్టు చెప్ప పేరయ్య అని అడిగిండు వెంకట్

" మా ఊరిలో దళితులు ఎవ్వరికి భూములు లేవు కాని కష్టపడి పని చేసే కండలు కల్గిన రెక్కలు ఉన్నయి భూముల్ని కౌలుకు తీసుకొని దున్ని పంటలు పండించి జీవిత్తం దీనికి తోడు రిజర్వేషన్లు ఉపరించినయి మా పిల్లలు కష్టపడి చదివి ఏదో ఒక పనిలో చేరుతండ్రు ఆర్థికంగా బలవడి, నాగరి కథ పెంచుకుంటున్నం వాళ్ళలాగే మేమిప్పడు బలపడుతున్నం అదే వాళ్ళకు కండ్ల మంట బాబు" నూటిగ ఆ వచ్చిన స్టూడెంట్స్‌తో దీనంగా చెప్పిండు"

" బల్లున తెల తెల వారే సమయం మూలచుక్క పొడిచింది గోరు కొయ్యలు కూకినయి, కోడి కూసింది నిద్రపోయిన పేరయ్యకు మేలకొచ్చింది భార్యని నిద్రలేపిండు లే జర తెల్లారబట్టె " అంటూ ముచ్చట సురువుచేసిండు పేరయ్య భార్యతో

" మన చిన్నోడు కాలేజికి పోతన్నప్పడు ఈ ఊరి అగ్రకుల పోళ్ళకు కండ్లు మండుతన్నయి ఇంతపెద్ద ఆస్తులుండి కూడా మా కొడుకులు పట్నంలో చదివినా స్కూటర్‌పై పోతలేరు బస్సులో ఆటోలల్ల పోతండ్రు వీడేంది ఇంత పాగరుగా తయారైండు " అంటూ కండ్లల్లో నిప్పులు పోసుకుంటండ్రు అన్నడు పేరయ్య భార్యతో " అవ్ మావా ఈ మాట నుత నిజమే మన దళిత పోరగాళ్ళను ఆ పెద్ద కులపోళ్ళు ఒకే తీరుగా ఐపోతండ్రని వాళ్ళలా మంచిబట్టలు తొడుక్కుంటండ్రని ఇన్‌షార్టులు వేసుకొని బెల్టులు పెట్టుకొని బూట్లు తొడుక్కొని బడులల్లో, కాలేజిలల్లో చదువుతండ్రని వాళ్ళకు కడుపులో మంటగా ఉందయ్య " అన్నది బార్య రంగమ్మ.

"మన కొటేశు ఒకసారి స్కూటర్‌పై వాళ్ళ అమ్మాయిని కూర్చొబెట్టుకొని కాలేజికి పోయిండటగా ఆ రోజు బస్సు అందక ఆ అమ్మాయి గట్ల చేసిందట ఆ అమ్మని నేనగితె చెప్పింది గింతమాత్రం దానికె మా అమ్మాయిలని ఆ యస్సీ పోరగాళ్ళు వేదిన్తున్నరని, బనాయిన్తున్నరని కట్టు కథలు, పిట్టకథలు చిలువలు పలువలు అల్లిండ్రు " అన్నది రంగమ్మ భర్తతో

" ఓరేయ్ కోటెను జరలేబిడ్డా" కోడుకును నిద్రలేపింది రంగమ్మ.

లే లేరాదురా గట్టిగా గద్దించి" పెట్టిండు పేరయ్య. కోటేశు దిగ్గున లేచి మంచములోనే కూచోని ఉండు చిరుకోపము ప్రదర్శిస్తు

" అయ్యా....చిన్న....కోటేశు మనం రేక్కడితేనే డొక్కాడెటోళ్ళం బిడ్డా నువ్వు చదువుకోని ఆ కంట్రోల్ షాపు పట్టినవని, ఆ రాయుడి గాడికి బాగా కసి ఉంది బిడ్డా! ఈ ఊరి వాళ్ళ రాయ రాయ నుద్దలు మనకెందుకు బాగా చదువుకొని నువ్వు ఉద్యోగం చెయ్యలే " బుద్దులు చెప్పింది తల్లి రంగమ్మ కొడుక్కి.

" అవ్ " నిన్న సినిమాలో ఏం జరిగిందిరా కొటేశు?

" నేను రంగయ్య, శ్రీను సినిమకు పోయినం మా ముందు ఆ రెడ్ల పోరగాళ్ళు వచ్చి కూర్చుండు వాళ్ళకు మా పోరగాని కాలు ఎవలదో తగిలిందట కాలు చాపినప్పుడు! దానికే కుక్క తోక తొక్కినట్టు కయ్యిన లేసిండ్రు! ఆహంకారం పెరిగిందని గవర్నమెంటు పెడతంటే బాగా తిని హాస్టల్‌లో దున్నపోతుల్లా పెరిగింది గాక ఇక్కడి కొచ్చి మా కాళ్లు తొక్కుతర్రా? అంటూ ఒక దాని మీద ఒకటి మన మీద ఎుట్టిత్తండ్రు అయ్యవాళ్ళు."

" అందుకే చెప్పతన్న కొడుకా " వాళ్ళ జోలికి పోమాకురా " దుమ్మునికి దూరంగా ఉండాలన్నట్టు " ఉండండిరా " అన్నది రంగమ్మ.

" అట్లగాదమ్మా! తరువాత బైటకొచ్చినంక నేను వాళ్ళనందరిని అడిగిన మనలో ఎవడురా వాళ్ళ వైపు కాలు చాపిందని తిట్టిన, నేను కాదంటే నేను కాదని సమాదానం వచ్చింది నిజంగా మా కాళ్ళు వాళ్ళకు దగలలేదమ్మ. మమ్ముల్ని చూసినప్పటి నుంచి మమ్ముల్ని తిట్టాలని, మా మీద ఏదో పుకారు పుట్టించి గొడవ చెయ్యాలని, ముందుగనే ప్లాన్‌తో వచ్చినట్లు తరువాత మాకర్థమైందమ్మ" అన్నడు కొడుకు కోటేశు

"అది నిజమే గని కొడుకా! మనం మన జాగ్రత్తలో ఉండాలే! ఎక్కువ కుల పొల్లది ఏదైన చెల్లుతది అబద్దాలు నిజాలై నడుస్తయి మన బోటోల్ల మాట ఎక్కడ నిలబడదు అబద్దాన్ని నిజం చేస్తరు నిజాన్ని అబద్దం చేస్తరు వాళ్ళ చేతుల్లో రాజ్యం ఉంది డబ్బు ఉంది అధికార బలం ఉంది అగ్రకుల అధికారులందరూ వాళ్ళకు సపోటు చేస్తరు ఇందుకే వాళ్ళ దౌర్జన్యాలు అన్యాయాలు, అక్రమాలు ఈ సమాజంలో నిలత్తన్నయి బిడ్డా! జర జాగరతగ ఉండాలే " విచార మనస్సుతో చెప్పిండు పేరయ్య.

"అది కాదయ్య! అసలు మన తప్పేంది గిట్ల సమాజానికి అనుగుణంగా మారటం సమాజం ఆశించిన విధంగా సామాజిక మార్పు రావాలంటావా లేదా? ఈ తరం కోటేశు వాదన పేరయ్య కు అర్థం కాలేదు

"నరె అదీగాక ఇవ్వడు గ్రామాలలో ఆచరిస్తున్న వ్రదాన సాంఘిక అసమానతలు దళితులని హోటళ్ళల్లోకి రానివ్వక పోవటం రానిచ్చినా మాలాంటి వాళ్ళకు ప్రత్యేక గ్లాస్‌లు పెట్టి టీ పోస్తుంటే మాకది ఎంత అవమానం ఆ చర్య మన ఆత్మ గౌరవాన్ని కించ పరచటం దేవాలయాలకు రానివ్వకపోవటం, చెరువుల్లో, బావుల్లో, బోలింగ్ దగ్గర నీళ్ళు తెచ్చుకోనివ్వక పోవటం పైగా మన జాతి మీద అత్యాచారాలు, హత్యలు, ఇవన్ని మీ కాలపోళ్ళు మీరు సహించిండ్రు

మాతరం ఒప్పుకోం! అర్థమైందా అయ్యా ?అన్నడు కోటేశు

" నువ్వన్నది నిజమే గని మనం ఏమి చెయ్యలేం "

ఏం చెయ్యక పోయినా మన ఆత్మ రక్షణకై మనని మనం చైతన్యం చేసుకోవాలి! మన జాతి బలి కాకుండా కాపాడాలి, కాపాడుకోవాలి!

" అంటరానితనం నిర్మూలింపబడాలని నమ్మిన అంబేడ్కరిన్ను కోటేశు అందులో డిగ్రీ చదువుతున్నవాడు రోజూ పేపర్లలో దళితులపై జరిగే దౌర్జన్యాల గురించి చదువుతున్నవాడు వింటున్న వాడు చూస్తున్నవాడు "

"అయ్యా కోటేశు మొఖం కడుక్కో చలి బువ్వతిని కాలేజికి పోదువు గాని మంచంలోంచి లే బిడ్డా! హాస్టల్ డ్యూటికి పోతూ పోతూ" చెప్పింది తల్లి రంగమ్మ.

కోటేశు తల్లి రంగమ్మ యస్సీ హాస్టల్‌లో పని చేస్తుంది పేరయ్య భూమిని కౌలుకు తీసుకొని రెక్కలు ముక్కలు చేసుకొని పంట పండించి ఆ భూస్వామికి మూడు పాళ్ళు పెట్టి ఒక్క పాలు ఇంటికి తెచ్చుకుంటడు

"కష్టపడి తెల్లగ పుల్లగ బతుకుతున్నమని, చిన్న చితక ఉద్యోగాలు చేసి వాళ్ళ కాళ్ళ కింద ఉండటంలేదని మునుపటిలా వాళ్ళకు దండాలు, దాసనాలు పెట్టడం లేదని, కుట్ర పన్నిండ్రు ఆనాడు సినిమా హాల్‌లో జరిగిన గొడవని తిరిగి మంట రాజేసిండ్రు మా దళిత యువకులని మళ్ళీ కొట్టిండ్రు రెండవ సారి మా పిల్లలు ప్రతి ఘటించిండ్రు ఇట్ల మొదలైంది గొడవ అన్నడు పేరయ్య.

" తరువాత ఏం జరిగింది పేరయ్య " అడిగిండు బృందంలోని ఒక సభ్యుడు

"అవకాశం కోసం ఎదురుచూస్తున్న రెడ్లు ఇదే అదును అనుకుండ్రు మా ఎదుగుదలను సహించలేని తనంతో వాళ్ళు రెచ్చిపోయిండ్రు చుట్టూ మూడూళ్ల రెడ్ల కూడగట్టుకొని కత్తులు, బరిసెలు, గండ్ర గొడ్డళ్ళు నూరుకున్నరు కొందరు కొత్తగా తయారు చేయించిండ్రు దేవుని గుడిలో మొండీని పగల గొట్టిండ్రు అందులో డబ్బుని తీసుకొని పోలీసులకు లంచం ఇచ్చిండ్రు పోలీసులతో కుమ్మక్కయిండ్రు ఏ గొడవ జరిగినా తొందరగా వాళ్ళని చంపుతమని చెప్పిండ్రు వాళ్ళు పోలీసులు చెవి దగ్గర గునగునలాడిండ్రు ఓకె కానియిండ్రి అని తలాడించిండ్రు "

"బ్రాండి, విస్కి, బీరు, సారా ఏది తాగెటోళ్ళు అది తాగుతుండ్రు యేటలని కోసిండ్రు వంటలు వండ్రిండ్రు తింటూ తూగుతూనే దళితులకు ఈ మాల లంజ కోడుకులకు తల పోగరెక్కువైంది మునపటి లాగా మన అగ్రకులపోల్లకు వంగి వంగి దండాలు పెట్టి గౌరవించడం లేదు మంచాల మీద కూర్చొని దిగి దండం పెట్టటోల్లాయె గిప్పుడు గట్లచేయటం లేదు

మనల్ని అంటుకొని, ముట్టుకొని నడత్తండ్రు మనకన్న మంచి బట్టలు వేసుకొని టీకు రాకుగా ఉంటండ్రు చదివిన పోరగాళ్ళు దొరల్లాగా తిరుగుతండ్రు గిదంత మనం ఎట్లా సహించేది" అని ఒకరికొకరు కూడబల్కున్నరు గీలవకాశం కొసం రడీగున్నరు"

"లంచం తీసుకున్న పోలీసులు అధికారులు మా మాల వాడలోకొచ్చిండ్రు' మా ఇండ్లు ఒక్కొక్కటిగా సోదా చేసిండ్రు మా ఇండ్లల్లో ఆయుదాలు ఏమి లేవని చేరవేసిండ్రు ఇల్లు ఇల్లు తిరిగా సోదా చేస్తూనే ఒకరింట్లో గడ్డవలుగులు దొరికిందని ఇంకొకరింట్లో పార ఉందని మరోకరింట్లో కోడవలి మరోకరింట్లో గొడ్డలి ఉందని ఇవన్నీ మారాణాయుదాలని జనంకు భయం కల్గించోటట్లు చేసి, వాళ్లలో ఆత్మ స్థర్యం పొగొట్టివాళ్లని లాఠీలతో కొట్టిఇంట్లో నుండి పారిపోయెటట్లు పోలీసులు చేస్తుండ్రు"

" అయ్యా" సి ఐ గారు ఇవి మారాణాయుదాలంటారా? అని మా కోటేశు అడిగిండు

" అవ్‌రా బచ్చా" ఇవి మారాణాయుదాలే " నీ దిక్కున్న కాడ చెప్పకో పోబే" అన్నాడు ఓ అధికారి అవ్ లుచ్చా! మాకే ఏదురు చెప్పతావురా? మాకేలాడే!! అంటూ లాఠీలతో దొరికిన వాన్ని దొరికినట్లు కొట్టిండు బూతులు తిడుతూ,కొడూతూ, తుపాకులు చూరిస్తూ భీభత్సం సృష్టించిండు ప్రాణ భయంతో మా దళిత జనం పాలాల వెంట , చెట్ల పోంటి, పుట్టల పొంటి గట్లపొంటి చెలకల పొంటి ఎటుబడితేఅటూ పారిపోతండ్రు ఎవరి చేతిలో చిన్న కర్ర ముక్కనుత లేదు పోలీసులు ఇండ్ల నుండితరుముతున్న వాళ్ళు బతుకు జీవుడా అంటూ పరుగు తీస్తున్న మా వాళ్లనందరిని , వచ్చిన వాళ్ళని వచ్చినట్టి చంపటం మొదలు పెట్టిండ్రు అగ్ర కులస్తులు చేసుకున్న ఒప్పందం మేరకు మూడుళ్ళ అగ్రకులస్తులు మూటువైపులా దారి కాచి వచ్చిన వారిని వచ్చినట్లు గొడ్డళ్లతో నరికిండ్రు తలలోక్కాడా మొండాలోక్కాడ, చేతులోక్కాడ, కాల్లోక్కాడ ఎక్కడబడితే అక్కడ తలలు మొండాలు , కాళ్ళు , రెక్కలు పడి ఉన్నయి పిల్లకు తల్లి కి పిల్లలనకా, పిల్లకు తల్లనక కోటి శోకం తీసిండ్రు ఆ శవాల చూసి చెట్టు చలించడం మానేసినయి కోయిలమ్మ కో అంటూ కూయలేదు బురక పిట్టలు బుర్రు మని మేతకు పోలేదు కాకులు కా కా అంటూ పలకటం మానేసినయి పక్కతి , పల్లె అంతా మూగబోయినయి"

" శవాల గుట్టలని పోస్టు మార్టరం నిమిత్తం దగ్గరలో ఉన్న అనుపత్రికి చేర్చిండు అప్పటికి చాలా బాగా పోద్దుపోయింది అదే రాత్రికి రాత్రి పోష్టుమార్టం చెయ్యటానికి సిద్దమయ్యిండు డాక్టర్ సరిగ్గా రెండు గంటల రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ముగ్గురు వెనుక నుండి వచ్చిండ్రు ఒకడు నోరు మూసిండు, రెండోకడు గొంతు నులిమిండ్రు డాక్టర్ని చంపి ఆ ధవఖానాలోనే ఉరేసిండ్రు అతనునుత మా దళితుడే బాబు అందుకే సాక్షులను తారుమారు చెయ్యటానికి మా యస్సీ వాడైతే ఒప్పకోడని అతన్ని చంపిండ్రు అతని స్థానంలో మరో అగ్రకుల డాక్టర్ పోస్టుమార్టం చేసిండు" అన్నాడు సూరయ్య. " ఓరి మా కోడకల్లారా ! ఒక మెడికల్ ఆఫీసర్నే ఉరిబెట్టి గొంతు పిసికి చంపి ఆత్మహత్యగా చిత్రించి, దానిపై ఇప్పటి వరకు ఆది హత్యా? లేక ఆత్మహత్యా అనేదే మిస్టరీగా మార్చిండంటేనే ఆర్థమైపోతంది ఈ దేశంలో వాళ్ళ దౌర్జన్యాలు ఎలా ఉంటాయో" ఆవేశంగా అన్నడు వెంకట్

" మరి సామాన్యంగా ఉన్న గ్రామీణ అమాయక దళితుల సంగతి ఏంటి" ఇలా ఊచకోతలకు గురి కావటమేనా? ప్రశ్నించిండు మరో విద్యార్థి

" ఆవ్ రా మోహన్ బలి పశువులు కావటమే కాదురా! ఐక్యమత్యం పెరగాలి" నిజమే బాబు మీరన్నట్లు బలికావటమే దళిత ధర్మమైంది, ఇప్పుడు వాళ్ల దృష్టిలో ఇది ధర్మమనుకుంటుండ్రు బాబు అన్నడుపేరయ్య

"యుగాల నుంచి ఇప్పటి దాకా వాళ్ళు అనుకుంది కూడా ఇదే ధర్మం రా" అన్నాడు వెంకట్ " మీ చర్చ ఆపండి పేరయ్యని చెప్పనివ్వండి " ఇసురుగా కసిరినట్టు అన్నడు చిరుకోపంతో విష్ణు

" శవాలన్నీ తిరిగి ఊరికి చేరినయి ఈ శవాలని పూడ్చేందుకు మా దళితులకు ఎక్కడా శ్మశాన వాటిక లేదు చచ్చినంకా కూడా చారెడు స్థలం లేనోళ్ళు ఒక్క దళితులే ఈ దేశంలో అగ్రకులస్తులు శ్మశాన వాటికలని సైతం భూ ఆక్రమణ చేసిండు మొదట ఉన్న శ్మశాన భూమిని ఆక్రమించుకుండ్రు జిల్లా కలెక్టర్ గారు ఊరికి సెంటర్లో మరో చోట స్థలం చూపించిండు మా దళితులంతా ఊరి సెంటర్లోనే పెట్టాలని నిర్ణయం చేసిండ్రు అక్కడ గోతులు తీసి మూకుమ్మడిగా శవాలను పూడ్చేందుకు సిద్దమైండ్రు"

"పేరయా!ఆ ఊరి సెంటర్నే ఎందుకు ఎంచుకున్నారు మీరు? అడిగిండు ఓ స్టూడెంట్ " వాళ్ళకు గుణ పారంగా ఊరి నడిబోడ్డున్నే ఉండాలని మేధావులు నిర్ణయించిండ్రు మేంకూడా అలాగే నిర్ణయం చేసినం"

" ఆ శవాలని పూడ్చి పెట్టడానికి గోతులు తొవ్వుతండ్రు ఒకప్రక్క శవాలని ట్రాక్టర్ పై పెట్టి ఊరేగింపు సురువు చేసిండ్రు శవాలని ఊరేగింపుగా ఊరంతా మారు మ్రోగేటట్టు ప్రదర్శన జరగుతంది"

"రాష్ట్రం నలుమూలల నుంచి జనం దళిత జనం వందలు, వేలు దళిత ప్రజానికం అంతిమ యాత్రని చూడడానికి దళిత స్వచ్ఛంద సంస్థలు అంబేద్కర్ సంఘలు యస్సీ యంప్లాయిస్ సంఘాలు ఈ దారుణ మారుణకాండని చూసి చలించి పోయినయి"

"అంబేద్కర్ సాక్షిగా దళితులమంతా ఒక్కటౌతాం!. దళితుల ఐక్యత వర్ధిల్లాలి!. దళితులపై అత్యాచారాలు నశించాలి! అంటూ ఊరేగింపు నినాదాలతో మారుమ్రోగింది శవాలని పూడ్చేచోటకి తెచ్చిండ్రు"

"శవాలపైబడి ఊరి దళితులు బందువులు స్నేహితులు దళిత సంఘాలు అలగోడు బాలగోడుగా రోదిస్తుండ్రు కన్నీరు మున్నీరుగా శోకిస్తుండ్రు మా శోకం నింగికెగసింది దుఃఖపు వర్షం ఆకాశం నుండి ఊడి పడుతందా? అన్నట్టుగా అనిపించింది మాగోన" •••••••

"అయ్యో నా కొడుకుని ఈ బద్మాస్ గాండ్లందరు కలిసి పాట్టన పెట్టుకున్నరు" అని ఒక తండ్రి దీన ఆవేదన

" పైన పటారం లోపల లొటారం లాంటి మీ బతుకులు మాకు తెలియంది గాదురా! మేక పోతు గాంబీర్యంరా మీజాతి గుట్టు" అంటూ ఓ వృద్ధ తల్లి ఆక్రోసం మీరు నాశనమై పోను మీరు మొదలార మీకుదురు కూలిపోను. మర్రి మసైపోను పోతంర్రా! మీరంతానాశనమై పోతరు" అంటూ ఓ తల్లి ఉక్రోశం ఉప్పొంగిన వైనం చంపితిలగదరా! మీ కండ్ల కావరం కాట్లోపెట్ట " దోసెడు మట్టిని తీసి అగ్రకుల బజారుపై చల్లింది ఓ వృద్ధ ముసలమ్మ ఓరేయ్ బాడుకావ్ల్లారా! మేం లేకుండా మేం కష్టం చేస్తేనే మీ భూముల్లో పిల్లిలేసేది డబ్బు సంపద, బంగ్లాలు మాకష్టంలో బాగమేరా అంటూ ఓ నడి కారు తల్లి ఆవేశం"

" ఖబర్దార్ నా కొడకల్లారా! మేం లేకుండా మీకు ఈ బతుకు లెక్కడివిరా!
ఓ ముసలి వృద్ధుడి అనుభవసారంతో ధ్వనించిన కంఠం

" ఎవరిదీ ఎక్కువ కులము ఎవరిది తక్కువ కులము " అంటూ
ఓ గాయకుడి పాట ఊరవతల మేమున్నా ఊరుమ్మడి బతకు

మా కష్టం లేకుండా మీకుందా మెతుకు "
అంటూ ఓ యువకుడి గొంతులో ఆవేశం

"ఊరి నడిబొడ్డున మా దళితుల శవాలని పెడుతున్నం ఇక్కడే
వీళ్ళకు సమాధులు కడతం అంటూ జనంగొతులని పూడ్చిండ్రు ఇది
బాబు మా ఊరిలో ఆ అగ్రకుల వాదులు జరిపిన నరమేధం "
అన్నడు పేరయ్య

• • • • • • • • • • •

పల్లె తల్లి గుండె గోస

కొక్కురో కో అటూ కోడికూసింది నహదేవుడు నిద్రలోంచి ఉలిక్కిపడ్డట్టు మేలుకుండు కండ్లు తెరచి చూసిండు, ఆకాశంకేసి మబ్బు పట్టినట్లు కలోచ్చింతి "ఏరువాక సాగినా కాలం గిట్లయిపోయె పంటచేలు పోలాలు ఎండిపోయె! వానలు రాక ఉన్నబోర్లు రోజు రోజుకు ఎండి పోతున్నయి మూడు నాలుగు కారులనుంచి ఈ కాలం కాకుండ, కలిసి రాకకుండ, పంటలు పండవాయె భతకడమే కష్టమైపోతంది, బతకలేని పరిస్తితి ఏర్పడింది ఎవరూ! ఏవిదంగానైనా ఆదుకున్ననాథడే లేడాయె" అప్పులు కట్టాలన్నా బతుకే గడవని రోజుల్లో అప్పలెట్టా కట్టేది బ్యాంకుల వాళ్లు అప్ప కట్టమని గోల జేస్తండ్రు కాలం చూస్తే గిట్ల కాలబడే మనస్సులో ఆవేదన ఆలోచన చెలరేగింది నహదేవునికి

బుజ్జిమ్మ... ఓ బుజ్జిమ్మ

అ అయ్యా

మీ అమ్మలేదా?

ఉంది అయ్యా

" అ ఉన్న నంటూ పలికింది అచ్చమ్మ

నేను జర ఊల్లోకి పోయెత్తగని జర ఇంటి కాడ పిల్లలు బద్రం అన్నడు నహదేవుడు

" ఎందుకు ఊల్లోకి "

" గదేదో సచ్చంద సంస్థ వాళ్లు కరుపై పరిశీలిస్తరట ఒక పది మంది అచ్చిండంటలే జరపోయివత్తగని పికరువడకు " బీడి కాల్చుకోని తాగుకుంటూనే ఇంటి నుండి నురువైండు నహదేవుడు లుంగి పైకి సవరించి కట్టి గ్రామపంచాయితీ ఆఫీసుకాడికి చేరిండు

గ్రామపంచాయితీ చావిడి కాడికి జనం ఒక్కొక్కరు చిన్నా పెద్దా ముసలి ముతక, కూలి రైతులు గుమికూడిండ్రు

ఈ దేశానికి అన్నం పెట్టి రైతులు మీరు! మీ ఊరిలో చాలా ఆత్మహత్యలు జరిగినయని మా సంస్థకు తెలిసింది అందుకే మీ గురించి మీ ఊరు గాథల గురించి తెలుసుకొని, ప్రభుత్వానికి నివేదిద్దామని మా ఉద్దేశం " అన్నడు బృందం నాయకుడు

" నీ పేరేంది"

" సహదేవుడు "

" మీ అయ్యెగదా ఆత్మహత్య చేసుకుంది "

" అవును సారు "

" జర ఆ విషయం పూస గుచ్చినట్టు వివరంగా చెప్పు "

" చెప్పత సారు అంటూ సహదేవుడు ముచ్చట మొదలు పెట్టిండ్రు "

"ఈ ఏడు తొలకరి వానలు జోరుగా మొదలైనాయి అందరు రైతులు హైబ్రీడ్ పత్తి విత్తనాలు తెచ్చి పత్తి పండించాలని కోరి పత్తి నాటిండ్రు నేను కూడా మా అయ్యని అడిగి పత్తి విత్తనాలు అప్ప తెచ్చుకొని, నా ఎకరం పోలంలో వేసిన అప్పలన్నీ తీర్చాలని అప్ప తెచ్చి మరీ పత్తి పంటకు ఎరువులు ఏసిన పురుగు మందులు చల్లిన పంట ఏపుగా పెరిగింది ఈ సారైనా అప్ప తీరకపోతదా! అని సంతోషంగా ఆ పంటని చూసి కేరింతలు కొట్టిన"

"పత్తి ఏపుగా,గుబురుగా, జోరుగా, ఎదగసాగింది సహదేవుడు కర కరమని పాద్దు పొడవక ముందే నిద్రలేచి చేను చేరేవాడు పత్తి మనిషి నిలివెడు పెరిగింది కాని పూతలేదు కాపు లేదు రోజులు గడిచి పోతున్నయి వానలు తగ్గిపోయినయి"

"ఈ నోట ఆ నోట పడి ఈ మాట వ్యవసాయ అధికారులకు తెలిసింది అధికారులు వచ్చి పత్తి చేను పరిశీలించిండ్రు ఇది కాయని పత్తి డూబ్లికేట్ ఇత్తనాలు అని ఆ అధికారులు నిర్ధారించిండ్రు"

" మా ముసలి తల్లిదండ్రి బార్య పిల్లలం తిండి గింజలు లేక కలో గంజో తాగి రోజుకొక్క పూట ఏదో తిని కాలం గడిపినం ఇది ఒక్క రోజు కాదు ఒక నెల కాదు, ఒక ఏడు కాదు నాలుగుఏండ్లు కరువుతో ఏగినం పశువులకు మేత లేదు కరువుతో ఊరి జనం అల్లాడుతున్నరు ఐదో ఏడెమో ఈపైరు పత్తి గిట్లయినది ఆవేదనగా " అన్నడు సహదేవుడు

"కాయని పత్తి చేను విషయం మా అయ్యకు తెలిసింది ఐదేండ్ల అప్ప తీర్చమని బ్యాంక్ అప్పలోల్లొచ్చి మా ఇంటిని జప్తి చేసి తాళం ఏసిండ్రు తెల్లారితె సంబరాల సంక్రాంతి పండుగ మా అయ్య ఆత్మహత్య చేసుకున్నడు"

"అయ్యో పెద్దమనిషి ఎంత పని జరిగింది పండుగపూట జరగరానిది జరిగింది అంటూ అమ్మలక్కలు చెప్పకొని కంట తడిపెట్టుకుంటుండ్రు ఊరిజనం అంతా కదిలొచ్చిండ్రు తండోప తండాలుగా శవం చుట్టూ మూగి చూస్తుండు"

"బుచ్చయ్య పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నడు బందువులు,

ఊరి జనం బార్య పిల్లలు రోదిస్తుండ్రు ఈ పల్లె అన్నదాతల విత్తనమై మొలకెత్తిన రైతు పల్లె ఈ దేశపు పల్లెతల్లి ఒడిలో సంపదలు పట్టుకొమ్మలై వెలిగిన నా పల్లె కాని పల్లె ఇప్పుడు బతుకు తీయదనాన్ని కోల్పోయింది మానని రాచ పుండులా కరువు దుస్థితి పాడిపంటల సంస్కృతి లేదిప్పుడు పల్లె కలత చెందిన పిల్ల పల్లె ఇప్పుడు పాత ఉనికిని కోల్పోయి చిన్న బోయింది ఆత్మహత్యల నిలయంగా మారింది " అంటూ విలేకరి వెంకటేశ్వరావు రిపోర్టు వ్రాసుకుంటుండు

"మా అయ్యచచ్చిన రంధికి, మా అవ్వ జరిగిపోయింది మా తమ్ముడు కూడా ఇక్కడ ఉండనని ఇక్కడ ఏం పని దొరకటం లేదని పట్నం బతక పోయిండు అక్కడ గుట్కా అలవాటై మళ్లీ మా ఊరు చేరిండు మా ఊరిలో అప్పుడు గుట్కాలు లేవు మా తమ్ముడే దుకాణపోల్లకు చెప్పి గుట్కాలని తెప్పించిండు వాడు తింటూ మా ఊరి పోరగాల్లందరికి నేర్పిండు సార్ " అన్నడు సహదేవుడు

"మా తమ్ముడు మా ఇల్లు అనే సమాజంలో ఏం జరుగుతుందో పట్టించుకోకుండా! ఈ గుట్కాలు తింటూ పక్క దార్లు పట్టిండు గుట్కాల మత్తులో భవిష్యత్తు ఏమిటో, అతని పరిస్థితి ఏమిటో ,ఎప్పుడు ఆలోచించలేదు

"మా ఊల్లో గుట్కా, పాన్‌పరాగ్, గఫ్‌చిఫ్, మానిక్‌చంద్, క్రేన్, రాజాఖైనీ, లాజవాబ్, విమల్, ఆఫీక్, మదు, మహరాజ్, బాబా, సిమ్లా లాంటివి అనేక పేర్లతో అన్ని దుకానాలలో కిల్లీ బడ్డి కోట్లల్లో 65 రకాలు మా ఊరంతా తోరణాలుగా ప్యాకెట్లలో దర్శనమిస్తుంటాయి "

"ఈ గుట్కాలని తినాలంటూ టివి, సినిమా ప్రసార మీడియాలో ఆకర్షణీయమైన యాడ్ పిల్మలు అడ్వటైజ్‌మెంటులు ప్రచారం చేస్తుండ్రు ఈ పదార్థలని జనంపై అలవాటుగా మార్చి రుద్దుతండ్రు "

"మా తమ్ముడ్ు గుట్కా తిని వాటికి బానిసైపోయిండు రోజుకు ఒకటితోమొదలు పెట్టి రోజుకు 12 నుండి 25 ప్యాకెట్లు తింటే గాని ఆగలేనని చెప్పేవాడు నేను వాన్ని చెడామడా తిట్టివాన్ని, చాలా సార్లు కొట్టివాడిని అయినా మా తమ్ముడు గుట్కాలు తినడం మానివేయలేదు తింటేనే తప్ప తినకుండా ఆగలేనంత బలహీన స్థాయికి గుట్కా తన బానిసలుగా వాడిని మార్చుకుంది పొగాకు, సున్నం, వక్క రసాయనాలు కలిగిన గుట్కా విషం స్లో పాయిజన్‌లాగా నోటిపై ప్రభావం చూపింది పుండ్లు పడటం, దవడ పెదాలకు తూట్లు పడటం నోటి క్యాన్సర్ వచ్చింది మావాడికి సార్"

"హాస్పటల్‌కు తీసుకుపోయినా! రక్తనాళాలు మూసుకుపోయి రక్త

ప్రసరణ తగ్గి గుండె పోటు కూడా వస్తుందని" చెప్పిండు డాక్టర్ తరువాత నరాల బలహీనత డిప్రెషన్‌కి గురై వెర్రి చూపులు చూసేటట్టు తయారైండు ఎప్పుడు గుట్కా మత్తులో ఉండేవాడు ఆలోచించడానికి శారీరక శ్రమ కాని మానసిక శ్రమ చేయడానికి సిద్ధపడేవాడు కాదు గిట్లయిపోతంది మా గ్రామాలల్లో యువతరం కంటతడి పెడుతూ" చెప్పిండు సహదేవుడు

"వర్షాలు రాక కాలం కాక, భూగర్భ జలాలు అడుగంటి పోయినయి దీనికి తోడు విద్యుత్ సరఫరాతో విసిగిపోయినం దశాబ్దాలుగా కాలం గాక చెరువులు, కుంటలు నిండక భూగర్భ జలాలు తగ్గి బోర్లు, బావులు ఎండినయి ప్రభుత్వం ఆరు తడి వంటలు వేయాలనే ప్రకటతో, తిండి గింజలు పండించకూడదన్న సూచనతో పాటు వాణిజ్య వంటలు పండించాలని ప్రకటించడంతో, అక్కడక్కడ ఏదో రోద్దో గోప్పో, వండించిన పంటకు గిట్టుబాటు ధర రాదు ఒక పక్క కరువు మరో పక్క ధర లేని బరువు మా గ్రామ జనం విలవిలలాడారు" అన్నాడు సహదేవుడు

"పనికి ఆహార పథకం అని రోడ్లు పోయాలని ట్రాక్టర్ వచ్చింది మా తమ్ముడు సుత ఆ పనికి పోవాలని నిర్ణయించుకుండు 20 మంది కలిసి ఆ పనిలోకి పోయిండు క్రేన్‌ల ద్వారా పొక్లెయిన్‌ల ద్వారా పనులు చేయిస్తండ్రు గా యంత్రాలతో పని చేయిస్తే మాకు కూలి ఏట్లా దొరుకుంది సార్ అందుకే మా వాళ్లు అందరు పట్నం పోతమని సిద్ధపడ్డారు ట్రాక్టర్ ఎక్కిండ్రు"

"ట్రాక్టర్ డ్రైవర్ సుత మా ఊరి పోరడె ఆ ట్రాక్టర్ మా ఊరి రాజకీయ లీడరది అందరు అందులో మూట ముల్లె సర్ధుకోని పిల్లాజిల్లా, ఆడామగా అందరూ ట్రాక్టర్ ఎక్కిండ్రు సిద్దిపేట ఆ ప్రాంతంలోకి పోయిండ్రు అది బాగా పొద్దుపోయిన టైం ట్రాక్టర్‌లో అందరూ కూర్చొని కునికిపాట్లు పడుతండ్రు డ్రైవర్ మంచిగనే తోలుతండు ఎదురుగా ఓ లారీ అదుపు తప్పి ట్రాక్టర్‌ను డీ కోట్టింది ఆ యాక్సిడెంట్‌లో మా వాళ్లు అందురు చచ్చిపోయిండ్రు సార్ " అంటూ వలవల ఏడ్చిండు సహదేవుడు "

" నీ పేరేంది ? ∘∘∘∘∘∘∘∘

" నా పేరా సార్ పెరుగు లచ్చయ్య"

" మీ ఊరిలో చాలా మంది వృద్దులు ఆత్మహత్య చేసుకున్నారటగా "

" అవ్ బాబు గారు "

" అయితే జర అ ముచ్చట గురించి చెప్పవా మేమింటం"?

ఊరి చివర దళిత వాడ మొండి గోడలు ఎగిరిపోయిన కప్పులపై

వాసాలు పెండెలు కనిపిత్తన్నయి కరువుని నిరూపిత్తన్నయి వృద్దాప్యంలో ఉన్న పెద్ద మైసయ్య" అవ్వ... జర గింత బువ్వ ముద్ద ఉంటే ఎయ్యి. కడుపులోకి నాలుగు రోజులాయో గింత కూడు గూడా పడకపాయె పాణం గడగడ వణుకుతంది" అంటూ అడిగిండు పక్కింటి జానమ్మని

"ఏంజేయ్యాలె మాము మా పిల్లలు సుత పస్తులుండిరి పెద్దొలమే గిట్ల తల్లడిల్లి పోతుండబడితిమి ఉన్న నూకలు నిన్నటికె ఐపోయినయి ఎం జేయ్యాలే జర జెప్పు? దీనంగా తిరిగి చెప్పింది జానమ్మ."

"నాకు ఒకప్పుడు రేషన్ కార్డులు ఉండెది నా భార్య చనిపోయిన తర్వాత నీకు ఒక్కడికి రేషన్ కార్డు ఎందుకని తీసిపారేసిండ్రు సార్" అన్నడు పెరుగు లచ్చయ్య."

"ఎక్కడ దిక్కు లేనోల్లకు వ్యవసాయపు వృద్దాప్యం వాళ్లకు ఫించన్లు వత్తయి గదా? అడిగిండు ఆ బృందలోని ఒక వ్యక్తి"

"అవ్ సార్ వాటి కోసం మండలం చుట్టూ తిరిగినం తిరగంగా తిరగంగా, చివరకు ఇగొత్తయి అగొత్తయి అని ఆఫీసోల్లు తిప్పిండ్రు సార్ తిరిగి తిరిగి చెప్పల కాళ్ల జోడు అరిగి పోయింది సార్

" తరువాత ఏం జరిగింది ?

"మా ఊల్లో ఒక బుడ్డ లీడర్. పైరవికాడుండు సార్ అతను ఒక్కొక్కల కాడ వెయ్యి వెయ్యి రూపాయలు తీకుకొని మాకు ఫించన్‌లు ఇప్పిత్తనని పైరవీలు చేస్తుంటడు సార్ ఆ పైరవీ కాడు ఎవరెవరికి ఇప్పించిడో చెప్పమంటారా సార్ భూములున్నోల్లకు, మంచిగా కొడుకులు, బిడ్డలు ఉండి గాదెలల్లో బియ్యం తిని ఉండేటోల్లకు, గాలాంటోళ్ల దగ్గర డబ్బులు, లంచాలు తిని ఇప్పించిడు సార్"

"వందో, రెండు వందలో గా యం ఆర్ ఓ కు లంచం ఇచ్చిండు రాజకీయ పైరవీ గాడు గదా సార్ పై లీడర్‌తో చెప్పిచ్చిండు వాళ్లోల్లకే ఫించన్లు ఇప్పించిండు సార్ మా నోట్లో మన్ను కోట్టిండు వాని కడుపు గాల వాని పెళ్లం చేతుల్లో బెల్లం పెట్ట" అంటూ తిట్ల పంచాంగం ఇప్పిండు లచ్చయ్య.

"మా ఉసురు తలిగి వాడు నాశనమై పోతడు మొదలారి పోతడు సార్ పురుగులు పడి సత్తడు సార్ మా అంత గతి వాడికి వత్తది" అంటూ తిట్టిండు లచ్చయ్య."

" అది సరేగని ఆకలి సావులెట్ల జరిగినయి చెప్పు " ?

"మాఊళ్ళో మల్లయ్యకు ముగ్గురు కొడుకులు సార్ నడిపోడు వానికి వాడే నూనుకుంటండు చిన్నోడు బతకలేక ఊరు వదలి పట్నం పట్టిండు ఇంకో కొడుకు ట్రాక్టర్ యాక్సిడెంట్‌లో చనిపోయిండు మల్లయ్య అందరూ అనాధలా ఊరిలో ఉన్నడు ఆ యాక్సిడెంట్‌లో కొడుకుల బిడ్డల కొల్పోయినా అనాధల్లో ఒంటి గుడిసె ఎల్లమ్మ ఒకతి ఎల్లమ్మ సర్కారోల్ల ఫించను కోసం యం ఆర్ ఓ ఆఫీసు నుట్టూ తిరిగింది ఫారం నింపి దరఖాస్తు ఆఫీసులో ఇచ్చి అరు నెలలైంది"

" అయ్యా దండాలు బాంచెన్ " ఆఫీసులో దండం బెట్టింది ఆ సరే గాని ఏం పని మీద వచ్చినవ్ ఇర తొందరగా జెప్పు మాకు బోలెడన్ని పనులు ఉంటయి " అన్నడు గుమస్త గురునాథం

" సార్ నా పించను కాగితాలు తమరి కిచ్చిన నిన్న "

" రేపు రాపో ఎక్కడున్నవో ఏమో? వెతికి రేపు సార్ సంతకంకు పంపిత్తా"

" గట్లనే బాంచెన్ దొర " అంటూ ఇంటికి చేరింది ఎల్లవ్వ

" తెల్లారి మళ్లి ఆఫీసులో అడుగు పెట్టింది "

" ఎవరు నువ్వు "?

" అడగకుండానే ఆఫీసులోకి పోతున్నవ్ " అన్నడు గేటు దగ్గర ఉన్న అటెండర్ అవ్వారావ్" టూలు పై నింపాదిగా కూర్చొని స్టైల్‌గా బీడి తాగుతూ అన్నడు

" మాది గొల్ల గూడెం ఊరు బాంచెన్ " మొగడు చచ్చిన ముండలకు పించన్‌లు వత్తయంట మొన్న దరఖాస్తు ఫారం ఇచ్చిన ఇవ్వాళ రమ్మని సార్ నిన్న చెప్పిండు గా సారు కాడికి పోవలె ఇర పోనియ్యిండ్రి బాంచెన్ " అన్నది ముసలి ఎల్లమ్మ

" సార్ కొప్పడతడు ఇర నమజ్జెండా పో వెనక్కి" అంటూ వెనక్కి మలిపిండు అటెండర్ అవ్వారావ్

"రెండు ఝాములైంది ఆపీసులోంచి కొందరు వత్తండ్రు పోతండ్రు ఎవరి పనులు వాళ్లు జేసుకుంటండ్రు నా పని కాదాయే" అనుకుంది ఎల్లమ్మ.

" సార్ సార్.. ఇరపోనియ్యిండ్రి " మళ్లి దీనంగా అడిగింది ఎల్లమ్మ.

"డబ్బులు తెచ్చినవా! డబ్బులు చూపెడితె లోపలికి పోనిత్త లేదా పోనియ్య అన్నడు " అవ్వారావు

"సాయంత్రం నాలుగంటలైనా ఆఫీసులోనికి పోనియ్యలేదు ఎల్లమ్మను సేసేది లేక వెనుతిరిగింది తిరిగి ఇంటికొచ్చింది ఊరిలో చాలా మంది తిండి లేక పస్తులుంటండ్రు ఎవలింటికోపోయి అమ్మా.... గింత చందకవలం

ఎయ్యవ్వ అని అడిగేటట్టు లేదాయె? ఊరంతా కరువు"

"మా ఊళ్లో నాతో పాటు దిక్కు మొక్క లెనోళ్లు కొడుకు కోడలు ఉన్నా ఈ ఊళ్లో లేక పోవడంతో ఐదారుగురు ఆత్మహత్యలు చేసుకున్నరు సార్ అవి ఆకలి చావులే గాని ఆత్మహత్యలు కావు సార్" అన్నడు లచ్చయ్య ఆ కమిటి వారితో

"చింతకింది మల్లయ్యకు ముగ్గురు కొడుకులు నలుగురు బిడ్డలు బిడ్డల పెళ్లిలు అయినయి కొడుకొక్కడు ఊరి నుంచి వెళ్లిపోయిండు గింతబువ్వ పెట్టమ్మా అని అడిగె పరిస్థితి లేదు పిల్లలు పెద్దలు తల్లులు ఏ ఇంట్లో చూసినా రెండు మూడు రోజులకోకసారి, పిల్లి లేవటం లేదు పోయ్యిలో"

"అవి ఎండాకాలం మండుటెండలు ఊరిలో తాగు నీరే సరిగా దొరకటంలేదు ఫించన్లకు అప్లికేషన్ పెట్టుకున్నవాళ్లందరు ఒక రోజు చావిడి దగ్గర ఒక చింత చెట్టు కింద మీటింగు పెట్టిండ్రు మనకు ఈ ఫించను డబ్బులు రానివ్వరు గాని! మనందరము ఒక మాట మీదికొద్దాం" అనుకున్నరు ఆ ఆరుగురు"

"ఊరిలో రాజకీయ లీడరు కొడుకుది పెండ్లి జరుగుతంది పైరవీలు చేయించి జనం దగ్గర లంచం తీసుకున్న డబ్బుతో, దర్జాగా బతుకుతండు మనకు ఫించన్లు రానివ్వకుండా చేసినోన్ని ఏదో ఒక రకంగా గుణపారం నేర్వాలని వాళ్లలో వాళ్లు మీటింగ్‌లో నిర్ణయించుకున్నారు"

"ఊరేగింపు సాగిపోతంది బ్యాండ్ వాళ్లు రకరకాల పాటలు పాడుతండ్రు కారు ముందు సిటీ నుంచి వచ్చిన పోరగాళ్లు డ్యాన్స్‌లు చేస్తుండ్రు మేళం వాళ్లు చమటలు కక్కెటట్లు బ్యాండ్ కొడతండ్రు కారు తిన్నగా ఊరంతా తిరిగి మా వాడకు వచ్చింది అక్కడక్కడ వాడల్లో ఉన్న ఈ ఆరుగురు వెంటనే గుమిగూడిండ్రు మెడలోని అర్థపావుతులం బంగారపు బిల్లలలను అమ్మి పురుగుమందు కొనకొచ్చి ఉంచుకుండ్రు అందరూ ఒక్క పెట్టున మందు త్రాగి ఆ వచ్చిన ఊరేగింపు కారుకు అడ్డంగా వడిండ్రు గిల గిలా కొట్టుకుంటండు జనం అంతా గుమికూడిండ్రు వాళ్ల చేతుల్లో ఏవో కాగితాలున్నయి ఎవరో ఒకతను తీసి ఆ కాగితం చదివిండు

"అయ్యో.. చచ్చిపోయిండ్రా బిడ్డా" అంటూ ఓ ఒగ్గొగ్గు ముసలమ్మ ఆవేదన పడింది ఊరి జనం గుంపులు గుంపులుగా చేరిండు అక్కడకు ఈ విషయం పోలీసులకు తెలిసింది పోలీసులు రిపోర్టు ఆత్మహత్యలు కావు అకలి చావులు కావు అని రాసుకుపోయిండ్రు

"గిట్ల మా ఊరిలో ఈ ఆకలి చావులు ఆత్మహత్యలకు దారి తీసిన ఈ కరువు గురించి మంచిగనే రాసుకున్నరు పత్రికల వాళ్లు



"భారతీయ దళిత సాహిత్య అకాడమి"

(న్యూ ఢిల్లి) అధ్యక్షుడు

శ్రీ డా॥ సుమనాక్షర్ గారి చేతులమీదుగా

డా॥ బి.ఆర్. అంబేడ్కర్ అవార్డు 2001

అందుకుంటున్న దృశ్యం.

(కథా రచయిత కవి)

పరిచయం

పేరు	దార్ల రామచంద్ర M.A. BEd జూనియర్ లెక్చరర్ (తెలుగు)
జననం	వరంగల్ జిల్లా డోర్నకల్ మండలం, గోల్లచర్ల గ్రామము దార్ల దేవయ్య ఎల్లమ్మ దంపతులకు ఐదవ సంతానముగా దళిత నిరుపేద కుంటుబంలో జన్మించాడు కులాల కుంపటి వ్యవస్థలో పేదరికంతో ఏటికి ఎదురీది, నమస్మల ముసుర్లని, గాయాలని మానవతా గేయాలతో ఛేదించి జీవితాన్ని సాహిత్యాన్ని గెలిచినవాడు
చదువు	తన ఊల్లో 5వ, Z.P.S.S బలపాల న్కూల్లో 9వ, ఖమ్మం టౌన్‌లో S.S.C D.D.J.C డోర్నకల్‌లో ఇంటర్ S.R.& B.G.N.R ఖమ్మం డిగ్రీ
కాలేజీలో ఉన్మానియా (తెలుగు) చదివాడు	B.A ఏకశిలా B.Ed కాలేజీలో (జనగామ)లో B.Ed విశ్వవిద్యాలయం (హైదరాబాద్) లోM.A
ఉద్యోగము	ఎ.పి సోషల్ వెల్ఫరే రెసిడెన్షియల్ ఎడ్యూకేషన్ సంస్థలో 1993లో విశాఖ పట్నం జిల్లా దేవరాపల్లి, జనగామ (వరంగల్) జిల్లా (ఖమ్మం)జిల్లా పాల్వంచ (కరీంనగర్) జిల్లా హుస్నాబాద్ A.P.S.W.R.S Jr కాలేజిలో ప్రస్తుతం తెలుగు లెక్చరర్‌గా మరియు వైస్ ప్రిన్సిపాల్‌గా ఉద్యోగము చెస్తున్నాడు
సంఘసేవ	ఆంధ్రప్రదేశ్ అంబేడ్కర్ యువజన సంఘంలో గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పనిచేసాడు అమేర్ స్వచ్ఛంద సేవా సంస్థలో, కుల వివక్ష వ్యతిరేఖ పోరాట కమిటిలో S.C S.T.B.C ఎంప్లాయిస్ యూనియన్‌లో షెడ్యూల్డ్ క్యాస్ట్ సంక్షేమ సంఘంలో దళిత మహాసభలో సామాజిక ఉద్యమాలు నడిపారు
సాహిత్య సేవ	యువసాహితి విజ్ఞాన వేదికలో, ఖమ్మం జిల్లా సాహితి స్రవంతి (రచయితల సంఘం) వ్యవస్థాపక జిల్లా కార్యదర్శిగా, ధ.ర.క.మే, (దళిత రచయితల కళాకారుల మేదవుల) ఐక్యవేధిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా (కరీంనగర్) జిల్లా హుస్నాబాద్‌నూతన సాహితిలో ఉపాధ్యక్షునిగా, (తె.ర.వే) తెలంగాణ రచయితల వేదిక రాష్ట్రకార్యవర్గ సభ్యునిగా పనిచేస్తున్నాడు
అవార్డులు	(1) ఖమ్మం జిల్లా మధుర సాహితీ సాంస్కృతిక సంస్థచే రాష్ట్రస్థాయి బహుమతి (2) భారతీయ దళిత సాహిత్య అకాడమి (న్యూ డిల్లీ) వారిచే డా॥ బి.ఆర్ అంబేడ్కర్‌సాహిత్య ఫెలోషిప్ అవార్డు 2001 లో పొందాడు

ఇట్లు

నూతన సాహితి

హుస్నాబాద్, (జిల్లా.) కరీంనగర్

విశాలాంధ్ర అకాడమి ప్రచురణలు

1	గతితర్క తత్వదర్శన భూమిక బి ఎస్ రాములు	కాపీలు లేవు
2	గతి తర్కం అంబేద్కరిజం మార్క్సిజం బి ఎస్ రాములు	
3	కన్యాశుల్కంను ఇప్పుడేలా చూడాలి బి ఎస్ రాములు	"
4	ప్రభాతం నాటిక కె సీతారాములు	"
5	హాస్టల్ కథలు కె సీతారాములు	రూ॥ 25 00
6	దళిత భారతి(కవితలు) ఆకుల గంగాధర్	రూ॥ 10 00
7	కరీంనగర్ జిలా దళిత పాటలు సం॥ బి ఎస్ రాములు	కాపీలు లేవు
8	అంబేద్కరిజం సోషలిజం బి ఎస్ రాములు	కాపీలు లేవు
9	ప్రేమంటే ఏమిటి? బి ఎస్ రాములు(మూడవముద్రణ)	రూ॥ 15 00
10	ప్రవహించే పాట ఆంధ్ర దళిత పాటలు సం॥ బి ఎస్ రాములు	రూ॥ 50 00
11	కె రామలక్ష్మణ్ దళిత పాటలు	రూ॥ 10 00
12	స్మృతి బి ఎస్ రాములు కథలు	రూ॥ 40 00
13	కథల బడి కథా సాహిత్యఅలంకారశాస్త్రం బి ఎస్ రాములు	రూ॥ 50 00
14	నేను ఎవరు? గతితర్క తత్వదర్శన భూమిక బి ఎస్ రాములు	రూ॥ 60 00
15	జన్మభూమి నాటికలు పాటలు కె సీతారాములు	రూ॥ 30 00
16	విసుర్రాయి కథలు ముదిగంటి సుజాతారెడ్డి	రూ॥ 60 00
17	అమ్మ కథల సంపుటి కె వి నరేందర్	రూ॥ 30 00
18	మమతలు మానవసంబంధాల కథలు బి ఎస్ రాములు	రూ॥ 40 00
19	ఆధునిక కథా సరిత్సాగరం కరీంనగర్ జిల్లా కథలు మొదటి సంపుటి సంపాదకులు బి ఎస్ రాములు పవమాల చంద్రశేఖర్ ఎం.ఎ. ఎల్.ఎల్.ఎం.	రూ॥ 30 00
20	భూ నిర్వాసితులు ఇతర కథలు పి చంద్	రూ॥ 20 00
21	బౌతికవాద ప్రపంచిక దృక్పథం బి ఎస్ రాములు	రూ॥ 20 00
22	బి ఎస్ రాములు 50వ జన్మదిన సంచిక	రూ॥ 50 00
23	కీర్తి చెప్పులు(కథల సంపుటి) దార్ల రాంచంద్ర	రూ॥ 30 00



Social evolution and
Human relations in
Short Stories

kirru cheppulu

darla ramachandra

పేరు : దార్ల రామచంద్ర

జననం : వరంగల్ జిల్లా దోర్నకల్ మండలం, గొల్లచర్ల గ్రామము
దార్ల దేవయ్య ఎల్లమ్మ దంపతులకు ఐదవ సంతానంగా
దళిత నిరుపేద కుటుంబంలో పుట్టారు.

చదువు : ఎం.ఎ.బి.ఇ.డి (తెలుగు)

ఉద్యోగం : కరీంనగర్ జిల్లా హుస్నాబాద్‌లో తెలుగు లెక్చరర్,
వైస్ ప్రిన్సిపాల్

అవార్డులు : డా॥ బి. ఆర్. అంబేద్కర్ సాహిత్య ఫెలోషిప్ అవార్డు-
2001. భారతీయ దళిత సాహిత్య అకాడమి (న్యూఢిల్లీ)
రాష్ట్రస్థాయి కవితా పురస్కారం 1997
సాహితీ సాంస్కృతిక సంస్థ (మధిర, ఖమ్మం జిల్లా)